తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-2-2018 సోమవారం సంపుటి : 24 సంచిక : 12 పేజీలు :16 వెల : 5.00


మాస్కో సమీపంలో కూలిన విమాన శకలాలు

రష్యాలో ఘోర విమాన
ప్రమాదం

71మంది దుర్మరణం

మాస్కోకు 80 కి.మీ. దూరంలో దుర్ఘటన

భారీ మంచు కారణం: అధికారులు

ఉగ్రవాద చర్య కోణంలో పరిశోధన

మాస్కో, ఫిబ్రవరి11, ప్రభాతవార్త: 65మంది ప్రయాణీకులతో 6గురు విమాన సిబ్బందితో ప్రయాణం చేస్తున్న రష్యాకు చెందిన సరటోవ్ ఎర్‌లైన్స్ విమానం ఆదివారం కూలిపోయిన సంఘటనలో 71మంది అక్కడిక్కడే మృతిచెందారు. మాస్కోలోని డొమోదేదోవ్ విమానాశ్రమం నుండి కజాకిస్థాన్ సరిహద్దులలో ఉన్న ఓర్స్క్ పట్టణానికి వెళ్లేందుకు ఎఎన్-148 విమానం టేకాఫ్ తీసుకున్న కొద్దినిమిషాలకే రాడార్ స్క్రీన్‌లో కనపడకుండా పోయింది. ఆతర్వాత మాస్కోకు 80 కిలోమీటర్ల సమీపంలో రమెన్‌స్కోయే జిల్లాలో ఒక ప్రాంతంలో మధ్యాహ్నం పన్నెండు గంటల ప్రాంతంలో కూలిపోయిట్లు కనుగొన్నారు. అయితే ప్రమాదంపై భిన్న ≫2

జమ్మూలో సైనిక శిబిరంపై
మిలిటెంట్ల దాడి

ఐదుగురు జవాన్లు, పౌరుడి మృతి

ముగ్గురు మిలిటెంట్ల కాల్చివేత 2లో

బిజెపికి తెలుగుదేశం దూరమైతే
టిఆర్ఎస్‌కు లాభమా?

ఎపిలో కొన్ని సీట్లతో కాంగ్రెస్ పునరుజ్జీవం కానుందా?

తెలంగాణలో టిఆర్ఎస్‌తో బిజెపి అంతర్గత స్నేహమా?

తెలుగు రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

వై.నాగేశ్వరరావు / హైదరాబాద్



బిజెపి, టిడిపి మధ్య నెలకొన్న ఘర్షణ వైఖరి, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు దేశంలోనేకాదు తెలంగాణలో కూడా చర్చనీయాంశంగా మారాయి. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంనిధులు ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రత్యేక హోదా ఇవ్వకపోతే, దానికి తగిన స్థాయిలో న్యాయం చేయడం లేదని పార్లమెంట్‌లో ఏపి ఎంపీలు పార్టీలకు అతీ తంగా ఆందోళన చేయడం, సభను స్తంభింప చేయడం దేశంలోని జాతీయ పార్టీలతో పాటు చిన్న రాష్ట్రాలలోనూ, తెలంగాణలోనూ ఆసక్తిగా మారింది. ఏపి ఎంపీలు పార్లమెంట్‌లో చేసిన ఆందోళనకు టిఆర్ఎస్ ఎంపీలు కూడా మద్దతు ఇచ్చారు. దేశం దృష్టిలో రెండు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే అనిపించినా, కానీ కేంద్రంతో సంబంధాలు కొనసాగించే సందర్భంగా, కేంద్రం నుంచి రాష్ట్ర ప్రయోజనాలు సాధించే విషయంలో ఎవరి పద్ధతిలో వారు వ్యూహాత్మకంగా వెళ్లాల్సి ఉంటుంది. ఇప్పుడు ఇదే జరుగుతుంది. కేంద్రంతో మొన్నటి వరకు టిడిపి వైఖరి వేరు, ఇప్పుడు వేరు. ఎన్డీయే భాగస్వామిగా ఉన్న టిడిపి, నేడు బయ టకు వచ్చి జాతీయ స్థాయిలో మూడో ఫ్రంట్‌పై దృష్టిసారించే యత్నాల్లో ఉందని తెలుస్తోంది. గతంలోనూ తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడు ఎన్టీఆర్ ఇలాగే కేంద్రంపై కాలుదువ్వారు. ఫ్రంట్‌లు ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. అదే పనిని చంద్రబాబు కూడా గతంలో కొనసాగించారు. ఇప్పుడు మళ్లీ అటువంటి అవసరమే టిడిపికి వచ్చింది. జాతీయ పార్టీగా మారిన టిడిపి ఇప్పుడు సిసలైన రాజకీయాలోకి దిగుతోంది. ఏపికి కేంద్రం అన్యాయం చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ రాజకీయాలపై గుర్రు చూపించేందుకు ≫2

లెక్కలు చెప్పాల్సిందే!


ఆదివారం హైదరాబాద్‌లోని జనసేన కార్యాలయంలో పవన్‌తో భేటీ అయిన ఉండవల్లి

2014 నుంచి కేంద్ర నిధుల వివరాలు 15లోగా ఇవ్వాలని పవన్ డిమాండ్

పవన్‌తో ఉండవల్లి భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి11: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సినీనటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డెడ్‌లైన్ విధించారు. నిధుల విషయంలో కేంద్రం ఒకటి చెబితే, రాష్ట్రం మరోటి చెబుతోంది. కేంద్రం ఎంత ఇచ్చిందో రాష్ట్రం నాకు ≫2

రష్యాలో ఘోర విమాన ప్రమాదం

కథనాలు వెలువడుతు న్నాయి. కూలిపోయే ముందు ఇంజనులు పేలిపోయాయని, మంచవల్ల ఏమీ కనపడక పైలెట్ విమానాన్ని నడపలేకపోయాడని ఇలా రకరకాల కథనాలు వినపడుతున్నాయి. ఇంతవరకూ ఈ ప్రమాదానికి సరైన కారణాలు తెలియరాలేదు. గత కొద్దిరోజులుగా మాస్కో సమీపంలో ఎన్నడూ లేనంతగా మంచు కురుస్తోందని, మంచు కూడా కారణం కావచ్చని రష్యా అధికారి ఒకరు తెలిపారు. విమానం కూలిపోవటానికి స్పష్టమైన కారణం కనుగొనేందుకు పరిశోధనా కమిటీని వేయమని రష్యా అధ్యక్షుడు పుతిన్ అధికారులను ఆదేశించారు. ఇది ప్రమాదమా..ఉగ్రవాద ఘటననా అన్నది స్పష్టంగా తేల్చమని పుతిన్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. వాతావరణం అనుకూలించకపోవటంతో సహాయక బృందాలు ప్రమాదస్థలానికి రోడ్డుమార్గంలోనే చేరుకోవల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. మొత్తం 60మందితో కూడిక సహాయక బృందం తక్షణ చర్యలను చేపడుతోంది.



1.84 లక్షల కిలోమీటర్ల దూరంలో తిరగాడిన వైనం

ప్రస్తుతానికి ప్రమాదం లేదంటున్న శాస్త్రవేత్తలు

వార్త, సైన్స్‌డెస్క్: 2018 సిసి అనే గ్రహశకలం ఫిబ్రవరి4 నుండి 10వరకు భూమికి దగ్గరగా సంచరించింది. అంటే భూకక్షకు సుమారు 184,000 కిలోమీటర్ల దూరంలోకి దూసుకొని వచ్చి భూమి చుట్టూ ఓ ప్రదక్షిణ చేసిందట. అమెరికాలోని నాసా చేసిన కేటలియల స్కై సర్వేలో ఈ గ్రహ శకలం వివరాలను ప్రపంచానికి తెలిపింది. సుమారు 15 నుండి 30మీటర్ల సైజు ఉన్న ఈ గ్రహ శకలం భూమికి ఏమాత్రం హాని చేయదని తేల్చారు. ఇప్పటివరకూ భూమికి దగ్గరగా వచ్చిన వివిధ గ్రహ శకలాలన్నింటి కన్నా ఇదే పెద్దది. 2013లో కూడా ఇది రష్యా టెలీస్కోపులకు చిక్కి ంది. గ్రహ శకలాలు చిన్నవయినా పెద్దవి అయినా భూమికి ఏమంత ప్రమాదం చేయవు. ఒకవేళ భూమి ఆకర్షణ శక్తికి లోనుఅయి భూమి మీదకు చొచ్చుకు వచ్చినా... ఆకాశంలోనే మండిపోయి నాశనమవుతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే సైజులో పెద్దగా ఉన్నవాటితో ముప్పు తప్పదని అంటున్నారు.

జమ్మూలో సైనిక శిబిరంపై మిలిటెంట్ల దాడి

ఐదుగురు జవాన్లు, పౌరుడి మృతి.. ముగ్గురు మిలిటెంట్ల కాల్చివేత

శ్రీనగర్,ఫిబ్రవరి 11: ఉగ్రమూకలు మరోసారి జమ్ము ఆర్మీ శిబిరంపై దాడిచేసాయి.ఐదుగురు సైనికులతోపాటు ఒక పౌరుడు మృతిచెందగా మిలిటెంట్లలో సైతం ముగ్గురు ఖతం అయ్యారు. సుంజవాన్ ఆర్మీ శిబిరంపై మిలిటెంట్ల దాడికి ప్రతీకారంగా సైన్యం చేపట్టిన ఏరివేత కార్యక్రమంలో మొత్తం ఫిదాయిలను చుట్టుముట్టి సైనికులు కాల్పులు ప్రారంభించారు. జమ్ము కేంద్రంగాపనిచేస్తున్న సైనిక పౌరసంబంధాల అధికారి లెఫ్టినెంట్ కల్నల్ దేవేందర్ ఆనంద్ మాట్లాడుతూ ముగ్గురు సైనికులు, ఒక జూనియర్ కమిషన్ అధికారి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. నివాసిత క్వార్టర్లను పరిశుభ్రంచేస్తున్న సందర్భంగా వీరి మృతదేహాలు లభించాయని అన్నారు. శనివారమే వీరిని మిలిటెంట్లు దాడిచేసి కాల్చినట్లు తెలుస్తున్నదని అన్నారు. అలాగే ఒక పౌరుని మృతదేహం కూడా లభించింది. ఒక జవాన్ తండ్రి మృతదేహం కూడా లభించింది. మొత్తం ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఇద్దరు జెసిఒలు, మరొక పౌరుడు ఈ దాడుల్లో గాయపడినట్లు ఆర్మీ వెల్లడించింది. జైషే మొహ్మద్ మిలిటెంట్‌మూడో మిలిటెంట్‌ను ఖతంచేసినట్లు సైన్యం వెల్లడించింది. మిగిలిన ఇద్దరి తరహాలోనే ఈ ఉగ్రవాది భారీ ఆయుధసామగ్రితో వచ్చాడని, ఎకె 56, ఇతర మందుగుండుసామగ్రి,గ్రేనేడ్లు వెంట తెచ్చుకున్నట్లు వెల్లడించారు. చనిపోయిన అందరు సైనికులు కాశ్మీర్‌కు చెందినవారేనని వెల్లడించిన అధికారులు అంతకుముందు నలుగురుమిలిటెంట్లు ఖతం అయినట్లు వెల్లడించారు. పదిమంది పౌరులు, ఆరుగురు మహిళలు చిన్నపిల్లలు కూడా గడచిన రెండురోజుల్లో గాయాలపాలయ్యారు. 14ఏళ్ల బాలుడిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆర్మీ అధికారి వెల్లడించారు. జెఐఎం మిలిటెంట్ బృందం జూనియర్ కమిషన్ అధికారికుటుంబ క్వార్టర్స్‌లోనికి జొరబడిందని, గ్రేనేడ్లను విసిరి విచక్షణారహితంగా కాల్పులు జరిపారని అన్నారు. అయితే వీరిని వెంటనే క్విక్ రియాక్షన్‌టీమ్ ప్రతిఘటించడంతో చెల్లాచెదుర య్యారు. నిరాయుధులుగా ఉన్న సైనికులు, మహిళలు, చిన్నపిల్లలనురక్షించేందుకు సైన్యం మొదటిప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు.

టిఆర్ఎస్‌కు లాభమా?

సిద్ధమవుతోంది. పాద యాత్ర చేస్తున్న వైఎస్సార్సీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, ప్రత్యేక హోదా సాధన కోసం కేంద్రంపై టిడిపి వత్తిడి చేయకపోవడం, టిడిపి పాలనపై సహజంగా ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుంటున్నారు. ఏపీలో జగన్‌ను కట్టడి చేయాలంటే, తెలుగు ప్రజల్లో జోష్ పెంచాలంటే కేంద్రంపై దాడి చేయాల్సిందే అని చంద్రబాబు భావిస్తున్నారు. తెలుగు ఆత్మగౌరవ పోరాటాలు తెలుగుదేశం పార్టీకి కొత్త కాదని స్పష్టం చేయనున్నారు.

అయితే, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నిధులు ఇచ్చే విషయంలో ముందుకు వస్తే, తెలంగాణకు కూడా నిధుల న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ ఎంపీలు కోరుతున్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రమని, తెలంగాణ పుంజుకునేందుకు, తెలంగాణలో కొత్తగా చేపడుతున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ఆర్థిక మద్దతు ఇవ్వాల్సిందేనని 15వ కేంద్ర ఆర్థిక సంఘం ముందు కూడా కెసిఆర్ సర్కార్ స్పష్టం చేసింది. ముస్లిం రిజర్వేషన్లతో పాటు అనేకం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. టిడిపి తీరుపై బిజెపి కోపం తెచ్చుకుంటే తెలంగాణలో టిఆర్ఎస్ సర్కార్‌కు కేంద్రం అన్ని విషయాల్లోనూ సహకరించే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం పంటి చికిత్సకోసం ఢిల్లీలోనే ఉన్న తెలంగాణ సిఎం కెసిఆర్, టిడిపి తీరుపై కేంద్ర వైఖరి ఎలా ఉందో తెలుసుకుంటున్నారు. 2014 ఎన్నికల సమయంలో బిజెపి-టిడిపి కలిసి పోటీచేయగా, సినీస్టార్ పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన సంపూర్ణ మద్దతు ఇవ్వడమేగాక ఎన్నికల ప్రచారం కూడా చేసింది. అటు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగా, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అధికారంలోకి వచ్చింది. కానీ బిజెపి,టిడిపి మధ్య జరుగుతున్న గొడవ చూసి పవన్ కళ్యాణ్ తల పట్టుకుంటున్నారు. ఏపికి కేంద్రం అన్యాయం చేసిందని పార్లమెంట్‌లో ఆందోళన చేసిన ఎంపీలకు, కెసిఆర్ కుమార్తె, టిఆర్ఎస్ ఎంపీ కవిత మద్దతు ఇవ్వడంపై పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. ట్విట్టర్ ద్వారా కవితకు ధన్యవాదాలు కూడా తెలిపారు. తెలంగాణ రాష్ట్రరాజధాని అయిన హైదరాబాద్‌లో ఏపిలోజరుగుతున్న పరిణామాలపై పవన్ కళ్యాణ్ మేధోమథనం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం కేటాయించినట్లుగాచెబుతున్న లెక్కలపై ఉండవల్లి, జయప్రకాశ్ నారాయణల ఆధ్వర్యంలో ఫాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా వేస్తున్నారు. కేంద్రం నుంచి నిధుల సాధన లేదా ప్రత్యేక హోదా పేరుతో ఏపిలో చంద్రబాబు అన్ని పార్టీలను కలుపుకుని పోయే క్రమంలో మూడో ఫ్రంట్‌ఏర్పాటు చేస్తే అందులో తప్పనిసరిగా లెఫ్ట్‌పార్టీలను, కాంగ్రెస్‌ను కలుకుపోయే అవకాశం ఉంటుంది. బిజెపి వ్యతిరేకత లక్ష్యంగా వచ్చే 2019 ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్‌కు పలు ఎమ్మెల్యే సీట్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలనే విషయంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ కూడా మద్దతు ఇచ్చారు. ఏపి విభజన చట్టం ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీ కావడంతో దానిని తప్పకుండా నెరవేర్చాలని రాహుల్ ప్రస్తుత బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాడు రాజ్యసభలో మాట్లాడుతూ ఏపికి ఐదేళ్లు కాదు పదేళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలని అప్పటి యుపిఏ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు కూడా. ఇప్పుడు ఆయన మౌనంగా ఉన్నారు. బిజెపి నేతలు కేంద్రం ఏపికి ఎంతో ఇచ్చిందని లెక్కలు విడుదల చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ మాత్రం ఆ లెక్కలు సరినవో కాదు ఏపి సర్కార్ శ్వేతపత్రం విడుదల చేయాలని, ఈనెల 15వ తేదీలోగా తమకు కేంద్రంగానీ,ఏపిగానీ 2014 నుంచి కేంద్రం నుంచి వచ్చిన నిధుల లెక్కలు పంపాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ సర్కార్ మాత్రం ఈ పరిణామాలన్నింటినీ మౌనంగా గమనిస్తున్నా, కేంద్రంతో ఈ సమయంలో ఏం లాభం పొందాలో యోచన చేస్తుంది. ఏపిలో టిడిపి కాంగ్రెస్‌కు లాభం చేస్తే, ఇక్కడ తెలంగాణలో కాంగ్రెస్ ఎదగకుండా బిజెపి టిఆర్ఎస్ అంతర్గతంగా స్నేహం చేసే అవకాశ ఉందని రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. ఏ స్థాయిలోనైనా కాంగ్రెస్‌ను బిజెపి శత్రువుగానే చూస్తున్నందున, తనకు అవకాశం లేకపోతే స్థానికంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు దారి ఇవ్వడం సహజం.తెలంగాణలో ఎలాగూ బిజెపి అనుకున్నంత స్థాయిలో ఎదగలేదు. ఎదిగిన కాంగ్రెస్‌ను ముందుకు పోనివ్వలేదు.ఈ నేపథ్యంలో ఎంఐఎంతరహాలో టిఆర్ఎస్‌తో అనుకోని స్నేహం చేయాల్సిందేనంటున్నారు. పైగా కేంద్రంతో కెసిఆర్ ఎన్నడూ కొట్లాడింది లేదు. పెద్ద నోట్ల మార్పిడి వంటి పలు క్లిష్ట సమయాల్లో ప్రధాని మోడీని నేరుగా కలిసి మద్దతు ఇచ్చారు కూడా.

టిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవడం, కేంద్రంతో మంచి సంబంధాలు పెంచుకుని నిధులు,ప్రాజెక్టులు సాధించడం లక్ష్యంగానే కెసిఆర్ కొనసాగుతు న్నారు. కేంద్రంతో లడాయి కన్నా, దోస్తీతోనే ఎక్కువ పనులు సాధించుకోవాలన్నదే ఆయన లక్ష్యం. అయినా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటం చేయాల్సింది ఆంధ్ర ప్రాంతంతోనే, ఆ పని కూడా అయిపోయింది. అనుకున్న స్థాయిలో తెలంగాణ రాష్ట్రం కూడా కేంద్రంతో పోరాటం చేసి సాధించింది. ఇప్పుడు తెలంగాణను దేశంలో నెంబర్ వన్‌గా చేయడం తప్ప మరో పనిలేదు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవ పోరాటంతో తమకేం పని అన్న వైఖరిని కెసిఆర్ చూపనున్నారు. అందుకనే ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ సందర్భంగా ఏపి సిఎం చంద్రబాబును ఆహ్వానించలేదు.ఎవరి సభలు వారివే అన్నట్లుగా వ్యవహరించారు. తెలుగువారంతా ఒక్కటే అన్నది కాదు, తెలంగాణవారంతా ఒక్కటే అన్నది ఆయన నినాదం. అందుకనే ప్రపంచ తెలుగు మహాసభలను 5వ మహాసభలుగా నిర్వహించండం కెసిఆర్ ఒప్పుకోలేదు. తెలంగాణలో మొదటి ప్రపంచ తెలుగు మహాసభలుగా రికార్డులో ఉండాలని కోరారు. అంతకు ముందు నిర్వహించిన నాలుగు ప్రపంచ తెలుగు మహాసభలు ఏపి ఖాతాలోకి వెళ్లిపోయాయి. ఇటువంటి విధానం ఉన్న కెసిఆర్ తప్పకుండా టిడిపి-బిజెపి మధ్య ఏర్పడిన ఘర్షణతో తెలంగాణకు ఎంత లాభమనేది పరిశీలిస్తారని ఆయన సన్నిహితులు స్పష్టం చేస్తున్నారు.

తెలుగురాష్ట్రాలు ఆదర్శంగా ఉండాలి

అభివృద్ధికి శ్రీవారి ఆశీస్సులు కోరా: తిరుమలలో మంత్రి హారీష్


ఆదివారం తిరుమలేశుని దర్శనానంతరం శ్రీవారి చిత్రపటాన్ని మంత్రి హారీశ్‌రావుకు బహూకరిస్తున్న జెఇఒ శ్రీనివాసరాజు

తిరుమల,ఫిబ్రవరి 11 ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోనే తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ తెలుగురాష్ట్రాలు ఆదర్శంగా అభివృద్ధి చెందాలని, ఇందుకు దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులు కోరానని తెలంగాణారాష్ట్ర నీటిపారుదల,మార్కెటింగ్‌శాఖామంత్రి తన్నీరు హారీశ్‌రావు తెలిపారు. తెలంగాణారాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అనేక పథకాలు అమలుచేస్తున్నారని, ఇవన్నీ ప్రజలకు చేరువఅయ్యేలా చూస్తున్నామన్నారు. తెలంగాణారాష్ట్ర అభివృద్ధికి స్వామివారి ఆశీస్సులు మెండుగా వుండాలని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం శనివారం రాత్రి తిరుమలకు వచ్చిన తెలంగాణామంత్రి హారీశ్‌రావు దంపతులు ఆదివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి అర్చకులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు,ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం,నూతన సంవత్సర క్యాలండర్లు,డైరీలు, స్వామివారి శేషవస్త్రాన్ని బహుకరించారు. శ్రీవారి దర్శనం బాగా జరిగిందని, తిరుమలలో భక్తులకు కల్పించిన సౌకర్యాలు బావున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి హారీశ్‌రావు వెంట డిప్యూటీ ఇవో బాలాజీ వున్నారు.


ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కృష్ణమాదిగ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన అనంతరం మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం

ఉపరాష్ట్రపతిగా చెబుతున్నా

కృష్ణమాదిగ కుమార్తె వివాహానానికి హాజరైన వెంకయ్య

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11: ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమని, దేశ ఉపరాష్ట్రపతిగా పరిధితెలిసి కూడా ఈ విషయం స్పష్టం చేస్తున్నానని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ మాదిగ కుమార్తె కృష్ణవేణి వివాహానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణను సమర్థించాల్సి ఉంటుందని, అయితే దేశంలో వివిధ రాష్ట్రాల్లో, వివిధ ప్రాంతాల్లో ఉన్న సమీకరణలు, నెల కొన్న పరిస్థితులు వేరుగా ఉన్నందు వల్ల అందరూ కలిసి ముందుకు రాలేదని పేర్కొన్నారు. అయితే తనకు పూర్తి విశ్వాసం ఉందని, రేపోమాపో సామాజికమైన ఈ వర్గీకరణ జరగక తప్పదని, దానిని ఎవరూ ఆపలేరని అన్నారు. మంద కృష్ణ మాదిగ అంటే తనకు అభిమానమని, ఆయన కుమార్తె వివాహం శుభ సందర్భాని పురస్కరించుకుని ఇక్కడకి వచ్చానని, తాను అత్యున్నత పదవిలోకి వెళ్లిన తర్వాత ఇప్పుడు తాను ఏ రాజకీయ పార్టీలో లేనని తెలిపారు. ఆరు నెలలుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని, తాను ఏ పార్టీకి చెందిన వారిని కాదని, లేదా కిషన్‌రెడ్డి(బిజెపి) పార్టీకి చెందిన వాడిని కూడా కాదని, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షమో,డిప్యూటీ మహమూద్‌అలీ పార్టీ (టిఆర్ఎస్)మిత్రపక్షమో కాదని, ఇప్పుడు తనకు అన్ని పార్టీలు మిత్ర పక్షం కింద లెక్క అని పేర్కొన్నారు. రాజకీయాల నుంచి (రిటైర్డ్) దూరమయ్యానని, కానీ ప్రజా జీవితం నుంచి దూరం కాలేదని, (టైర్డ్) అలసిపో లేదని స్పష్టం చేశారు. 'స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అభివృద్ధికి అందరికీ చెందాలి, అభివృద్ధి ఫలాలు అందరికీ చెందాలంటే సామాజిక న్యాయం జరిగాలి, ఆర్థిక న్యాయ జరగాలి. నా మనసులోని మాట ఇది అని, తగిన సమయంలో చెప్పాలని అనుకున్నా, పెద్దల సభలో చెప్పాలనుకునా న్, ఆ సభ కూడా సరిగ్గా జరగలేదు కాబట్టి అక్కడ కూడా చెప్పలేకపోయాను' అని పేర్కొన్నారు.తాను ఎన్నో పదవులు అనుభవించానని, ఇప్పటికీ మిగిలిపోయినది సామాజిక న్యాయ మని, వర్గీకరణ అనేది సామాజిక న్యాయం నెరవేరుస్తుందన్నారు.మతం అనేది వ్యక్తిగతమన్నారు.నవ వదువులను ఆశీర్వదించి, కృష్ణమాది గను అభినందించారు. ఈ వివాహ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, బిజెపి శాసనసభా పక్ష నేత కిషన్‌రెడ్డి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎ.చంద్రశేఖర్, రావెల కిశోర్‌బాబు తదితరులు హాజరయ్యారు. సర్వమత ప్రార్థనలతో వివాహ కార్యక్రమం జరిగింది.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:139 DrawDate on:11/02/18

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 964721
2nd Prize Rs.7.000/- 69087
3rd Prize Rs.3.500/-
10782 26103 34694 37767 41390
51139 56583 63149 65105 83862
4th Prize Rs.200/-
0333 0606 1896 2698 4672 6290 6489
7702 8908 9432
5th Prize Rs.100/-
0283 1536 3201 4011 4146 5238 6027
6177 6871 9876
6th Prize Rs.50/-
0118 1435 2965 4446 6917 8222 9198
0144 1552 3167 4853 6973 8293 9235
0169 1656 3230 4925 7323 8447 9280
0339 1869 3243 4941 7375 8480 9361
0532 2102 3353 4948 7563 8499 9378
0548 2118 3368 5008 7588 8554 9543
0579 2266 3380 5034 7640 8556 9701
0701 2406 3398 5064 7642 8558 9713
0756 2486 3529 5065 7660 8577 9769
0933 2543 3571 5189 7864 8689 9917
0946 2603 3689 5457 7966 8762
0998 2650 3705 5460 8002 8795
1042 2656 4069 5699 8142 8829
1161 2769 4158 6028 8211 8886
1205 2901 4163 6385 8213 8896

KUIL SERIES
1st Prize Rs.50,000/- 988761
2nd Prize Rs.7,000/- 33310
3rd Prize Rs.3,500/-
21187 29042 57724 63216 64348
69215 70739 78399 79475 94016
4th Prize Rs.200/-
0147 0640 0872 1490 2311 2945 6392
7716 8775 9953
5th Prize Rs.100/-
0845 2305 2638 4831 4955 5157 5293
5657 7402 7644
6th Prize Rs.50/-
0018 1321 3244 4613 5961 7806 8965
0088 1400 3360 4697 6121 7875 9025
0228 1567 3498 4708 6191 8184 9248
0253 1651 3542 4953 6849 8261 9277
0258 1653 3597 5060 6957 8311 9297
0447 1678 3762 5103 7037 8329 9447
0565 1718 3849 5170 7074 8423 9486
0675 2030 3878 5175 7198 8434 9535
0762 2125 3902 5223 7434 8482 9782
0881 2152 4080 5229 7589 8579 9947
0889 2523 4365 5374 7601 8618
1019 2954 4423 5565 7645 8623
1107 3114 4482 5693 7692 8630
1166 3123 4537 5936 7717 8755
1289 3203 4575 5950 7766 8874

ROSA DEER SILVER SUNDAY
Draw No:139 DrawDate on:11/02/18

ROSA SERIES
1st Prize Rs.50.000/- 116639
2nd Prize Rs.7,000/- 70575
3rd Prize Rs.3,500/-
05229 26547 37586 46262 52955
67530 72563 75404 86519 95688
4th Prize Rs.200/-
0054 0927 0945 1795 3024 4252 4285
4517 4622 5378
5th Prize Rs.100/-
1458 2029 3618 3866 6408 7106 7277
7968 8186 8192
6th Prize Rs.50/-
0072 1520 3258 4462 6247 7637 9148
0411 1528 3305 4496 6283 7699 9155
0541 1657 3382 4507 6329 7818 9200
0643 1761 3437 4576 6355 7892 9274
0721 1849 3508 4648 6418 7993 9500
0886 1999 3567 4856 6541 8077 9649
0922 2041 3699 4893 6653 8241 9663
1046 2101 3789 5099 6663 8465 9708
1056 2110 3812 5122 6797 8525 9963
1119 2155 3968 5369 7001 8709 9975
1170 2589 3974 5459 7114 8720
1369 2830 4067 5557 7117 8910
1373 2852 4131 5569 7180 9045
1485 3054 4200 5952 7421 9058
1508 3211 4278 6115 7574 9065

DEER SERIES
1st Prize Rs.50.000/- 757549
2nd Prize Rs.7,000/- 91632
3rd Prize Rs.3,500/-
13141 18503 19790 33297 40998
41042 43377 65075 82303 97207
4th Prize Rs.200/-
0490 1639 3105 3656 4468 4947 5616
7033 7055 8093
5th Prize Rs.100/-
2997 4978 5472 5691 5797 7064 7210
8266 9762 9966
6th Prize Rs.50/-
0059 1851 3163 4639 5941 7783 9388
0618 1861 3164 4807 6189 7804 9474
0684 2090 3166 5021 6274 7882 9481
0725 2191 3178 5057 6416 7954 9508
0836 2284 3262 5098 6667 8071 9530
1148 2539 3486 5104 6765 8126 9698
1198 2570 3558 5161 6830 8205 9717
1313 2606 3587 5226 6881 8250 9758
1385 2717 3652 5428 6971 8312 9957
1437 2726 4137 5474 7111 8409 9979
1579 2734 4307 5517 7239 8644
1610 2751 4328 5543 7262 8919
1638 2900 4387 5575 7520 8970
1777 3052 4434 5842 7528 9152
1844 3159 4621 5866 7535 9319

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:139 DrawDate on:11/02/18

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 868448
2nd Prize Rs.7.000/- 33899
3rd Prize Rs.3.500/-
14341 21012 30035 43741 46369
51021 69985 74006 77669 86536
4th Prize Rs.200/-
1546 2886 3014 3077 3170 3776 4608
4774 8566 8855
5th Prize Rs.100/-
1363 1820 2903 3623 4743 5160 5604
6322 7105 7499
6th Prize Rs.50/-
0044 1077 2021 4161 5511 7517 8756
0100 1245 2386 4206 5553 7608 8897
0110 1319 2548 4504 5586 7757 9048
0485 1382 2994 4520 5805 7930 9053
0517 1473 3045 4563 5932 7946 9055
0530 1481 3081 4602 6165 8096 9382
0560 1535 3242 4611 6230 8105 9660
0718 1562 3293 4631 6337 8113 9690
0786 1617 3584 4782 6473 8209 9912
0862 1699 3615 4932 6584 8218 9924
0898 1716 3790 4997 6692 8231
0921 1755 3840 5010 6730 8339
0932 1788 4021 5350 7019 8509
0973 1912 4118 5402 7219 8584
1071 2018 4132 5476 7463 8659

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 558224
2nd Prize Rs.7.000/- 52685
3rd Prize Rs.3.500/-
07576 20518 22045 26472 35918
36492 50441 57513 69086 85858
4th Prize Rs.200/-
1074 1197 1893 1955 3443 4164 4552
8212 8975 9233
5th Prize Rs.100/-
0324 0419 1730 2371 3256 3641 4038
5791 7313 8477
6th Prize Rs.50/-
0109 1225 2572 4484 5737 7813 9265
0166 1328 2671 4485 5887 7855 9305
0174 1344 2850 4529 5922 8055 9406
0180 1428 2871 4649 6313 8235 9490
0211 1553 3041 4668 6664 8236 9625
0265 1564 3452 4888 6694 8494 9699
0334 1566 3651 4914 6729 8548 9779
0341 1572 3728 5144 6934 8718 9863
0383 1806 3821 5187 7157 8799 9868
0481 1813 3833 5349 7179 8935 9899
0497 1850 3845 5393 7218 8990
0738 2282 4064 5412 7264 9000
0812 2369 4116 5489 7282 9066
0853 2425 4172 5613 7410 9201
1144 2495 4474 5682 7761 9209

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:139 DrawDate on:11/02/18

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 874157
2nd Prize Rs.7,000/- 21224
3rd Prize Rs.3,500/-
00811 24957 33233 44330 59057
65377 74946 77562 78310 93308
4th Prize Rs.200/-
0576 1121 1888 2940 3036 4322 4457
7322 8361 8390
5th Prize Rs.100/-
0985 1735 1925 1968 2052 3006 6913
7821 8714 9987
6th Prize Rs.50/-
0097 1234 2818 5332 6734 8131 9385
0106 1292 2930 5423 6786 8179 9436
0190 1326 3101 5479 6803 8225 9519
0215 1376 3197 5605 6925 8277 9650
0398 1432 3435 5669 7048 8375 9747
0506 1439 3468 5703 7223 8385 9776
0535 1575 3472 5908 7350 8597 9892
0624 1700 4130 5930 7351 8671 9943
0736 1796 4152 5931 7380 8688 9974
0741 1923 4595 6079 7456 8820 9999
0825 2002 4636 6273 7469 8903
0935 2180 4719 6291 7506 8956
0955 2335 5101 6347 7570 8988
1180 2663 5183 6349 7695 9190
1208 2683 5306 6438 7944 9224

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 257255
2nd Prize Rs.7,000/- 36016
3rd Prize Rs.3,500/-
24322 29594 37858 44625 75136
76508 80348 88473 97034 99468
4th Prize Rs.200/-
0223 0290 1060 1266 2044 2347 7061
7224 7270 9681
5th Prize Rs.100/-
0749 1591 1905 2138 3566 4912 5440
6002 9006 9141
6th Prize Rs.50/-
0046 1841 3089 4533 5846 6864 9310
0076 1910 3096 4560 5848 6946 9362
0226 2017 3165 4592 5900 6960 9416
0403 2032 3253 4598 5971 7070 9434
0486 2048 3413 4868 6124 7072 9483
0668 2331 3444 4885 6140 7128 9511
1024 2390 3511 4910 6209 7524 9576
1040 2447 3650 5247 6305 7610 9814
1183 2451 3808 5288 6378 7768 9840
1188 2469 3896 5361 6411 7932 9952
1203 2526 3933 5418 6711 8041
1288 2617 4003 5504 6719 8455
1489 2738 4066 5721 6745 8590
1556 2857 4201 5747 6754 8672
1783 3030 4488 5786 6769 8993

వారం - వర్జ్యం

12-2-2018 సోమవారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
మాఘమాసం కృష్ణపక్షం
ద్వాదశి రా. 8.04
పూర్వాషాఢ రా. 2.04
రా. ఉ. 7.30-9.00
యమ. మ. 10.30-12.00
వ. ఉ. 9.49-11.38వ

లెక్కలు చెప్పాల్సిందే!

చెప్పాలి. 2014 నుంచి వివరాలు ఈనెల 15లోపు ఇవ్వాలని కోరుతున్నాను. దానిపై జాయింట్ ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటీలో చర్చిస్తాం. జాయింట్ ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటీ రాజకీయ కమిటీ కాదు, తెలంగాణ రాష్ట్రం కోరుకున్నారు. అది సాకారమైంది. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. ఇవ్వలేదు. అందుకే ఏపీకి జరిగిన అన్యాయంపైనే నా పోరాటం సాగిస్తానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాను కోరుతున్న లెక్కలు పంపించాలని, తాను చెప్పిన తేదీల్లోగా పంపించలేకపోతే చేయాల్సిన దానిపై తర్వాత వెల్లడిస్తానని తెలిపారు. విభజన హామీలు సాధించడానికి కేంద్రంతో ఎలా పోరాటం చేయాలి. జెఏసీ ఏర్పాటు తదితర అంశాలపై పవన్ చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్‌తో పవన్ సమావేశం అయిన సంగతి తెలిసిందే. ఆదివారంనాడు మాజీ కాంగ్రెస్ నేత ఉండపల్లి అరుణ్‌కుమార్ పవన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. 2014 ఎన్నికల్లో బిజెపి,టిడిపి కలిసి గెలిచేందుకు తమ జనసేన కృషి చేసిందని, ఈ రెండు పార్టీల కలియక వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరుగుతుందని భావించానని తెలిపారు. అంతకు ముందు ఏవన్నా అవకతవకలు ఉంటే, అటు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్థాయిలోగానీ, ఇటు ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్థాయిలోగానీ వాటిని పరిష్కరించి ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే తాను ఆనాడు బిజెపి,టిడిపికి మద్దతు ఇచ్చానని పేర్కొన్నారు. కొన్నిసార్లు ప్రత్యేక పరిస్థితుల్లో మాట్లాడాల్సిన అవసరం వచ్చినాగానీ, ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాష్ట్రానికి ఇబ్బందులు పెట్టొద్దనే ఉద్దేశంతోనే ముందుకు రాలేదన్నారు. చాలా సంయమనం పాటించామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయం ఎప్పటి నుంచో మాట్లాడుతునా న్నని, ఈ విషయంలో అందరిలాంటి అసంతృప్తి తనకూ ఉందని పేర్కొన్నారు. మిగతావాళ్ల కంటే తనకు ఎక్కువ బాధ్యత ఉందని, ఎవరూ తనను రాజకీయాల్లోకి రావాలని కోరలేదని, స్వతహాగా వచ్చానని, వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజలు అన్యాయానికి గురైన పరిస్థితులను చూసి రెండు,మూడు సభలు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన సరిగ్గా చేయలేదని భావించి కేంద్రప్రభుత్వాన్ని అడగటం జరిగిందని, చాలా విషయాలపై పలు సభలు కూడా పెట్టానని తెలిపారు. ఏ సభలు పెట్టినా ప్రభుత్వాల నుంచి తనకు క్లారిటీ రాలేదని, తిరుపతి,కాకినాడ, అనంతపురం వరకు పలు సభల్లో ప్రశ్నించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచిగానీ, కేంద్ర ప్రభుత్వం నుంచిగానీ ఎలాంటి స్పష్టత రాలేదన్నారు. తాను ఏదైతే చెప్పానో అదే అంశంపై టిడిపి కేంద్రంతో గొడవలు చేస్తుందని, మరి ఇంతకాలం కాలయాపన ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. నాలాగే ప్రజలకు కూడా ఇబ్బందులు జరుగుతున్నప్పుడు, రెండు పార్టీలు సరైన వివరణ ఇవ్వలేని పక్షంలో ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం గురించి శ్వేతపత్రం అడిగాను, అదేదో వెబ్‌సైట్‌లో చూసుకోమని చెప్పారని, మిత్రపక్షంగా ఉన్నప్పుడు తాను అడిగిన వాటిని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అభిప్రాయపడ్డారు. మొన్న పోలవరం గురించి శ్వేతపత్రం ఇవ్వనివారు ఇప్పుడు కేంద్రం చెబుతున్న లెక్కలపై శ్వేతపత్రం ఇప్పుడు ఎలా ఇస్తారు? ఏదన్నా మాట్లాడినాగానీ బిజెపి అనుకూలం అంటారు? టిడిపి అనుకూలం అంటారు? లేదా తక్కువగా మాట్లాడారు అంటారు,మాట్లాడాల్సిన స్థాయిలో మాట్లాడలేదంటారు? అంతెందుకు ఆంధ్రప్రదేశ్‌కు ఏ రాష్ట్రానికి ఇవ్వనని నిధులు ఇచ్చామని కేంద్రం అంటోంది? రాష్ట్రానికి రావాల్సిన ఏ నిధులు సరిగా రావడం లేదని ఇటు రాష్ట్ర ప్రభుత్వం అంటోంది? ఆవేదన వ్యక్తం చేశారు. తాము 2014 ఎన్నికల్లో రెండు పార్టీలకు మద్దతు ఇచ్చాం కాబట్టి, ఇప్పుడు రెండు పార్టీల మధ్య పరిస్థితులు మారాయని కాబట్టి, తాను కూడా కేంద్రం లెక్కల విషయంగానీ,రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న కౌంటర్‌గానీ ప్రజల్లోనూ, తనలోనూ సందిగ్దత నెలకొల్పా యన్నారు. అందుకని రాజకీయాలకు సంబంధం లేకుండా,రాజకీయాల నుంచి నిష్క్రమించిన వారిని కలుపు కుని పార్టీలకు అతీతంగా జేఏసిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ 14,15 ఏళ్ల వయస్సు నుంచి కాంగ్రెస్‌ను అభిమానించి తర్వాత ఆ పార్టీలో చాలా కాలంగా కొనసాగిన ఉండవల్లి రాష్ట్ర విభజన సందర్భంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పులను చూసి బాధపడి పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉన్నారన్నారు. ఆయన తనకు వ్యక్తిగతంగా పరిచయం లేదని, కానీ ఆయన ఆలోచనలు పత్రికల్లో చదివానని, న్యూట్రల్‌గా ఉండే అవకాశం ఉన్నందున ఆయనతో కలిసి జెఏసి ఏర్పాట్లుపై మాట్లాడానని తెలిపారు. గతంలో బ్యూరోక్రట్‌గా పనిచేసిన జయప్రకాశ్ నారాయణ రాజకీయాలకు దూరంగా ఉన్నారని, సోషియో పొలిటికల్‌గా ఆలోచిస్తారని తెలిపారు. వీరిద్దరి అధ్వర్యంలో జెఏసి ఏర్పాటు చేసి, పాలసీ మేకర్స్, ఎకనామిస్టులను, మిగతా నిపుణులను కలుపుకుని విశ్లేషణ చేస్తామన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఎంత ఇచ్చిందో, రాష్ట్రం ప్రభుత్వం చెబుతున్నదాంట్లో నిజం ఎంత ఉందో? అని జెఏసి తేల్చనున్నట్లు తెలిపారు.బిజెపి, టిడిపిలో ఏదో ఒక పార్టీ అబద్ధాలు ఆడుతోందని, రెండు పార్టీల చెప్పేది ఒకటే అయితే ఈ గొడవలు ఉండవని పేర్కొన్నారు. కాగా, సోమవారంనాడు పవన్ కళ్యాణ్‌తో జయప్రకాశ్ నారాయణ భేటీ కానున్నారు.

ప్రజాస్వామ్యంలో గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలి

సమయపాలన, క్రమశిక్షణ,సంస్కారం ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశం

మాజీ గవర్నర్ రోశయ్యకు జీవన సాఫల్య పురస్కారం అందజేసిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఒకరినొకరు గౌరవించుకోవాలని సమయపాలన, క్రమశిక్షణ, సంస్కారం ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయ పడ్డారు. రాజకీయ నాయకులకు ఇవి చాలా అవసరమన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో శత్రువులు ఉండరని..ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని చెప్పారు. ఆదివారం రాగ స్వప్తస్వరం-టి.సుబ్బిరామిరెడ్డి లలిత కళాపరిషత్‌ల ఆధ్వర్యంలో పార్క్‌హయత్ హోటల్లో ఉమ్మడి ఏపీమాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్యకు జీవన సాఫల్య పురస్కారం అందించారు. ఈవేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రోశయ్యకు స్వర్ణకంకణం బహుకరించి నిలువెత్తు చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ రోశయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి, కార్యదక్షుడని కొనియాడారు.సౌమ్యత,విషయ స్పష్టత ఏపనినైనా నిబద్దతతో చేసేవారని తెలిపారు. రోశయ్య పరిణితి చెందిన రాజకీయ నాయకుడని అందుకే ఆయన పార్టీలకు అతీతంగా అందరిమన్ననలు పొందారన్నారు.ప్రస్తుత రాజకీయ నేతలు ఆయన



ఆదివారం మాజీ గవర్నర్ రోశయ్యకు జీతసాఫల్యపురస్కారాన్ని అందజేస్తున్న ఉపరాష్ట్రపతి వెంక్యనాయుడు, మంత్రి మహమూద్ అలీ తదితరులు

జీవితం నుండి స్పూర్తి పొందాలన్నారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా నిలిచి ప్రపంచ జిడిపిలో 25శాతం వాటాగలిగిన భారతదేశంలో ప్రస్తుతం అవినీతి, అరాచకాలు, ఉగ్రవాదం వంటి సమస్యలు పట్టి పీడిస్తున్నా యన్నారు. వీటన్నింటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వాలపైనే కాకుండా ప్రజలందరిపైన ఉందన్నారు. ఈసందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని వెంకయ్య నాయుడు గుర్తుచేశారు. ఆంధ్ర ఉద్యమంతో తన రాజకీయ జీవితం ప్రారంభమైందని రోశయ్య తెలిపారు. ఆసమయంలోనే వెంకయ్యనాయుడితో పరిచయం ఏర్పడిందన్నారు. తమపార్టీ పెద్దలు అందించిన సహకారంతోనే చట్టసభల్లో తనకు తగిన గుర్తింపు లభించిందని అన్నారు.ఏపదవైనా తనకు యాదృచ్ఛికంగా లభించిందే తప్ప ఏనాడు వెంపర్లాడి తెచ్చుకున్నవి కాదని స్పష్టంచేశారు. తనకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అప్పగించిన విధిగా సక్రమంగా నిర్వహించానని తెలిపారు.తనకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి చేతుల మీదుగా సత్కారం జరగడం జీవితాంతం మరిచిపోలేని సంఘటనగా అభివర్ణించారు.

తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత వెంకయ్య,రోశయ్యలకు దక్కుతుందని రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బిరామిరెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘ కాలం పాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన ఘనత రోశయ్యదేనని కీర్తించారు. ఒకమహోన్నత వ్యక్తి మరో గొప్పవ్యక్తికి సన్మానం చేడటం విశేషమన్నారు. ఛలోక్తులు, చమత్కారాలు విసరటంలో వీరిద్దరూ ఎవరికివారే సాటిఅన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహ మూద్ అలీ, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బూర వెంకటేశం,ఎపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేనిరాజకుమారి, కాంగ్రెస్ నాయకులు వి.హన్మంతరావు, శశిధర్‌రెడ్డి, ప్రముఖ నవలారచయిత్రి సులోచనారాణి, సినీనటులు జమున,గీతాంజలి, రాజ్యలక్ష్మి,ప్రతినిధులు వంశృరాజు,అనిల్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మిషన్‌కు నిధుల గండం

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం లేదు. ప్రధానంగా నిధులను ఎప్పటికప్పుడు కేటాయించాల్సి ఉండగా కేటాయించడం లేదు. దేశ వ్యాప్తంగా రెండు లక్షల కోట్లపైగా వ్యయంతో స్మార్ట్ మిషన్‌ను చేపట్టగా రాష్ట్రాల వారీగా ఇప్పటి వరకూ కేంద్రం కేవలం రూ.9940కోట్లు విడుదల చేసింది. అద్యధికంగా మహారాష్ట్ర రూ.1378 కోట్లు పొందగా, మద్యప్రదేశ్‌కు రూ.984 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాకంగా చేపట్టిన స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుకు దేశవ్యాప_ంగా 99 నగరాలను ఎంపిక చేశారు. ఈ నగరాలను రూ.2.03లక్షల కోట్లతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకోగా నిధుల విడుదల, పనుల పురోగతి మాత్రం ఎక్కడివేసిన గొంగళి అక్కడే అన్న చందగా మారింది. ఏపిలో నాలుగు నగరాలు స్మార్ట్ మిషన్‌కు ఎంపిక కాగా ఇప్పటి వరకు కేవలం రూ.588కోట్ల నిధులే విడుదల య్యాయి. 11స్మార్ట్ నగరాలు ఎంపికైన తమిళనాడుకు రూ.విడుదల అయ్యాయి. పది స్మార్ట్ సిటీలు ఉన్న యూపికి రూ.547, ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ రూ.509 కోట్ల విడుదలైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. స్మార్ట్ సిటీలుగా ఎంపికైనా నగరాల్లో అధునాతన రహదారులు, జలవనరుల మెరుగుదల, సైకిల్ ట్రాక్స్, స్మార్ట్ క్లాస్‌రూంలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, వైద్య సేవల ఆధునీకరణ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి అభివృద్ధి పనులు చేపడతారు.

ప్రతి నగరానికి రూ.500కోట్ల నిధులతో ఆయా కార్యాక్రమాలు చేపట్టాల్సి ఉండగా, అరకొర నిధులే అందుతుండడంతో స్మార్ట్ మిషన్‌లో ఇబ్బదులు నెలకొంటున్నాయి.

ఎస్‌బిఐ మొండి బకాయిల రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఎస్‌బిఐ నుండి వేల కోట్ల రూపాయల్లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని రుణాలను మొండి బకాయిలుగా పరిగణిస్తూ వాటిని రద్దు చేసింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 81,683 కోట్ల రూపాయల ఎగవేత బకాయి లను రద్దు చేసింది.వీటిలో అత్యధికంగా ఎస్‌బిఐ 20,339 కోట్ల రూపాయలను ఎగవేత బాకీలుగా తేల్చేసి చేతులుదులుపుకొంది. 2012-13 ఆర్థిక సంవత్సరంలో పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు రద్దు చేసిన మొత్తం 27,231 కోట్ల రూపాయలుగా కేంద్రప్రభుత్వం చెబుతోంది. ఎస్‌బిఐతోపాటు, పంజాబ్ నేషనల్ బ్యాంకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో 9,205 కోట్ల రూపాయలను, బ్యాంక్ ఆఫ్ ఇండియా 7,346 కోట్ల రూపాయలు, కెనారా బ్యాంక్ 5,545 కోట్ల రూపాలు, బ్యాంక్ ఆఫ్ బరోడా 4,348 కోట్ల రూపాయలను ఎగవేత బకీలను రద్దు చేశాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు నెలల్లో బ్యాంకులు రద్దు చేసిన రుణాల మొత్తం 53,625 కోట్ల రూపాయలుగా ఎస్‌బిఐ వెల్లడించింది.

దళితులను మోసగిస్తున్న సిఎం కెసిఆర్‌కు గుణపాఠం చెప్పాలి

కంటోన్మెంట్‌లో నిర్వహించిన దళిత్ అదాలత్ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్

హైదరాబాద్ (అడ్డగుట్ట), ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: దళితుల సమస్యలు పరిష్కరించడంలో, దళిత సమాజాన్ని అణిచివేసేందుకు కుట్రపన్నుతున్న ముఖ్య మంత్రి కేసిఆర్‌ను దోషిగా నిలబెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సికింద్రాబాద్ తిరుమలగిరి పుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కంటోన్మెంట్ నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వం విధానాలపై కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత్ అదాలత్ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దళితుడిని ముఖ్య మంత్రిని చేస్తానని మోసం చేసిన ముఖ్య మంత్రి కేసిఆర్‌కు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దళితులకు అన్యా యం చేశాడని, దళితుల ప్రయోజనాలను కాల రాస్తున్నాడని ఎస్సీసబ్ ప్లాన్‌కు రావాల్సిన నిధులను మల్లిస్తున్నాడని, దళితులకు ఇవ్వాల్సిన 3



ఆదివారం సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ లక్ష్మణ్

ఎకరాల భూమిని పంపిణి చేయడంలో కనీసం 3 వేల మందికి కూడా ఇవ్వని ముఖ్య మంత్రి కేసిఆర్ విధానాలను ఎండగట్టేందుకు దళిత అదాలత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్ తీరును, టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రజా కోర్టులో తెలియ జేయడానికి దళిత్ అదాలత్‌లను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేశాడన్నారు. రాష్ట్రంలో దళిత పోరాటాల ఫలితంగా 2013లో ఎస్సీసబ్ ప్లాన్ చట్టం తేవడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వంవ అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు కా వసు_న్నా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టా_న్ని అమలు చేయడం లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులపై దాడులు, అత్యాచారాలు నిరంతరం జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా నేరేళ్ల సంఘటన సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా దళితులపై దాడులు, అత్యాచారాలు జరిగిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమానికి దళిత్ అదాలత్ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, నగర బిజెపి అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామ్‌చంద్రారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీ.ఎస్.ఎస్.ప్రభాకర్, మాజీ మంత్రి పుష్పలీలా, బిజెపి నేతలు చింత సాంబమూర్తి, దళిత్ అదాలత్ అధ్యక్షుడు వేముల అశోక్, రాష్ట్ర కార్యదర్శి అశోక్, కార్యదర్శి జాజుల గౌరి, సీనియర్ జర్నలిస్టు ఎస్.కుమార్‌లతో పాటు వందలాది మంది బిజెపి కార్యకర్తలు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

అప్పు లేకుంటేనే పాస్‌పుస్తకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: వాణిజ్య, సహకార, ప్రైవేటు ఆర్థిక సంస్థల్లో పంట రుణం లేదా భూమిని కుదువ పెట్టి రుణాలు తెచ్చుకున్న రైతులు తమ భూములకు కొత్త పాస్ పుస్తకాలు పొందాలంటే కచ్చితంగా నో అభ్యక్షన్ పత్రం (ఎన్‌ఓసీ) సమర్పించాల్సి ఉంటుంది. ఏ బ్యాంకులో రుణం తీసుకున్నారో ఆ బ్యాంకు నుండి ఈ ఎన్‌ఓసీ తీసుకుని అధికారులకు సమర్పిస్తేనే కొత్త పట్టదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఏడాది జనవరి 26వ తేదీ నుండి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం రుణాలు తీసుకున్న రైతులు విషయంలో మాత్రం ఎన్‌ఓసీ మెలిక పెట్టాలని నిర్ణయించింది. భూ రికార్డుల ప్రణాళన ఈనె 31వ తేదీ నాటికి పూర్తి కానుండడంతో ఆ రికార్డుల ఆధారంగా కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేసే విషయమై ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందిస్తోంది. కొత్త పాస్ పుస్తకాల కోసం రైతులు ఎటువంటి దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. రికార్డుల ప్రక్షాళన పూర్తి అయిన తర్వాత ప్రభుత్వమే రైతుల ఇళ్లకు కొరియర్ ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపుతుందని అధికారులు చెబుతున్నారు. పాస్ పుస్తకాల కోసం రైతులు ఎక్కడకూ వెళ్లాల్సిన పనిలేకుండానే ఈ చర్యలు తీసుకోనుంది. కాగా ఇది బ్యాంకుల్లో ఎలాంటి రుణాలు లేని భూములున్న రైతులకు మాత్రమే వర్తించుతుందని అధికారులు అంటున్నారు. బ్యాంకుల్లో పంట రుణాలు లేదా ఇతర రుణాలు తీసుకుని ఉంటే మాత్రం రైతులు ఆ రుణాలను చెల్లించి బ్యాంకుల నుండి ఎన్‌ఓసీ తెచ్చుకుని తహసీల్దార్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఈ లెక్కన ప్రస్తుత ఖరీఫ్ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 26.90 లక్షల మంది రుణాలు తీసుకున్న రైతులు, అంతకు ముందు రుణాలు తీసుకున్న వారు కచ్చితంగా బ్యాంకుల నుండి ఎన్‌ఓసీలు తెచ్చుకోవాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే పాస్ పుస్తకంపై తహసీల్దార్ డిజిటల్ సంతకం చేస్తారు. అప్పుడు కూడా ఎలాంటి దరఖాస్తు లేకుండానే రైతు ఇంటికి పాస్ పుస్తకం వస్తుందని చెబుతున్నారు. మరోపక్క కొత్త పాస్ పుస్తకాల ప్రచురణ విషయంలో ప్రభుత్వం తర్జనభర్జనలు పడుతున్నట్లు తెలియవచ్చింది. అత్యంత పగడ్బందీగా రూపొందిస్తున్న పాస్ పుస్తకాలను ప్రచురించి జారీ చేసే అధికారం తహసీల్దార్లకు ఇవ్వాలా లేక ప్రభుత్వమే ప్రచురించి రైతులకు నేరుగా పంపాలా అనేదానిపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. ఒకవేళ తహసీల్దార్లకు అధికారం ఇస్తే మాత్రం మంజూరుతో పాటు, పబ్లిషర్ సంతకం కూడా వారికే ఇవ్వాలని లేదంటే సీసీఎల్ఏ నుంచి పంపించాలని ఆలోచన చేస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

పౌరసరఫరాలో అక్రమాలకు అడ్డుకట్ట

ఫలిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రయోగం -843 ప్రాంతాల్లో తనిఖీలు,

దాడులు -క్రిమినల్ కేసులు 71, 6ఏ కేసులు 165 నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: నిత్యవసర సరుకులు ప్రధాన రేషన్ బియ్యంలో అక్రమాలను అడ్డుకునేందుకు పౌరసరఫరా శాఖ చేసిన ప్రయోగాలు విజయవంతం అవుతున్నాయి. యేడాది క్రితం ఎస్‌పి ర్యాంకు పదవి విరమణ చేసిన పోలీ సుల నేతృత్వంలో ఏర్పాటుచేసిన నిఘా వ్యవస్థతో పౌరసరఫరాలో అక్రమాలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అంది స్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేస్తున్నారని చెప్పొచ్చు. పౌరసఫరాశాఖలో జరుగుతున్న అక్రమాలు, రేషన్ బియ్యం దారిమళ్లింపులో నిఘా వ్యవస్థలేని లోటును గుర్తిం చి నిఘా వ్యవసథను ఏర్పాటు చేశామని పౌర సరఫరశాఖ కమిషనర్ సి.వి.ఆనంద్ తెలిపారు.

తనిఖీ	సంఖ్య	6ఎ కేసులు	క్రిమినల్ కేసులు
ఎంఎల్‌ఎం పాయింట్లు	144	1	1
రేషన్ దుకాణాలు	78	35	7
ఎల్‌పిజి ఔట్‌లెట్స్	17	2	-
పెట్రోల్ బంకులు	8	-	-
మధ్యాహ్నభోజన పథకం పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్సియల్ స్కూళ్లు	117	-	-
వాహనాలు, రైళ్లు, ఇతర మార్గాల ద్వారా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన రేషన్ బియ్యం	163	99	52
మొత్తం	843	165	71

నిత్యావసర సరుకులు ప్రజాపంపిణీ వ్యవస్థలో అవినీతిని నిరోధించడానికి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్టవేయడానికి, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్ల ఆగడాలను అరికట్టడానికి, నాణ్యత విషయంలో రాజీపడకుండా చూడడానికి పదవి విరమణ చేసిన పోలీసు అధికారులతో పాటు రెవెన్యూ, కమర్షియల్ టాక్స్ తదితర విభాగాలకు సంబంధించిన 20 మందితో ఐదు బృందాలుగా ఎన్‌ఫోర్స్ బృందాన్ని గత యేడాది ఫిబ్రవరి 1వ తేదిన ఏర్పాటు చేశారు. గత యే డాది కాలానికి ఈ విభాగం నిర్వహణకు రూ.1.25కోట్లు ఖర్చు చేస్తుండగా, పౌరసరఫరా శాఖకు రూ.500కోట్ల మేరకు అక్రమాలను నియంత్రిస్తున్నారు. వీరిని నియమించుకోవడానికి రెండు రెలలుగా కసరత్తుచేసి, నిజాయితీ, నిబ ద్దత, పనిసామర్థ్యం ఉద్యోగుల గల చరిత్ర వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కాంట్రాక్టు విధానంలో నియమించడం చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. నిత్యావసరుకులు దారిమళ్లకుండా చూడటం, ప్రభుత్వ, ప్రైవేటు గోదాముల తనిఖీ, స్టేజ్-1, స్టేజ్-2 రవాణా తనిఖీలు, ఈ పాస్ యంత్రాలు వాడకానికి ముం దు, తరువాత లావాదేవీల్లో వచ్చిన మార్పులు, జిపిఎస్ పనితీరు, సప్లై చైన్ మేనేజ్‌మెంట్ వంటి బాధ్యతలను ఈ బృందాలు నిర్వర్తిస్తున్నారు. ఈ బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి కేసులు కూడా బుక్‌చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్లకు, పౌరసరఫరాల సంస్థకు నివేదిక అందజేస్తున్నాయి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు వాటిపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. 2017 ఫిబ్రవరి నుంచి 2018 జనవరి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మం డల స్థాయి గోదాములు, రేషన్ దుకాణాలు, సిఎంఆర్ మిల్లులు, మధ్యాహ్న బోజ నం కోసం సన్నబియ్యం అందుకునే సంస్థలు, హోటళ్లు, ఆశ్రమ పాఠశాలలు, ఎల్‌పిజి గోదా ములు, ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం రవాణా చేస్తున్న వాహనాలు, రైళ్లు వంటి పలు ప్రదేశాల్లో 843 ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు. రూ.3.60కోట్ల విలువైన 12,915 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 2,619 క్వింటాళ్ల సిఎంఆర్ దాన్యాన్ని, అక్రమంగా నిల్వ ఉంచిన రూ.3.90లక్షల విలువ గల చక్కెర, ఎల్‌పిజి సిలిండర్లు, కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. 165 మందిపై 6ఎ కేసులు, 71 మందిపై క్రిమినలు కేసులు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ బృందాల ఆకస్మిక తనిఖీలు, దాడుల తో ధాన్యం, సన్నబియ్యం, రేషన్ బియ్యంలో రూ.6.39కోట్ల మేరకు అక్రమాలను, తరుగు నివారించగలిగారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిఘాతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ముగ్గురిపై ఆయా జిల్లా కలెక్టర్లు పిడి కేసులను నమోదు చేశారు. బియ్యం అక్రమ రవాణా కూడా తగ్గుముఖం పట్టింది. మిల్లర్ల నుంచి రావాల్సిన సిఎంఆర్‌ను కూడా పూర్తిస్థాయిలో రాబట్టగలుగు తున్నారు. తరచూ రైస్ మిల్లులను తనిఖీచేసి ప్రభుత్వ ధాన్యంఉందా, సిఎంఆర్ సకాలంలో ప్రభుత్వానికి అప్పగిస్తున్నారా? అంటూ పరిశీలన చేస్తున్నారు.

తప్పు చేస్తే తప్పించుకోలేరు: కమిషనర్ సివి ఆనంద్

మండలస్థాయి గిడ్డంగులు, రేషన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు, దాడు లతో చాలా వరకు పనితీరు మెరుగుపడిందని కమిషనర్ సివి ఆనంద్ అన్నారు. బియ్యం అక్రమ రవాణాను నియంత్రించడం సఫలమయా ్యమని, తప్పుచేస్తే తప్పించుకోలేమనే భయాన్ని క్రియేట్ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

నేడు ఐఎన్‌టియుసి నేతలతో ఉత్తమ్ భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమ వారం కాంగ్రెస్‌పార్టీ అనుబంధ కార్మిక విభాగం ఐఎన్‌టియుసి నేతలతో భేటీ కాను న్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులతో జాతీయ ఉపాధి హామీ పనులు కూలీల గురించి చర్చించనున్నట్లు తెలు స్తోంది.

ప్రభుత్వ హామీలు ఏమయ్యాయి: మల్లురవి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని టిపి సిసి ఉపాధ్యక్షులు మల్లురవి విమర్శించారు. ఆది వారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో మిషన్ భగీరథ కాళేశ్వరం ప్రాజె క్టులు బాగున్నాయని ఆర్థిక సంఘం అధికారులు చెప్పడం వింతగా ఉందన్నారు. సిఎస్ వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, దళితులకు భూమి పతకాలు కూడా చూపించి ఉంటే తెలం గాణ పనితీరు చూపిస్తే వాస్తవాలు బయటపెడేవని అన్నారు. కమిషన్లు వచ్చే మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులు చూపించి తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. దళిత, గిరిజన,బిసి మైనా ర్టీలు నాలుగేళ్లుగా ఫీజు రియెంబర్సు మెంట్ డబ్బులు ఇవ్వకుండా విద్యార్థులను విద్యుకు దూరం చేశారని ఆరోపించారు.

రైతులు మద్దతు అడిగితే జైల్లో పెట్టి కేసులు పెట్టినా ఈ పాలకుల తీరు చూపిస్తే బాగుండేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను విస్మరించి డబ్బులు వచ్చే పథకా లకే మొగ్గుచూపుతోందని మల్లు రవి ఆరోపించారు.

వార్త

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

కఠిన నిర్ణయాలతోనే రైతుకు మేలు



ఈదర శ్రీనివాసరెడ్డి
ప్రిన్సిపాల్

ఈ ఆర్థిక సంవత్సరం 2017-18గాను దేశ స్థూలజాతీయోత్పత్తి (జిడిపి)ని మన ఆర్థిక శాస్త్రవేత్తలు 6.5శాతంగా అంచనా వేస్తున్నారు. ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో ఇది తక్కువగా నమోదయిన జిడిపి వృద్ధి. నిరాశజెందిన కేంద్ర ప్రభుత్వం తక్షణం వృద్ధిరేటు వేగం పెంచి దేశీయంగా ఉద్యోగ కల్పనకు పెద్ద పీట వేయడానికి ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించింది. ఆ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది ఏమిటంటే జిడిపి పతనానికి ముఖ్య కారణం దేశవ్యాప్తంగా రైతుల వ్యవసాయ ఆదాయం తగ్గటమే. వ్యవసాయరంగంలోని సంక్షోభాన్ని అధిగమించడానికి తక్షణ చర్యలు చేపట్టి 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయడానికి ప్రణాళికలు రూపొందించాల్సిందిగా నిర్ణయించారు. 2008, ప్రపంచ ఆర్థికాభివృద్ధి నివేదిక ప్రకారం వ్యవసాయరంగంలో ఆదాయం రెండు,మూడింతలు పెరిగినట్లయితే వ్యవసాయేతరరంగాల్లో ఆదాయవృద్ధి అంతగాలేకపోయినా దారిద్ర్య నిర్మూలనను అనుకున్నంత వేగంగా జరుపవచ్చు. ఎందుకంటే దేశంలోని 47 శాతం కార్మికులు వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు. 2016-17లో 49 శాతం వృద్ధి రేటుతో ఉన్న వ్యవసాయ జిడిపి 2017-188 వచ్చే సరికి పెరుగుదల కేవలం 2.1 శాతంగా నమోదయ్యింది. 1995-96లో దేశ జిడిపి 5.2 శాతంఉండగావ్యవసాయ వృద్ధి2.4శాతంగా ఉంది. 2003-2004 లో సైతం దేశ జిడిపి ఆరు శాతం ఉన్నప్పుడు వ్యవసాయవృద్ధి 2.9శాతం ఉంది. యుపిఏ ప్రభుత్వ హయాంలో సైతం (2013-2014) జిడిపి 1.9 శాతంగా వ్యవసాయ వృద్ధి 3.7 శాతం. 1991 నుండి 2014 వరకు వ్యవసాయరంగం వాటా 50 శాతంగా వుంటూ వస్తూనేవలను నిలుపుకుంటూ వస్తోంది.కానిగత నాలుగేళ్లలో 7.2శాతంగా వ్యవసాయవృద్ధి 1.9శాతానికి దిగజారిపోవడం వల్ల వ్యవసాయరంగం తన ఉనికి కోల్పోయే ప్రమాదంలో పడుతోంది.

ఎప్పుడైతే వ్యవసాయరంగం బలహీనమైన వృద్ధిని కనబరుస్తుందో, వ్యవసాయ వాణిజ్య మిగులు (ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసం) కూడా క్షీణిస్తుంది. 2004-05లో యు.పి.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మిగులు 3.6 బిలియన్ డాలర్లు ఉండగా 2013-14 నాటికి ఏడు రెట్లు పెరిగి 25.5 బిలియన్ డాలర్లు అయింది. కాని 2016-17కి వచ్చే సరికి రూ. 8.2 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈమిగులు ఇటువంటి పరిణామాలు ఇటు వ్యవసాయరంగానికి అటు దేశ ఆర్థికవృద్ధికి గొడ్డలి పెట్టని చెప్పుకోవచ్చు. ఈ పరిస్థితులను కూడా ఎవ్వరూ అని విశ్లేషించి ఎవ్వరో ఒకరి మీద నెపం నెట్టడానికి గత ప్రభుత్వాల హయాంలో వృద్ధిరేటు బాగుందని గణాంకాలు నిరూపిస్తున్నాయి. పోనీ ప్రకృతి సహకరించలేదా అంటే 2017లో రుతుపవనాలు ఖరీఫ్ పంటలకాలంలో తమ వంతు సహకారం అందించాయి. పంట దిగుబడి అనుకున్న దానికంటే ఎక్కువగానే లభించింది. అయినా కూడా వాటాలార్కెట్లలో రైతులు ఆందోళనలు చేయడం ప్రారంభించారు. ఇనా సరైన గిట్టుబాటు ధరలు దొరకలేదు. ఖరీఫ్ కాలంలో పండేఉల్లి, బంగాళ దుంప, నూనెగింజలు, పత్తి, పప్పుధాన్యాలు వంటి వాటి మార్కెట్ ధరలు అమాంతం పడిపోవడంతో ఆందోళన ప్రారంభించారు. 2014 లో అధికారంలోకొచ్చే పంటలకు గిట్టుబాటు ధరలు 50 శాతం లాభం వుండేటట్లు చూస్తాం అని మాటయిచ్చిన ప్రభుత్వాలు, మాట నిలుపుకోవడంలో విఫలమయ్యామని చెప్పవచ్చు. 2017-18 బడ్జెట్‌లో వ్యవసాయరంగ అభివృద్ధికోసం అనేక జాగ్రత్తలు తీసుకున్నారు. దీర్ఘకాల నీటిపారుదల కోసం 40వేల కోట్ల రూపాయలు, చిన్ననీటి పారుదల వ్యవస్థ కోసం 5000 కోట్ల రూపాయలు, పాలడైరీల అభివృద్ధికి 8000కోట్లు, నాబార్డ్‌కు కేటాయించింది. 2019 నాటికి 99 భారీ, మధ్యస్థాయి నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఇప్పటికీ కేవలం వాటిలో 10 మాత్రమే పూర్తి చేశారు. ఇక చిన్న నీటిపారుదల నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఖర్చుకాకపోగా, పాలడైరీల అభివృద్ధికి నిధులు ఇటీవలే విడుదలచేశారు.ఇటువంటి నిర్లక్ష్యపు ధోరణితో వ్యవసాయరంగ అభివృద్ధి తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందనుకోవడం అత్యాశేఅవుతుంది.

కొత్త సంవత్సరంలోనయినా నీటిపారుదల, డైరీల అభివృద్ధి పంటల బీమా పథకాలకు కేటాయించిన నిధులు వెంటనే విడుదలయ్యేటట్లు చూస్తేనే కాని ఈ పరిస్థితిలో మార్పురాదు. కాబినెట్ సబ్ కమిటీ ద్వారా వ్యవసాయ వాణిజ్య కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ మార్కెట్ ధరలు స్థిరంగా ఉండేటట్లు చూడాలి. వ్యవసాయ మార్కెటింగ్ విధానంలో సమూల మార్పులు తీసుకురావడం వల్ల దేశవ్యాప్తంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తి జరుగుతుంది. మార్కెటింగ్ సాఫ్ట్‌వేర్ 'ఇ-నామ్‌ను మరింత అభివృద్ధి పరిచి పంట నాణ్యతను పరీక్షించడం గ్రేడింగ్ చేయడం, సరైన ధర నిర్ణయించడం వంటి సదుపాయాలను అందులో ఇమడ్చటం ద్వారా వివాదాలను త్వరగా పరిష్కరించడానికి సాధ్యపడుతుంది. 'ఆపరేషన్ ఫ్లడ్' ద్వారా ఎలా అయితే మధ్య దళారీలను నిర్మూలించి పాల ఉత్పత్తి దారులను నేరుగా, పాల సరఫరా కేంద్రాలకు వినియోగదారులతో కలపటం జరిగిందో అదే విధంగా 'ఆపరేషన్ నెజ్జీస్ టాప్' అనే అత్యవసర కార్యక్రమాన్ని రూపొందించి వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంస్థలను వ్యవసాయ మార్కెట్లలో నేరుగా అనుసంధానించగలిగితే రైతులకెంతో మేలు జరుగుతుంది. నాబార్డ్ ద్వారా 2000 వ్యవసాయ ఉత్పత్తిదారుల సహకార సంస్థలను ఏర్పరచడం జరిగింది. ఇదే విధానాన్ని కూరగాయలు, పళ్ల తదితర ఇతర ఉత్పత్తులు కూడా పొడిగించవచ్చు.

నీతి ఆయోగ్ కూడా ఈ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టి మూడు నూతన అంశాలతో కూడిన నూతన నివేదికను కేంద్ర ప్రభుత్వం ముందుంచింది. అందులో మొదటిది, దేశం మొత్తాన్ని ఒకే మార్కెట్ కింద పరిగణించడం. ఇప్పటి దాకా వివిధ రాష్ట్రాల్లో వందలాది మార్కెట్లు రకరకాల మార్కెట్‌ధరలతో కొనుగోళ్లు జరుపుతున్నాయి. ఇక ముందు దేశవ్యాప ంగా ఒకే మార్కెట్ కింద పరిగణించి ఒకే ధరనిర్ణయించడం జరుగుతుంది. ఇప్పటి దాకా పాలు, గుడ్లు, మాంసం వంటి పశు సంబంధిత ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా ఒకే మార్కెట్‌గా పరిగణించబడుతోంది. అదే విధంగా ధాన్యం, గోధుమలు, పప్పు ధాన్యాలు, నూనెగింజలు తదితర ఆహార ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా ఒకే సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడికోవెళ్లి తమ ఉత్పత్తులను అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యాపారులు కూడా రైతుల దగ్గర తక్కువ ధరకు కొన్ని వేరొక ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్మే అవకాశాలు కూడా తగ్గుతాయి. ఇప్పుడున్న వ్యవసాయ మార్కెట్లు, మార్కెట్ యార్డుల ద్వారా ఆహార ధాన్యాలు, కూరగాయల అమ్మకాలు, కొనుగోళ్లను వేరు చేయాలి. ప్రైవేట్ మార్కెట్ యార్డులను ప్రోత్సహించి, రైతులకు స్వేచ్ఛనిచ్చినట్లయితే పోటాపోటీగా మార్కెట్‌ధరలు పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రైవేట్ మార్కెట్ యార్డుల ఏర్పాటుకు సరైన విధివిధానాలు రూపొందించాల్సి ఉంది. లేకపోతే రైతులు మరింతగా మోసపోయే అవకాశం ఉంది. మార్కెట్‌యార్డులు ఏర్పాటు చేయడం అంటే అంత తేలికైన విషయమేమీకాదు. ముందు స్థల సమస్య ఏర్పడుతుంది. ప్రైవేట్ వ్యక్తులు వందల ఎకరాలు లభ్యం అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటారు గాని మార్కెట్ యార్డులు ఏర్పాటు చేస్తారా అనేది ఆలోచించాల్సిన విషయమే. ఒకవేళ రాయితీపై స్థలం సమకూర్చినా, సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించినా ఎంతవరకు ఈ ప్రైవేట్ మార్కెట్టు యార్డులు రైతులను ఆదుకుంటాయనేది ప్రశ్నార్థకమే. ఇంత వరకూ ఏ రాష్ట్రంలో కూడా ఈ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరోపక్క వ్యవసాయ ఉత్పత్తులను అత్యవసర వస్తువుల చట్టం నుండి తప్పించినట్లయితే వాటి కొనుగోళ్ల కోసం అంతర్జాతీయ సంస్థలు దేశీయ మార్కెట్లో ప్రవేశించే అవకాశం ఉంది. దీని వల్ల మార్కెట్ ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. 2003లో వాజ్‌పాయి ప్రభుత్వం ఇటువంటి విధానం అవలబించడం వల్ల ఆస్ట్రేలియా గోధుమ బోర్డు వంటి సంస్థలు మనదేశ ప్రధాన మార్కెట్లలో ప్రవేశించడం వల్ల పోటాపోటీగా రైతులకు మంచి మార్కెట్ ధరలు లభించాయి.మన పొరుగు దేశమైన చైనా కూడా గత దశాబ్దకాలంగా ఇటువంటి సంక్షోభాన్నే ఎదుర్కొంటోంది. కాని చైనా చేపట్టిన అనేక చర్యల వల్ల 2016 నాటికి తన వ్యవసాయ మార్కెట్ విలువను 100 మిలియన్ మార్కును చేరుకుంది. అదే సమయంలో మన వ్యవసాయ మార్కెట్ విలువ కేవలం 20 మిలియన్ మాత్రమే. మార్కెట్ ధరలు స్థిరంగా ఉండని వ్యవసాయ ఉత్పత్తులను పండించడానికి స్వస్తి పలకటం, నిపుణులైన వారి సలహాలతో డిమాండ్ వున్న కొన్నిపంటలపైనే దృష్టికేంద్రీకరించడం, వ్యవసాయ ఉత్పత్తులను హేతుబద్ధీకరించడం వంటి కొన్ని కఠిననిర్ణయాలు తీసుకోవడంవల్ల ఇది సాధ్యమయింది. ఇదే తరహాలో మనదేశం లోని రైతాంగం కూడా మార్కెట్ ధరలు స్థిరంగా ఉండని పంటలకు దూరంగా ఉండడం మేలు. కొంత కాలమైనా వరి, గోధుమలు, చెరకు, పప్పు ధాన్యాల వంటివాటికి దూరంగా వుంటేనష్టాల నుండి గట్టెక్కవచ్చు. నూనెగింజలు, పత్తి, బాసుమతి బియ్యం, సుగంధద్రవ్యాలు వంటి వాటిపై దృష్టిసారిస్తే రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ఒకసారి కనుక స్థిరమైన మార్కెట్లు ఏర్పడితే ప్రభుత్వం ఇతర పంటలపై దృష్టి పెట్టడానికి వీలు కలుగుతుంది. చైనా ఇదే తరహా విధానాన్ని అమలుపరిచి నూనెగింజల ఉత్పత్తిలో స్థిరమైన మార్కెట్‌ను ఏర్పరుచుకోగలిగింది. మరోపక్క స్టాక్ మార్కె ట్ స్పెక్యులేటర్ల చెర నుండి మార్కెట్లను విడిపించాల్సిన అవసరం కూడా ప్రభుత్వం మీద ఉంది. మార్కెట్లు స్థిరమైన వృద్ధిని కనబరిచే వరకు బట్వాడా ఆధారిత ఒప్పందాలను మాత్రమే అంగీకరించాలి.ఇదే విధానం చైనా కూడా అవలంభించింది. వస్తుమార్పిడి విధానంలో భౌతికంగా వస్తువులను బట్వాడా చేయడం ద్వారా ఊహాతీత ధరలు అరికట్టగలిగింది. అదే సమయంలో చైనా తన ప్రభుత్వ వ్యాపార సంస్థలను కూడా వ్యవసాయరంగంలో వ్యాపారాలు చేయడానికి ప్రోత్సహించడం ద్వారా వాటి ద్వారాలభించిన సమాచారంతో వ్యవసాయ రంగంలో పెను మార్పులు చేయడానికి అవకాశం ఏర్పడింది. చైనా జాతీయ ధాన్యాలు, నూనెలు వ్యవసాయోత్పత్తుల కార్పొరేషన్ ద్వారా భారీ ఎత్తున కొనుగోళ్లు చేయడం వల్ల అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దారుగా అవతరించింది. ఇదే విధంగా మనదేశంలో(ఎఫ్‌సిఐ)భారత ఆహారసంస్థ, రాష్ట్రవ్యాపార సంస్థ (ఎస్‌టిసి) వంటి సంస్థల ద్వారా వ్యవసాయ వ్యాపారాలను చేయించగలిగింది. కొంతవరకు మార్కెట్లను స్థిరీకరించవచ్చు. 2003లో వాజ్‌పాయి ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలు మళ్లీ తీసుకోవాలి.వీటిని వెంటనే అమలు పరిస్తే తప్ప2022 నాటికి 200 మిలియన్ మార్కెట్లను మనదేశం చేరుకోలేదు. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామని చేసిన వాగ్దానం నీటి మీద రాతలాగే మిగిలిపోతుంది.

భూ ఆక్రమణలకు అంతం లేదా?


శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలంటారు. భూముల విషయంలో భద్రత కల్పించేందుకు పాలకులు ఎంతటి చర్యలు తీసుకుంటున్నా మరెన్ని చట్టాలు చేస్తున్నా నిబంధనలు కఠినతరంగా మారుస్తున్నా అక్రమార్కుల మోసాలను నిరోధించలేకపోతున్నారు. నిన్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నేడు హైదరాబాద్ శివారులోని అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఉన్న దాదాపు వంద కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అక్రమార్కుల పాలైందనే వార్తలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. ఏకంగా అటు అమరావతి రాజధానిలోనూ, ఇటు హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఈసంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తున్నది. సాక్షాత్తు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఉన్నతాధికారులు అందరూ ఉండే ప్రాంతంలో ఈ దోపిడీ చోటు చేసుకోవడం అక్రమార్కులు ఎంత బరితెగించిపోతున్నారో చెప్పకనే చెబుతున్నది. అటు దేశ వ్యాప్తంగా కానీ, ఇటు తెలుగురాష్ట్రాల్లో కానీ న్యాయస్థానాల్లో ఉన్న కేసుల్లో అధికశాతం భూమికి సంబంధించినవే.దశాబ్దాల తరబడి కోర్టుల్లో వివిధ స్థాయిల్లో ఉన్నాయి. అసలురిజిస్ట్రేషన్ విధానంలోనే లోపాలు ఇందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు.గతంలో కంటే ఇప్పుడు ఎన్నో మార్పులు చేశారు. నిబంధనలను మార్చారు. అయినా ఈ అక్రమాలు ఆగడం లేదు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దస్త్రాల ప్రక్షాళన, సర్వే, ఆ తర్వాత ఎలాంటి మార్పులకు అవకాశం లేకుండా పాస్‌బుక్‌ల పంపిణీ, కొంతలో కొంత నివారిస్తుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరొకపక్క దేశవ్యాప ్తంగా ఉన్న భూసమస్యల పరిష్కార దిశగా నీతిఆయోగ్ పలు కీలక చర్యలు తీసుకుంటుందని నీతి ఆయోగ్ లాండ్ పాలసీ సెల్ ఛైర్మన్ డాక్టర్ తేజ్ ముల్‌హక్ ప్రకటించారు. పటిష్టమైన భూ యాజమాన్య హక్కు వ్యవస్థ (టైటిల్ గ్యారంటీ సిస్టమ్) ఏర్పాటుకు అతి వేగంగా అడుగులు వేస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. వాస్తవంగా భూమికి సంబంధించిన పూర్తి భద్రత యాజమాని హక్కులు కల్పించే ఈ టైటిల్ గ్యారంటీలో ఎన్నో లోపాలున్నాయి. మనదేశంలో ఇండియన్ ఎవిడియన్స్ చట్టం 1892కింద యాజమాన్యపు హక్కులు పూర్తిగా నిర్ధారణ కాదు. 1908 ఇండియన్‌రిజిస్ట్రేషన్ చట్టం టైటిల్ రిజిస్టర్ చేసే అవకాశం లేదు. కేవలం దస్త్రాలను మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తారు. అంతేకాదు ఆస్తిలావాదేవీల న్యాయబద్ధత గురించి కూడా స్పష్టత లేకపోవడమే అనేక వివాదాలు తలెత్తుతున్నాయి. మరొక కోణంలోచూసినా భూముల సర్వేదాదాపు ఎనిమిదిదశాబ్దాల క్రితం 1936 లో జరిగింది. ఆ తర్వాత భూములు విభజన అయినా పేర్లు మారినా, బైనెంబర్లు వేసుకుంటూ కొనసాగుతూ పోయారు.మొత్తం అంతా గందరగోళంగా తయారైంది. నిజామాబాద్ జిల్లాలో 1987లో ఒకసారి ప్రయోగాత్మకంగా సర్వే జరిగినా అదిఅసంపూర్తిగానే మిగిలిపోయింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అటు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఈ భూముల విషయంలో తీసుకుంటున్న చర్యలు సంకల్పం మంచిదే. సమర్థించవలసిందే. ఇది అమలు అయితే ఎన్నో వివేదాలకు,అవకతవకలకు తెరపడుతుంది. భూ వివాదాల కారణంగా జరుగుతున్న నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టవచ్చు.కోట్లాదిరూపాయల వ్యయం అయినా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఊరట కలిగిస్తుంది. అయితే ఇందులో కూడా లొసుగులు, లోపాలు వెతికి ఈ అక్రమార్కులు సొమ్ము చేసుకునే అవకాశాలు లేకుండా పకడ్బందీగా ఈ పాస్‌బుక్‌లు తయారు కావాలి. వాస్తవంగా గతంలో భూములు,ఇతర స్థిరాస్తులు పంపకాలు కానీ, క్రయవిక్రయాలు కానీ అన్నీ గ్రామపెద్ద మనుషుల సమక్షంలో తెల్లకాగితంపై రాసుకునేవారు. గ్రామాధికారుల వద్ద రికార్డులను మార్పులు చేయించుకునేవారు. ఏడాది ఒసారి రెవెన్యూ జరిగే ఈ రివిజన్ కార్యక్రమంలో ఏమైనా ఉంటే అధికారులు గ్రామానికే వచ్చి పెద్దల సమక్షంలో మార్పులు చేసేవారు.ఒకరి భూమి ఒకరు అమ్మడం కానీ, ఆ మేరకు పత్రాల జారీ జరిగేదికాదు. ఆనాటి నైతిక విలువలు అవి.మారుతున్న కాలానుగుణంగా ఈ పద్ధతిలో వివాదాలు అక్కడక్కడ చోటుచేసుకోవడంతో చట్టబద్ధత కల్పించేందుకు తెల్లకాగితాలపై కాకుండా ప్రభుత్వం వద్ద నుండి స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి వాటిపై క్రయవిక్రయాలకు సంబంధించిన రాతకోతలన్నీ జరగాలనే ఉద్దేశ్యంతో 1899 జూలై ఒకటిన ఆనాటి బ్రిటిష్ పాలకులు ప్రభుత్వ స్టాంపుల రిజిస్ట్రేషన్ చట్టాన్ని ప్రవేశపెట్టారు.ఆ స్టాంపు పత్రాల్లో ఎవరు కొన్నారు? ఎప్పుడు కొన్నారు? తదితర వివరాలు అన్నీఉండటంతో మార్చే అవకాశం లేకపోవడం అది రానురాను దీనికి చట్టబద్ధత ఉందని హక్కులు ఏర్పడతాయని ప్రజల్లో విశ్వాసం పెరిగింది. దాంతో స్టాంపుల కొనుగోళ్లు పెరిగిపోయాయి. పెరిగిన అవసరాలకు అనుగుణంగా స్టాంపులు సరఫరా చేయడంలో ఆనాటి పాలకులు విఫలమయ్యారు.డబ్బురూపంలో చెల్లించవచ్చునని చట్టంలోని 41సెక్షన్‌కు సవరణచేశారు. ఇలా మార్పులు చేర్పులు చేసుకుంటూ వెళ్లారు. కానీ ఈ స్టాంపుల స్థానంలో నకిలీవి ప్రవేశించాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ స్టాంపులు ముద్రించడంలో ఆరితేరిపోయారు. ఏవి అసలువో, ఏవి నకిలీవో తెలియని విచిత్ర పరిస్థితి ఏర్పడింది.ఇలా ప్రభుత్వం చేపట్టే చర్యలు, చట్టాలు, నిబంధనలు కొన్నిలోపాలను, లొసుగులను ఆసరాగా చేసుకొని ఈ అక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. వీటన్నింటిని అధిగమించేవిధంగా ప్రభుత్వ విధానాలుండాలి. చట్ట ప్రకారం ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆ వ్యక్తికి ఆ ఆస్తిపై పూర్తి యాజమాన్యపు హక్కులు కల్పించాలి. ఆయనకు తెలియకుండా సంబంధిత డాక్యు మెంట్ లేకుండా మరొకరు ఆస్తిని విక్రయించడానికి వీలులేకుండా చట్టాన్ని కట్టుదిట్టం చేయాలి. దానిని ఎవరైనా అతిక్రమిస్తే టాడాను తలపించే క్రిమినల్ చర్యలు చేపట్టాలి.

అందరికీ భద్రత కల్పించడం ప్రభుత్వం కనీస బాధ్యత. సమాజంలో ప్రశాంతతను చెదరగొడుతూ తుపాకీని నమ్మే వారికి తుపాకీ భాషలోనే సమాధానం చెప్పాలి.



- యోగి ఆదిత్యనాథ్
ఉత్తరప్రదేశ్ సీఎం

అయోధ్యలో రామ మందిర నిర్మాణానికే ప్రజలు బిజెపికి అధికారం అప్పగించారు. ట్రిపుల్ తలాక్‌పై చట్టాలు చేయడానికి కాదు.



- ప్రవీణ్ తొగాడియా
వి.హెచ్.పి వర్కింగ్ ప్రెసిడెంట్

ప్రజావాక్కు

బందీ అవుతున్న బాల్యం

చిరునవ్వులు చిందిస్తూ ఆటపాటలతో కాలక్షేపం చేయాల్సిన బాలలు బతుకుపోరులో నలిగిపోతున్నారు. అక్షరాలు దిద్దాల్సిన వయసులో ప్రమాదకర పరిస్థితుల్లో పనులు చేస్తున్నారు. హోటళ్లలో, కార్ఖానాలలో ఎక్కడ చూసినా పనులు చేస్తూ పిల్లలు కనిపిస్తున్నారు. సీజన్‌లో వ్యవసాయ పనులు కూడా చేస్తూ దర్శనమిస్తున్నారు.ఇప్పుడిప్పుడే అభాగ్య బాలల భవితవ్యంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. కాని బాల కార్మికుల సమస్యపై సమగ్రఅవగాహన లోపించింది. కొందరు సామాజిక కార్యకర్తలు బాలకార్మికులను పరిశ్రమల్లో నిషేధించాలంటున్నారు. దీనివల్ల సమస్య పరిష్కారంకాదు. కష్టం చేసి పొట్టనింపుకుంటున్న బాలలు వీధిన పడతారు. అసహాయులైన పిల్లలకు కూడు, గూడు బట్ట అందించి నాలుగు అక్షరాలు నేర్పి వారి జీవితాలను చిగురింపచేయాలి.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు పెరగడం ఆందోళన కలిగించే పరిణామం. కార్పొరేట్ కళాశాలల పోకడలపై 2010లో ఒక కమిటీ సిఫారసులు చేయగా, అవన్నీ బుట్టదాఖలు అయ్యాయి.ముక్కుపచ్చలారని పసిమొగ్గలు చదువుల పేరిట కలిగే ఒత్తిళ్లను భరించలేక మధ్యలోనే తనువు చాలించడం బాధాకరం.ఇటువంటి ఆత్మహత్యలు నివారించేందుకు ప్రభుత్వాలు తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరంఉంది. ఇంటర్మీడియేట్‌లో విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మాత్రమే గ్రూపుల ఎంపిక జరగాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ప్రయాణీకులపై ఆంక్షలు

ఇష్టానుసారంగా ప్రవర్తించే విమాన ప్రయాణీకులపై ఆంక్షల కొరడాఝుళిపిస్తూ కేంద్రపౌరవిమానయాన మంత్రిత్వ శాఖ వెలువరించిన కఠినతరమైన మార్గదర్శకాలు స్వాగతించదగ్గవి.ఒక్క నిమిషం ఆలస్యంగా వస్తే విమానంలోని సాధారణ ప్రయాణీకులను అనుమతించని విమాన సిబ్బంది వివిపిల విషయంలో ఏం చేయలేకపోతున్నారు. ఈ మధ్య ఇద్దరు ఎంపిలపై విమాన సంస్థలు నిషేధాజ్ఞలు విధించినా కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ జోక్యంతో ఆ నిషేధం వెంటనే తొలిగిపోయింది.

-ఎన్.శేఖర్, హైదరాబాద్

పొంచివున్న సైబర్ నేరాలు

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అయిదో అంతర్జాతీయ సదస్సులో నేటి తరంలో యావత్ ప్రపంచానికి సైబర్ శత్రువుల రూపంలో పొంచివున్న ముప్పై ప్రపంచ దేశాలన్ని కలిసి కట్టుగా పోరాడాలని సంకల్పించడం ముదావాహం. పాతిక సంవత్సరాల క్రితం పుట్టిన అంతర్జాలమే కార్యస్థలిగా చేసుకుంటూ సైబర్ నేరగాళ్ల అంతకంతకూ విజృంభించడం ఆందోళన కలిగించే అంశం. సైబర్ దురాగతాల తాకిడికి అమెరికా, రష్యా బ్రిటన్, ఫ్రాన్స్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు చిగురుటాకుల్లా వణికిపోతున్నాయి. క్రితంసంవత్సరం అత్యధికంగా సైబర్ దాడులకు గురైన మొదటి పదిదేశాలలో భారత్ మూడవ స్థానంలో ఉండడంతో సంయుక్త పోరాటం చేయాలని మనదేశం పిలుపు నివ్వడం సముచితంగా ఉంది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

క్రీడలకు తగ్గుతున్న ప్రాధాన్యత

గతంలో క్రీడలకు పాఠ్యాంశాలతో సమానమైన ప్రాధాన్యత ఉండేది.శారీరక వ్యాయామం వలన వ్యక్తిత్వవికాసం వృద్ధి చెందడమే కాకుండా శారీరక, మానసిక దృఢత్వం అలవడి విద్యార్థులు అన్నిరంగాలలో అద్వితీయమైన ప్రగతి సాధిస్తారని ఎం దరో మానసిక నిపుణులు సలహాయిస్తున్నారు. అయితే విద్యకార్పొరేట్ బాటపట్టాక క్రీడలకుస్థానం లేకుండా పోయింది. విస్తారమైన మైదానాల ఊసే లేకుండా బందిభవనాలను తలపించే విధంగా విద్యాసంస్థలను రూపొందించడం, వాటికి ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం జరుగుతోంది. చదువు తలకు మించిన చదువుతో విద్యార్థులకు క్రీడల ద్వారా ఆట విడుపు లభించడం లేదు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ప్రజాధనం వృధా

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జన్మ భూమిపేరిట పదిరోజుల పాటు నానా హంగామా నడిచింది. ప్రజాప్రతినిధులు అధికార పార్టీ నేతలు స్థానిక అధికారులు పర్యటించిన సందర్భంగా గ్రామ సభల పేరిట ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేశారు. పెన్షన్లు, ఇళ్లస్థలాలు, ఇళ్లు,రేషన్ కార్డుల కోసం తరలి వచ్చిన పేదలకు నిరాశే మిగిలింది. సభల పేరిట హడావుడిగా ముగిసినా ప్రభుత్వ పరంగా అర్హులకు సహాయం దక్కిన దాఖలాలు లేవు. ఇళ్ల పట్టాలు, రేషన్‌కార్డులు, పెన్షన్ పత్రాలు పంపిణీ చేయలేదని చాలా గ్రామాల్లోజనం ఆగ్రహం చెందారు.


-వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

'కోట్ల' మత్తుకు యువత చిత్తు

పి.వెంకటేశం

ఇప్పటి యువతరంలో నూటికి ఎనభైమందయినా గుట్కా, ఖైనీ, జర్దా, మద్యం అలవాటు లేనివారు ఉండరంటే అతిశయోక్తికాదు. మొదట సరదాగా ఈ వ్యసనాలు ప్రారంభమయినా తరువాత వాటికి పూర్తిగా బానిసలుగా మారుస్తున్నాయి. ఈ మత్తుపదార్థాల వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో ఏటా కొన్ని వేల కోట్ల రూపాయల వరకు సాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో అయిదేళ్ల క్రితం ఏటాఒక్క గుట్కా వ్యాపారమే 1200 కోట్లకు చేరుకోగా ఇప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే నెలకు వెయ్యి కోట్ల రూపాయల వరకు వ్యాపారం సాగుతుందంటే ఈ వ్యాపారం ఎంత విస్తరించిందో స్పష్టమవుతుంది. 1998లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర శాసనసభ గుట్కాను నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించినప్పటికీ నిషేధం సవ్యంగా సాగలేదు. గుట్కా వినియోగం వల్ల శరీరంలో 28 రకాల విష పదార్థాలు ఒకేసారి చేరుతుంటాయని వైద్యపరిశోధకులు చెబుతుంటారు. గుట్కా వినియోగదారుల్లో 90శాతం మంది క్యాన్సర్ రోగులుగా మారుతున్నారు. దేశంలోని వయోజనుల్లో 26.7 కోట్ల మంది పొగాకు ఉత్పత్తులను విరివిగా వినియోగిస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. పొగాకు వాడకాన్ని నిర్వీర్యం చేయకుంటే 2020 నాటికి ఏటా కోటిపదిలక్షల మంది అర్థంతరంగా ప్రాణాలు కోల్పోవలసిన ముప్పు ఏర్పడుతుందని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. కొన్ని దశాబ్దాలుగా పొగాకు వ్యసనం జనాలను పట్టిపీడిస్తోంది. పొగాకు వాడకం వల్ల సంక్రమించే వ్యాధుల చికిత్సకు ఎంతో ఖర్చుపెట్టవలసి వస్తుంది. శ్రీమంతులైతే ఏదో విధంగా ఈ చికిత్స వ్యయాన్ని భరించగలుగుతారు. కానీ మధ్యతరగతి, సామాన్య కుటుంబాలు చికిత్సవ్యయాన్ని భరించలేక రానురానూ నిరుపేదలుగా మిగిలిపోవలసి వస్తోంది. ఈ విధంగా ఏటా కోటిమంది కడుపేదలుగా మిగులుతున్నారని అధ్యయనంలో తేలింది. పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్ను విధిస్తే 30లక్షల మంది వరకు పొగాకు వినియోగానికి దూరమవుతారని, మరో30లక్షల మందిని వ్యసనం నుంచి రక్షించడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం మూడేళ్ల క్రితం అంచనాలు వేసినా ఆ మేరకు అంతగా ఫలితాలు కనిపించలేదు. అయితే పొగాకు వ్యసనపరులైన వయో జనుల్లో వ్యసనపరుల సంఖ్య ఏడేళ్లలో ఆరు శాతం వరకు తగ్గిం దని ప్రభుత్వం లెక్కలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తేనే కానీ నిజానిజాలు బయటపడవు.పొగాకు నియంత్రణపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ దేశవ్యాప్తంగా 108 జిల్లాల్లో జాతీయ పొగాకు నియంత్రణ కార్య క్రమాన్ని నిర్వహించింది. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం,పొగాకు వినియోగాన్ని నిషేధిస్తూ2003లో చట్టాన్ని తీసుకు వచ్చింది. పొగాకు అమ్మకాలు, వినియోగంపై ప్రకటనలు నియం త్రించడం, పొగాకు దుష్ఫలితాలపై విద్యార్థులకు పాఠశాలల్లో అవగాహన కల్పించడం, పొగాకు రైతులకు రసాయన ఎరువులు పురుగుమందులపై వాడకంపై వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించడం ఈ నియంత్రణలో భాగాలు. ఏటా దాదాపు 800 మిలియన్ కిలోల పొగాకును ఉత్పత్తి చేస్తూ ప్రపంచంలో పొగాకు ఉత్పత్తిలో భారత్ మూడవ స్థానంలో ఉంది. ఈ విధంగా ఉత్పత్తి అయ్యే పొగాకులో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు రాష్ట్రాల నుంచి 80 శాతం సాగవుతూ ప్రపంచవ్యాప్తంగా ఉమారు 80 దేశాలకు ఎగుమతి అవుతోంది. ఈ పొగాకు పరిశ్రమల ద్వారా సుమారు 38 మిలియన్ల మంది ఉపాధి పొందుతున్నారు.

అయితే పొగాకు వినియోగం వల్ల వచ్చే ఆదాయం కంటే అనర్థాలే ఎక్కువగా ఉన్నాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వెల్లడించింది. ఇటీవల రాజ్యసభలో ఈ మేరకు ముసాయిదా నివేదికను ప్రవేశపెట్టింది. పొగాకు కొనుగోళ్ల ద్వారా ప్రభుత్వానికి ఏటా 17 వేల కోట్లు ఆదాయం సమకూరగా, పొగాకు వినియోగంతో వ్యాధులపాలై చికిత్సకోసం లక్షకోట్ల రూపాయలు ఏటా వెచ్చిస్తున్నారని కమిటీ నివేదికలో తేలింది. ఏటా సుమారు 10 లక్షల మంది యువకులు వ్యాధులపాలై మరణిస్తున్నారు. ఎక్కువగా గుండె,ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులతో 60శాతంమంది మరణిస్తున్నారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 60 శాతం క్యాన్సర్ మరణాలకు పొగాకు కారణం. గుజరాత్‌లో అనధికారికంగా గుట్కా తయారీ జరుగు తోంది. దీనివల్ల నోటి క్యాన్సర్‌తో మరణించే వారి సంఖ్య రెట్టింపు అయింది. పొగాకు వల్ల వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన ఉన్నప్పటికీ కేవలం మూడు శాతం మంది మాత్రమే ధూమపానాన్ని మానేస్తే 97 శాతం మంది అవగాహన ఉన్నా ఈ వ్యసనం నుంచి దూరం కాలేకపోతున్నారు.పొగాకు పంటలకు వినియోగించే పురుగుమందుల కారణంగా పర్యావరణ కాలుష్యం పెరగడంతోపాటు బయోడైవర్శిటీ కూడాదెబ్బతిని భూసారం తగ్గిపోతుంది. ఈ కారణంగా క్రమంగా పొగాకు సాగును తగ్గించడానికి ప్రభుత్వం యోచిస్తోంది. ఇక ధూమపానానికి తోడుగా మద్యపానం పెచ్చరిల్లుతోంది. మాదకద్రవ్యాల మాఫియా ఎవరికీ లొంగని మహమ్మారిగా వర్ధిల్లుతోంది. యువతరాన్ని ఎంతలా పీడిస్తుందంటే పవిత్రమైన జ్ఞాన ప్రదాయమయిన విద్యాలయాల్లోనూ చాటుమాటుగా విస్తరిస్తోంది. అనర్థాలకు, అత్యాచారాలకు, ఘోర ప్రమాదాలకు మద్యపాన వ్యసనమే మూలకారణం అన్న సంగతి ఎవరికీ తెలియనిది కాదు. బీహార్, కేరళ రాష్ట్రాల్లో మద్యపాన నిషేధం కచ్చితంగా అమలు చేయగలుగుతున్నారు. బడుగువర్గాల కుటుంబాలను మద్యం మహమ్మారి నుంచి కాపాడగలుగుతున్నారు.కానీ తెలుగు రాష్ట్రాల్లో మద్యాదాయమే ప్రభుత్వ ఖజానాలకు కాసులపంట పండించడం రాష్ట్రాల దుర్గతి ఎలా తయారయిందో తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో మద్యం ధరలను పెంచారు. 1300 కోట్ల రూపాయలు ఖజానాకు చేరతాయని అంచనా వేస్తున్నారు. ఆదాయం కొన్ని వందల కోట్లు వస్తుందని ప్రభుత్వం నిబ్బరంపడుతోంది తప్ప ఎన్ని కుటుంబాల ఆయువు ఆరిపోతుందో ఆలోచించడం లేదు.



వార్తల్లోని వ్యక్తి

రాటు తేలిన రాజనీతిజ్ఞుడు!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

ఆయన భారతదేశంలోని ఇప్పటి ముఖ్యమంత్రులందరిలో అగ్రగణ్యుడు. ఆ ముఖ్యమంత్రులలో ఇంతటి పరిపాలనానుభవం వున్న వారెవ్వరూ లేరు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులలో కాసుబ్రహ్మానందరెడ్డి సీనియర్. చంద్రబాబునాయుడు ఆయన రికార్డును ఎప్పుడో అధిగమించారు. అప్పుడు- ఇప్పుడు కలిపితే, ఆయనది మొత్తంగా 13 సంవత్సరాల ముఖ్యమంత్రిత్వం! ఈ సారి ఆయన ముఖ్యమంత్రి త్వం ముళ్లకిరీటం లాంటిది. ఆ ముళ్లన్నీ సమస్యలే. కిరీటం పెట్టుకోడానికైనా తలవుంటేగా! ఏ రాష్ట్రానికైనా రాజధాని నగర తలవంటిది. తలలేని శరీరం వట్టి మొండెం. 2014లో ఆంధ్రప్రదేశ్‌కు లభించింది తలలేని మొండెం. శరీరానికి తలే మూలం. తలలేని శరీరం నిర్జీవమే కదా! దానికి తలను తీసుకువచ్చి,ప్రాణంపోసే బాధ్యతను 2014లో ఆంధ్ర ఓటర్లు చంద్రబాబు నాయుడుకు కట్టబెట్టారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగల ఘటనాఘటన సమర్థుడు ఆయనేనని వారికి తెలుసు. ఆయన కేవలం రోడ్లపై కేకలు పెట్టె రాజకీయ వేత్తకాదని, రాజనీతిజ్ఞుడని వారికి తెలుసు. మరి, దేశంలో ఎవ్వరికీ సాధ్యంకాని నదుల అనుసంధానాన్ని ముందుగా సాధించింది ఆయన కాదా? రాజకీయ వేత్తకు, రాజనీతిజ్ఞుడికి తేడా ఏమిటి? 'రాజకీయ వేత్త వచ్చే ఎన్నికలను గురించే ఆలోచిస్తే , రాజనీతిజ్ఞుడు భావితరాలను గురించి ఆలోచిస్తాడు'. ఈసారి ముఖ్యమంత్రిత్వం చేపట్టిన తరువాత చంద్రబాబు కేవలం వచ్చే తరాల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. అన్నింటిని మించి అశేష రైతాంగానికి కొంగు బంగారం పోలవరం ప్రాజెక్టు, విశాఖపట్నంలో రైల్వేజోన్, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, అన్నింటిని మించి రాజధాని నిర్మాణం, మిగులు బడ్జెట్టు, ప్రత్యేక ప్యాకేజి-ఇవన్నీ భావితరాలకు బంగారు బాటలే! ఆ బంగారు బాటల నిర్మాణం కోసమే ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. అంతేకాదు కేంద్రం తాను చేసిన వాగ్దానాల పరిపూర్తిలో విఫలం కావడం వల్ల రాష్ట్రాభివృద్ధికి నిధుల కోసం ఆయన తిరగని దేశం లేదు. ఒక రాష్ట్ర ముఖ్య మంత్రి దేశ ప్రధానికి దీటుగా అమెరికా, జపాన్,రష్యా, బ్రిటన్,- అగ్రరాజ్యాలే కాదు, చాలా మంది పేరైనా వినని కజికిస్తాన్ వంటి చిన్న దేశాలను కూడా కాళ్లకు బలపాలు కట్టుకుని తిరుగుతున్నారు! ఈ వ్యాసంరాసే సమయంలో ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి దుబాయ్‌లో ఉన్నారు. బొంగరం తప్ప తాడు లేని రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయడానికి ఆ 'రాజకీయ మాంత్రికుడు' పడిన పాట్లు, తిరగని దేశాలు లేవే! మరి, కేంద్రం ఏమిచేస్తున్నది? చేసిన వాగ్దానాలను ఒక్కటైనా నెరవేర్చిందా? ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాన్ని తిప్పలు పెడుతున్నది. కాని, ముఖ్యమంత్రి సంకీర్ణమిత్ర ధర్మాన్ని పాటిస్తూ, హుందాతనంలో రాజనీతిజ్ఞతను ప్రదర్శిం చారు. ఒకసారా? రెండుసార్లా? దాదాపు 27 సార్లు ఢిల్లీ వెళ్లి, ఆయా మంత్రుల గడపలు ఎక్కుతూ దిగుతూ ఒపికగా రాష్ట్రానికి నిధుల కోసం చేతులు చాచినా ప్రయోజనం కనిపించడం లేదు. అందువల్లనే ఎంతకాలం ఓపికతోవున్నా ప్రయోజనం లేదని చంద్రబాబు తమ ఎమ్.పిలను పార్లమెంటులో నిరసన గళాలను తెరవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గుంటూరు ఎమ్.పి. గల్లా జయ దేవ్ లోక్‌సభలో చేసిన ప్రసంగం అద్భుతం, అపూర్వం. ఆయ నలో అంతటి సత్తావున్నదని చాలా మంది వూహించనందున, ఆయనను మనస్సులోనే అభినందించారు.

హాస్యాస్పద ప్రసంగం

కాగా, ఈ సందర్భంగా పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రసం గం హాస్యాస్పదంగా, ఏదో చెప్పబోయి, ఏదో చెప్పినట్టుగా ఉన్న దని చాలా మంది వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ కష్టాలకు కార ణం పూర్వపు కాంగ్రెసే అని చెబుతూ ఎప్పుడో కాంగ్రెసు నాయ కులు సంజీవరెడ్డిని, అంజయ్యను అవమానించారని ఇప్పుడు చెప్పడం హాస్యాస్పదం కాక మరేమిటి? ఇది సముద్రపు ఉప్పు, అడివిలో రాతివుసిరి కాయకు ముడిపెట్టినట్టు లేదా? ఇది ప్రధాని పదవి హోదాకు అనుగుణంగా వున్నదా?కాగా,ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి మిత్ర ధర్మపాలనాదృష్టిని, రాజనీతిజ్ఞతను మొన్న సాక్షాత్తు బిజెపి భీష్మాచార్యుడు ఎల్.కె అద్వానియే ప్రశంసించారు. అంతే కాదు మొన్న ఢిల్లీకి చెందిన రెండు సర్వే సంస్థలు జరిపిన ఆంధ్ర ప్రజాభిప్రాయసేకరణలో వచ్చే ఎన్నికలలో కూడా టి.డి.పియే అఖండ విజయం సాధిస్తుందని స్పష్టం చేశాయి.ఔను! ఈ ముఖ్య మంత్రికి దీటైన నాయకుడేడీ? విపక్షమేదీ?

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

దేశంలో 13వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌కు 4సోలార్ ప్రాజెక్టులు, 675 కె.వి హైకెపాసిటీ ట్రాన్స్‌మిషన్ లైన్ మంజూరు: కేంద్రమంత్రి ఆర్.కె.సింగ్

మచిలీపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: దేశంలో 20000 మెగావాట్ల సోలార్, పవన విద్యుత్ అవసరం ఉందని, ప్రస్తుతం 13వేల మెగావాట్ల సోలార్, పవన్‌విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణ పనులు త్వరితగతిన జరుగుతున్నాయని కేంద్ర విద్యుత్, నూతన మరియు పునరుద్ధరణీయ ఇంధన వనరుల శాఖ సహాయ మంత్రి ఆర్.కె.సింగ్ వెల్లడించారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో విలేకరులతో మంత్రి ఆర్.కె.సింగ్ మాట్లాడారు. సౌభాగ్య పథకం కింద దేశంలో 4 కోట్ల గృహ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ విద్యుత్ కనెక్షన్ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు గ్రామాలకు వచ్చి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 4 సోలార్ పవర్ ప్రాజెక్టులు మంజూరైనాయని, 675 కె.వి హైకెపాసిటీ ట్రాన్స్ మిషన్ లైన్‌ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రూ.900 కోట్ల రూపాయలతో దీన దయాళ్ గ్రామీణ యోజన పథకం కింద మారుమూల ప్రాంతాలకు డిస్ట్రిబ్యూషన్ కనెక్షన్లు పనులు చేపడుతున్నామన్నారు. పవన మరియు సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొరకు లడ్డా ప్రాంతంలో 10వేల మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించడం జరిగిం దన్నారు. రెండు, మూడు నెలల్లో ఆ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పవన విద్యుత్ పథకం కింద తమిళనాడు, గుజరాత్



ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి ఆర్.కె.సింగ్

రాష్ట్రాలకు 2000 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. 2019 సంవత్సరం నాటికి దేశంలో అన్ని ప్రాంతాలకు 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామన్నారు. బందరు పోర్టు నిర్మాణానికి కేంద్రం తోడ్పాటునంది స్తుందని, విభజన హామీలను పూర్తిగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ఆయన తెలిపారు. ఏ సహాయ సహకారాలైనా అందించడానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చడంలో ఎటువంటి సందేహం లేదని, ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల నుండి సుమారు 80శాతం నిధులు ఖర్చు చేస్తే తదుపరి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. రోడ్ల నిర్మాణ నిమిత్తం లక్ష కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పునర్విభజన చట్టంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఐఐటి, ఐఐఎం, డిఫెన్స్ అకాడమీ, బెల్ కంపెనీల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ పునర్విభజన చట్టంలో ఉన్న అన్ని హామీలు నెరవేర్చేందుకు సంసిద్ధులుగా ఉన్నామని ఆయన తెలిపారు. 2014 సంవత్సరంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మూడు రాష్ట్రాలకు నిరంతరం విద్యుత్ సరఫరా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అందులో ఒక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో విద్యుత్ కోతలు అధికంగా ఉండేవని, ప్రస్తుతం నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. విద్యుత్ పరిస్థితులను మెరుగుపరచి పరిశ్రమలకు, గృహ అవసరాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సోలార్ ప్రాజెక్టులు ఉదారంగా కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కావలసిన నిధులు మంజూరు చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన ఘనత ఎన్‌డిఎ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పునర్విభజన చట్టంలో భాగంగా రాష్ట్రానికి ఇంకా 5 సంస్థలు రావలసి ఉందని, విజయనగరంలో ట్రైబల్ విశ్వవిద్యాలయం, అనంతపురంలో కేంద్ర విశ్వవిద్యాలయం కొరకు ఈ బడ్జెట్‌లో ఒక్కొక్క విశ్వవిద్యాలయానికి రూ.10 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దుగరాజపట్నం ఓడరేవు, కడప స్టీల్‌ప్లాంట్, రైల్వేజోన్‌కు సంబంధించిన కొన్ని సాంకేతిక అంశాలు పరిశీలనలో ఉన్నాయని, అవి పరిష్కారం అయితే ఈ సంస్థల ఏర్పాటుకు తగు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

ఆయేషా మీరా కేసు పునర్విచారణ చేపట్టిన సిట్

- తెనాలి చేరిన సిట్ అధికారులు - మరో అమాయకుడిని బలితీయవద్దన్న షంషాద్‌బేగం - సిట్ బృందమైనా న్యాయం చేసేనా?

తెనాలిఅర్బన్(గుంటూరుజిల్లా), ఫిబ్రవరి11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేకెత్తించిన ఆయేషా మీరా కేసు ప్రభుత్వం పున:విచారణ జరుపుతున్న నేపథ్యంలో సిట్ అధికారులు ఆదివారం తెనాలి చేరుకున్నారు. సిట్ అధికారి డిఐజి సిహెచ్ శ్రీకాంత్ నేతృత్వంలో ఆయేషా మీరా తల్లి దండ్రులను కలసి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10గంటలకు వచ్చిన సిట్ అధికారులు దాదాపు 5గంటల పాటు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయేషా తల్లి షంషాద బేగం మాట్లాడుతూ ఆయేషా మీరా హత్య కేసులో ఎవ్వరెవ్వరిపై అనుమానాలు వున్నాయో అందరి వివరాలు అడిగినట్లు తెలిపారు. పున:విచారణ జరుగుతున్న ఈ కేసు దేశంలో రెండవ కేసని, తమకు న్యాయం చేయాలని సిట్ అధికారులను కోరినట్లు చెప్పారు. ఈ కేసులో నిందితులు దొరకకపోయిన పర్వాలేదు కాని గంతలో లాగా మరో అమాయకులను బలిచేయవద్దని కోరారు. అసలైన నిందితులు అందరికి తెలుసునని తాము చెబుతున్నవారిని విచారిస్తే నిందితులు బయటకు వస్తారని అన్నారు. తమ కుమార్తె హత్యకేసులో హాస్టల్ వార్డెన్ పద్మతో పాటు ఆమె భర్త, మరో



ఆయేషా కేసు విచారణకు తెనాలి చేరిన సిట్ అధికారులు, ఆయేషా మీరా తల్లిదండ్రులు

ముగ్గురు విద్యార్ధినుల ప్రమేయం వుందని ఆమె అన్నారు. ఆయేష హత్య జరిగిన 11సంవత్సరాలు గడిచినా అసలైన నిందితులను ఇంతవరకు పట్టుకోకపోవడం దారుణం అన్నారు. సిట్ అధికారులపై తమకు నమ్మకం వుందని చెప్పారు. గతంలో కేసు నీరుగారి పోవడానికి ముఖ్య కారణం రాజకీయ ప్రమేయమేనని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ ప్రమేయం లేకుండా వుంటే సిట్ తప్పనిసరిగా అసలైన నిందితులను పట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ వుంది, లేనిది ఆయేషా మీరా కేసు ఫలితమే తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేసును తప్పుదోవపడు తున్న సందర్భంగా చంద్రబాబు అసెంబ్లీలో న్యాయం కోసం పోరాడారని ఇదే విధంగా ప్రభుత్వం నుండి ఎటువంటి వత్తిడులు రానీయకుండా చూస్తే సిట్ అధికారులు త్వరగా నిందితులను పట్టుకోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అసలైన నిందితులను పట్టుకుంటే ఆయేషామీరా ఆత్మకుశాంతి చేకూరుతుందన్నారు. విచారణలో డిఎస్పీలు హైమావతి, శ్రీలక్ష్మి, అధికారుల బృందం వున్నారు.

టిడిపి రైతు ప్రభుత్వం: మంత్రి శిద్దా రాఘవరావు

దర్శి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ముఖ్యమంత్రి కొనుగోలు కేంద్రాలను మంజూరు చేశారని, దర్శి నియోజకవర్గంలో 10 కందుల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయించడం జరిగిందని, రైతులు ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రివర్యులు శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. దర్శి మండలంలో దర్శిలో 2, రాజంపల్లిలో 1, కందులు కొనుగోలు కేంద్రాలు సొసైటీల ద్వారా ఏర్పాటు జరగ్గా, మంత్రివర్యులు ఆదివారం దర్శి వ్యవసాయమార్కెట్ యార్డులో దర్శి సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి, కందులు శుభ్రం చేసే మిషన్‌లో కందులు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం దర్శి



ఆదివారం దర్శిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

సింగిల్ విండో అధ్యక్షులు కలవకొలను చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిన సభలో మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులు రేయింబవళ్ళు కష్టపడి, పండించిన కందులను గ్రామస్థాయిలో దళారులకు మోసపోకుండా తక్కువ ధరకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో క్వింటా రూ.5,450లు వంతున అమ్ముకోవచ్చునని తెలిపారు. రైతుల్లో వ్యవసాయం పట్ల ప్రోత్సాహం కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో సబ్సిడి పదకాలను కల్పించిందని, భారతదేశపు చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా రూ.24వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసిందని కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినను, రిజర్వ్‌బ్యాంక్ అంగీకరించకపోయిననూ ముఖ్యమంత్రి రైతురుణమాఫీ చేశారని తెలిపారు. రైతుల్ని ఆర్థికంగా అభివృద్ది చెందే విధంగా ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ, కొనుగోలు చేస్తుందని, రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరించేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. దర్శి వ్యవసాయమార్కెట్ యార్డులో రూ.5కోట్లతో కోల్డ్‌స్టోరేజి మంజూరు చేయించడం జరిగిందని, 10 నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేయించి రైతులకు అంకితం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసి ఛైర్మన్ సూరె చిన్నసుబ్బారావు, ఎంపిపి పూసల సంజీవయ్య, జెడ్పిటిసి స్టీవెన్, కనీసవేతన సంఘ డైరెక్టర్ ఎం.శోభారాణి, ముండ్లమూరు జెడ్పిటిసి నాగరాజు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సంగా తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గుణదలమాత మహోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి11 ప్రభాతవార్త: దేశంలోనే ప్రసిద్ధి కతోలిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోన్న విజయవాడ గుణదలమాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. గత మూడు రోజులగా జరుగుతున్న మహోత్సవాల చివరి రోజు ఆదివారం కావటంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు లక్షలాదిగా తరలివరావడంతో గుణదల కొండ మార్గాలు కిక్కిరిసిపోయి. గుణదల ప్రాంతం గుణదలమాత నామ సర్మణతో మారుమ్రోగింది. బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్, పుణ్యక్షేత్ర ప్రాంగణం, సెయింట్ జోసఫ్స్ ఐటిఐ ప్రాంగణం, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాన్ని భక్తజనంతో నిండిపోయాయి. దయచూపేమాత.. ధన్యులమంటూ భక్తులు కొండపై మరియాత గుహవద్ద, కొండశిఖరాన గంటలకొద్ది బారులుతీరి మరియమాతను, ఏసుక్రీస్తును దర్శించుకుని అమ్మా వందనం..మరియమాత వందనం అంటూ మొక్కలు తీర్చుకున్నారు.ఉత్సవాల ముగింపు వేడుకలకు విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశేష భక్తకోటికి ఆయన సందేశమిచ్చారు.మరియమాత..



ఉత్సవాల ముగింపు సందర్భంగాసమిష్టి దివ్యపూజా బలి సమర్పిస్తున్న బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు తదితర గురువులు

నిష్కళంకమాతగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులచేత నీరాజనాలఉ అందుకుంటుందన్నారు. 1858లో ఫ్రాన్సు దేశంలోని ఒక కుగ్రామమైన లూర్థునగర్‌లో 13ఏళ్ల బెర్నదత్ అనే బాలికకు 18సార్లు దర్శనమిచ్చిందని తెలిపారు. ఆనాటి నుండి ఈ నాటి వరకు లూర్థునగర్‌లో దర్శనమిచ్చిన లూర్థుమాతను దర్శించుకోవటానికి ప్రపంచ దేశాల నుండి కోట్లాదిమంది భక్తులు లూర్థునగర్ చేరుకుని స్వస్థత పొందుతున్నారని తెలిపారు. మరియమాత దర్శనమిచ్చిన చోట ఒక సెలయేరు ప్రవహిస్తుందని, ఆ సెలయేరు త్రాగిన 7వేల మంది వ్యాధిగ్రస్తులకు స్వస్థత చేకూరిందని చెప్పారు. ఈ గుణదలమాత తిరునాళ్లలో మరియమాత దర్శన భాగ్యం కలుగచేసుకుని భక్తులు హృదయపరివర్తనతో స్వస్థలాలకు తిరిగివెళ్ళాలని అన్నారు. అనంతరం ఉత్సవాల చిరోజు ఆధ్యాత్మిక కళావేదికపై బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ యం గాబ్రియేలు, గుణదలమాత పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు, ఎస్ఎస్‌సి డైరెక్టర్ పసల తోమస్, ఫాదర్ తెలగతోటి పౌలు, డిజియం ఫాదర్ జి.మైఖేల్, కరస్పాండెంట్ ఫాదర్ ఇంటి అంతోని, ఎడు క్రేషన్ దస్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ కొండ్రు సింహరాయులు, విజయవాడ కేథలిక డయోసిస్‌కు చెందిన 120 మందికి పైగా గురువులతో కలిసి సమిష్టి దివ్యపూజా బలి సమర్పించారు.అనంతరం దివ్య సత్ప్రసాదం అందజేశారు. పూజానంతరం కర్నూలు మేత్రాసం పూర్వ బిషప్ మాథ్యూ చెరియన్ కున్నెల్‌ను బిషప్ రాజారావు, మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ యేలేటి జయరాజు ఘనంగా సత్కరించారు. అలాగే బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావును మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ జయరాజు ఘనంగా సత్కరించారు. సత్యోపదేశ పరీక్షలలో గెలుపొందిన వారికి బిషప్ జారావు బహుమతులు అందజేశారు.

ఉత్సవాలను పర్యవేక్షించిన సిపి గౌతమ్ సవాంగ్..

విజయవాడ నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ గుణదలమాత పుణ్యక్షేత్రం మహోత్సవాలను సందర్శించి ఇతర పోలీస్ అధికారులతో పర్యవేక్షించారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు అమ్మవారి మెమెంటో అందజేస్తున్న ఎఇఒ అచ్యుత రామయ్య

దుర్గమ్మను సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

విజయవాడ సిటీ (ఇంద్రకీలాద్రి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: దుర్గమ్మను ఆదివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి రంజన్ గోగోయ్, ఎన్‌వి రమణ దర్శించుకున్నారు. వారికి ఆలయ ఏఇఓ అచ్యుత రామయ్య, ఛైర్మన్ గౌరంగబాబు, పాలకమండలి సభ్యులు కోడెల సూర్యలత, జి పద్మశేఖర్, వెలగపూడి శంకర్, దుర్గాప్రసాద్‌లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి మెమొంటో, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల వెంట జిల్లాకు చెందిన పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి ఆర్‌కె సింగ్‌తో పలువురు మంత్రులు సమావేశ దృశ్యం

రాష్ట్రాభివృద్ధికి విద్యుత్ కీలకపాత్ర: కేంద్రమంత్రి ఆర్‌కె సింగ్

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: పారిశ్రామికంగా, వ్యావసాయక రంగాల్లోనూ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర విద్యుత్ వహిస్తుందని కేంద్ర విద్యుత్ శాఖమంత్రి ఆర్‌కె సింగ్ అన్నారు. ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనటానికి నగరానికి వచ్చిన కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా విజయవాడ స్టేట్‌గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర విద్యుత్ శాఖమ ంత్రి కళావెంకట్రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ పంపిణీపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని వివరించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి, పంపిణీలపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్‌ను కేంద్రమంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను ఆసాంతం పరికించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు సభ్యులు హరిబాబు, వైద్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, కేంద్ర, రాష్ట్రాలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

బిజెపి అధ్యక్షుడు హరిబాబు చెప్పేవి పచ్చి అబద్దాలు

ఆAGmధావుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్

పాలకొల్లు-ప్రభాతవార్త: బిజిపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కంబంపాటి హరిబాబు రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.3లక్షల కోట్లు ఇచ్చారని చెబుతున్న మాటలన్నీ అవాస్తవాలేనని ఆంధ్రా మేధావుల పోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ అన్నారు. పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు వ్యవసాయమార్కెట్ కమిటీ భవణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రుడై ఉండి ఆయన ఆంధ్రుల హక్కులను ఆత్మగౌరవాన్ని కూడా కాపాడలేని స్తితిలో ఉండటం దురదృష్టకరమన్నారు. రైల్వేజోన్ విషయంలోను అన్యాయం చేశారని ఆవేధన వ్యక్తంచేశారు. రైల్వేబడ్జెట్ కేటాయింపుకూడా అరకొరగానే ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో అభివృద్ధి చెందిన మహారాష్ట్రకు రూ.57,658 కోట్లు కేటాయించారని, కర్నాటకకు కూడా ఎన్నికలుఉన్నందున రూ.21వేలు కోట్లు కేటాయించాని, ఆంధ్రాకు మాత్రం రూ.3670కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. తూర్పుగోదావరిజిల్లా అంతర్వేదికి రూ.4వేలకోట్లతో డ్రెడ్జింగ్ పోర్టు ఏర్పాటు చేస్తామని కల్లభొల్లి మాటలు చెప్పి, ఉన్న డ్రెడ్జింగ్ కార్పోరేషన్‌నే మొత్తానికి ఎత్తివేశారని శ్రీనివాస్ విమర్శించారు. రామాయపట్న ం పోర్టుకు రిక్తహస్తంచూపించేసి తమిళనాడుకు మాత్రం మూడో పోర్టుకు రూ.25వేల కోట్ల రూపాయిల నిధులు కేటాయించి పక్షపాత ధోరణి చూపిస్తున్నారన్నారు. 30సార్లు సిఎం డిల్లీకి వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. డిల్లీ తెలంగాణాకు ముగ్గురు ప్రతినిధులుంటే ఆంధ్రాకు కనీసం పైలుకదిపేందుకు ఒక్క ప్రతినిధి కూడా లేకుండాపోవడం దురదృష్టకరమన్నారు. రెండేళ్లక్రితం నుంచి పోరాటం చేస్తున్న తమపై కేసులు పెట్టడంపైనే రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై పోరాటం చేయలేకపోయిందన్నారు. ఇప్పటికైనా కనువిప్పు కల్గటం ఎంతోకంత ఊరటకల్గిస్తోం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

దన్నారు. ఈ నెల 18న విజయవాడలో విభజన హామీలు నెరవేర్చడానికి కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు నిర్వహించే అఖిలపక్షపార్టీల సమావేశానికి అన్నిపార్టీల నేతలు హాజరుకావాలన్నారు. ఇంతవరకు మహారాష్ట్రకు రూ.2లక్షల 17వేల కోట్లు కేటాయిస్తే ఎపికి రూ.60వేలకోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడం ధారుణమన్నారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అన్నవారంతా ద్రోహులేనన్నారు. హోదా వస్తేనే లక్షలాదిగా ఉన్న న్నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలొస్తాయన్నారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్‌కు వేయుంచుకునేందుకు రూ.0.1శాతం వడ్డీకి తెచ్చుకుని ప్రధానమంత్రి స్వార్ధం చూపించుకున్నారన్నారు. డిఫెన్స్ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రాంతమైన తమిళనాడు డిఫెన్స్ కారిడార్‌కు నిధులు కేటాయింపచేసి పుట్టిన రాష్ట్రం రుణం తీర్చుకున్నారన్నారు. రాజ్యసభసభ్యుడు చిరంజీవి కూడా హోదా విషయం నోరుమెదపక పోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఉత్తరాది స్వార్ధం వీడి దక్షిణాదిరాష్ట్రాలకు కూడా సమన్యాయం చేసే ధోరణికి మారాలన్నారు. సమావేశంలో రావూరి చాచా, పడాల రామాంజనేయులు పాల్గొన్నారు.

పల్లెర్లమూడిలో దంపతుల ఆత్మహత్య

వివాహమైన ఏడాదికే జీవితంపై విరక్తి

నూజివీడు,ఫిబ్రవరి11ప్రభాతవార్త: ఆర్ధికబాధలు తట్టుకోలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం పల్లెర్లమూడి గ్రామానికి చెందిన భార్య భర్తలు కలిదిండి నాగార్జున (25) కలిదిండి భవాని (21) లు శనివారం రాత్రి వారి నివాస గృహంలోని ఇంటి పైకప్పుకు ఉన్న ఫ్యాన్ రింగ్‌లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.భవాని ఆత్మహత్య చేసుకునే ముందు గా ఒక సూసైడ్ నోట్ కూడా వ్రాసింది.అందులో ఆమె ప్రస్తావిస్తూ తమ ఆత్మహత్య కు ఎవ్వరూ కారకులు కాదనీ,అమ్మ,నాన్నలు,అత్తమామలు తమను క్షమించాలనీ వ్రాసింది. కానీ ఈ సమాజంలో జీవించాలంటే డబ్బుబలం, అంగబలం ఉండాలనీ ప్రస్తావించింది.తమ కు అవి లేవని ఈ కారణంగా నే తమ భర్త నాగర్జున తో కలసి ఇరువురు ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఆమె వ్రాసిన లేఖ ఇంట్లో లభ్యమైంది.పెడన మండలం బల్లిపర్రు కు చెందిన భవానీ కి నాగర్జున తో గత ఏడాది క్రితం వివాహామైంది. భర్త నాగార్జున ఆటో డ్రైవింగ్ చేస్తుండగా భవానీ అదే గ్రామంలో నర్సు గా సేవలు అందిస్తోంది. ఇప్పటి వరకు భార్య భర్తలు ఇద్దరూ అన్యోన్యంగానే ఉంటున్నారని ఇరుగు పొరుగు వారు చెబుతున్నారు.భవానీ ప్రస్థుతం గర్భిణి అని, ఇదిలా ఉండగా శనివారం భవానీ నూజివీడులోని ఒక ప్రైవెట్ ఆస్పత్రికి వెళ్ళి వైద్యపరిక్షలు చేయించుకుందని ఆస్పత్రి వారు ఆమె కు 6 నెలల గర్భిణి అని చెప్పినట్లు సమాచారం . అదేరోజు భార్య భర్తల మధ్య ఏవిధమైన వ్యవహారం జరిగిందనేది ఎవ్వరికి తెలియదు . తెల్లవారేసరికి వారు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించటంతో ఇరుగు పొరుగు వారు భయాందోళన చెందారు.భవానీ పుట్టింటి వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వటంతో వారు సంఘటన ప్రదేశానికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు.భవానీ తల్లి నల్లూరి శివపార్వతి జరిగిన సంఘటన గురించి నూజివీడు రూరల్ పోలిస్‌స్టేషన్లో ఆదివారం ఫిర్యాధు చేశారు.రూరల్ ఎస్.ఐ చిరంజీవి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

గ్రామంలో వీరి కుటుంబానికి ఎవ్వరితోనైనా వివాదాలు ఉన్నాయా,లేకపోతే ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయోమోనని పలు కోణాల్లో పోలిసులు ఆలోచిస్తున్నారు. ఆర్థికపరిస్థితిలే కారణమనుకుంటే ఇంతకంటే పేదవారు కూడా సమాజంలో కష్టపడి జీవిస్తున్న సంఘటనలు నిత్యం దర్శనమిస్తున్నాయి.అయితే వీరి ఆత్మహత్యల వెనుక ఏదో వ్యవహారం ఉందని ఆర్థిక లేమి గురించే ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండదని పలువురు అనుకుంటున్నారు.

బిసి రిజర్వేషన్లకై కేంద్రంపై ఒత్తిడి తెస్తాం: మంత్రి జోగురామన్న

బిసి ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వ గుర్తింపు కల్పిస్తాం

మార్చి నెలలో బిసి ఉద్యోగ సంఘాలు ప్రధానితో భేటీ: ఎంపి దత్తాత్రేయ

జాతీయ బిసి కమిషన్ బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ సహకారం: పొన్నాల

సకలజనుల సమ్మె స్ఫూర్తితో మరో సామాజిక న్యాయపోరాటం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ విషయంలో కేంద్రప్రభుత్వంపైన ఒత్తిడి పెంచడానికి అవసరమైతే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్తామని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి జోగురామన్న తెలిపారు. అదేవిధంగా ఇతర ఉద్యోగ సంఘాల మాదిరిగా బిసి ఉద్యోగ సంఘాలకు, ఉపాధ్యాయ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కల్పించడానికి తగుచర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రెడ్‌హిల్స్ ఎఫ్ట్యాప్సీలోని ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహాసభ ఘనంగా జరిగింది. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి జోగురామన్న ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బిసిలకు విద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాలలో జనాభా ప్రాతిపదికన సమానవాట దక్కాలనే ఆలోచనలో ప్రభుత్వముందని, తాము బిసి ఎమ్మెల్యేల, మంత్రుల సమావేశంలో చర్చించి ఈమేరకు నిర్ణయించి నివేదికను రూపొందించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అందజేశామన్నారు. బిసిలకు ఇచ్చేది భిక్షకాదని, హక్కుగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని, ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. అంతేకాక తెలంగాణలో నూతనంగా రూపొందించిన పారిశ్రామిక విధానంలో బిసిలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి 'బిక్కి' అనే సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ బిసిలపై క్రిమిలేయర్ విధించడాన్ని వ్యక్తిగతంగా వ్యతిరేకిస్తున్న ఆయన తెలిపారు. బిసి ఉద్యోగుల ఐక్యతే వారి అభివృద్ధికి సోపానమని, ఇది గ్రహించి బిసిలంతా ముందుకు సాగాలని కోరారు. బిసి ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి పరిష్కరిస్తుందని జోగురామన్న హామీనిచ్చారు. కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ పార్లమెంటు సమావేశాలలో జాతీయ బిసి కమిషన్ బిల్లును ఆమోదింపజేసి చట్టం తీసుకువస్తామని హామీనిచ్చారు. అలాగే పాత పెన్షన్ పద్ధతిని పునరిద్ధరించే విషయంలో మార్చి నెలలో కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీతో సమావేశం అవుతామని, బిసి డిమాండ్లపై బిసి ఉద్యోగులతో ప్రధాని మోదితో భేటి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ బిసిల విషయంలో కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉందని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల విషయంలో కూడా జాతీయస్థాయిలో మద్దతునిస్తామన్నారు. అయితే అన్ని రాజకీయపార్టీలు బిసి రాజకీయ పాలసీని ప్రకటించాలని ఈ సందర్భంగా పొన్నాల డిమాండ్ చేశారు. బిసిలకు ఎల్లవేళలా సంపూర్ణ అండదండగా ఉంటూ బిసి డిమాండ్లపై తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. బిసిల సంక్షేమం, అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందన్నారు. జాతీయ బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు బిసి రిజర్వేషన్లు పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్, బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుంకరి శ్రీనివాస్, తాళ్లపల్లి సురేష్, బిసి నేతలు ఇ.నిరంజన్, కుల్కచర్ల శ్రీనివాస్, ఎస్.దుర్గయ్య, బిక్షంగౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా రాష్ట్రంలోని 31 జిల్లాలకు చెందిన బిసి ఉపాధ్యాయులు పెద్దయెత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి ఉద్యోగ సంఘం రూపొందించిన 2018 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్లను అతిథుల చేతులమీదుగా విష్కరింపజేశారు.



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న జోగురామన్న, చిత్రంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎల్.రమణ, పొన్నాల తదితరులు



ఆదివారం హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో ఐసియుని ప్రారంభిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య 50 శాతం పెరిగింది: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలనే మార్చి వేసిందని, వైద్య,ఆరోగ్య శాఖలో చేపట్టిన సంస్కరణల వల్ల దవాఖానాలకు వచ్చే రోగుల సంఖ్య 50 శాతానికి పైగా పెరిగిందని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత ప్రభుత్వ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఆదివారం నిమ్స్ ఆసుపత్రిలో అగర్వాల్ సమాజ్ సహాయత సేవా ట్రస్టు అందించిన ఐసీయూని ఆయన మంత్రి తలసాని యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగర్వాల్ సమాజ్ సహాయత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐసీయూలో ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ విషయమని అభినందించారు. గతంలో గాంధీ ఆసుపత్రిలో కూడా రూ. 70 లక్షల విలువైన డయాలసిస్ కేంద్రాన్ని ఇదే ట్రస్టు ఉచితంగా అందజేసిందని పేర్కొన్నారు. ఈ ట్రస్టు అందజేసిన డయాలసిస్ కేంద్రం ద్వారా 8,267 మందికి డయాలసిస్ చేయడం జరిగిందన్నారు. అగర్వాల్ సహాయత సేవా ట్రస్టు వల్ల నిరుపేదలకు ఉచితంగా మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం సులభం అవుతున్నదని పేర్కొన్నారు. ఎవరైనా సంపాదించవచ్చు కానీ, తాము సంపాదించిన దానిలో కొంచెం సేవా, సహాయ కార్యక్రమాలు చేపడతారని, అందులో ముందు వరుసలో అగర్వాల్ సేవా ట్రస్టు ఉండడం అభినందనీయం. 24 గంటలు విద్యుత్, రైతాంగానికి ఉచిత పంట రుణాలు, ప్రాజెక్టులు, ఇంటింటికి నల్లా నీళ్ళు, 45 వేల కోట్లతో సంక్షేమ పథకాలు, ఇలా లెక్కలేనన్ని ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన పాలన, విద్య, వైద్యం వంటివి అందించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని, కార్పొరేట్ స్థాయి కంటే ఎక్కువ సేవలు నిమ్స్‌లో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేసామని, గతంలో కంటే వ్యాక్సినేషన్‌ను 95 శాతానికి పెంచినట్లు వెల్లడించారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ డబ్బులు అందరూ చేస్తారు కానీ, సేవ కోసం కొందరే పనిచేస్తారని పేర్కొన్నారు. అగర్వాల్ సహాయత ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.60 లక్షల వ్యయంతో నిమ్స్‌లో ఐసీయూని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలంటే ప్రజలు భయపడేవారని, ప్రస్తుతం ఆ భయం లేదని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలనీ, అందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కరోడీమాల్ అగర్వాల్, కార్యక్రమాల కన్వీనర్ గోపాల్‌దాస్ అగర్వాల్, కోశాధికారి కపూర్ చంద్, నిమ్స్ డైరెక్టర్ డా.మనోహర్ పాల్గొన్నారు.

కెసిఆర్ నుంచి నన్ను విడదీయలేరు

- వచ్చే ఎన్నికల తర్వాత అసెంబ్లీలో ఉండబోయేది ఎంఐఎం, టిఆర్ఎస్సే
- నేను వందల కోట్లు సంపాదించానన్నది అవాస్తవం
- బొడ్డుపల్లి శ్రీను హత్యకేసు విషయంలో కోమటిరెడ్డివి శవరాజకీయాలు: మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు



మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యమం నుంచి రాజకీయాల్లోకి వచ్చాను....2014 ఎన్నికల ముందు సూర్యాపేటకు వచ్చిన కెసిఆర్, జగదీశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి ఆయనను మంత్రిని చేస్తానన్నారు. ఆమేరకు మంత్రినయ్యా...నన్ను బలహీన పర్చేందుకు కేసీఆర్‌కు నాకు గ్యాప్ ఉందని ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి కెసిఆర్ నుంచి తనను విడదీయలేరని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన టీ న్యూస్ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేను వందల కోట్లు సంపాదించానన్నది అవాస్తవమన్నారు. విద్యుత్ కొనుగోళ్ళ విషయంలో చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమా...? అని ప్రశ్నించారు. 2019ఎన్నికల తర్వాత రాష్ట్ర అసెంబ్లీలో టీఆర్ఎస్, ఎంఐఎం మాత్రమే ఉంటాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12శాసన సభ స్థానాలను కైవసం చేసుకుంటాం. బొడ్డుపల్లి శ్రీను హత్యకేసు విషయంలో నల్లగొండ శాసన సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారు. నల్లగొండ రాజకీయాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంకు సంబంధంలేదు. నన్ను బలహీనం చేయాలని అసత్యపు ఆరోపనలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తాను అంటూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ నుంచి టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌తో సహా ఎవరు గెలిచిన రాజకీయాల్లో కొనసాగనని జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్య పోరులో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యకేసు విషయంలో నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శవ రాజకీయాలను చేస్తున్నాడని ఆరోపించారు. ఘటన జరిగిన వెంటనే మృతుని భార్య లక్ష్మి నిజమే చెప్పిందన్నారు. ఈలోగా తాను అక్కడికి వస్తున్నానని తెలిసి అప ్పటికప్పుడు క్లాక్ టవర్ సెంటర్‌లో ధర్నా పేరుతో కోమటిరెడ్డి డ్రామాలాడడని పేర్కొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసి ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ



ఆదివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

ప్రభాతవార్త ప్రతినిధి / పెద్దపల్లి

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణతెరాస పార్టీ పాలకుర్తి మండలశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, పలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బంగారు తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వారి అడుగుజాడల్లో ప్రజాప్రతినిధులు బంగారు తెలంగాణకు పాటుపడి రాబోవు ఎన్నికల్లో టిఆర్ఎస్‌పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకరావాలని అన్నారు. ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రభుత్వం సీఎం రిలీఫ్‌ఫండ్, కేసీఆర్ కిట్ ద్వారా ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాలను పెంచి ప్రజల ఆరోగ్య విషయంలో ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వాసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. దేశంలోనే నెంబర్‌వన్‌గా కాళేశ్వరం ప్రాజెక్టును తీర్చి దిద్దిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, కాళేశ్వరం, మేడిగడ్డ, గోలివాడ ప్రాజెక్టులను ప్రభుత్వం అత్యంత పగడ్బందీగా నిర్మిస్తున్నదని, రాబోవు రోజులలో ఈ ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాలకు నీరు అందించి తెలంగాణ భూములను సస్యశామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాబోవు రబీ సీజన్ నుండి రైతులకు పెట్టుబడుల రూపంలో ఎకరాకు రూ.4వేలు ఇచ్చే ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వా ఉద్యోగాల భర్తీని భారీ ఎత్తున చేపడతామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు రాబోవు రోజుల్లో చేపడాతమని సమావేశంలో పేర్కొన్నారు. నాయకులు ప్రభుత్వం చేస్తునటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల తీరును ప్రజల్లోకి తీసుకవెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఆడెపు రాజేశం, తెరాస మండల అధ్యక్షులు చిట్టబోయిన రాజ్‌కుమార్, తెరాస యూత్ మండల అధ్యక్షులు పత్తి సంజీవ్, మరియు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతు కన్వీనర్‌లు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, ముఖ ్య నాయకులు, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన జర్నలిస్టుల సంఖ్య పెరగాలి: శ్రీకాంత్ సంస్మరణ సభలో వక్తలు



సీనియర్ జర్నటిస్టు శ్రీకాంత్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి.రాంచంద్రయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో నిబద్ధత కలిగిన జర్నలిస్టుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని పలువురు సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు కరెంట ఎఫైర్స్‌పై నిరంతరం అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 'వార్త' జర్నలిజం కళాశాల మాజీ ప్రిన్సిపాల్, ప్రముఖ రచయిత గుర్రంకొండ శ్రీకాంత్ సంస్మరణ సభ ఆయన శిష్య బృందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ ముక్కుసూటిగా మాట్లాడేతత్వం ఉన్న వ్యక్తి శ్రీకాంత్ అని పేర్కొన్నారు. వామపక్ష మేధావిగా, గొప్ప హేతువాదిగా నిలచిపోయిన ఆయన జీవితమంతా రచనలకే అంకితం చేశారని కొనియాడారు. జర్నలిజంలో ఫలానా వారి శిష్యులం అని చెప్పుకోవడానికి ఇష్టపడని రోజులలో ఆయన సంస్మరణ సభ జరపడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. శ్రీకాంత్ వాతావరణంలో ఉన్న కాలుష్యానికి గురి కాకుండా చివరి వరకు విలువలు, వ్యక్తిత్వాన్ని కాపాడుకున్న గొప్ప జర్నలిస్టని పేర్కొన్నారు. తనకు శ్రీకాంత్‌తో సుదీర్ఘ అనుబంధం ఉందనీ, ఆయన ఎలాంటి విషయాన్నయినా సంకోచం లేకుండా కుండబద్దలు కొట్టినట్లు చెప్పే వారని గుర్తు చేశారు. మాజీ మంత్రి సి.రామచంద్రయ్య మాట్లాడుతూ శ్రీకాంత్‌కు హిస్టారికల్‌గా గొప్ప విషయ పరిజ్ఞానం ఉండేదన్నారు. ఆయన వల్ల తనకెంతో మేలు జరిగిందనీ, ఏనాడైనా చట్ట సభలో తాను మాట్లాడిన దానిలో ఏమైనా లోపాలుంటే వెంటనే తనను కలిసి వాటిపై క్లారిటీ ఇచ్చే వాడని గుర్తు చేసుకున్నారు. మాజీ సీఎం ఎన్టీరామారావుకు పర్సనల్ సెక్రటరీగా పనిచేసిన సమయంలో ఆయన శ్రీకాంత్‌ను ఎంతగానో ఇష్టపడే వారని గుర్తు చేసుకున్నారు. సీనియర్ పాత్రికేయులు టంకశాల అశోక్ మాట్లాడుతూ జీవితంలో చివరి వరకు తన అరుదైన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న గొప్ప వ్యక్తి శ్రీకాంత్ అని పేర్కొన్నారు. ఆయనను అనుసరించడమే కాదు, ఆయన లక్షణాలను అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిజం స్కూల్‌గా, కోర్సు మాదిరిగా నడపకుండా ఒక గురుకులం మాదిరిగా ఆయన నడిపాడని గుర్తు చేసుకున్నారు. సిలబస్‌తో సంబంధం లేకుండా జర్నలిజాన్ని ఒక కల్చర్ మాదిరిగా నడిపారనీ విద్యార్థులకు అనుభవ సారాన్ని నేర్పారని పేర్కొన్నారు. ఏదో క్లాసులు చెప్పామా ? పరీక్షలు పెట్టి పంపించేశామా ? అన్నట్లు కాకుండా జర్నలిజం స్కూలు విద్యార్థులకు అన్నీ దగ్గరుండి తండ్రి మాదిరిగా నేర్పించారని కొనియాడారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజమౌళిచారి మాట్లాడుతూ శ్రీకాంత్ సంస్మరణార్థం ఏదైనా అంశంపై స్మారక ఉపన్యాసాన్ని నిర్వహించడానికి సహకరిస్తామని చెప్పారు. అలాగే, ఆయన పేరిట స్మారక అవార్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో సీనియర్ పాత్రికేయులు అజిత, టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్, దివంగత శ్రీకాంత్ సతీమణి కస్తూరి, శ్రీకాంత్ శిష్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పాడి గేదెల పంపిణీకి రెడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచడంతోపాటు, పాడి రైతులను ప్రోత్సహించేందుకు గేదెల పంపిణీకి రాష్ట్ర ప్రభ్వుత్వం సిద్ధమవుతోంది. ఇందుకు అనుగుణంగా అర్హులైన పాడి రైతులకు గేదెలను మంజూరు చేయనుంది. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎస్సీ, ఎస్టీల లబ్దిదారులకు 75 శాతం, ఇతరులకు 50 శాతం చొప్పున సబ్సిడీని అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్‌లో 970 కోట్ల రూపాయలను కేటాయించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. కాగా రాష్ట్రంలో ప్రస్తుతం విజయ, మదర్, కరీంనగర్, ముల్కనూర్, డెయిరీ సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2 లక్షల 17 వేల మంది పాడి రైతులు సభ్యులుగా ఉన్నారు. ఒక్కో గేదెను లక్ష రూపయాల వ్యయంతో కొనుగోలు ఒకో ్క రైతుకు ఒక్కో గేదెను రాయితీ కింద పంపిణీ చేయనున్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. గేదెలను కొనుగోలు చేసేందుకు అధికారులు ఇప్పటికే హర్యానా, పంజాబ్, చత్తీగఢ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఇప్పటికే పర్యటించి వాచ్చరు. హర్యానా, పంజాబ్‌లో ఉన ్న గేదెలు రోజుకు రెండు పూటలా 20 నుండి 30 లీటర్ల వరకూ పాలు ఇస్తున ్నట్లు గుర్తించారు. అక్కడ ఉన్న ఒక్కో గెదె కొనుగోలు నిమిత్తం 65 వేల రూపాయల నుండి 90 వేల రూపాయల వరకూ ఖర్చవుతుందని అంచనా. వచ్చే జూన్ నుండి ఈ గేదెలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. గేదెల పంపిణీ పథకానికి సంబంధించి సీఎం ఒక నిర్ణయం తీసుకోవల్సి ఉంది.

నేడు విద్యుత్ టారీఫ్‌పై బహిరంగ విచారణ


హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ టారీఫ్‌లకు సంబంధించి ప్రతిపాదనలపై బహిరంగ విచారణ చేపట్టనుంది. సోమవారం హైదరాబాద్ నగరంలోని రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీ లో నిర్వహిస్తున్నట్లు టిఎస్ ఇఆర్‌సి వర్గాలు వెల్లడించాయి. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు, అదే విధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బహిరంగ విచారణ చేపడుతున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది.

మినీ మేడారమైన ఖమ్మం

- 5కే రన్‌తో కదం తొక్కిన పురజనం,ఆకర్షణగా నిలిచిన సినీతారలు
- కాంగ్రెస్‌కు అధికారం పగటి కల: మంత్రి హరీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి / ఖమ్మం

ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్‌బండ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన 5కే రన్ మినీ మేడారం జాతరను తలపించింది. ప్రత్యేకమైన డ్రెస్ కోడ్‌తో 10వేల మంది నగరంలో 5కే రన్ నిర్వహించగా సినీ తారలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఖమ్మం శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5కె రన్ ను సర్ధార్ పటేల్ స్టేడియం ఎదురుగా ఆదివారం ఉదయం రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఆరోగ్యం కోసం పరుగు లక్ష్యంగా వేలాది మంది ఆదివారం ఉదయం 5గంటలకే సర్ధార్ పటేల్ స్టేడియం గ్రౌండ్‌కు చేరుకున్నారు. తొలుత ఆన్‌లైన్ ద్వారా రిజిస్టార్ చేయించుకొని పరుగు పందెంలో పాల్గొన్నారు. వీరికి తొలిసారిగా బూట్లకు చిప్ సదుపాయం కల్పించి రికార్డు నిమిత్తం సాకర్ పై అడుగు పెట్టి పరుగు తీశారు. స్టేడియంలో పరుగులో పాల్గొనేందుకు వేచియున్న యువకులు,విద్యార్థులు వివిధ సంస్థల కు చెందిన వారు 5కె రన్‌లో పాల్గొన్నారు. స్టేడియం నుండి ప్రారంభమైన 5కె రన్ 3టౌన్ పోలీసు స్టేషన్,వైరారోడ్డులోని, జిల్లా కోర్టు, ఇందిరానగర్,మమత హాస్పిటల్ రోడ్డు మీదుగా లకారం ట్యాంక్ బండ్ ఆవరణం వరకు సుమారు 5కిలో మీటర్లు పరుగు తీశారు.. పరుగులు తీస్తున్న వారికి మంచినీటి బాటిళ్ళు, మజ్జిగ ప్యాకెట్లు అడుగడుగున అందజేశారు. రోడ్డు పొడవున పరుగులు తీసే వారికి స్వాగతం పలుకుతూ కరతల ధ్వనులతో ఉత్సహం నింపే కేకలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, సినీ తారలు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, తుమ్మల

కాంగ్రెస్‌కు అధికారం పగటి కల

ఖమ్మం ట్యాంక్‌బండ్ ప్రారంభోత్సవంలో మంత్రి హరీష్‌రావు

- గోదావరి నీళ్ళతో పునీతం: మంత్రి తుమ్మల

దేశంలో జాతీయ పార్టీల కన్నా ప్రాంతీయ పార్టీల వల్లే అభివృద్ధి సాధ్యపడుతుందని ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే నిదర్శనమని రాష్ట్ర నీటిపారుదల, మార్కెటింగ్‌శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఖమ్మంలోని సుమారు రూ. 23 కోట్ల పైచిలుకు వ్యయంతో నిర్మించిన లకారం ట్యాంక్‌బండ్‌ను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి హరీష్‌రావు ప్రారంభించారు. అనంతరం ఖమ్మం శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో హరీష్‌రావు మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు ఉన్నప్పటికీ గతంలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన మూడున్నరేళ్ళలో చేపట్టిన అభివృద్ధి పథకాలు దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ఒక్క తెలంగాణలో సాధ్యపడిందని ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు సైతం ప్రశంసించిన సందర్భాలను ఆయన గుర్తు చేశారు. జాతీయ పార్టీల పేరుతో ప్రాంతీయ పార్టీలను అణగదొక్కాలని ప్రయత్నాలు అభివృద్ధిని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నించాలనే వారికి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధికి దోహదమే ఇందుకు నిదర్శనమని ఓర్వలేని పార్టీలు బురదజల్లడం వారి అవివేకానికి తార్కాణమన్నారు. ఒక్క ప్రాంతీయ పార్టీల వల్లనే స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందని జాతీయ పార్టీల వల్ల తరచూ ముఖ్యమంత్రులను మార్చే తీరుతెన్నులు అభివృద్ధికి ఆటంకపడుతుందన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక్క మరుగుదొడ్డి మంజూరు చేయాలన్నా కేంద్రంపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా దేదీప్యంగా అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ అవాకులు, చెవాకులు పేలుస్తూ సిగ్గు లేకుండా మాట్లాడటం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి ఒకో ్క ట్యాంక్‌బండ్‌ల నిర్మాణాలు చేపట్టాలని సీఎం కేసీఆర్ ధృఢసంకల్పంతో ఉన్నారన్నారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న సిద్ధిపేటలోని ట్యాంక్‌బండ్ కన్నా ఖమ్మంలోని లకారం ట్యాంక్‌బండ్ సుందరీకరణ నిర్మాణ పనులు స్వయంగా చూసి ఇదే తరహాలో అక్కడ ట్యాంక్‌బండ్ పనులు కూడా తీర్చిదిద్దాలన్న ఉద్ధేశంతో ఆ జిల్లాకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులను తన వెంట ఖమ్మం తీసుకురావడం జరిగిందని లకారం పనులు చూసిన తర్వాత తాను ఆశ్చర్యపోయానని స్పష్టం చేశారు. లకారం చెరువుకు శంఖుస్థాపన చేసిన రోజు మురికికూపంగా ఉన్న ప్రాంతం అనతి కాలంలోనే పూర్తి చేసి రాత్రింబవళ్ళు కష్టపడిన నిర్వాహకులను సభాముఖంగా ప్రశంసించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో 180 కోట ్ల వ్యయంతో ఖమ్మం చుట్టూ వలయాకారంలో రింగ్‌రోడ్డు నిర్మాణ పనులకు నిధులు ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని సభాముఖంగా వెల్లడించారు. ఖమ్మం రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలన్న లక్ష ్యంతో రానున్న రెండేళ్ళలో కోదాడ, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు, భద్రాచలం కాళేశ్వరం వరకు మార్గాల్లో జాతీయ రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరుకు కృషి జరుగుతుందన్నారు. శాశ్వత పనులు చేపట్టి ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు అభివృద్ధి నిరోధక శక్తుల ఆటలు సాగవన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యను పటిష్టం చేస్తున్నాం: డిప్యూటీ సిఎం కడియం

బాసర, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: దేశమంతా బాసర ఐటీ వైపు చూసేలా అభివృద్ధి చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యను పటిష్టం చేస్తున్నామనీ, అత్యున్నత స్థాయి ప్రమాణాలు రూపొందిస్తున్నామని చెప్పారు. బాసర ఐఐటీ స్నాతకోత్సవంలో విద్యార్థులకు డిగ్రీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీల్లో 1551 పోస్టులు భర్తీ చేసేందుకు సీఎం కేసీఆర్ అనుమతి మంజూరు చేశారనీ, ఇందులో భాగంగా బాసర ఐటీలో వంద పోస్టులు భర్తీ అవుతాయని పేర్కొన్నారు. బాసర ఐటీకి వచ్చే విద్యార్థులు అత్యంత ప్రతిభావంతులనీ, వీరిని కొద్దిగా మెరుగు పరిస్తే అత్యున్నత స్థాయికి వెళతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకే యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకాలు ఉంటాయనీ, దీనిపై పూర్తి స్వేచ్ఛ యూనివర్సిటీలకు ఉంటుందనీ, వాటి స్వయం ప్రతిపత్తిలో తామెలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. త్వరలోనే బాసరకు ఐటీకి పూర్తి స్థాయి వీసిని నియమిస్తామనీ, 2008లో బాసర ఐఐటీ ప్రారంభమైతే ఇప్పటి వరకు రెగ్యులర్ నియామకాలు చేయలేదని చెప్పారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ 2017-18లో రూ.420 కోట్లు కేటాయించారని ఇది ప్రభుత్వానికి ఉన్నత విద్యను అబివృద్ధి చేయడంపై ఉన్న నిదర్శనానికి ఉదాహరణ అని చెప్పారు. కొంతమంది రాజకీయ కారణాలతో నిర్వహించే సభల వల్ల పరీక్షలను వాయిదా వేయబోమనీ, ముందుగా నిర్ణయించిన ప్రకారమే పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు ఎవరి మాటలకు మోసపోకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ విద్యార్థి పోటీపడేలా విద్యను తీర్చిదిద్దుతున్నామనీ, ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి ప్రమాణాలు పెంచడంలో భాగంగా గతంలో రాష్ట్రంలో 1,75,000 ఉన్న ఇంజనీరింగ్ సీట్లను 98,000 తీసుకొచ్చామనీ, ఇంకా నియంత్రించామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల ఇంజనీరింగ్ సీట్లు ఉంటే చాలనీ, గతంలో విద్యను భ్రష్టు పట్టించిన వారు నేడు తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం శోచనీయమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాష్ట్రంలో విద్యను భ్రష్టు పట్టించారని తమ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని ఒకవైపు అంటూనే, మరోవైపు అడ్డుకునే ప్రయత్నం చేసే నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రొ.కోదండరాం టీఆర్టీని వాయిదా వేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందనీ, ఇప్పటికే టీఆర్టీ పరీక్షల షెడ్యూల్ ఇచ్చామనీ, ఎన్సీటీ నిబంధనల మేరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాసర ఐఐటీ వీసీ ఏ.అశోక్, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఉదయ్ బి.దేశాయ్, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.



కానుక

❂ రవ్వ, పంచదార వంటివి పోసుకునే ప్లాస్టిక్ డబ్బాలకు చిల్లులు పడితే, వాటిని పక్కన పడేయకండి. వాటిని కూడా ఉపయోగించుకోవచ్చును. చిల్లులు పడిన ప్లాస్టిక్ డబ్బాలో కొత్తిమీరను ఉంచి ఫ్రిజ్‌లో పెడితే కొత్తిమీర తాజాగా ఉంటుంది. నిల్వ కూడా ఉంటుంది.

❂ రెండు, మూడు చిల్లులు పడిన ప్లాస్టిక్ డబ్బాలో మట్టి కూరి చిన్నమొక్కలను పెంచుకోవచ్చును.

❂ మిగిలిన షాంపూని వేడినీళ్లలో వేసి, ఆ నీళ్లలో పాదాలను పెట్టి పదినిమిషాలు ఉంచి బ్రష్‌తో పాదాలను రుద్దితే, పాదాలు మృదువుగా తయారవుతాయి.

❂ సింక్ అయిన బట్టలను యధాస్థితికి తీసుకురావాలంటే గోరువెచ్చని నీటిలో మిగిలిన షాంపూని వేసి, ఆ నీళల్లో సింకైన బట్టలను నానపెట్టి, ఆరేస్తే సరిపోతుంది.

❂ ప్రతిరోజూ మనం వంటల్లో ఉపయోగించే కొత్తిమీర వంటకాలను, ఘుమఘుమలాడించడమే కాదు మన ఆరోగ్యాన్ని సైతం బాగుపరుస్తుంది. దీని రసంతో నోరు పుక్కిలిస్తే నోటిపుండు తగ్గుతుంది. ఒక స్పూన్ కొత్తిమీర రసానికి ఒక కప్పు మజ్జిగ చేర్చి తాగితే అజీర్ణం, వాంతులు, ఎక్కిళ్లు లాంటి సమస్యలు నయమవుతాయి. దీనివల్ల పళ్లు, చిగుళ్లు కూడా బలంగా

శివదీక్ష సమయంలో..

రేపు శివరాత్రి పర్వదినం. హిందువులు ఉపవాసం ఉంటారు. ఇవి ఎప్పుడు ఎలా మొదలయ్యాయో తెలియదు కానీ, ఉపవాసం చేయడం ఆరోగ్యరీత్యా చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సైంటిఫిక్‌గా నిరూపితమైంది కూడా. మన సంస్కృతి సాంప్రదాయాల్లో ఎన్నో ఆరోగ్య సూత్రాలు ఇమిడి ఉన్నాయని పాశ్చాత్యుల అధ్యయనాలు కూడా తేల్చి చెప్పాయి. శివరాత్రి హిందువులకు ఇష్టమైన పండుగ. ఉపవాసం చేస్తూ, రాత్రంతా భజనలో గడుపుతారు. మరి ఈ ఉపవాసం సమయం వలన ఎలాంటి ఉపయోగాలు, ఏవిధంగా ఉండాలో తెలుసుకుందాం.



మనదేశంలో ఎవరి నమ్మకాల్ని బట్టి వారు ఏదో ఒక వారంలో ఉపవాసం ఉంటుంటారు. మన శరీరంలో విటమినులు, ఖనిజాలు, క్రొవ్వు, మిగిలిన ఆహారపదార్థాలను జీవక్రియ చేయు శరీరం వాటిని పూర్తిగా శోషింపబడని శక్తి కలిగి ఉంటుంది. శరీరంలోని మాలిన్యాలు, చమట, మలమూత్రాలు ద్వారా పోతున్నా ఇంకా ప్రేగులలో జీర్ణక్రియలో, రక్తంలో మిగిలి ఉంటాయి. ఈ ఉపవాస దినం రోజు జీవక్రియ పూర్తిగా సరిచేసి మిగిలిన మలినాలు బయటికి పంపివేస్తాయి. అప్పుడు శరీరం తేలిక అయ్యి, మనసు శాంతిగా ఉంటుంది. ధాతుకణాలు అన్నీ సక్రమంగా పనిచేసి నవరంధ్రాలు, పంచేంద్రియాలు చక్కగా శుద్ధి అవుతాయి. మంచి ఆకలి, నిద్ర కలుగుతాయి.

ఇది సైంటిఫిక్ రీజన్. ఆయుర్వేద శాస్త్రం 'లంకణం పరమ ఔషధం' అని చెపుతున్నది. పస్తులు ఉండటం వేరు లంకణం వేరు. **'ఉపేవసతి ఇతి ఉపవాస'** అని ఆర్యోక్తి. మహనీయులందరు అన్ని మతాలలోను ఈ ఉపవాస దీక్ష చేసినవారే. ఇది చాలా మహత్తరమైనది. దీని శక్తి చెప్ప నలవి కాదు. పాశ్చాత్యులు కూడా దీనిని **'ఫాస్టింగ్ ఈజ్ ది మాస్టరు రెమిడి'** అన్నారు. ఉపవాస దీక్ష యోగశాస్త్రానికి చాలా ఉపకరిస్తుంది. శ్వాసక్రియ సక్రమంగా ఉండి ఊపిరి, గుండె బాగా పనిచేస్తుంది. ప్రాణవాయువు ప్రతి అణువు లోనికి పంపబడుతుంది. ఈ ఉపవాసం ప్రధమమైన కొన్ని రోజులు చేసి తరువాత క్రమంగా ఆహారంలోకి వచ్చిన తరువాత వారానికి ఒకసారి, 15రోజులకు ఒకసారి ఉంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఉపవాసం 3రోజుల నుండి 30రోజులు కూడా చేయవచ్చు.

దీర్ఘ ఉపవాసం అనుభవమైన గురుసన్నిధిలో లేక పర్యవేక్షణలో చేయాలి. ఉపవాస ముగింపు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆహార నియమాలు తప్పితే విరేచనాలు కొన్ని దుర్లక్షణాలు కలుగుతాయి.

ఉపవాస ప్రయోజనాలేమిటంటే... శరీరం బరువు తగ్గుతుంది, చర్మం కాంతివంతంగా ఉంటుంది, మనసు, శరీరం తేలిక పడుతుంది, నాలుక మంచి రుచిగా ఉంటుంది, మలబద్ధకం పోతుంది, బహిష్కృతావయవాలు చైతన్యవంతంగా పనిచేస్తాయి, మంచినిద్ర పడుతుంది. ఉపవాసం చేసే విధానం ఉదయాన్నే ప్రారంభించాలి, ఈ దినాల్లో పూర్తి విశ్రాంతి తీసుకోవాలి. కఠిన ఆసనాలు, వ్యాయామాలు చేయకూడదు. ప్రాణాయామం ధ్యానంతో కూడిన చిన్నచిన్న ఆసనాలు వేయాలి. దైవస్మరణ అవసరం.

ఆహార విధి: ప్రాతఃకాలం లేచి కాలకృత్యాలు తీర్చుకోవాలి. స్నానం చేయాలి. ఒక గ్లాసు నీటిలో తేనె రెండు చెంచాలు, నిమ్మరసం రెండు చెంచాలు కలిపి తాగాలి, 12 గంటలకు మజ్జిగ ఒక గ్లాసు తాగాలి. సాయంత్రం 3గంటలకు బత్తాయి లేక నారింజ రసం ఒక గ్లాసు తాగాలి. రాత్రి ఒక గ్లాసు కొబ్బరి నీరు తాగాలి. 24గంటలలో 4లీటర్లు నీరు తాగుతూ ఉండాలి.

సూచనలు: ఉపవాస ప్రారంభంలో నీరసం, శరీరం, నోరు వాసన, అస్థిమితం ఉంటాయి. క్రమ ంగా అవి తగ్గి ఉత్సాహం ఉంటుంది. ఈ దినా లలో శరీరం మర్దనం చేయించుకుంటే ఇంకా మంచిది. కలత చెందకూడదు. మంచి పుస్తకాలు చదవాలి. మంచిగాలి, నీరు ఉన్న ప్రదేశాలలో గడపాలి.

ముగింపుముగింపులో ఆకలి ఎక్కువగా ఉండడం వల్ల తప్పులు చేసి అనారోగ్యం తెచ్చుకుంటారు. చారు అన్నం కొద్దిగా తినాలి. ధనియాలు, జీలకర్ర, కరివేపాకు, సమపాళ్లలో కొట్టి కొన్ని ముద్దలు తినాలి.

(వరి అన్నమే ఉపయోగించాలి) లేక ఆకుకూరలతో కొద్దిగా తినవచ్చును. ఈవిధముగా రెండు రోజులు తినాలి. పైన చెప్పిన తేనె, నిమ్మనీరు, మజ్జిగ, పండ్లజ్యూస్ వాడుతూనే ఉండాలి.

తదుపరి గోధుమ రొట్టె, ఉప్మా, జొన్నపిండి రొట్టెలు కొద్దిగా తిని మజ్జిగ తాగాలి. పులగం తినవచ్చు. తరువాత క్రమక్రమంగా అన్నీ తినవచ్చు. ఉపవాస దీక్షలో ఉండగా గాఢ ఔషధాలు వాడకూడదు. హోమియో మందులు వాడవచ్చు. ❐





రుమాటిక్ ఫీవర్-2

దీన్నే రుమాటిక్ కొరియా అంటారు

ఇవే కాకుండా 90 శాతం జ్వరం 100-102 డిగ్రి వుడడం 90శాతం ఆర్థ్రల్జియా, వళ్ళు నొప్పుటుండం, ముక్కునుండి చిక్కటి కఫం రావడం, ముక్కునుండి రక్తం కారడం, టాన్సిల్స్ ఎర్రగా కాని చీముపట్టి ఉండడం, గొంతునొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు గ్యాస్ట్రో ఎంటరైటిస్, అరుదుగా అపెండిసైటిస్ న్యూమెనియా ఫ్లూరస్ వంటి లక్షణాలుంటాయి.

అబ్డామినల్ లింఫ్ గ్రంధుల వాపు ఉంటుంది రోగి కృశించిపోవడం, నిద్రలేకపోవడం,డెరీరియం, కొరియా వంటి లక్షణాలు, నీరసం, ఛాతీనొప్పి, చెమటలు, ఉన్నట్టుంది. నవ్వడం, ఏడ్వవడం వంటి బిహేవియర్ లోపాలు, కాళ్ళు, ముఖం వాపు ఉంటుంది. నోరు ముఖంపై చిన్నటి ఎర్రటి స్పాట్స్ వుంటాయి. కొందరిలో వ్యాధి లక్షణాలు 4-5 వారాలుంటే మరి కొందరిలో నెలల తరబడి వుంటాయి. 2-5శాతం మందిలో తీవ్రమైన వ్యాధి లక్షణాలుంటాయి.

రిస్క్‌ఫ్యాక్టర్స్

జెనిటిక్ ప్రాబ్లమ్స్ వున్నప్పుడు, పోషకాలోపం, బీదరికం, ఫ్యామీలో హిస్టరీలో రుమాటిక్ ఫీవర్ చిన్నతనంలో వచ్చినట్లు ఉండడం ,అపరిశుభ్రత, జనసమర్థ్యం.చిత్తడి వున్న మురికి వాడలు, రోగనిరోధక శక్తి తక్కువగా వున్నవారు. ఎన్విరాన్ మెంటల్ ఫ్యాక్టర్స్ వల్ల రిస్క్ ఎక్కువగా వుంటుంది.

కాంప్లికేషన్స్: హార్ట్ ఫెయిల్యూర్- ఎట్రియల్ ఫెబ్రిలేషన్, గుండె కవాట లోపాలు (రాల ్వస్టెనోసిస్) మైట్రల్ అయోర్టిక్ వాల్యూ లోపాలు, రుమాటిక్ హార్ట్ డిసీజ్, గుండె పెద్దదిగా ఉండడం, స్ట్రోక్, పర్మినెంట్‌హార్ట డామేజ్, కొరియా సెలిబ్రల్ రుమాటిజమ్.4 శాతం కేసుల్లో సైకలాజికల్ ప్రాబ్లమ్స్, పిచ్చి,నిద్రపట్టకపోవడం, అక్యూట్ గ్లోమర్సులో నెఫ్రైటిస్ బరువు తగ్గడం, నిస్సత్తువ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

వ్యాధినిర్ధారణ:

రక్త పరీక్షలు-ఈ ఎస్ ఆర్ ఎక్కువగా వుండే ట్యాకోసైటోసిస్,అనేమియా.ఆంటిస్ట్రెప్టోలైసిస్, ఆంటి ఫెబ్రిన్‌లైసిస్ ఎక్కువగా వుంటుంది.(రియాక్టివ్ ప్రోటీన్ వుంటుంది. మూత్రంలో ఆల్బులిన్ పోవడం వుంటుంది. ఎకో, ఎస్ సెఫలోగ్రామ్, స్కానింగ్, సిటిస్కాన్ బ్లడ్‌యూల్ కర్చర్, త్రోట్‌స్వాబ్ కర్చవ్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

ముందు జాగ్రత్తలు, చికిత్స:

కీళ్ళవాపు, నొప్పి, గుండె నీరసం తగ్గేవరకు బెడ్‌రెస్ట్ అవసరం. 3-4 నెలలు పడుతుంది.
2

2. జ్వరం వున్నప్పుడు ఐ.వి.ఫ్లూయిడ్స్, ద్రవాహారం ఎక్కువగా ఇవ్వాలి.

3. విటమిన్ సి, మల్టీవిటమిన్ మినరల్ వున్న ఆహారాన్నికొద్ది కొద్దిగా ఇవ్వాలి. పెన్సిలిన్, (పెనిడ్యూర్), కార్టిక్ స్టీరాయిడ్ మందుల్ని, ఆంటిబయాటిక్స్ మందుల్ని డాక్టర్ల పర్యవేక్షణలో వాడాల్సి వుంటుంది.

4.ఆంటి ఇన్‌ఫ్లమేటరీ మందుల్ని పెయిన్ కిల్లర్స్ వాడాలి.

5. దగ్గిన, తుమ్మిన నోరుముక్కుకు ఖర్చీఫ్ అడ్డం పెట్టుకోవాలి. చేతులు పరిశ్రుభత అవసరం.

6. రోగిని సపరేట్‌గా ఉంచాలి వారి వస్తువుల్ని సపరేట్‌డా ఉంచాలి.

7. రుమాటిక్ ఫీవర్ వల్ల రుమాటిక్ హార్ట్ డిసీజ్ వస్తే మాంసాహారం, నూనె, క్రొవ్వు పదార్థాలు,వెపులు, తీసుకోరాదు.

8. రక్తహీనత లేకుండా చూసుకోవాలి.

9. శారీరక మానసిక విశ్రాంతి అవసరం. నొప్పులు తగ్గడానికి పెయిన్ రిలీవర్స్,వేడినీళ్ళ కాపడం. ఆవిరితీసుకోవడం. కొంత వరకు రిలీఫ్ వుంటుంది.

10. రుమాటిక్ ఫీవర్ అవునా కాదా అని నిర్ధారణ చేసుకోని కోర్సు ప్రకారం మందులు వాడాల్సి వుంటుంది. పిల్లల్లో తరుచు గొంతునొప్పి, టాన్సిల్స్ వాపుంటే, కీళ్ళవాపు జ్వరంతో నడవలేక పోతున్నా నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌కి చూపించాలి. దీని వల్ల రుమాటిక హార్ట్ డిసీజ్ రాకుండా ఆరికట్టవచ్చు. ❐



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

చీరపై అల్లికలు చేసేటప్పుడు...

❂ ముందుగా డిజైన్ పూర్తి ట్రేస్ తీసాకనే ఎంబ్రాయిడరీ చేయాలి.

❂ పల్లటి పేపరు మీద నుంచి ట్రేస్ తీయడానికి కార్బన్ పేపరు వాడకూడదు. చీరకు కార్బను మరకలవుతాయి. చీర అడుగుభాగాన ఉంచి పెన్సిల్‌తో ట్రేస్ తీయడమే మంచిది.

❂ రెండు పోరల దారంతో ఎంబ్రాయిడరీ చేసేటప్పుడు ఒక పోర దారాన్నే సూదిలో ఎక్కించి కొనలు ముడివేసి రెండు పోరలుగానే సూదిలోకి ఎక్కించి కుట్టాలి. అందువలన పని తొందరగానూ పూర్తవుతుంది. ముడతలు లేకుండాను ఉంటుంది.

❂ ఏదయినా గుడ్డపై కుట్టిన ఎంబ్రాయిడరినీ ఫ్రేం చేయించదలిస్తే ముందుగా ఆ గుడ్డను ఉప్పునీటిలో ఉతికి ఆరేస్తే దారాల పోగులు పోకుండానూ సంవత్సరాల తరబడి పురుగు పట్టకుండానూ ఉంటుంది.

❂ అల్లిక వర్కు చేసేటప్పుడు గుడ్డకు ముందుగా టాకా వేసి తర్వాత కుట్టుకుడితే ముడతలు పడకుండా కుట్టు త్వరగా అవుతుంది.

❂ స్వెట్టర్ అల్లేటప్పుడు జేబుల లైనింగుకు నూలు బట్టలనే ఉపయోగించాలి. అందువలన జేబులు సాగకుండా ఉంటాయి.

❂ ఎంబ్రాయిడరీ బట్టలను ఎప్పుడూ వెనుకవైపునే ఇస్త్రీ చేయాలి తద్వారా డిజైనులు బాగా కనిపిస్తాయి దారాల మెరుపు పోదు. ❐



నిజాన్ని నిగ్గు తేల్చండి

మనం ఎన్నో అనుకుంటాం. మనకు కొన్ని అభిప్రాయాలు, భావాలు, అనుభూతులు ఉంటాయి. అంటే ఎవరి ఫీలింగ్స్ వారి కుంటాయన్న మాటేగా, ఎవరి అభిప్రాయాలు వారికుంటాయి.

సాధారణంగా నలుగురు కలిసి మాట్లాడుకుంటున్నపుడు రకరకాలుగా తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతుంటారు. అలాంటి సమయంలో ఒకరి అభిప్రాయాలు మరొకరికి నచ్చనపుడు 'నువ్వు చెప్పిన అభిప్రాయంతో నేను ఏకీభవించలేకపోతున్నాను నా అభిప్రాయం ఇది. నేనిలా అనుకుంటున్నాను" అంటూ ఖచ్చితంగా చెప్పేవారు కొందరుంటారు. చెప్పలేక మొహమాటపడి ఓ.కె. మీరు చెప్పింది బాగానే ఉంది' అని ఆ సంభాషణను అక్కడితే తుంచేసేవారు కొందరుంటారు. నిజానికి ఒకరి అభిప్రా యాలను ఒకరు కలబోసుకోవడంలో తప్పులేదే. అందరి అభిప్రాయాలను వినడం వలన ఏదైనా కొత్త ఆలోచన రావచ్చు. కొత్త పాయింటు తెలుసుకొనే అవకాశం ఉంది. కొత్త ప్రణాళిక రూపుదిద్దుకోవచ్చు.



ఒకోసారి కొన్ని సందర్భాలలో అప్పటి పరిస్థితుల కనుగుణంగా తప్పుడు అభిప్రాయానికి రావచ్చు. తప్పనిసరిగా అది తప్పని తెలిశాక దాన్ని మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది కదా. అందువలన అభిప్రాయాలు విషయంలో ఒకోసారి ఖచ్చితంగా, నిబద్ధతగా ఉండలేం. మార్చుకోవాల్సి వచ్చినపుడు మనం బాధపడకూడదు. సంతోషపడాలి. అలాగే రూపాన్ని చూసి, వేషభాషల్ని చూసి, వస్త్రధారణని చూసి, అలంకరణని చూసి మొత్తంగా వారి స్టైల్‌ని చూసీ చూడగానే వెంటనే ఓ అభిప్రాయానికి రాకూడదు.

అలాగే ఏదైనా విషయం గురించి అభిప్రాయం చెప్పాల్సి వచ్చినపుడు దాని పూర్వాపరాలను కూలంకషంగా పరిశీలించాలి. అపుడే అందులో ఉన్న లోటుపాట్లేమిటో తెలుస్తాయి. ఏవీ తెలియకుండా పైపైన తెలుసుకుని అదే అభిప్రాయాన్ని అందరికీ చెప్పి నమ్మించాలని చూడకూడదు. ఆ తర్వాత నిజం తెలిస్తే మీరు నింద భరించవలసి వస్తుంది. ఆయా ఛానళ్లలో ఒకే అంశంపై రకరకాల కోణాల్లో వార్తలు చదువుతుంటారు. ఏది వింటే అదే కరెక్ట్ అన్న అభిప్రాయానికి రాకూడదు. ❐

అష్టమాతృకలు

ఆధ్యాత్మికం

శ్లో॥ కామ క్రోధాదయో నూనం శక్త యస్సర్వ జంతుషు తథా ముక్తస్యతే దోషాః తద్విజ్ఞస్యతు మాతరః॥

కామ, క్రోధ, లోభ,మోహ, మద, మాత్సర్య, అసూయ, పైశున్యములు అనే ఈ ఎనిమిది సర్వ ప్రాణులలో శక్తులుగా నున్నవి. ఇవి అజ్ఞానికి దోషములై బాధిస్తాయి. ఇవే జ్ఞానికైతే అష్టమాతృకలుగా వెన్నుదట్టి రక్షిస్తాయి. లోకంలో కామక్రోధాదుల్ని అరిషడ్వర్గంగా భావిస్తాం. ఇవి నిజంగా శత్రువులే **'కామ ఏష క్రోధ యేష రజోగుణ సముద్భవః'** అని చెప్పబడింది. కామ, క్రోధాలు రెండూ రజోగుణం నుంచి పుట్టాయి. కనుక సత్వగుణ ప్రధానమైన జ్ఞానానికి ఇవి శత్రువులే కదా! అలాగే **"త్రివిధం నరక స్యేదం ద్వారం నాశనమాత్మనః", "కామ క్రోధ స్తథాలోభస్త స్మాత్ ఏతత్రయం త్యజేత్"**, కామక్రోధ లోభాలు నరకానికి ద్వారాలట. అందుకని ఈ మూడింటిని వదలమని గీత చెబుతున్నది. అరిషడ్వర్గంలో ఇవి ప్రధానాలు. వీటిని ఆశ్రయించి మిగిలినవి బలపడతాయి.

ఇవి క్షీణిస్తే, మిగిలిన వాటికి శక్తి చాలదు కనుక ఈ మూడింటినీ పేర్కొనటం జరిగింది. వీటికి తోడు, అసూయ, పిసినారితనం ఈ రెండు విజృంభిస్తాయి. బలహీనుని రోగాలు ఎట్లా పీడిస్తాయో అదేవిధంగా ఈ



కామ,క్రోధాదులు దుష్టశక్తులై అజ్ఞానిని పీడిస్తాయి. ఈ దుష్టశక్తులే జ్ఞాని విషయంలో సాధువులై ప్రవర్తిస్తాయి. సత్వగుణ ప్రధానులైన ఆధ్యాత్మిక జ్ఞాన సంపన్నులకు వీటివల్ల నష్టం లేదు. పెద్దపులి లాంటి ఇవి సాధు గోమాతలుగా మారతాయి. దీనికంతటికీ కారణం ఆధ్యాత్మిక జ్ఞానసంపద.

కొన్నివేల సంవత్సరాలకు పూర్వం అంధకుడనే రాక్షసుడు బ్రహ్మను గురించి తపస్సు చేశాడు. అతడు పుట్టుగుడ్డి. అతని తపః తీవ్రతకు బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరమన్నాడు. దానికతడు తనకు చావులేని వరమడిగాడు. **"జాతస్యహిధ్రువో మృత్యుః"** కనుక మృత్యువు తప్పదనగా అతను వరాన్ని మరొక విధంగా అడిగాడు. తాను గాయ పడితే, తన శరీరం నుంచి పడిన ప్రతి రక్తపు బొట్టులో ఒక్కొక్క అంధకాసురుడు పుట్టాలని అడిగాడు. సరే అన్నాడు బ్రహ్మ. వరగర్వంతో వాడు విజృంభించాడు. సత్పురుషుల్ని, సాధువుల్ని, రాజుల్ని, చివరకి దేవతల్ని కూడా క్షణక్షణం బాధించసాగాడు. తన రక్తపు బొట్టులోంచి పుట్టిన అంధకాసురులు కూడా తనలాగే విజృంభించారు. లోకాలను తల్లడింపజేసారు. హింస పెరిగింది. ఘోరాలకు తట్టుకోలేక దేవతలందరూ కైలాసానికి వెళ్లి శివుని ప్రార్థించారు. అదేసమయంలో అంధ కుడు పార్వతిని బలవంతంగా తీసుకువెళ్లబోతు న్నాడు. అదిచూచిన శివునికి అమితకోపం వచ్చింది. వాడిపై అనేక ఆయుధాలు ప్రయోగించాడు. వాడు చెక్కు చెదరలేదు. పైగా వాడి రక్తపు బిందువుల నుండి అంధకాసురులనేకులు పుట్టి హింసించసాగారు.

అప్పుడు దేవతలు **"పరమేశ్వరా త్రిశూలాన్ని త్రిప్పకండి"** అని వేడుకున్నారు. శివుడు అలాగే అని త్రిశూలాన్ని ఉపసంహరించాడు. ఈలోగా విష్ణువు అంధకుని శరీరం నుంచి కారుతున్న రక్తం కిందపడకుండా తన శరీరంపై పడేటట్లు చేశాడు. దాంతో అంధకాసురుల పుట్టుక ఆగింది. శివుడు ప్రశాంతంగా ఆలోచించాడు. శివుని పవిత్ర సంకల్పం వల్ల పరాశక్తి అంశలుగా చాముండి, రుద్రాణి, వైష్ణవి, కౌమారి, బ్రాహ్మీ, మాహేంద్రి, వారాహి, దండధారిణి అనే పేర్లు గల అష్ట మాతృకలు ఆవిర్భవించి అంధకునిలో మూర్తీ భవించిన కామ, క్రోధాది దుష్టశక్తులన్నింటినీ చెండాడాయి. ఇప్పుడంధకుడు శక్తిహీనుడైనాడు. వెంటనే శివుడు అంధకాసురుని అంతం చేసాడు.

లక్షణం	అష్టమాతృక	దేవతాంశ
కామం	చాముండి	పార్వతి
క్రోధం	రుద్రాణి	శివుడు
లోభం	వైష్ణవి	విష్ణువు
మోహం	కౌమారి	కుమారస్వామి
మదం	బ్రాహ్మి	బ్రహ్మ
మాత్సర్యం	మాహేంద్రి	ఇంద్రుడు
అసూయ	వారాహి	వరాహస్వామి
పైశున్యం	దండధారిణి	యముడు

ఇదేవిధంగా జగన్మాత అష్టమాతృకల రూపంలో కామ,క్రోధాదుల్ని జ్ఞానులకు దూరం చేస్తుంది. ఎవరైతే ఈ చరిత్ర వింటా రో, చదువుతారో, వ్రాస్తారో వారికి ఆ పరా శక్తి ఆధ్యాత్మిక జ్ఞానసంపదను కల్గిస్తుంది.

- గణపతి సచ్చిదానంద స్వామీజీ



వరుణ్‌తేజ్, రాశీఖన్నా జంటగా నటించిన చిత్రం 'తొలిప్రేమ'.,. ఈచిత్రాన్ని వెంకీ అట్లూరి దర్శకత్వంలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు.. సినిమా ఫిబ్రవరి 10న విడుదలైన సంగతి తెలిసిందే.. ఈ సందర్భంగా పాత్రికేయులతో దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడారు

టైటిల్ పెట్టావ్ సరే.. జాగ్రత్తగా తీయ్ అన్నారు.

సక్సెస్ రెస్పాన్స్ ఎలా ఉంది?

చాలా హ్యాపీగా ఉన్నాను..భీమవరం ప్రీ రిలీజ్‌వేడుకలో మెగా ఫ్యాన్స్‌కు ఒక ప్రామిస్ చేశాను.. పవన కల్యాణ్‌గారి తొలిప్రేమ గౌరవాన్ని కాపాడుతానిని , అన న్నట్టుగానే కాపడామని అనుకుంటున్నాను. సక్సెస్ రావాలని ఎవరైనా కోరకుంటారు.. దేవి థియేటర్లఓ సినిమా చూస్తున్నపుడు ఆడియెన్స్ అప్రిసియేషన్ మేం కోరుకున్న దానికంటే ఎక్కువ వచ్చింది.

ఫిక్షన్ స్టోరీ: హ్యారీ మిక్స్ హ్యారీ బెన్ సినిమా చూసిన తర్వాత ఇష్టపడ్డాను. దాన్ని బట్టే మనకు తగ్గట్టు కథను తయరాఉ చేసుకుంటూ వచ్చాను.. ఇదొక ఫిక్షన్ స్టోరీ. నా స్వీయానుభవం కాదు. నేను భారతి విద్యాభవన్‌లో చదువుకున్నాను..అక్కడ నా కంటే లేడీ సీనియర్స్‌ను దీదీ అనే పిలిచేవాడిని. అబ్బాయిలనైతే భయ్యా.. అని పిలిచేవాడిని..

రాశీ బెస్ట్ ఫెర్ఫామెన్స్..

సినిమాలో రాశీఖన్నాను హీరోయిన్‌గా తీసుకోవాలనేది నిర్మాతలు. వరుణ్‌తేజ్ ఆలోచనే.. వాళ్లే రాశి అయితే బావుంటుందని అన్నారు.. నేను కొత్త అమ్మాయిని హీరోయిన్‌గా తీసుకోవాలని అనుకున్నాను.. లేదు.. కాస్తా ఆడియెన్స్‌కు కనెక్ట్ అయిన హీరోయిన్ అయితే బావుంటుందని నిర్మాతలు అన్నారు. మనకు ఉన్న హీరోయిన్స్‌లో నా కథకు సరిపోయేవాళ్లు తక్కువగానే ఉన్నారు.. ఎవరా అని ఆలోచిస్తే.. రాశి అయితే బావుంటుందనుకున్నాం.. అయితే తను కమర్షియల్ సినిమాలు ఎక్కువగా చేసింది కదా.. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారోనని అనుకున్నాం.. లుక్ టెస్ట్ చేశాం.. ఆ టెస్టులో తను 17 ఏళ్ల అమ్మాయిలా క్యూట్‌గా కనపడింది.. దాంతో మే తనైతే సరిపోతుందని ఫిక్స్ అయ్యాం.. తను బెస్ట్ ఫెర్ఫామెన్స్ ఇచ్చింది.

తమన్‌ను ఎవరైనా హార్ట్ చేశారేమో..

తమన్ లవ్‌స్టోరీస్ ఒకటో రెండో చేసుంటారేమో.. కానీ నేను చెప్పగానే కొత్త అన్పించి, ఎగ్జయిట్‌మెంట్‌తో చేద్దామని అన్నారు.. మూ ్యజిక్ సిట్టింగ్స్‌లో కూర్చున్నపుడు ట్యూన్స్ అన్నీదాదాపు సింగిల్ సిట్టింగ్‌లోనే ఒకే అయ్యాయి...రీ రికార్డింగ్ వినగానే తను కథను ఎంత నమ్మాడు. అంతే ఎగ్జయిట్‌మెంట్ అయ్యాడో తెలిసింది.. మరి తమన్‌ని వెరైనా అమ్మాయి హార్ట్ చేసిందో తెలియదు.. తన సొంత కథకు మ్యూజిక్ ఇచ్చినట్టు తమన్ ఫీలై చేశాడు.

అపుడు చేసేదేమీ ఉండదు.

వెయిటింగ్‌లో ఉన్నపుడు ఎవరైనా ఫ్రస్టేట్ అవుతారు.. అయితే చేసేదేమీ ఉండదు.. ఎందుకంటే.. వరుణ్‌గారికి కాలు ఫ్రాక్చర్ అయ్యింది.. షూటింగ్‌లు ఆగిపోయాయి.. లేకుంటే కాస్త ముందుగా, షూటింగ్ స్టార్ట్ అయ్యేది.. అయితే ఆ గ్యాప్‌లో స్టోరీని చిన్న చిన్న చేంజస్‌తో ఇంకా బెటర్‌గా చేసుకోవటానికి ప్రయత్నించాను.

టైటిల్ విషయంలో ఎవరూ ఏమీ అనలేదు..

తొలిప్రేమ అనే టైటిల్‌ను పెట్టి ఫస్ట్‌లుక్ పోస్టర్స్‌ను విడుదల చేశాం.. తర్వాత టీజర్‌ను రిలీజ్ చేశాం.. వీటిలో ప్రేక్షకులకు ఎక్కడో ప్యూరిటీ కనపడింది.. కాబట్టే ఈ రోజు ఇంత బాగా సినిమాను వెల్‌కమ్ చేశారు.. ఈసినిమా టైటిల్ పెట్టినపుడు ఎవరూ ఏమీ అనలేదు.. అయితే కొంతమంది మాత్రం పెట్టావ్ సరే..జాగ్రత్తగా తీయ్ అన్నారు.

నాకు సినిమా ఇండ్రస్టీలోకి రావాలనే కోరిక ఉండేది కానీ.ఎలా అనే దానిపై క్లారిటీ ఉండేది కాదు..


స్నేహగీతం సినిమాలో యాక్టర్‌గా నటించాను.. అదే సమయంలో ఆసినిమా కోసం డైలాగ్స్ కూడ రాశాను.. అలా రాయటం వల్లనేమో కానీ.. నాకు యాక్టింగ్‌పై ఆసక్తి తగ్గిపోతూ వచ్చింది. రైటర్‌గా ఇట్స్‌మై లవ్‌స్టోరీ , స్నేహగీతం, కేరింత సినిమాలు చేశాను.. కేరింత సినిమా సమయంలోనే సెట్స్‌లో ఏం జరుగుతుందో గమనించేవాడిని, నాకు రైటర్‌గా లవ్‌స్టోరీ డ్రామా, పొలిటికల్ నేపథ్యంలో ఉన్న కాన్సెప్ట్‌లను బాగా ఇష్టపడతాను..

అదే బెస్ట్ కాంప్లిమెంట్

రాఘవేంద్రరావుగారు ఫోన్ చేసి సినిమా చాలా బాగుందని కాంప్లిమెంట్స్ ఇచ్చారు.. తెలుగు ఇండస్ట్రీకి ఫస్ట్‌షో మ్యాన్ అయినా రాఘవేంద్రరావుగారు ఫోన్ చేయటం హ్యాపీగాఅన్పించింది.. తర్వాత ఆర్. నారాయణమూర్తిగారు ఫోన్ చేసి అభినందించారు.ఇలా చాలా మంది ఫోన్ చేశారు.సినిమా ఇలా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. ముఖ్యంగా కెటిఆర్ గారుసినిమా చూసి ట్వీట్ చేశారు.. అలాంటి పెద్ద పొలిటీషియన్ మనల్ని అభినందిస్తూ ట్వీట్ చేయటం గ్రేట్ అన్పించింది.

తదుపరి చిత్రం

నెక్ట్స్ మూవీ కూడ బివిఎస్ఎన్ ప్రసాద్‌గారి బ్యానర్‌లోనే ఉంటుంది.. దిల్‌రాజు గారి బ్యానర్‌లో కూడ సినిమా త్వరలోనే ఉంటుంది



హైదరాబాద్‌లో భారీ క్లైమాక్స్



స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ , అను ఇమ్మాన్యుయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయం అవుతూ తెరకెక్కుతున్న చిత్రం నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా.. కె.నాగబాబు సమర్పణలో రామలక్ష్మి సినీ క్రియేషన ్స బ్యానర్‌లో శిరీష శ్రీధర్ నిర్మాతగా , బన్నీవాసుల సహ నిర్మాతగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో యాక్షన్ కింగ్ అల్లు అర్జున్, శరత్‌కుమార్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సోమవారం నుంచి హైదరాబాద్‌లో భారీ షూటింగ్‌కు ప్లాన చేశారు.. ఇందులో చిత్రం క్లైమాక్స్ షూటింగ్ చేయనున్నారు.. ఈచిత్రంలో రెండో పాట లవర ఆల్సో ఫైటర్ అల్సో అనే పాటను ప్రేమికుల రోజున ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారు. ఈ మధ్యే రిలీజ్ చేసిన సైనిక పాటతో తనలోని దేశభక్తిని చాటుకున్న అల్లు అర్జున్.. ఇపుడు లవర్ అల్సో అంటూ ప్రేమను పంచబో తున్నారు. ఈపాటకు ప్రముఖ గేయరచయిత రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు.. విశాల్ శేఖర్ సంగీతం అందించారు.. శేఖర్ ఈ పాటను పాడారు..అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి సినిమాను 2018, ఏప్రిల్ 27న విడుదల చేస్తున్నారు. బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్..శేఖర్ ఈచిత్రానికి అద్భుతమైన సంగీం అందిస్తున్నారు.



'గోదా' తెలుగు హక్కులు సొంతం

గతఏడాది మలయాలంలో స్పోర్ట్స్ కామెడీ విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచిన చిత్రం 'గోదా'.. టవీనో థామస్, వామికా గబ్బి, ప్రముఖ రచయిత రెండీ పనికర్ నటించిన ఈచిత్రానికి బసిల్ జోసఫ్ దర్శకత్వం వహించారు.. 2017లో మలీవుడ్‌లో చిన్న చిత్రంగా విడుదలై పెద్ద విజయాన్ని అందుకుంది.. బాలవుడ్‌లో సైతం ఈసినిమాను రీమేక్ చేసేందుకు భారీ నిర్మాణ సంస్థలు సిద్ధమవుతున్నాయి.. అయితే తెలుగలో కొంకా ప్రొడక్షన్స్ సంస్థ గోదా తెలుగు డబ్బింగ్ మరియు రీమేక్ రైట్స్‌ను సొంతం చేసుకుంది.. తెలుగు రైట్స్ కోసం ఎంతోమంది పోటీ పడగా, నిర్మాత సంతోష్ కొంకా ఫ్యాన్సీ ఆఫర్‌తో గోదా చిత్రం రైట్స్‌ను సొంతం చేసుకున్నట్టు తెలియజేశారు.. ప్రస్తుతం తెలుగు రీమేక్‌కు సంబంధించిన స్క్రిప్టు వర్క్ శరవేగంగా జరుగుతోందని,తెలుగులో నటించిన ఆర్టిస్టులు, టెక్నీషియన్లు వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని సంస్థ ఎగ్జిక్యూటివ్ రాజీవ్‌కె.రామ తెలిపారు.,



గ్లామర్ పిక్
-పలక్ లల్వాని

'చల్ మోహన్ రంగ'



నితిన్, మేఘా ఆకాష్ జంటగా శ్రేష్ఠ్ మూవీస్, పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం , మాటల మాంత్రికుడు , దర్శకుడు త్రివిక్రమ్ ఈచిత్రానికి కథను అందిస్తుండగా, శ్రీమతి నిఖితారెడ్డి సమర్పణలో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్‌రెడ్డి ఈచిత్రాన్ని కృష్ణచైతన్య దర్శకత్వంలో నిర్మిస్తున్నారు.. ఇది నితిన్‌కు 25వ చిత్రం కావటం విశేషం... ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ ఆదివారం తన ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు.. అనంతరం యూనిట్ సభ్యులను ఆయన అభినందించారు.. నా అభిమాన కథానాయకుడు పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ గారు ఈచిత్రం ప్రచార చిత్రాలను ట్విట్టర్ ద్వారా విడుదల చేయటం ఎంతో సంతోషంగా ఉందని హీరో నితిన్ తన ట్విట్టర్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాత సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 14న టీజర్‌ను, ఏప్రిల్ 5న చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు తెలిపారు. మిగిలిన ఒక్క గీతాన్ని ఈనెల 14 నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరించనున్నామని తెలిపారు. హైదరాబాద్, ఊటీ, అమెరికాలో ఇప్పటివరకుషూటింగ్ జరుపుకుందని అన్నారు. దర్శకుడు కృష్ణచైతన్య మాట్లాడుతూ, ప్రేమతో కూడిన కుటుంబ కథా చిత్రం ఇది అన్నారు. చాలా సరదాగా సాగుతుందని అన్నారు. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ జరుపుకుంటోందని తెలిపారు.

మళ్లీ కలిసి నటించనున్నారు..



పెళ్లితో ఒకటైన ప్రేమక జంట సమంత, నాగచైతన్యలు మరోసారి కలిసి నటించనున్నారని టీటౌన్‌లో బలమైన సమాచారం విన్పిస్తోంది.. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో నాగచైతన్య చేస్తున్న సినిమాలోనే సమంత నటించాల్సి ఉండగా, అది కుదరలేదు.. కానీ చైతూ దగ్గరకొచ్చిన తాజా ప్రాజెక్టులో వీర్దిరూ కలిసి నటించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.. నిన్ను కోరి ఫేం.. శివ నిర్వాణ ఈ మధ్య చైతన్యకు ఒక స్రిప్టు విన్పించారట.. చైతూకి కూడ అది నచ్చి పూర్తి బౌండెడ్ స్క్రిప్టు తయారుచేయమని చెప్పారట.. ఈ స్క్రిప్టు గనక బాగా వస్తే అందులో కలిసి చేయాలని సమంత, చైతూలు భావిస్తున్నారని తెలుస్తోంది.. మరి ఈ క్రేజీ కాంబినేషన్ ఈసారైనా సాధ్యమవుతుందో లేదో వేచిచూడాల్సిందే.



టాప్ పది సంస్థల్లో రూ.లక్షకోట్ల సంపద ఆవిరి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: సెన్సెక్స్‌లోని టాప్ పది కంపెనీల్లో గత వారం మార్కెట్ విలువలు లక్షకోట్లకుపైబడి ఆవిరి అయ్యాయి. టాప్ పది కంపెనీల్లో గతవారం నెలకొన్న ఆకస్మిక పరిణామాల కారణంగా 1,11,986.87 కోట్ల రూపాయలు నష్టపోయినట్లు తేలింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భారీగా నష్టపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1060.99 పాయింట్లు నష్టపోయింది. దీర్ఘకాలిక మూల ధన లబ్దిపరంగా ఇన్వెస్టర్లలో నెలకొన్న అసంతృప్తి మార్కెట్ల పతనానికి మూల కారణం అయింది. దేశంలోని ఐటిరంగంలో అత్యంత టర్నోవర్ ఉన్న సంస్థ టిసిఎస్ 33,854.18 కోట్లు నష్టపోయి మార్కెట్ విలువలు 5,68,983.70 కోట్లకు తగ్గింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుటర్నోవర్ పరంగా కూడా 24,935.67 కోట్లు నష్టఓయి 4,80,206 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి కూడా 20,733.18 కోట్లు దిగజారి 2,83,336.41 కోట్లుగా ఉంది. మార్కెట్ విలువలపరంగాచూస్తే హిందూస్తాన్ యూని లీవర్ 8073.5కోట్లు తగ్గి 2,89,044.47 కోట్లకు పడిపోయింది. ఇన్ఫోసిస్ విలువలు కూడా 6514.19 కోట్లు తగ్గి 2,42,827.36 కోట్లకు పడిపోయాయి. ఒఎన్‌జిసి పరంగా చూస్తే 6031.62 కోట్లు క్షీణించి రూ. 2,40,943.99 కోట్లకు చేరాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు సైతం 4908.95 కోట్లు దిగజారి 5,68,773.21కోట్లకు చేరాయి. ఐటిసి 4877.27 కోట్లు క్షీణించి 3,30,800.77 కోట్లకు పడిపోయింది. అదేవిధంగా మారుతిసుజుకి ఇండియా సంపద కూడా 1626.27 కోట్లు దిగజాచి 2,70,254.42కోట్లుగా ఉన్నాయి. ఎస్‌బిఐపరంగా చూస్తే 431.61 కోట్లు క్షీణించి 2,55,854.07 కోట్లకు చేరింది. టాప్ పది సంస్థల పరంగా టిసిఎస్ మొదటిస్థానంలో నిలిస్తే ఆ తర్వాత స్తానాల్లో వరుసగా రిలతయన్స్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐటిసి, హిందూస్తాన్ యూనిలీవర్, మారుతి, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, ఒఎన్ఇసి సంస్థలునిలిచాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	68
డ్రెస్స్‌డ్	(Dressed)	90
విత్ స్కిన్	(with skin)	131
స్కిన్‌లెస్	(Skinless)	149

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (12 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ.4.05		(Retail Price Rs.4.05)
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	12న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30480	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	28600	28910
వెండి .999 (కేజి)	40752	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30470	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	28590	28870
వెండి .999 (కేజి)	40741	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30460	30770
22 క్యారెట్లు	28580	28890
వెండి బార్ (కేజి)	40733	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30500	30810
22 క్యారెట్లు (10గ్రా)	28620	28930
వెండి (కేజి)	40764	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30460	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	28580	28890
వెండి .999 (కేజి)	40752	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30460	30770
22 క్యారెట్లు	28580	28890
వెండి బార్ (కేజి)	40752	41547

రానిబాకీల రద్దుతో 20వేల కోట్ల నష్టం

ఆరునెలల్లో రూ.53,625కోట్ల రద్దు

ప్రభుత్వ రంగబ్యాంకుల మొండి బకాయిల రద్దులపర్వం



ముంబయి,ఫిబ్రవరి 11: రానిబాకీల రద్దుతో బ్యాంకింగ్ వ్యవస్థకు గత కేలండర్ సంవత్సరంలో 20వేల కోట్ల నష్టం వాటిల్లిందనే చెప్పాలి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దిగ్గజంగా ఉన్న భారతీయస్టేట్‌బ్యాంకుకే ఎక్కువ నష్టం వాటిల్లినట్లు అంచనా. ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలోప్రభుత్వరంగ బ్యాంకులు సుమారు 53,625 కోట్ల విలువైన రుణాలను గడచిన ఆరునెలల్లో రద్దుచేసినట్లు తేలింది. పూర్తి ఆర్ధికసంవత్సరానికి చూస్తే మొత్తం ఈ రద్దులపద్దు చూస్తే 81683 కోట్ల రూపాయలవరకూ ఉంటుందని అంచనా. ఈ మొత్తం అసోసియేట్ బ్యాంకులు, భారతీయస్టేట్ బ్యాంకులో విలీనం కాకముందు ఉన్న గణాంకాలుగా ఉన్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు సుమారుగా 27,231 కోట్ల రుణాలను రద్దుచేసాయి. 2012-13 ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ రద్దులున్నట్లు తేలింది. కేవలం ఐదేళ్లలోనే ఈ లెక్కలు మూడురెట్లు పెరిగాయి. 2013-14లో ప్రభుత్వరంగ బ్యాంకులు రానిబాకీలుగా ఉన్నవి 34,409 కోట్లు రద్దుచేసాయి. 2014-15లో 49,018కోట్లు రద్దుచేసాయి. 2015-1657,585 కోట్ల రూపాయలు రద్దుచేసాయి. ఇక 2017 మార్చి నెలతో ముగిసిన ఆర్ధికసంవత్సరంలో 81,683 కోట్లరూపాయలు రద్దుచేశాయి. ఎస్‌బిఐతోపాటే పంజాబ్‌నేషనల్ బ్యాంకు 9205కోట్ల రూపాయలు రద్దుచేసింది. ఆతర్వాత బ్యాంక్ ఆఫ్ ఇండియా 7346 కోట్లు, కెనరాబ్యాంకు 5545కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా 4348 కోట్ల రూపాయలు రద్దుచేసినట్లు తేలింది. ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకులు మొత్తంగాచూస్తే 53,625కోట్లు గడచిన ఆరునెలల్లోనే మొండి బాకీలను రద్దుచేసినట్లు తెలుస్తోంది. రిజర్వుబ్యాంకు గణాంకాలను చూస్తే తొమ్మిదిప్రభుత్వరంగ బ్యాంకులు స్థూల నిరర్ధక ఆస్తులు 15శాతానికి మించి ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం రుణబకాయిల్లోరానిబాకీలశాతం 15శాతంగా ఉన్నట్లు తేలింది. 14 ప్రభుత్వరంగ బ్యాంకులు స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి 12శాతానికి మించి ఉంది. ప్రబుత్వరంగబ్యాంకులు ఎక్కువగా నిరర్ధక ఆస్తుల పెరుగుదలతో లాభదాయకత పరంగా దెబ్బతింటున్నాయి. దీనితో ఆర్ధికరంగాన్నిమొత్తం అనిశ్చితికి గురిచేస్తున్నాయి. ప్రభుత్వం వీటి పరిపుష్టికోసం 2.11 లక్షల కోట్ల రూపాయల మూలధన ప్రణాళికను ప్రకటించింది. వీటిలో కొంత మొత్తం బాండ్లద్వారా కూడా వచ్చే రెండేళ్లలో సమకూర్చాలని నిర్ణయించింది. ఓపక్క రుణాలు పెరిగిపోతుంటేమరోపక్క రికవరీ కూడా కష్టం అవుతోంది. ఇప్పటికే 8లక్షలకోట్ల రూపాయలకు పెరిగిన మొత్తం రానిబాకీల పర్వంలో ఎంపికచేసిన బడా మొత్తాలపై రిజర్వుబ్యాంకు దివాలా చట్టం కింద పరిష్కరించాలని నిర్ణయించి ఆయా బ్యాంకులకు ఆదేశాలుజారీచేసింది. దీనితో కొన్ని కేసులు ఇప్పటికే ఎన్‌సిఎల్‌టిలో విచారణకు వచ్చాయి. అయితే వీటి రికవరీ మాట ఎలా ఉన్నా కేసుల పరిష్కారం కింద కూడా ఈ మొత్తాలు రాకపోవచ్చని అంచనా. నేమ్‌అండ్ షేమ్ అని కొన్నాళ్లు పేర్కొన్నారు. ప్రముఖ దినపత్రికల్లో ఫోటోలు చిరునామాలతో సహా బాకీలు ఎగవేసినట్లుగా వీరిపై నోటిఫికేషన్ జారీచేసి వసూళ్లకు ఉపక్రమించాలని నిర్ణయించాయి. మరికొంతకాలం వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా కార్యాచరణకు వచ్చాయి. చివరకు ఆస్కీం కూడా గట్టెక్కలేకపోవడంతో ఎట్టకేలకు రద్దులపద్దుపైనే ఆధారపడ్డాయి. ఇక ఎట్టిపరిస్థితుల్లోను రావని భావించిన కేసులను ఈ బ్యాంకులు రద్దుచేసి ఇక ఆయాసంస్థలు, రుణగ్రస్తులకు తిరిగి జీవితకాలంలో ఎక్కడా రుణాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇందుకోసం క్రెడిట్‌రేటింగ్ వ్యవస్థను పటిష్టంచేయాలనినిర్ణయించాయి. మొత్తంమీద క్రమేపీ పెరుగుతున్న ఆంక్షలకారణంగా లిటిగేషన్ కూడా పెరుగుతోంది.



అంతర్జాతీయ మార్కెట్లే స్టాక్ దిక్సూచి!

ముంబయి,ఫిబ్రవరి 11: అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి, స్థూల ఆర్ధిక గణాంకాలు వచ్చేవారం స్టాక్ మార్కెట్లను ప్రభావితంచేయనున్నాయి. మార్కెట్‌నిపుణుల అంచనాల ప్రకారం చూస్తే ఇకపై రానున్న త్రైమాసిక ఫలితాల సీజన్ కూడా కొంత కీలకం అవుతుంది. అలాగే ముడిచమురుధరల తేడాలు కూడా కొంత కీలకం అవుతాయి. వీటికితోడు విదేశీ నిధుల రాకపోకలు డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివి ఇన్వెస్టర్ల ధోరణులను స్పష్టంచేస్తాయని అంచనా. కేవలం వచ్చేవారం పూర్తిగా ఆర్ధికఫలితాలు, స్థూల గణాంకాలు, అంతర్జాతీయధోరణులపైనే ఆధారపడి ఉంటా యని డెల్టాగ్లోబల్ పార్టనర్స్ దేవేంద్రనేవ్‌గీ వెల్లడించారు. విదేశీపోర్టుఫోలియె ఇన్వెస్టర్లు కొంత అమ్మకాలకే ప్రాధాన్య తనిస్తారు. ఇక దేశీయ ఇన్వెస్టర్ల పెట్టుబడులే కొంతకీలకం అవుతాయి.

వీటికితోడు అంతర్జాతీయ మార్కెట్ల ధోరణులు కూడా కొంతకీలకం అవుతాయి. గడచిన వారాల్లో గ్లోబల్ మార్కెట్లలో భారీ ఎత్తున అమ్మకాలు జరిగాయి. దీనితో భారత్ మార్కెట్లు కూడా ప్రతికూలంగానే నడిచాయి. బాంబే స్టాక్‌ఎక్ఛేంజి సెన్సెక్స్ 1900 పాయింట్లవరకూ నష్టపోతే ఎన్‌ఎస్ఇ నిఫ్టీ50 సూచీ 500 పాయింట్లకుపైగా నష్టపో యిన సంగతి తెలిసిందే. భారత్ స్టాక్ మారె ఒకట్ అనిశ్చితి మరికొంత కాలం కొనసాగుతుందని, అంతర్జాతీయ కారణాల కారణంగా వీటిపై ప్రభావం ఉంటుందని సెబీ ఛైర్మన్ అజయ్‌త్యాగి వెల్లడించారు. అయితే ఎలాంటి ఆందోళన అవ సరం లేదని, దేశంలో సమస్యపరిష్కార వ్యవస్థ ఆశించిన స్థాయిలోనే ఉందని, కాంట్రాక్టులు, వీటి అమలుకు ఎలాంటి ముప్పు ఉండదని అన్నారు. అనిశ్చితి కొంతకాలం కొనసా గుతుందని, అమెరికాలో నిరుద్యోగ రేట్ కొంత దిగివచ్చిం దని, వేతన రేట్లు పెరిగాయని, అనుకున్నదానికంటే ఎక్కువ అంచనాలు వచ్చాయని త్యాగి వెల్లడించారు. గతనెలలో పార్లమెంటులోప్రవేశపెట్టిన ఆర్ధికసర్వే కూడా కీలక స్టాక్ మార్కెట్ బబుల్‌పై వార్నింగ్‌ఇచ్చింది. భవిష్యత్ రాబడులు కూడా కొంత కీలకం అవుతాయని అంచనావేసింది. గెయిల్; ఇండియన్ హోటల్స్, డిఎల్ఎఫ్, ఫర్టిస్ హెల్త్‌కేర్, జిఎం ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా, వెల్‌స్పన్ ఇండియా, ఐడియా సెల్యులర్, జెట్ ఎయిర్‌వేస్, నెస్టిల్ ఇండియా, సన్‌ఫార్మా వంటి సంస్థ లు తమ త్రైమాసిక ఫలితాలు ఈ వారంలోనే వెల్లడించను న్నాయి.

ఈవారం ఆర్ధికఫలితాలు మార్కెట్లకు దీర్ఘకాలిక వృద్ధిపరంగా కొంత మద్దతునివ్వవచ్చని జియోజిత్ ఫైనా న్షియల్ సర్వీసెస్ రీసెర్చి హెడ్ వినోద్‌నాయర్ అన్నారు. అలాగే ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆర్ధికలోటు పెరుగుదల వంటివి ఆర్‌బిఐ వడ్డీరేట్లపై మరికొంతకాలం తాత్సారంచేసే అవకాశం ఉందని ఆయన అన్నారు. దేశీయ కార్పొరేట్ లాభ దాయకత ఎక్కువ ప్రభావంగా ఉంటుంది. ఇక మూడో త్రైమాసిక ఫలితాలతోపాటు ఇన్వెస్టర్లు రానున్న స్థూల ఆర్ధిక గణాం కాలు కూడా దృష్టిలో పెట్టుకుంటారు. పారిశ్రామిక ఉత్పత్తిసూచీ, వినియోగరంగసూచీ, టోకుధరలసూచీ ఆధారిత ద్రవ్యోల్బణాలు, వాణిజ్య ఎగుమతుల వివరాలు వంటివి కూడా కొంత కీలకం అవుతాయి. కేంద్ర అర్ధగణాంకశాఖ ఐఐపి, సిపిఐ గణాంకాలను ఈనెల 12వ తేదీ విడుదలచేస్తుంది.

డిసెంబరునెల ఐఐపి, జనవరి సిపిఐ, టోకుధరల సూచీ ద్రవ్యోల్బణాలు కొంత కీలకం అవుతాయని నాయర్ వెల్లడించారు. రిటైల్‌ద్రవ్యోల్బణం 5.2నుంచి 5.1శాతానికి రావచ్చని అంచనా. ఇక ఐఐపి కూడా 8.4శాతంనుంచి 6.1శాతానికి తగ్గుతుందన్న అంచనాలున్నాయి. స్వల్ప కాలికంగాచూస్తే ఎన్‌ఎస్ఇ నిఫ్టీ50 కొంతప్రతికూలంగానే ఉంటుంది. సాంకేతికంగాచూస్తే నిఫ్టీ కొంత తిరోగమనంలో ఉంటుంది. స్వల్పకాలిక ధోరణి కూడా తగ్గుతుందని హెచ్ డిఎఫ్‌సి సెకూయరిటీస్ రిటైల్ హెడ్ దీపక్ జాసాని అన్నారు. 10,276నుంచి పెరిగే నిఫ్టీ 10,703వద్ద కొంత నిరోధం ఎదురవుతుందని అంచనావేసారు.

భారత రైల్వేలకు 1000 కొత్త డీజిల్ ఇంజన్లు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: భారతీయ రైల్వేలకు ఈనెలాఖరుకల్లా జిఇ ట్రాన్స్‌పోర్టేషన్‌సంస్థనుంచి కొత్త డీజిల్ లోకోమోటివ్‌లు వస్తున్నాయి. మేకిన్ ఇండియాప్రాజెక్టుకింద 2.5 బిలియన్ డాలర్ల విలువైన ఈప్రాజెక్టులో భారతీయరైల్వేలకు కొత్త లోకోమోటివ్‌లు వస్తున్నాయి. భారతీయ రైల్వే జిఇ ట్రాన్స్‌పోర్టేషన్‌కు మొత్తం వెయికిపైగా ఇంజన్లకు ఆర్డరు ఇచ్చింది. దీనితో ఈనెలాఖరుకల్లా అంటే సుమారు 22వ తేదీనాటికే భారతీయరైల్వేలకు కొత్త డీజిల్ లోకోమోటివ్ ఇంజన్లు వస్తున ఆనయి. జిఇ ట్రాన్స్‌పోర్టేషన్ సిఇఒ నాలిన్‌జైన్ మాట్లాడుతూ అమెరికానుంచి భారత్‌కు జిఇ మార్‌హోరా ప్రాజెక్టు పేరిట వస్తున్నట్లు అంచనా. మొదటి రెండు లోకో మోటివ్ ఇంజన్లు భారత్‌కు ఈనెల 22వ తేదీకల్లా అందచేస్తామని అన్నారు. ప్రాథమికంగా ముందు అమెరికాలో ఉత్పత్తిచేస్తామని, తదనంతరం బీహార్‌లోని జిఇ ఫ్యాక్టరీకి బదిలీ అవుతుందని, మోడీప్రభుత్వ మేకిన్ ఇండియా కార్యాచరణ కింద ఈ 2.5 బిలియన్ డాలర్లప్రాజెక్టు వస్తున్నట్లు అంచనా. నాలిన్‌జైన్‌అంచనాల ప్రకారంచూస్తే ఇప్పటికే రెండు ఇంజన్లు భారత్‌కు బదిలీ అయ్యాయి. కొత్త ఇంజన్లపై పసుపు, ఎరుపురంగులో ఉంటాయి. వీటిపై తెల్లటి భారతీయరైల్వేస్ అనిరాసిన అక్షరాలు స్పష్టంగా కనిపిసుత్నన్నాయి. జిఇ వివరాలప్రకారంచూస్తే ఎరుపురంగు శక్తిని, పసుపురంగు తాజాదనాన్ని ప్రతిబింబిస్తుందని వెల్లడించింది. మొత్తం 50 గ్యాలన్ల పెయింట్‌ను ఈ రంగులకోసం వినియోగించింది. అమెరికానుంచి సుమారు 40 డీజిల్ లోకోమోటివ్‌లను ఎగుమతిచేస్తోంది. ద్యూయల్ కాబిన్‌తో 1676 ఎంఎం గాజ్ వెరైటీ డీజిల్ ఇంజన్లు కూడా ఈప్రాజెక్టుకింద ఉన్నాయి. రెండుకేటగిరీల డీజిల్ ఇంజన్లు రూపొందిస్తోంది. 4500 హెచ్‌పి, 6000హెచ్‌పి మరొకటి. రెండు కేబిన్‌ల వ్యవస్థతో ఉన్నాయి. వీటిని అమెరికాలో విస్తృత స్థాయి పరీక్షల అనంతరం భారత్‌కు ఎగుమతిచేసారు. తర్వాతదశలో 6వేల హెచ్‌పితో సింగిల్‌కేబిన్‌ను సైతం ఉత్పత్తిచేయనున్నట్లు జిఇ ట్రాన్స్‌పోర్టేషన్ వెల్లడించింది. ఎయిర్‌కండిషన్‌తోపాటు గరిష్టవేగం గంటకు 100 కిలోమీటర్లుగా ఉంటుంది. భారత్‌లో కొత్త లోకోమోటివ్‌ల ఉత్పత్తి 2018 మూడోత్రైమాసికంనుంచి బీహార్‌లోని మార్‌హోరా ప్రాజెక్టులో ప్రారంభిస్తుంది. మొత్తం 1000 ఇంజన్లలో 700వరకూ 4500 హెచ్‌పితో ఉంటాయి. మిగిలినవి 6వేల ఆశ్వికశక్తితో ఉంటాయి. 2018నుంచి ప్రారంభించి పదేళ్లలోపు మొత్తం వెయ్యి ఇంజన్లు భారత్‌కు సరఫరాచేస్తుంది. గుజరాత్‌లోని గాంధీధామ్, ఉత్తరప్రదేశ్‌లోని రోజాల్లో నిర్వహణ షెడ్‌లను కూడా జిఇ ఏర్పాటుచేస్తోంది.

క్రిప్టోకరెన్సీలు మార్కెట్‌లో మరెన్నో..!



ముంబయి,ఫిబ్రవరి 11: బిట్‌కాయిన్‌ధరలు మార్కెట్లలో భారీగా పడిపోయినప్పటికీ ప్రస్తుతం ఒక యూనిట్ విలువలు 8వేల డాలర్లుగా నడుస్తున్నాయి. ఔత్సాహిక ఇన్వెస్టర్లకు వీటి రేట్లు ఇంకా గరిష్టంగానే కనిపిస్తున్నాయి. అయితే బిట్‌కాయిన్‌తోపాటు మరికొన్ని క్రిప్టోకరెన్సీలు ఉన్నాయని అవి తక్కువధరలకే లభిస్తున్నట్లు ఆయా కంపెనీలుప్రచారంచేసుకుంటున్నాయి. దీర్ఘకాలిక మూలధన లబ్ధిపై పన్ను చెల్లించేందుకు ఇష్టపడే ఇన్వెస్టర్లు వాటిలో ఎంతకాలం అయినా పెట్టుబడులు పెట్టుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్‌లో లెక్కకు మించిన క్రిప్టోకరెన్సీలు ఉన్నాయి. లైట్‌కాయిన్ లేదా ఎల్‌టిసి బిట్‌కాయిన్‌ప్రత్యామ్నాయంగా వస్తోంది. మొత్తం మార్కెట్ విలువలు ఇటీవలే ఎనిమిది బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఒక యూనిట్ ధర 145 డాలర్లుగా ఉంది. ఎక్కువ మంది ఇన్వెస్టర్లకు అందుబాటులో ఉంది. బిట్‌కాయిన్ క్యాష్ అనే మరో ప్రత్యామ్నాయ క్రిప్టోకరెన్సీ అందుబాటులో ఉంది. వీటి ధరలు కూడా 1211 డాలర్లుగా ఉన్నాయి. ఇటీవలే 11శాతానికిపైగా పడిపోయింది. బిట్‌కాయిన్‌క్యాష్ మార్కెట్ విలువలు 20 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక మూడో కరెన్సీగా రిప్పిల్ మార్కెట్‌కు వచ్చింది. కోడ్ భాషలో ఎక్‌ఆర్‌పి అని పిలుస్తారు. రిప్పిల్ ట్రేడింగ్‌ధర ఆదివారం ఒక్కరోజే 0.94 డాలర్లుగా ఉంది. ఇక జడ్‌క్యాష్ ఈ క్రిప్టోకరెన్సీనే మార్కెట్‌లో జడ్‌ఇసిగా కూడా పిలుస్తుంటారు. జడ్‌క్యాష్ ట్రేడింగ్ రేట్ 424 డార్లుగా ఉంది. అయితే ఆదివారం ఒక్కరోజే ఈ డిజిటల్ కరెన్సీ రేటు 14శాతం దిగజారింది. ఇలాంటివే ప్రపంచ వ్యాప్తంగా మరికొన్ని కరెన్సీలు అందుబాటులోనికి వచ్చాయి. వీటిపై సంపూర్ణ అవగాహన ఉంటే తప్ప పెట్టుబడులు ఒక్కసారిగా పెరుగుతాయన్న అంచనాలతో దూరితే చేతులు కాల్చుకునే ప్రమాదం ఉంది.

దేశవ్యాప్తంగా 15% పెరుగుతున్న కొలువులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11: భారత్‌కార్పొరేట్‌రంగంలో కొత్త కొలువులు మరింతా ఎరుగుతాయని అంచ నాలున్నాయి. 10-15 శాతం వరకూ ఈ ఏడాది పెరుగుతుందని, నివే దికలు చెపుతున్నాయి. ఇండియాస్కిల్స్ రిపోర్టు 2018 లెక్కలప్రకారం చూస్తేసానుకూలంగా ఉంది. ఈ ఏడాది 10- 15 శాతం పెరుగుతుందని అంచనావేసింది. మొత్తం 120 యాజమాన్యాలు 5.1 లక్షల కోట్ల విద్యార్థులనుంచి కొత్త నియామకాలు తీసుకోనున్నాయి. హెచ్‌ఆర్ టెక్నాలజీ సొల్యూషన్స్, పటిష్టమైన నైపుణ్యం ఉన్న వారిని ఎంపికచేసే వీబాక్స్ పియర్సన్, సిఐఐ, ఎఐసిటిఇ, యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్‌ప్రోగ్రామ్, ఎఐయు వంటివి సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో ఆసక్తికరమైన అంశాలు వెల్లడి అయ్యాయి. గత ఐదేళ్లలో ఈ నివేదికను అంచనావేస్తే 45.6 శాతం పెరిగినట్లు అంచనా. అందుబాటులో ఉన్న గణాంకాలను చూస్తే నైపుణ్యం ఉన్న వారికొరత ఎక్కువగా ఉందనిఅయితేక్రమేపీ పెరుగుతున్నదని పీపుల్‌స్ట్రాంగ్ సహవ్యవస్థాపకులు సిఇఒ పంకజ్ బన్సాల్ వెల్లడించారు. ఢిల్లీ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మరింతగా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నట్లు అంచనావేసింది. అలాగే బెంగళూరు ఐటి హబ్‌పరంగా ఇప్పటికీ కీలక ఉపాధిరంగంగా కొనసాగుతున్నది. ఆ తర్వాత చెన్నై, ఇండోర్, లక్నో,ముంబై, నాగ్‌పూర్ నగరాలున్నాయి. న్యూఢిల్లీ ఏడోస్థానంలో ఉంది. పూణె, తిరుచిరాపల్లి తర్వాత స్థానాల్లోఉన్నాయి. దేశరాజధానిలోనే ఎక్కువమందికి ఉపాధిలభించే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. 18-25 ఏళ్లమధ్యవసులో ఉన్నవారికి 46శాతం, 26-29 ఏళ్లలోపు వారికి 26% ఉపాధి అవకాశాలున్నట్లు తేలింది. గతఏడాదితో చూస్తే40.44%, 45.60శాతంగా ఉన్నట్లు అంచనావేస్తున్నాయి.

రుణవృద్ధికోసం బ్యాంకులకు రూ.2.06 లక్షలకోట్లు

ఇండియారేటింగ్స్ అంచనా



ముంబయి,ఫిబ్రవరి 11: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో రుణాల పంపిణీ వృద్ధినమోదు కావాలంటే కనీసం రూ.2.06లక్షలకోట్ల నిధులు అవసరం అవుతాయని, 2019 ఆర్ధికసంవత్సరంలో 8-9శాతం రుణాల్లో వృద్ధినమోదుచేసుకోగలుగుతామని రేటింగ్ సంస్థలు చెపుతున్నాయి. ప్రభుత్వం గత ఏడాది అక్టోబరులోనే రూ.2.11 లక్షలకోట్లు బ్యాంకుల మూలధనీకరణ ప్రణాళికను ప్రకటించింది. రెండు ఆర్ధికసంవత్సరాల్లో అంటే 2017-18, 2018-19 ఆర్ధిక సంవత్సరాల్లో ఈప్రణాళికను అమలుచేయాలి. ఈ మొత్తంలోప్రభుత్వం గతనెలలోనే 20 ప్రభుత్వరంగ బ్యాంకులకు రూ.88,139 కోట్లు మూలధన వనరులను అందించనున్నట్లుప్రకటించింది. 2018 మార్చినెలాఖరులోపు ఈ నిదులు బ్యాంకులకు అందాల్సి ఉంటుంది. ఈ పునఃమూలధనీకరణ ప్రణాళిక బ్యాంకుల పరిపుష్టికి కీలకమవుతుందని అంచనా. ఎక్కువ వృద్ధితో ఉంటే ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ మూలదనం మరింత అవసరం అవుతుంది. బ్యాంకులకు మూలధన అవసరాలకింద మొత్తంరూ.2.06 లక్షలకోట్లవరకూ అవసరం అవుతుంది. దీనివల్ల స్వల్పంగా రుణాల్లో వృద్ధి ఉంటుంది. అంటే 2019 నాటికి 8-9శాతంగా ఉంటుందని ఇండియారేటింగ్స్ సీనియర్ ఆర్ధికవేత్త ఉదిత్ కారివాలా వెల్లడించారు. బేసెల్ 3నిబంధనలకింద 1.4 లక్షలకోట్ల రూపాయలు అవసరం అవుతాయి. మొదటిశ్రేణి మూలధన నిధులకు 0.67 లక్షలకోట్లు, మొదటిశ్రేణి అదనపుకేటగిరీ మూలధన వనరులకింద 0.76 లక్షలకోట్లు అవసరం అవుతాయి. లాభనష్టాలపరంగా చూస్తేప్రభుత్వరంగ బ్యాంకులు అధిక ఒత్తిడితో ఉన్నాయి. రానిబాకీలకు కేటాయింపులు పెరిగిపోయాయి. బ్యాంకింగ్ నియంత్రణసంస్థ ఆర్‌బిఐ మరికొన్ని ఎన్‌పిఎలను గుర్తించి వాటిని కూడా రికవరీకి ఆదేశించడంతో ఎన్‌సిఎల్‌టికి ఎక్కువ కేసులు వెళుతున్నాయి. అదే ప్రైవేటురంగ బ్యాంకుల్లో అయితే కొంత పటిష్టత ఉన్నట్లు ఇండియారేటింగ్స్ భావిస్తోంది. 2019-20 నాటికి బ్యాంకుల్లో నిష్ప్రయోజన ఆస్తులు సైతం 12.7శాతానికి చేరతాయని అంచనావేసింది. పేరుకుపోయిన నిరర్ధక ఆస్తులనుంచి క్రమేపీ రికవరీకారణంగా కొంత సానుకూలత ఉంటుందని అంచనావేసింది. కార్పొరేట్‌రంగంనుంచి రావాల్సిన భారీ అప్పుల రికవరీ లేదా వాటిని ఎన్‌పిఎలుగా చేర్చడం, మరికొన్ని పునర్వ్యవస్థీకరించడం వంటివి చేపట్టింది.

భారత్ ఈక్విటీలను కొనసాగిస్తాం

సింగపూర్ ఎక్ఛేంజి స్పష్టీకరణ



సింగపూర్, ఫిబ్రవరి 11: సింగపూర్‌ఎక్ఛేంజిలో భారతీయ ఈక్విటీ ఉత్పత్తులన్నింటినీ యధావిధిగా సోమవారంనుంచి పనిచేస్తాయని ట్రేడర్లకు హామీఇచ్చింది. వీటిలోన ఇఫ్టీ వంటి భారీ సూచీల ట్రేడింగకూడా సహజంగానే సోమవారం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఇంటర్నేషనల్‌ట్రేడర్లు భారతీయ ఉత్పత్తులపరంగా సోమవారంనుంచి ప్రారంభి స్తామని సింగపూర్‌ఎక్ఛేంజి ఎస్‌జిఎక్స్ వెల్లడించింది. భారతీయ ఎక్ఛేంజిలు విదేశీ ఎక్ఛేంజిలకు వాణిజ్యపరమైన లైసెన్సింగ్ నిలిపివేయాలన్న నిర్ణయంతో కొందరు విదేశీ క్లయింట్లు ఆందోళనకు లోనయ్యారు. భారతీయసూచీలతో పాటు మార్కెట్ గణాంకాలను సైతం లెక్కకుమించిన విదేశీ ఎక్ఛేంజిలు, ఇతర బిజినెస్ భాగస్వాములకు అందిస్తున్న సంగతి తెలిసిందే. మార్కెట్‌ట్రేడర్లకు ఎస్‌జిఎక్స్ హామీ ఇస్తూ ఎస్‌జిఎక్స్ ఇండియా ఈక్విటీ డెరివేటివ్స్‌ను మా గ్లోబల్ క్లయింట్లకు నిరంతరాయంగా అందిస్తున్నట్లు సంస్థ వెల్లడిం చింది. మొత్తం భారతీయ ఉత్పత్తులు నిఫ్టీతోపాటు అన్ని కూడా సోమవారం ప్రారంభం అవుతాయని, ఎన్‌ఎస్ఇతో మా లైసెన్స్ ఒప్పందం మేరకు వీటిని కొనసాగించనున్నట్లు వెల్ల డించింది. జాబితాచేయడం, ట్రేడింగ్ చేయడం అనేవి కొనసాగుతాయని ఆగస్టు 2018వరకూ నిరంతరాయంగా ట్రేడింగ్‌జరుగుతుందని ఎస్‌జిఎక్స్ వెల్లడించింది. అంతేకా కుండా భారతీయ ఉత్పత్తులకోసం కొత్తగా న్యూఇండియా యాక్సెస్ రిస్క్‌మేనేజ్‌మెంట్ పరిష్కారాలు కూడా అందిస్తున్న ట్లు వెల్లడించింది. దీనివల్ల ఎస్‌జిఎక్స్ ఇండియా ఈక్విటీ సూచీల్లో అంతర్జాతీయ ట్రేడర్లుసైతం పాల్గొనే అవకాశం ఉంటుంది. ఎస్‌జిఎక్స్,ఎన్‌ఎస్ఇలు దీర్ఘకాలికంగా భాగస్వా ములుగా ఉన్నాయి. 2000వ సంవత్సరంనుంచి భారత్‌మూ లధన మార్కెట్లకు నిధులు అందిస్తున్నాయి. ఎన్‌ఎస్ఇతో కలిసి పనిచేస్తూ ఎస్‌జిఎక్స్ గ్లోబల్ ఇన్వెస్టర్లకు సేవలు అందిస్తుంది. ఎన్‌ఎస్ఇ అంతర్జాతీయ ఎక్ఛేంజి గిఫ్ట్‌సిటీలో కూడా కొనసాగుతున్నది. నిఫ్టీలోని ఫ్యామిలీ, ఎంఎస్‌సిఐ ఫ్యామిలీ, సింగిల్ ఇండియన్‌స్టాక్ 50 కంపెనీలు నిఫ్టీని ఎస్‌జిఎక్స్ ట్రేడింగ్ చేస్తుంది. అత్యంత అనిశ్చితినెలకొన్న మార్కెట్ వాతావరణంలో భారత్‌ఎక్ఛేంజిలు వాణిజ్య లైసెన్సింగ్ విధానం నిలిపివేస్తామనిచేసినప్రకటన ఎంఎస్‌సిఐ ఇన్వెస్టర్లకు మరింత ఆందోళన కలిగించింది. ఎంఎస్‌సిఐ వర్ధమానమార్కెట్లసూచీనుంచే భారత్ మార్కెట్లకు నిధులు వస్తున్నాయి. ఈసూచీలో ఎంఎస్‌సిఐ ఇండియా భారం 9 శాతంగా ఉంది. ఎంఎస్‌సిఐ వర్ధమాన సూచీలో మొత్తం 24 దేశాలున్నాయి. మొత్తం ప్రపంచ మూలధన టర్నోవర్‌లో పదిశాం వరకూ ఉంది. 1.6 లక్షలకోట్ల డాలర్ల స్థిరాస్తులు ఉన్నాయి. ఎస్‌ఎంసిఐ ఇండియాకు 79 భారతీయ స్టాక్స్ ఉన్నాయి. టాప్ పది కంపెనీలపరంగా చూస్తే హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, ఇన్ఫోసిస్, టిసిఎస్,యాక్సిస్‌బ్యాంకు, మారుతి సుజుకి, ఐటిసి, హిందూస్థాన్‌యూనిలీవర్,ఐసిఐసిఐబ్యాంకు, ఎల్‌అండ్‌టిలు ఉన్నాయి. అలాగే సంస్థాగత ఇన్వెస్టర్లపరంగా చూసినా మోర్గాన్‌స్టేన్లీ క్యాపిల్ ఇంటర్నేషనల్(ఎంఎస్‌సిఐ) భారత్‌లోని సంస్థాగత ఇన్వెస్టర్లలో ఎక్కువ ప్రభావవంత మైనదిగా అంచనా.

మొత్తం నిర్వహణ ఆస్తులపరంగా ఎంఎస్‌సిఐ భారత్‌కు 9.2బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. ఇక ఇటిఎఫ్‌లపరంగా నిఫ్టీలోనే 150 మిలియన్‌డాలర్లవరకూ ఉన్నాయి.



అబుదాబిలో దేవాలయానికి ప్రధాని మోడీ శంకుస్థాపన

దుబాయి, ఫిబ్రవరి 11:యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారికంగా హిందూ దేవాలయ నిర్మాణానికి దుబాయిలో శంకుస్థాపనచేసారు. భారతీయ సంతతికి చెందిన 30 లక్షలమంది నివసిస్తున్న యుఎఇలో మొట్టమొదటిసారిగా ఆదేశం హిందూ దేవాలయనిర్మాణానికి ఆమోదం తెలిపింది. దుబాయి ఒపెరా హౌస్‌నుంచి ఈ వేడుకను పెద్ద ఎత్తున ప్రత్యక్ష ప్రసారంచేసాయి. అబూదాబి రారాజు మోహ్మద్ బిన్ జాయేద్ ఆల్ నహ్యాన్‌కు 125 కోట్లమంది భారతీయుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణశైలిపరంగా కూడా విశిష్టతలే కాకుండా ప్రపంచమంతా ఒకే కుటుంబం అన్న నినాదాన్ని సార్ధకత చేకూర్చేవిధంగా నిర్మాణశైలి ఉంటుందని వెల్లడించారు. దేవాలయకమిటీ సభ్యులు మోడీకి, రారాజు బిన్ జాయేద్ ఆల్ నహ్యాన్‌కు మందిర సాహిత్యాన్ని బహూకరించారు. దుబాయి, ఆబూదాబి హైవేపై నిర్మిస్తున్న మొట్టమొదటి రాతికట్టడంగా ఈ దేవాలయం నిలుస్తుంది. 201 తర్వాత మోడీ యుఎఇలో రెండోసారి పర్యటిస్తున్నారు. 55వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ హిందూ దేవాలయం నిర్మానం సాగుతోంది. భారతీయ దేవాలయ శిల్పులు చేతలుమీదుగా నిర్మాణం కొనసాగడుతుందనిప్రకటించారు. 2020 నాటికి నిర్మాణం పూర్తవుతుందని, అన్ని మతాలవారికి సైతం ఈ దేవాలయంలోప్రవేశానుమతి ఉంటుందని ప్రకటించారు.

మధ్యతూర్పుదేశాల్లోనే మొట్టమొదటి రాతికట్టడం హిందూ దేవాయం అబూదాబిలో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. బోచారసాన్‌వాసి శ్రీ అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బిఎపిఎస్) సామాజిక ఆధ్యాత్మిక హిందూ సంస్థగా 1907లోనే ఆవిర్భవించింది. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 1100 కిపైగా దేవాలయాలను నిర్మించింది. సాంప్రదాయ మిందూ దేవాలయాల తరహాలోనే మంచి శిల్పశైలితో వస్తున్నట్లు వెల్లడించింది. కొత్తఢిల్లీలోని బిఎపిఎస్ దేవాలయ శైలిలోనే ఉంటుందని అదేవిధంగా న్యూజెర్సీలో కూడా నిర్మిస్తున్నట్లు వెల్లడించింది.

నవ్వితే ఎలాంటి జిఎస్‌టి ఉండదు!

నవ్వేందుకు తనకు ఎవరి అనుమతి అవసరంలేదు: రేణుక



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ప్రధానమంత్రి తనపై వేసిన రామాయణ సెటైర్లపై ఎంపి రేణుక తీవ్రంగా స్పందించారు. తాను నవ్వడానికి ముందుగా ఎవరి అనుమతితీసుకోనవసరం లేదని, అంతేకాకుండా తాను నవ్వినందుకుకూడా ఎలాంటిజిఎస్‌టి లేదని చమత్కరించారు. ప్రధాని మోడీ తనపై చేసిన వ్యాఖ్యలను చూస్తే మహిళల పట్ల ఏవిధమైన భావాలు ఉన్నాయో అవగతం అవుతుందని అన్నారు. తాను నవ్వానని మోడీ తనపై చేసిన వ్యంగోక్తులకు నిరసనగా దేశవ్యాప్తంగా తనకు ఎందో మహిళలు మద్దతుపలికారన్నారు. ట్విట్టర్లలో శూర్పణకలా నవ్వండి, అన్న వాటితో పాటు రేణుకలా నవ్వండి అన్న హాస్టాగ్‌లు కూడా వెనువెంటనేపుట్టుకొచ్చాయి. తాను ఐదు సార్లు ఎంపిగా పనిచేస్తున్న మహిళనని ప్రధా నమంత్రి తనను ప్రతినాయక మహిళగా అభివ ర్ణించడాన్ని ఆమె తప్పుపట్టారు. మహిళలు నేడు ఎంతో నేర్చుకున్నారని, ఎలా మాట్లాడాలో కూడా వారికి తెలుసన్నారు. మహిళలపట్ల మోడీ కున్న వైఖరి ఈ వ్యాఖ్యలు స్పష్టంచేస్తున్నాయ న్నారు. పానాజిలో నిర్వహిం చిన సంక్లిష్ట వ్యా ఖ్యలు అన్న సదస్సులో ఆమె పాల్గొని మాట్లా డారు. తన ప్రజాజీవితంలో ఎల్లవేళలా తనకు ప్రజలమద్దతు ఎక్కువగా ఉందన్నారు. మీరు సక్రమంగా ఉన్నపుడు అది ఎల్లవేళలా ప్రతిబిం బిస్తుందని అన్నారు. మీరు నవ్వండి ఎలాంటి జిఎస్‌టి ఉండదని, నవ్వడానిక తనకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని ఆమె కొట్టి పారేసారు. అనుకోకుండానే తనకు నవ్వువస్తుందని, మోడీ వ్యాఖ్యలతో ఇకపై అప్రమత్తంకావాల్సి వచ్చిందన్నారు. పార్లమెంటులో చట్టాలుచేస్తారని, పాలకులను మనం అక్షరాస్యులను చేయాల్సి వస్తోందని ఆమె ఎద్దేవాచేసారు. మహిళలను తమతో సమానంగా ఎలాచూడాలన్న అంశంపై వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరంఉందన్నారు. తన తండ్రి అంత్యక్రియలను నిర్వహించడంతోనే తాను అధికార యంత్రాంగాన్ని చాలా ఏళ్లక్రితమే సవాల్‌చేశానన్నారు. తన తండ్రి తనను ఈదేశ పౌరురాలిగా పెంచారని, ఒక బాలుడు లేదా బాలికలా కాదని ఆమె అన్నారు.


పౌరహక్కులనేత ఆస్మాజహాంగీర్ కన్నుమూత

కరాచి,ఫిబ్రవరి 11: పాకిస్తాన్‌కు చెందిన ఉన్నత శ్రేణి న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త ఆస్మాజహాంగీర్ లాహోర్‌లో గుండెపోటుతో మరణించారు. 66ఏళ్ల వయసున్న జహాంగీర్ సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేసారు. అలాగే పాకిస్తాన్ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్‌గాకూడా పనిచేసారు. ప్రతి ఘటనకు ధీరోదాత్తమైన వనితగా పేర్కొంటున్న ఆస్మా మానవహక్కుల కార్యకర్తగా సాహసోపేతమైన కార్యాచరణ అవలంభించారు. మిలిటరీ నియంతలు, చట్టాలను ఉల్లంఘించేవారిపై ఐదు దశాబ్దాలుగా నిరంతరం తననిరసన వాణిని వినిపించారు. ఐక్యరాజ్యసమితిఆమెను 1990లో ప్రత్యేక సంబంధాల ప్రతినిధిగా నియమించింది. జనరల్ జియావుల్‌హక్ హయాంలో 1983లో ఆమె జైలుజీవితం గడిపారు. డెమొక్రాట్లతరపున ఆమె వాణిని వినిపించినందుకుగాను జియా ఆమెను జైలుకు పంపించారు. అదృశ్యం అయిన వ్యక్తులపై జహాంగీర్ నిరసన వాణిని వినిపించడంతో అప్పటి ఆర్మీజనరల్ ముషార్రఫ్ బహిరంగంగానే ఆమెపై విమర్శలుచేసారు. తరచూ ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు వారిని అదుపులోనికి తీసుకుని కోర్టులకు హాజరుపరచకపోవడంపై ఆమె నిరసన వాణి వినిపించారు. ఆమె అనేక మంది అదృశ్య వ్యక్తులకోసం కోర్టుల్లో ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగానే పోరాడారు. అణిచివేతకు వ్యతిరేకంగా ఆమెచేసిన పోరాటానికిగాను అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులుసైతం పొందారు. పాకిస్తాన్ దేశనేతలతోపాటు అనేకమంది ప్రపంచ దేశాల నాయకులుసైతం ఆమెకు నివాళులర్పించారు.పాకిస్తాన్ భారత్‌ల మధ్య శాంతిస్థాపనకు సైతం ఆమె పనిచేసారు. భావప్రకటనాస్వేచ్ఛపై ఆమె వ్యక్తంచేసే భావాలకు తరచూ వామపక్ష కార్యకర్తలు సైతం ఆమెను విమర్శించేవారు.

మతం పేరిట ప్రగతిపూర్వక వాణిని అణగ దొక్కడాన్ని ఆమె వ్యతిరేకించారు. అణిచివేతకు గురవుతున్న వారికి న్యాయంచేయక పోవడంపై ఆస్మా తరచూ న్యాయవ్యవస్థనుసైతం విమర్శించేవారు. కిడ్నాప్‌లు, చట్టవిరుద్ధంగా చంపి వేయడాలపై న్యాయవ్యవస్థ స్పందించకపోవడంపై కూడా ఆమె నిరసన వ్యక్తంచేసేవారు.

సభ్యుడిపై ముస్లిం లాబోర్డు వేటు

-మౌలానా సల్మాన్ హుసైనీ నద్వీ సభ్యత్వం రద్దు
-కోర్టు బయట పరిష్కారం సాధ్యం అన్నందుకే వేటు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:రామజన్మ భూమి-బాబ్రిమసీదు సమస్యను ఇరుపక్షాలు కోర్టు వెలుపల చర్చించుకొని పరిష్కరించుకొనటమే ఉత్తమమైన పద్ధతని ముస్లిం లాబోర్డు సభ్యుడు మౌలానా సల్మాన్ హుసైనీ నద్వీ ఇటీవల వ్యాఖ్యానించి నందుకు గాను ఆదివారం ముస్లిం లాబోర్డు ఆయనను సభ్యత్వం నుండి తప్పించింది. బోర్డు సభ్యుడు సయ్యద్ ఖాసిం రసూల్ మాట్లా డుతూ బాబ్రీ మసీదు విషయంలో బోర్డు ఎక్కడా సద్దుకుపోకూడదని నిర్ణయించిందిదని. దానికి వ్యవతిరేకంగా ఆయన వ్యాఖ్యానించటం బోర్డు నిబద్ధతపై ముస్లిం వర్గాలలో అనుమానాలు తలెత్తుతాయని అన్నారు. ఈ ప్రమాదాన్ని తప్పించటం కోసం ఆయనను పదవినుండి తప్పించినట్లు చెప్పుకొచ్చారు. ప్రముఖ హిందూ ఆధ్యాత్మికవేత్త రవిశంకర్‌తో నద్వీ భేటి జరగటం అందులో ఆయన కోర్టువెలుపల పరిష్కారం చేసుకోవచ్చన అభిప్రాయాన్ని వెలుపుచ్చటం వంటివి ముస్లిం సమాజంలో గందరగోళాన్ని సృష్టిపస్తాయని అన్నారు. రవిశంకర్ రామజన్మభూమి ప్రాంతంలోనే దేవాలయాన్ని కట్టాలని మసీదును మరో ప్రాంతానికి తరలించాలని పదే పదే చెబుతారని అలాంటి వ్యక్తితో నద్వి తన అభిప్రాయాన్ని పంచుకోవటం గందరగోళానికి దారితీయవచ్చని అందుకే కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదని వివరించారు. అంయితే రవిశంకర్ ఆది వారం నద్వీని తొలగించటంపై ఆశ్చర్యాన్ని వెలుబుచ్చారు. తనను చాలా మంది ముస్లిం లాబోర్డు సభ్యులు కలిసారని వారి భేటీతో లేని ఇబ్బంది నద్వీ భేటీకే రావటం ఆశ్చర్యంగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఈ కేసు విచారణలో రామజన్మభూమి-బాబ్రిమసీదు వివాదం మతానికి సబంధించింది కాదని భూమి సమస్య అని వ్యాఖ్యానించింది. గతవారంనుండే రెగ్యులర్‌గా సుప్రీంలో విచారణ ప్రారంభమైన నేపథ్యంలో వేగంగా పరిణామాలు సంభవిస్తు న్నాయి. బాబ్రీమసీదు భూమిని ఎట్టి పరిస్థితుల లోనూ వదులుకోకూడని భావిస్తోంది. అందుకే ముస్లిం సమాజంలో గందరగోళం ఏర్పడకముందే వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలతో బాటు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటోంది. సుప్రీంలో మార్చి14న రామజన్మభూమి- బాబ్రి మసీదు కేసు విచారణకు రానుంది.

నేరుగా లబ్ధిబదలీ వల్ల రూ.56వేల కోట్ల ఆదా

దుబాయి సదస్సులో ప్రధాని మోడీ



దుబాయి,ఫిబ్రవరి 11: భారతప్రభుత్వం ఆధార్ అనుసంధానిత నేరుగా లబ్ధిబదలీ (డిబిటి)పథకం ద్వారా రూ.56వేల కోట్ల రూపాయలు ఆదా చేసిందని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. సుమారు 400 ప్రభుత్వ పథకాలకు సంబంధించి సొమ్ము అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగామని వెల్లడించారు. సాంకేతికత ఆర్థికవ్యవస్థలో కీలక పాత్రపోషిస్తోందని, ఒకే దేశం ఒకే పనున్న కింద జిఎస్‌టిని కేవలం సాంకేతికతతోనే అమలుచేయగలిగామని వెల్లడించారు.ప్రపంచ ప్రభుత్వాల సదస్సులో మోడీ మాట్లాడుతూ ప్రభుత్వ ఇ-మార్కెట్ పథకం స్వల్ప వ్యవధిలోనే రూ.4500 కోట్లు లావాదేవీలు నిర్వహించగలిగిందని అన్నారు. ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్(జిఇఎం) వివిధ కేంద్రప్రభుత్వమంత్రిత్వశాఖలు, ప్రభుత్వ శాఖల్లో ఒకసారి వినియోగించే ఉత్పత్తులు, సేవలను ఆన్‌లైన్‌లో కొనుగోలుచేసేందుకు ఈ మార్కెట్ పోర్టల్‌నుప్రవేశపెట్టామన్నారు. చిన్న స్థాయిట్రేడర్లుసైతం నేడు జిఇఎంద్వారా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారన్నారు. ఇక భారత్‌పరంగా డిజిటల్‌చెల్లింపులపరంగా విప్లవం సృష్టించిందన్నారు. నగదురహిత ఆర్థికవ్యవస్థవైపు పరుగులు తీస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా మిషన్‌పై మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కొత్త సృజనాత్మక ఒరవడిని తీసుకురాగలిగామని గడచిన రెండేళ్లలోనే దేశం మెగా స్టార్టప్ దేశంగా నిలిచిందన్నారు. భారత్‌జనాభాలో నేడు 65శాతం మంది 35 ఏళ్లలోపువారే ఉన్నారని ఈయువతను సృజనాత్మకతవైపు పరులుగు తీయిస్తున్నట్లు వివరించారు. నవీనభారత్ నిర్మాణానికి వీరి పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆలోచనలకు మార్పులు తెచ్చేది సాంకేతికపరిజ్ఞానమని చిన్న ప్రభుత్వం గరిష్టసుపరిపాలన అన్న నినాదానికి టెక్నాలజీ ఎంతో మద్దతునిచ్చిందని అన్నారు. 2022నాటికి రైతుల రాబడులను రెట్టింపుచేస్తామన్నప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా టెక్నాలజీని భారీ ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. ముందుగా భూసార సంరక్షణ కార్డులపథకం ప్రవేశపెట్టామని, రెండో విడతగా కృషిమండి లేదా ఇ-నామ్ పోర్టల్‌ను ప్రారంభించామని, దీనిద్వారా రూ.36వేల కోట్ల లావాదేవీలు జరిగినట్లు వెల్లడించారు.

ఏడో వేతన సంఘం సిఫారసులు అమలుచేస్తాం

త్రిపురలో బిజెపి విజన్ డాక్యుమెంట్



బిజెపి విజన్ డాక్యుమెంట్‌ను ఆదివారం విడుదల చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

అగర్తలా,ఫిబ్రవరి 11: త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ తన దృష్టికోణాన్ని ఆవిష్కరించింది. విజన్‌డాక్యుమెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన సంఘంసిఫారసులు అమలుచేయడం కీలకంగా వెల్లడించింది. ఇప్పటికీ ఇక్కడ ఉద్యోగులకు నాలుగోవేతన సంఘం సిఫారసులే అమలవుతున్నాయని, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్‌చేయడం, ప్రతి కుటుంబానికిప్రభుత్వ ఉద్యోగం కల్పించడం లక్ష్యంగా బిజెపి వెల్లడించింది. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బిజెపి విజన్ డాక్యుమెంట్‌ను ఆదివారం విడుదలచేసారు. అభివృద్ధిపైనే దృష్టిపెట్టినట్లుజైట్లీ వెల్లడించారు. అధికారంలోనికి వచ్చినవెంటనే ప్రధానిమోడీ అభివృద్ధిపై దృష్టిపెట్టారని, రాజకీయాలపరంగా అభివృద్ధికే ప్రాధాన్యతనిచ్చే విజన్‌డాక్యుమెంట్ విడుదలచేసినట్లు వెల్లడించారు. త్రిపురలోని వామపక్ష ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, 25 ఏళ్ల సిపిఎం పరిపాలన మొత్తం అవినీతిమయంఅయిందని అన్నారు. డిగ్రీ వరకూ మహిళలకు ఉచిత విద్య, యువతకు ఉచిత స్మార్ట్‌ఫోన్లు, ఉచిత బీమా పథకం కనీసం రెండువేల రూపాయల పింఛన్‌తోపాటు, రోజుకు రూ.340 కనీస వేతనం అందేటట్లు చూస్తామని, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ కేస్ కుంభకోణాన్ని విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. త్రిపురను పాలించిన రాజుల చరిత్రను భావితరానికి చాటి చెప్పేందుకుగాను అప్పటి రాజు బీరేంద్రకిషోర్ మాణిక్యబహాదుర్‌పేరిట ఒక సాంస్కృతిక అకాడమి ఏర్పాటుచేస్తున్నామన్నారు. అగర్తల ఎయిర్‌పోర్టుకు వమారాజ బీర్‌బిక్రమ్ మాణిక్యకిశోర్‌దేబ్ బర్మన్‌పేరును ఖరారుచేస్మాని, నోబెల్‌గ్రహీత రబీంద్రనాథ్ ఠాగూర్‌పేరిట మ్యూజిక్ అకాడమి కూడా ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. త్రిపుర గిరిజన రాష్ట్ర స్వయంప్రతిపత్తి జిల్లా మండలిని మరింతపటిష్టంచేస్తామని వెల్లడించింది. మరింతగా ఆర్థిక అధికారాలు అందిస్తామని, అన్ని వనరులు అందిస్తామని వెల్లడించింది. జర్నలిస్టులు శంతను భౌమిక్, సుదీప్‌దత్తాభౌమిక్‌ల హత్యకేసులను తాము అధికారంలోనికి వస్తే సిబిఐకి అప్పగిస్తామని వెల్లడించారు. వామపక్ష ప్రభుత్వం త్రిపుర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పాలించిందన్నారు. రాష్ట్రంలోని 60 స్థానాల్లో 51 స్థానాలకు బిజెపి పోటీచేస్తున్నదన్నారు. మిత్రపక్షం స్వదేశీ త్రిపురప్రజల కూటమి తొమ్మిదిస్థానాలకు పోటీ చేస్తోంది.

మోడీది మాటల హడావిడే..చేతలు శూన్యం




కర్ణాటక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ
ఐదేళ్లలో ఒక్క స్కాం కూడా లేదు..
కాంగ్రెస్‌ది క్లీన్ ప్రభుత్వం
బిజెపి హయాంలో రోజుకో మైనింగ్ స్కాం
సిద్ద రామయ్య దూరదృష్టితో వ్యవహరిస్తున్నారు
గతంలో బిజెపి ముగ్గురు సిఎంలను మార్చింది
కాంగ్రెస్ కర్ణాటకలో స్థిర ప్రభుత్వాన్ని అందించింది

బెంగుళూరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: ప్రధాని మోడీ మాటలు చెప్పటం ఆపి పని చేయాలని..గత ఐదేళ్ళలో కర్ణాటకలో కనీసం ఒక్క అవినీతి స్కాం కూడా జరగలేదని..అదే బిజెపి హయాంలో లెక్క లేనన్ని స్కాంలు జరిగాయని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. నాలుగు రోజుల పాటు కర్ణాటకలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన రాహుల్ ఉత్తర కార్ణాటకలో వివిధ సభలలో ప్రసంగిస్తూ ప్రధానిపై,బిజెపిపై నిశితమైన విమర్శలు చేసారు. మోడీజీ ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటారు. పని చాలా తక్కువ చేస్తారు. సిద్ధరామయ్య కర్ణాటక ప్రజలకు భవిష్యత్తు గురించి చెబుతుంటే మోడీ మాత్రం పాత జ్ఞాపకాలన్నీ తవ్వి పోస్తారు. గతంలో జరిగిన స్కాంలను కాంగ్రెస్ హయాంలో జరిగినవి అంటూ చెబుతారు కానీ అదే మోడీ కర్ణాటకలో బిజెపి చేసిన అరాచకాల గురించి అసలు మాట్లాడరు. దీనిని బట్టి కర్ణాటక ప్రజలకు దేశ ప్రజలకు మోడీ,బిజెపి ఎంత జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తుందో తేలిపోతోంది అని అన్నారు. ఎన్నికల ముందు చేసిన బిజెపి మేనిఫా ర్యస్టోలో చేసిన వాగ్దానాలలో ఎన్ని నెరవేర్చిందో దేశ ప్రజలకు చెప్పాలని రాహుల్ డిమాడ్ చేసారు. ఇంతవరకూ ఏఒక్క వాగ్దానం పూర్తిగా నెరవేర్చలేదని కానీ టైం దొరికితే మోడీ మాటలు చెబుతారని విమర్శించారు. మీరు తొందరగా కనీసం కొన్నింటినైనా నెరవేర్చండి మాకు, దేశానికి మీకున్నంత తీరిక లేదు అని ఘాటుగా మోడీని విమర్శించారు. మోడీ వల్ల నిరుద్యోం పెరిగిందని,వ్యాపారాలు దెబ్బతిన్నాయని, పారిశ్రామిక రంగం అయోమయంలో ఉందని, సేవారంగం తడబడుతోందని .. ఇలా ఏఒక్క రంగాన్ని మోడీ ఆదుకోలేక పోయారని అన్నారు.కర్ణాటకలో మాత్రం సిద్ధరామయ్య ప్రభుత్వం అన్నింటా ముందు ఉన్నదన్నారు. సిద్ధరామయ్య భవిష్యత్తును చూస్తుంటే మోడీ గతాన్ని చూస్తున్నారని అన్నారు. అందుకే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోందని.. బిజెపి మాత్రం దేశం నలుమూలలా విమర్శలు ఎదుర్కొంటోందని అన్నారు. కనీస అవగాహన, దేశ ప్రజలకు మంచి చేయాలన్న ఆకాంక్షలేని మోడీ అదాటుగా అనాలోచితంగా తీసుకున్న నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు ప్రభావం దేశప్రజలపై తీవ్రంగా ఉందన్నారు. అందుకే గత కొద్దికాలంగా ఆర్థిక రంగం మందగమనం సాగుతోందని.. అయినా పటిష్టమైన చర్యలు తీసుకోవటంలో మోడీ, బిజెపి విఫలమయ్యాయని విమర్శించారు. బిజెపి కర్ణాటకలో రాజ్యం చేసిన కాలంలో రోజుకొక మైనింగ్ స్కాంలు బయటపడినాయన్నారు. 2008-13 కాలంలో బిజెపి ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చిందని.. 4గురు మంత్రులు అవినీతిలో కూరుకుపోయి జైలుకు వెళ్లారని పదవులకు రాజీనామా చేసారని అన్నారు.

అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో.. గత ఐదేళ్లుగా కనీసం ఒక్క స్కాం లేకపోవటం గొప్ప విషయమని సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని కొనియాడాదరు. బహిరంగ సభలలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు తండోపతండాలుగా పాల్గొ న్నారు. రాహుల్ సభల పట్ల విశేష ప్రజాదరణ కనపడటంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలలలో ఉత్సాహం కనపడుతోంది.

రజనీ బిజెపికి దగ్గరైతే మాపార్టీ అతనికి దూరం : కమల్‌హాసన్



కాషాయం తనకు పడదన్న కమల్
తన పార్టీ మతతత్వానికి వ్యతిరేకం
ఎన్నికల తర్వాత పొత్తు కాలానుగుణమే తప్ప ప్లాన్ లేదు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: తాను ప్రజలతో కలసి నడవటంకోసం రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నానని రాజకీయాలతో ప్రయాణం చేయటం కోసం కాదని ప్రముఖ తమిళ నటుడు కమల్ హాసన్ అన్నారు. హార్వడ్ విశ్వవిద్యాలయంలో భారతీయ విద్యార్థుల వార్షిక ఉత్సవంలో పాల్గొని ప్రసంగిచినట్లు ఏఎన్ఐ వార్తా సంస్థ తెలిపింది. తనకు రంగులపై మతాలపై నమ్మ కంలేదని ప్రజలు అధికారాన్ని కట్టపెడితేనే అధికారపక్షమని లేకపోతే ప్రతిపక్షంలో కూర్చొనటానికి సిద్ధమని అన్నారు. అంతేతప్ప అధికారంకోసం రాజకీయం చేయనని అన్నారు. రజనీకాంత్ తనకు మంచి మిత్రుడని అయితే రాజకీయాలు వేరని అన్నారు. రజనీ కనక బిజెపితో స్నేహమో పొత్తో పెట్టుకుంటే తాను తన పార్టీ అతనికి దూరమని అన్నారు. తన పార్టీ మతతత్వానికి వ్యతిరేకమని అన్నారు. రజనీతో ఎన్నికల ముందు పొత్తు అనేదే ఉండదని తేల్చారు. అయితే ఎన్నికల తర్వాత అవసరాన్ని బట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అప్పుడు ఉన్న అవకాశాలన్నింటినీ వినియోగిస్తానని అన్నారు. అప్పుడుకూడా తాను కాషాయానికి దూరమని అన్నారు. రజనీకి బిజెపితో ఆర్‌యస్‌యస్‌తోనూ పరోక్ష సంబంధాలు ఉన్నాయని ఒకవేళ ఆయన బిజెపికి చేరువ అయితే తాను అతనికి దూరమని అన్నారు. ఎన్నికల తర్వాత స్థితిని ఇప్పుడే అంచనా వేయలేమని .. అందుకే రజనీతో పొత్తు విషయం కాలానికే వదలాలని అన్నారు. సినిమాలో నటించాల్సిన నటీనటులను ఎంపిక చేసుకున్నట్లుగా అభ్యర్థులను ఎంపిక చేయటం కదరదని రాజకీలయాలకు సినిమాలకు పొంతన లేదన్నది తన అభిప్రాయమని ఆనందవికటన్ పత్రికలో వ్యాసంలో వ్యాఖ్యానించారు. తనకైనా రజనీకైనా ఇది ఒకటే నని అన్నారు.

ప్రపంచ సంపన్న నగరాల్లో ముంబయికి స్థానం



ముంబయి,ఫిబ్రవరి 11: దేశ ఆర్థికరాజధానిగా పేర్కొంటున్న ముంబయి నగరం ప్రపంచంలోని టాప్ 15 సంపన్ననగరాల్లో ఒకటిగా నిలతిచింది. మొత్తం సంపద 950 బిలియన్‌డాలర్లుగా ఉంది. న్యూయార్క్ ఈజాబితాలో టాప్‌స్థాయిలో నిలిచింది. న్యూవరల్డ్‌వెల్త్ నివేదికను పరిశీలిస్తే భారత్ ఆర్థికహబ్‌గా నిలతిచిన ముంబయి 12వ సంపన్న నగరంగా నిలిచింది.కెనడాలోని టొరంటో నగరం 944 బిలియన్ డాలర్లతోను, ఫ్రాంక్‌ఫర్టనగరం 14వస్థానంలో912 బిలియన్ డాలర్లతోను, 860 బిలియన్ డాలర్లతో ప్యారిస్ 15వ స్థానంలోను నిలిచాయి. మొత్తం సంపద అంటే ప్రైవేటుగా వ్యక్తులు ఆర్జించిన మొత్తం సంపదగా లెక్కించారు. ప్రతినగరంలో ఇదే ప్రామాణికంగా తీసుకున్నట్లు అంచనా. స్థిరాస్తి, నగదు, నగదు సంబంధిత ఉత్పత్తులు, బిజినెస్ ఆసక్తి వంటివి మొత్తం లెక్కలోనికి వస్తాయి. ఇక అప్పులు ఏమైనా ఉంటే వాటినిసైతం పరిగణనలోనికి తీసుకున్నారు. అయితేప్రభుత్వనిధులను వీటినుంచి మినహాయించింది. ముంబయి నగరం బిలియనీర్ల జనాభాపరంగా టాప్ పది నగరాల్లో ఒకటిగా నమోదయింది. ముంబైలో 28 మంది మొత్తం బిలియనీర్లు ఉంటే ఒక్కొక్కరి సంపద కనీసం 100 కోట్ల నికర ఆస్తులకు చేరినట్లు అంచనా. ముంబయినగరం పరంగా ఈనివేదికలో మొత్తం సంపద950 బిలియన్‌డాలర్లుగా ఉంది. ముంబయి భారత్ ఆర్థిక హబ్‌గా నిలిచింది. బాంబేస్టాక్‌ఎక్ఛేంజికి కేంద్రస్థానంగా నిలిచింది. ప్రపంచంలోనేబ ఇఎస్‌ఇ 12వ అతిపెద్ద స్టాక్ ఎక్ఛేంజి అని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. ఆర్థికసేవలరంగపరంగా చూస్తే రియాల్టీ, మీడియారంగాలే ఎక్కువ ఉన్నాయి. ముంబై నగరం ఇప్పటికీ శరవేగంగా అభివృద్ధిచెందుతున్ననగరంగా రూపాంతరం చెందుతోంది. మొత్తం 15 సంపన్న నగరాల్లో న్యూయార్క్ మొత్తంసంపద మూడు లక్షలకోట్లు డాలర్లుగా నిలిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద రెండు స్టాక్‌ఎక్ఛేంజిలుగా నిలిచాయి. న్యూయార్క్ పరిసరాల్లో కనెక్టికట్, సుదీర్ఘ ద్వీకపకల్పం కూడా కొంత భారీ సంపదను కలిగి ఉండటానికి కారణం అయింది. లండన్‌పరంగా 2.7 లక్షల కోట్ల డాలర్లుతో ఉంది. ఆ తర్వాత టోక్యో 2.5 లక్షలకోట్లు, శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియా 2.3 లక్షలకోట్లుగా ఉంది. ఇతరత్రా చూస్తే బీజింగ్ 2.2లక్షల కోట్ల డాలర్లు, షాంఘై 2లక్షలకోట్లు, లాస్‌ఏంజెల్స్ 1.4లక్షలకోట్లు, హాంకాంగ్ 1.3 లక్షలకోట్లు, సిడ్నీ లక్షకోట్లు, సింగపూర్ లక్షకోట్లు డాలర్లతో నిలిస్తే చికాగో 988 బిలియన్ డాలర్ల సంపద నగరంగా నిలిచింది. మొత్తం 15 నగరాల్లో శాన్‌ఫ్రాన్సిస్కో, బీజింగ్, షాంఘై,ముంబై, సిడ్నీ నగరాలు శరవేగంగా వృద్ధిచెందుతున్ననగరాలుగా నిలిచాయి. గడచిన పదేళ్లకాలంలో వీటి సంపద కూడా వేగంగా వృద్ధినమోదుచేసింది.

ఇక టాప్ 15 నగరాల్లో హూస్టన్, ఎనీవా, ఒసాకా, సియోల్,షెంజెన్, మెల్‌బోర్న్, జ్యూరిచ్, డల్లాస్ నగరాలు నిలిచాయి.

పేరుకే ఇసుక, బంగారంకన్నా మిన్న..

శంలో ఎక్కడ నదులుంటే అక్కడ ఇసుక మాఫియా రాజ్యమే ఏలుతోంది. టన్నులకొద్దీ ఇసుకను తవ్వేస్తున్నారు. ఒక్కో రాష్ట్రంలో ఏటా 10వేల కోట్ల నుంచి 15వేల కోట్ల రూపాయల వరకు ఇసుక మాఫియా అక్రమ ఆర్జన గడిస్తోందని అంచనా. శాస్త్రవేత్తలు ప్రతి నదినీ ఒక పర్యావరణ వ్యవస్థగా భావిస్తున్నారు. ఇసుక రేణువులు నదీతీర ప్రాంతాల్లో ఉంటేనే ఆ నది మనుగడకు జీవం, జవం. తేమను పట్టి ఉంచడం ఇసుక రేణువుల సహజ లక్షణం. ఇటువంటి ఇసుక ఒక సెంటీమీటరు మేర రూపొందాలంటే కనీసం 30 సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతర ప్రవాహాలు సమతుల్యంగా సాగడానికి,జలకళతో భూగర్భజలాలు సమృద్ధిగా ఉండడానికి ఇసుక రేణువులు దోహదపడతాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ఇంతటి విలువైన ఇసుక నిల్వల్ని నదీ గర్భంలోంచి తవ్వేస్తే భూగర్భజలాలు కనుమరుగై నేలంతా చౌడుబారి ఎడారిగా మారిపోతుందని, అలాగే భూమి కోత ఎక్కువవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలకు, ఇతర కట్టడాలకు ఇసుక ఎక్కువగా వాడుతుంటారు. నిజంగా ఇసుక అవసరమనుకునేవారికి ఉచితంగా ఇసుక అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రకటించడం కూడా ఇసుక మాఫియాకు రెక్కలు వచ్చినట్లు అయింది. ఈ ఇసుక మాఫియా వెనుక రాజకీయ నేతల అండ దండలే ఉంటున్నాయన్న ఆరోపణల్లో వాస్తవం లేకపోలేదు. నదుల్లోంచి ఇసుక తవ్వుకుపోవడం అరికట్టాలంటే ఇసుక వినియోగాన్ని బాగా తగ్గించవలసిన అవసరం ఉంది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ల్లో ఇటీవల రాతిఇసుక వాడకం పెరుగుతోంది. ఆనకట్టల పరిసరాల్లో పేరుకు పోయే ఇసుక, వ్యర్థాల గుట్టలను నిర్మాణాలకు వినియోగిస్తే కొంతవరకు మేలు జరుగుతుందని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సూచిస్తోంది. పరిశ్రమల నుంచి విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే ఫ్లై యాష్‌ను కూడా నిర్మాణాలకు వినియోగించవచ్చు. దీనిపై ప్రజల్లో అపోహలను కల్పిస్తే ఇసుకవాడకానికి తెరదించవచ్చు. బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల నుంచి ఏటా 176 మిలియన్ టన్నుల ఫ్లైయాష్ ఉత్పత్తి అవుతోంది. అయినా చాలా స్వల్పంగా దీన్ని వినియోగించి మిగతది వృధాగా విడిచిపెడుతున్నారు. ఫ్లైయాష్‌తో ఇటుకలు తయారీ చేయవచ్చు. రోడ్లు నిర్మించవచ్చు. ఆ దిశలో సాంకేతిక ప్రక్రియలు ప్రారంభించి ఇసుక వినియోగాన్ని తగ్గించవలసి ఉంది. ఉపగ్రహ చిత్రాల ద్వారా ఎక్కడ ఎంత వరకు ఇసుకఅందుబాటులో ఉందో గుర్తించి తవ్వకాలపరిమితిని నిర్ణయించి దానికి జిల్లాలవారీగా మ్యాపింగ్ జరపాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రాలు కూడా అన్ని కోణాల్లో పరిశీలించి పర్యావరణానికి హాని కలగనిరీతిలో ఇసుక తవ్వకాలను నియంత్రించగలగాలి. ఎడాపెడా ఇసుకతవ్వకాలు సాగిస్తున్న మాఫియాల ఆట కట్టించడానికి ఇసుక క్వారీ వాహనాలను జప్తు చేయడం, కేసులుపెట్టి దోషులను కఠినంగా శిక్షించడం వంటివి పకడ్బందీగా జరిగితే కానీ ఈ ఇసుక మాఫియా ఆగడాలు అదుపుకావు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ తదితర జిల్లాల్లో ఇసుక మాఫియా

ఇసుక అక్రమరవాణా నివారణకు ప్రభుత్వపాలసీలో మార్పులు చేశారు. ఇకనుంచి డబుల్ బెడ్ రూమ్‌లస్కీం, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన అసుక రీచ్‌ల పర్యవేక్షణను కూడాఖనిజాభివృద్ధి సంస్త పర్యవేక్షిస్తుంది.గనుల శాఖ మంత్రి కెటిఆర్ ఇసుక విధానంపై నిర్వహించిన సమీక్షలో స్థానిక నిర్మాణాల అవసరాల కోసం ఇసుక రవాణా చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదని కాని వాటి ద్వారా డంపులు తయారు చేస్తే ఆవాహనాలను సీజ్ చెస్తామని హెచ్చరించారు. ఇసుక ఇతర ఖనిజాల తవ్వకాలు, రవాణాలో మరింత పారదర్శకంగా ఉండాలని, టెక్నాలజీ వినియోగించుకోవాలని డ్రోన్ల సహాయంతో పర్యవేక్షించాలని అధికార యంత్రాంగానికి సూచించారు



ఎలాంటి ఆగడాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నదో ఇటీవల జరిగిన సంఘటనలే సాక్ష్యం చెబుతాయి.

ఏదెలాగున్నా దేశంలో ఇసుక వినియోగం అవధులు దాటింది. రోజురోజుకు పెరుగుతున్న గిరాకీని అందుకోవడానికి ఎడాపెడా ఇసుకసరఫరా కొనసాగిస్తే పర్యావరణ సమస్యలుమరింతగా ముదురుతాయి. ఆలస్యం చేయకుండా వినియోగాన్ని క్రమబద్ధీకరించాలి. ఇసుకకు ప్రత్యామ్నాయాలను వాడాలి. దేశనిర్మాణ రంగం సంవత్సరానికి నాలుగు లక్షలకోట్ల వ్యాపారం చేస్తున్నది. ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. ప్రత్యామ్నాయ పదార్థాలను తయారు చేసి వాడగల స్థాయికి నిర్మాణరంగం ఎదిగింది. ప్రభుత్వ మెతక వైఖరి ఈ రంగానికి లాభాల పంట పండిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల దొరికే సహజవనరుల్లో ఇసుక ఒకటి. పైగా చౌకైనది. కాంక్రీటు మోటారు సులువుగా తిరగడానికి ప్లాస్టరింగ్,గచ్చు చేయడానికి అనువైనది.ప్రపంచనిర్మాణ రంగం ఇసుకకు బదులుగా ఎన్నో రకాలైన కృత్రిమ ప్రత్యామ్నాయలు వినియోగిస్తున్నది. వీటిలో కృత్రిమంగా రాళ్లతో తయారుచేసిన ఇసుక ఒకటి. ప్రపంచవ్యాప్తంగా దాని వాడకం విస్తారంగానే ఉంది. ఇసుక కొరత ఎదుర్కొంటున్న దేశాల్లో సింగపూర్ ఒకటి. కొరతను ఎదుర్కోవడానికి ఇసుకను దిగుమతి చేసుకొంటూనే ప్రత్యామ్నాయలపై దృష్టి సారించింది. రాతి పరిశ్రమలో మిగిలిన వ్యర్థాన్ని మరపట్టి ఇసుకగా వాడుతున్నది. హాం కాంగ్‌లో గాజు పెంకులను ఇసుకగామార్చి వినియోగిస్తున్నారు. అమెరికా లోహపు కొలుముల్లో మిగిలిన చిట్టెంను ఉపయోగిస్తున్నది. నిర్మాణ వ్యర్థాలను వాడి ఇసుక వాడకాన్ని తగ్గించుకోవచ్చు. ఏడాదికి10-12 కోట్లటన్నుల నిర్మాణశిథిలాలు పోగవుతున్నట్లు అంచనా. పురపాలక సంఘాలు సేకరించిన చెత్త నుండి నిర్మాణవ్యర్థాలు వేరు పరచి ఉపయోగించుకో గల అవకాశముంది.దేశంలోని అన్ని నదుల నుండి ఇదే స్థాయిలో ఇసుక తవ్వకాలు చాలాజోరుగా జరుగుతున్నాయి. గుజరాత్‌లోని అంబికా, పూర్ణ, తాపి, కాప్రా నదుల్లో శృతిమించిన మైనింగ్‌తో ఈ నదీగర్భాల్లో కంతలు ఏర్పడ్డాయి. ఉప్పు మోతాదు పెరిగింది. ఈ నదుల నుండి ఇసుక తరలింపుపై మధ్య ప్రదేశ్‌లో ఆంక్షలు లేవు. మైనింగ్ ప్రదేశాలను కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించలేదు. ఫలితంగా చంబల్, నర్మదా, బిట్వా, కెన్ నదులు ఇలా చెప్పుకుంటూపోతే పెద్ద చిట్టానే అవుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి, తుంగభద్ర, వంశధార, నాగావళి, మహేంద్ర తనయ, నుండి లారీలతో ఇసుక తరలింపు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. కార్మికులను, ఎద్దుబండ్లను వినియోగించి ఇసుక తీసుకోవాలని పేర్కొంది. కొన్ని ప్రాంతాల నుండి ఇసుక వెలికితీతను రాష్ట్ర హైకోర్టు వద్దని చెప్పింది. తవ్వకందారులు కోర్టు ఉత్తర్వులను సైతం లెక్క చేయడం లేదు. వీరు ప్రమాదకర ముఠాలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ముఠాలకు రాజకీయ అండదండలున్నాయన్నది బహిరంగ రహస్యం.ఇసుకరాళ్ల మైనింగ్‌పై కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ఏవీ లేవు.బొగ్గు, ఇనుము, వంటి ముఖ్యఖనిజాల వెలికితీతపై ఉండే కేంద్ర నియమనిబంధనలు క్వారింగ్‌కు వర్తించవు. క్వారీయింగ్ అదుపు, పర్యవేక్షణా, సంరక్షణాలు రాష్ట్ర ప్రభుత్వాలకే. నిర్మాణాల గట్టి తనానికి సిమెంటు, ఇనుములు ఎంతఅవసరమో ఇసుక కూడాఅంతే ముఖ్యం.ఇసుక సహజంగా తయారై నదీ ప్రవాహం వెంబడి విస్తరిస్తుంది. అలాగే అనేక జీవులకు ఆవాసం, విచక్షణారహితంగా ఇసుక తవ్వకంతో నీటి ప్రవాహవేగంలో మార్పులొస్తాయి. నేలకోతకు గురవుతుంది.

-వార్త రిసెర్చ్ డెస్క్

గుట్టుగా గుట్కా వ్యాపారం

ఖమ్మంజిల్లా, ప్రభాతవార్త :హైదరాబాద్ నుండి ఖమ్మంకు గుట్టుగా రవాణా అవుతున్న గుటా 2 వ్యాపారాలు పోలీసుల పట్టుబడితో గుట్టు రట్టు అవుతున్నాయి. గత నెల 15 రోజుల కిందట కూసుమంచిలో పట్టుబడిన గుట్కా అంబర్‌లు 14.73లక్షల రూపాయిల విలువ అయినవి కారులో తరలిస్తుండగా పట్టుకున్నారు. తాజాగా బుధవారం రాత్రి సుమారు 8.75 లక్షల రూపాయిల విలువైన బస్తాల గుట్కాలు, 18 అంబర్ ప్యాకెట్‌లు అక్రమంగా ఆర్‌టిసి బస్సులో రవాణా చేస్తుండగా వాటిని కూసుమంచి, ఎస్‌ఐ రఘు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. హైద్రాబాద్ నుండి ఖమ్మంకు అక్రమ రవాణాగతంలోనూ కారులో వాహనాల్లో గుట్కా వ్యాపారాలు గుట్టుగా హైదరాబాద్ నుండి ఖమ్మంకు తరలిస్తున్నారు. గతంలోనూ కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయినాయి. అయితే తరలిస్తున్న వాటిల్లో ఒకటి రెండు బస్తాలు కాదు ఏకంగా లక్షలలాది రూపాయిలు విలువ అయిన వాటిని గుట్టు చప్పుడు కాకుండా రవాణా చేస్తున్నారు. వాటిల్లో పెద్ద వ్యాపారాస్తులు ఉన్నా గుమస్తాలు గతంలో దొరికారు. గతంలో పట్టుబడిన వారి ఖమ్మంలోని గౌదాంపై దాడులు చేయగా వాటిల్లో అరింత క్రమంగా దాచి ఉంచిన గుట్కాలు, అంబర్లు పట్టుకున్నారు. యదేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్న వారు హైద్రాబాద్ నుండి ఖమ్మంకుఉ వివిధ వాటిల్లో రవాణా చేస్తున్నారు. అక్రమ వ్యాపారులు రవాణా విషయంలో మార్పులుచేస్తూ రవాణా సాగిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి పట్టుబడిన వాటిని ఏకంగా ఆర్‌టిసి బస్సులో తరలించారు. గతంలో ఒక అంబాసిడర్ కారులో తరలించారు.

దొరికతే దొంగ లేకపోతే దొర అనే చందంగా నిషేధిత విషపూర్తి పదార్థాలు అమ్మరాదు కొనరాదు అనే చట్టం అమలులో ఉన్నా వ్యాపారాలు ఎంత జోరుగా సాగుతున్నాయో ఇటీవలి కేసులను చూస్తే అర్థమవుతుంది. పట్టుకోవాల్సిన శాఖ కళ్లుమూసుకొని కూర్చు టుండగా పోలీసులు ముందస్తు సమాచారాలతో వాటిని పట్టుకొంటున్నారు. అదే విధంగా అక్రమాలకు ఆనవాళ్లుగా మారిన గుట్కా అంబర్ రాజాఖైనీ వంటి వాటి విషయంలో హైదరా బాద్ కేంద్రంగా రవాణా చేస్తుండగా ఖమ్మంలో ఈ వ్యాపారాలకు అడ్డాగా మారింది. ఖమ్మంపట్టణంలో చెసే వ్యాపారులు పట్టుబడిన సమయాల్లో లక్షలాది రూపా యల సరుకు రవాణా చేస్తుండటం తాజా కేసులను బట్టి తెలుస్తోంది. కార్లు, టూవీలర్లు, చివరకు ఆర్‌టిసి బస్సులు వ్యాన్‌లు రవాణాలకు ఉపయోగిస్తూ యదేఛ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నారు.



పట్టుబడిన గుట్కా ప్యాకెట్ల బస్తాలు(ఫైల్)

రాజధాని టు ఖమ్మం లక్షలాది రూపాయల సరుకు రవాణా

అసలు దొంగలు సేఫ్, గుమాస్తాలకే కష్టాలు

చట్టాలు కఠినంగా లేక తిరిగి వ్యాపారాలు

వ్యాపారుల మధ్య పోటీతో పోలీసులకు సమాచారం

కూసుమంచిలో పట్టుబడిన సుమారు 30 లక్షల సరుకు: కూసుమంచి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవ రెండు కేసులు అంతకు ముందు ఒక కేసులో 30లక్షల రూపాయిల విలువైన గుట్కాలు, అంబర్‌లు రాజీఖైనీలు, స్వాగత్,నిషా, వంటి వాటిని పోలీసులు పట్టుకున్నారు. గత ఫిబ్రవరి 24న శివరాత్రి రోజున పోలీసులు హైద్రాబాద్ నుండి బోలేరో వాహనంలో తరలిస్తున్న 6 లక్షల విలువైన నిశేదిత పర్ధాలను పట్టుకున్నారు. క్రై నెం,64/2017 కేసు నమోదు అయింది వారిలో ఖమ్మంకు చెందని వ్యాపారులు అక్రమరవాణా దారులు భాస్కర్‌రావు, సుధాకర్, రఘు, ఏసుబాబు, వంటి వారితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు అయింది. అదే విధంగా ఒక వాహనాన్ని సీజ్ చేశారు కూసుమంచి పోలీసులు, నవంబర్ 21న ఇండికా కారులో సుమారు 14.73 లక్షల విలువైన గుట్కా అంబర్లు వంటి వాటిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. క్రై నెం, 297/2017లో ఖమ్మం లెనిన్ నగర్‌కు చెందని శ్రీకాకుళం భాస్కర్‌రావు, శివాజీ, వ్యాపారులు కొదుమూరి బ్రహ్మయ్యలపై కేసు నమోవు చేసి సరుకును కోర్టుకు హాజరు పరిచారు. అయితే తాజాగా ఆర్‌టిసి బస్సులో 20 బస్తాల గుట్కాలు, 18 బ్యాగ్‌ల అంబర్లలను తరలిస్తుండగా అర్ధ్రత్రి ఏపిసి పింగళి నరేష్‌రెడ్డి, ఆధ్వర్యంలో సిఐ టి వసంత్‌కుమార్ నేతృత్వంలో ఎస్‌ఐ పుండరి రఘు పట్టుకున్నారు. ఇప్పటి వరకు పట్టుకున్న వాటిల్లో ఎస్‌ఐ రఘు అత్యంత చకచక్యగా దాడులు చేసి పట్టుకున్నారు. అంతే కాకుండా గతంలో జరిగన కేసుల్లో ఖమ్మంలో గోదాంపై కూడా దాడులు చేశారు అక్కడ దాచి ఉంచిన వాటిని పట్టుకొని సంబంధిత వారిపై కేసులు నమోదు చేశారు.

హైదరాబాద్-ఖమ్మం అక్ర ఖవాణశు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే నిషేధంలో ఉన్న వాటిని అక్రమంగా అమ్మకాలు చేసుకోవటంలో నిజమైనప వ్యాపారాల కంటే ఎక్కువ లాభాలు గడిస్తూ ఉన్నారు. అక్రమ వ్యాపారులు అందులో భాగంగా ఎల్‌బి నగర్ కేంద్రంగా రవాణా చేస్తున్నారు. వాహనాలను తీసుకొని పోయి వాటిల్లో నిపుకొని వచ్చి వ్యాపారులకు వాటిని అప ్పగిస్తున్నారు. ఇది హైవే మాదుగా జరుగుతుంది. ఇందులో వాడిన వాహనాలను వాటిల్లో పట్టుబడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా అవి ఖటిన తరంగా లేకపోవటంతో అవి వారికి చుట్టాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ఎక్కడా బడా వ్యాపారులు రాకుండా గుమస్లాను పంపించటంతో వారు పట్టుబడుతున్నారు. ఇవి వ్యాపారుల మధ్య పోటీతో వెలుగు చూస్తున్నాయే తప్ప గోదాంలపై రైడ్స్ జరిగి పట్టుకున్న దాఖలాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇందులో లక్షల రూపాయిల విలువైన వాటిని తరలిస్తూ పట్టుబడే వారు. దీనంగా కనీసం చొక్కాకూడా సరిగా లేని వారు పట్టుడుతున్నారు. ఇది చూస్తే అపలు వ్యాపారులు చాలా పకడ్బందిగా వీటిని సాగిస్తున్నారు. దొరికిన వారిపైనే కేసులు నమోదు అవుతున్నాయి. అవి బేల్ వచ్చే కేసులు కావటంతో వారు కొద్ది రోజుల్లో బయటకు వస్తున్నారు. మళ్లీ తిరిగి వ్యాపారాలు సాగిస్తున్నారు. అక్రమ వ్యాపారాలను అడ్డాగా చేసుకొని డబ్బులు సంపాదిస్తున్నవారి అండతో ఇలా లక్షలాది రూపాయిల వ్యాపారాలు కొనసాగుతున్నాయి.

గుమాస్తాలకే కష్టాలు బడా వ్యాపారులు సేఫ్: అక్రమ వ్యాపారాలు లక్షల్లో పట్టుబడటం జరుగుతుంది ఇది ఖమ్మంలో సుమారు 10 నుండి 15 మంది వరకు బడా వ్యాపారులు వాటిని నుండి తప్పించుకొటున్నారు. ఇందులో గతంలో కూసుమంచిలో పట్టుబడిన సమయంలో గుమస్తా పట్టుబడ్డారు. బుధవారం నాటి కేసులో చెన్నారపు వాసు అనే ఖమ్మం వ్యాపారి పట్టుబడ్డారు. నిత్య కృత్యంగా మారిన వ్యాపారంలో గుమస్తాలు బలి అవుతున్నారు. తాము వ్యాపారాలు చేస్తున్నమని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న బడా వ్యాపారులు మాత్రం సేఫ్‌గా ఉంటున్నారు.గతంలో దొరికిన వారు ఎల్‌బినగర్‌లో తమ కారుతీసుకొని పోయి వాటిన లోడ్ చేసుకొని వాచ్చి కారు తమకు ఇచ్చారని పట్టుబడిన సమయంలో తెలియజేశారు. అంటే ఎక్కడి నుండి వచ్చింది అనేది మాత్రం తెలియజేయలేదు, మంగళవారం నాటి విషయంలోనూ ఎల్‌బినగ్‌లో వాటిని లోడ్ చేశాము అంటున్నారే తప్ప వాటిని ఎక్కడి నుండి తెచ్చాము అనేది వారు వెల్లడించడంలేదు. వ్యాపారుల మధ్య పోటీతో పోలీసులకు సమాచారం అందిస్తున్నారు.

మూలాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఇలానే: గుట్కా వ్యాపారాలకు అడ్డాగా మారిన హైదరాబాద్‌లోని అసుల డీలర్‌లను పట్టుకొని కఠినంగా చర్యలు తీసుకోక పోతే తరువాత అన్నీ ఇలాంటి ఘటనలే పునరావృతం అవుతాయి. అదే విధంగా ఖమ్మంకు తరలుతున్న గుట్కా అంబర్‌లు అక్కడ వ్యాపారాలు చెసే బడా వారిపై కాకుండా గుమస్తాలపై కేసులు నమెదు చేస్తుండటంతో వ్యాపారులు తమ వ్యాపారాలను తిరిగి చేసుకొంటున్నారు.


అయితే హైదరాబాద్‌లో అసలు ఇచ్చే వారిని ఖమ్మంలో సూర్యాపేటలో అమ్మకాలు చెసే వారిపై చర్యలు తీసుకోక పోతే ఇవి ఆగే అవకాశాలు లేవు. నిశేదిత వస్తువుల అమ ్మకాలు రెండు రాష్ట్రాల్లో ఉండటంతో సరిహద్దుల నుండి వీటిని తరలిస్తున్నారు. వీటిపై పోలీసు ఉన్నతాధి కారులు దృష్టి పెట్టక పోతే మళ్లీ ఇవి షరామామూలుగా మారే పరిస్థితి ఉంది.

'గుహాలంత..నిర్లక్ష్యం'

పర్యాటకశాఖకు ఆదాయవనరుగా మారిన బెలూం కువ్వాలు

ఏడాదికి రూ.కోటి ఆదాయం

అభివృద్ధిపై పట్టించుకోని ఏపి టూరిజం





గుహల్లోని అద్భుత దృశ్యం గుహల అవరణంలో ఏర్పాటుచేసిన బుద్ధవిగ్రహం

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ప్రపంచంలోనే అత్యంత పొడవైన రెండో గుహలుగా, అసియా ఖండంలోనే అతిపొడవైన గుహలుగా ప్రసిద్ధికెక్కిన బెలుంగుహలపై అంతే స్థాయిలో నిర్లక్ష్యం వెంటాడుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం సహజసిద్ధంగా ఏర్పడి, పకృతి ఒడిలో హరివిల్లుగా నిలిచిన బెలుంగుహలు పర్యాటకశాఖ నిర్లిప్తత కారణంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దేశ, విదేశీ శాస్త్రవేత్తలను, పరిశోధకులను కట్టిపడేస్తూ అకర్షిస్తున్న అతిపెద్ద బెలుంగుహలు రాష్ట్ర పర్యాటకశాఖ పెద్దలను మాత్రం అకట్టుకోలేక పోవడం శోచనీయం. సంవత్సరానికి సుమారు రూ.కోటి రూపాయల అదాయాన్ని పర్యాటక శాఖకు సమకూర్చుతున్న బెలుంగుహలను అశాఖ పెద్దలు కేవలం అదాయవనరుగానే భావించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు స్వచ్చమైన తాగునీటిని కూడా పర్యాటకశాఖ అందించలేక పోవడం వారి నిర్లక్ష్యనికి నిదర్శనంగా చెప్పవచ్చు. ముఖ్యంగా గత 5నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు గుహల్లోని పలు ప్రాంతాల్లో మట్టి కూరుకపోయి దెబ్బతిన్న ప్రాంతాలను నేటికీ పునరుద్ధరించకపోవడం పట్ల పర్యాటకులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అక్టోబరు నుండి ఇప్పటి మరమ్మత్తుల పనులను పూర్తి స్థాయిలో చేపట్టలేక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు తన సహజత్వాన్ని కోల్పోతున్న ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుంగుహలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

గుహల చారిత్రక నేపథ్యం:- క్రీ.పూ. 4500నాటి మట్టి పాత్రలు లభించిన బెలుంగుహలకు ఏంతో చారిత్రక నేపథ్యంవుంది. గుహల్లో అదిమానవులు, అతర్వాత బౌద్ధ బిక్షులు, జైనులు సైతం నడయాడినట్లు అధారాలు లభించాయి. అలాగే ఏనుగు దంతాలు, ఖడ్గాలు, అరుదైన మట్టికుండలు, కుండల్లో భద్రపరచిన మనిషి ఏముకలు లభించాయి. అప్పట్లో వీటిని పురావస్తు శాఖ అధికారులు ముంబై మ్యూజియానికి తరలించారు. 1884 సంవత్సరంలో అంగ్లేయుడైన రాబర్ట్‌పూటే ఖనిజాన్వేషనలో బాగంగా బెలూం గుహలను గుర్తించారు. అటుపిమ్మట 1982-84లో జర్మనీకి చెందిన గుహల అన్వేషకుడు హెచ్.డెనియల్‌గేబర్ తన బృందంతో పరిశోధించి గుహలను వెలుగులోకి తీసుకవచ్చారు. 2002లో అప్పటి ప్రస్థుత తెలుగుదేశం ప్రభుత్వం దీన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధిపరచి టూరిజానికి అప్పగించారు. అప్పట్లో 10కి.మీ మేరవున్నట్టుగా చెబుతున్న సొరంగమార్గాన్ని ప్రస్థుతం పూర్తిగా మూసివేశారు. కేవలం 1.5కి.మీ గుహను మాత్రమే పర్యాటకుల సందర్శనార్థం అందుబాటులో వుంచారు. అయితే ఈగుహలు కర్నూల్ జిల్లాలోని డోన్, అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, గుత్తి ప్రాంతాలకు వ్యాపించి వున్నట్లు అధారాలు వున్నాయి. అంతు చిక్కని ఈగుహలపై పర్యాటకశాఖ అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు.

ఆదాయం ఉన్నా సౌకర్యాలు కల్పించని పరిస్థితి:- ప్రతిరోజు సరాసరి రూ.20-50వేల వరకు ఆదాయం సమకూరుతున్న బెలుంగుహలు, సంవత్సారానికి సుమారు రూ.కోటి ఆదాయాన్ని పర్యాటకశాఖకు అందిస్తున్నాయి. ఇంత అదాయం వస్తున్నా బెలుంగుహలపై అశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు అరోపిస్తున్నారు. నిత్యం దేశ, విదేశాలనుండి గుహలను సందర్శించే పర్యాటకులకు నేటికీ సరైన వసతులతోగూడిన వసతిగృహాలు అందుబాటులో లేవు. ముఖ్యంగా తినడానికి తిండి దొరకని పరిస్థాతి నెలకొంది. గత రెండేళ్లుగా రెస్టారెంటు మూతపడినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో పలు ప్రదేశాలకు చెందిన విఐపిలు, తాడిపత్రి, అనంతపురం, కర్నూల్ ప్రాంతాల్లో విడిది చేసి బెలుంగుహలను సందర్శించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గుహల ప్రారంభంలో ఏర్పాటుచేసిన డార్మిటరీ మాత్రమే అందుబాటులో వుండడంతో కుటుంబ సమేతంగా వచ్చే అధికారులు, అనధికారులు విశ్రాంతి తీసుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుహల్లోని అనేక ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన లైటింగ్ శిథిలావస్థకు చేరింది.

కలగా మారిన మ్యూజియం, రాక్‌గార్డెన్ ఏర్పాటు:- పర్యాటకులను మరింత అకర్షించడానికి గుహల అవరణంలో పూరాతన వస్తుప్రదర్శన మ్యూజియంతో పాటు, రాక్‌గార్డెన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన పర్యాటకశాఖ అదిశగా ఇప్పటివరకు ఎటువంటి ప్రయత్నాలు చేయలేదు. గుహల అవరణంలో 60అడుగుల బుద్ధ విగ్రహాన్ని అప్పట్లో ఏర్పాటుచేశారు. దీనికి అనుసంధానంగా మ్యూజియం ఏర్పాటుచేసి, గుహల్లో లభించిన పురాతన అయుధాలను, వస్తువులను ఈ మ్యూజియంలో వుంచుతామని తెలిపారు. అయితే అధికారులు మ్యూజియం ప్రతిపాదననే పక్కకుపెట్టెయడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇక రాక్‌గార్డెన్ నిర్మాణంకోసం 15సంవత్సరాల క్రితమే ప్రతిపాదనలు చేసినా ఎటువంటి ఉపయోగం లేకుండాపోయింది. రాక్‌గార్డెన్ కోసం అంటూ దేశంలోని వివిద ప్రాంతాల్లో లభించే రాళ్లను సైతం అధికారులు తెప్పించారు. అయితే రాక్‌గార్డెన్ నిర్మాణం జరుగకపోవడంతో రూ.లక్షలు వెచ్చించి తీసుకవచ్చిన రాళ్లు నిరుపయోగంగా మారాయి.


రోజురోజుకు సహజత్వాన్ని కోల్పోతున్న గుహలు:- పర్యాటక ప్రాంతంగానే కాకుండా పరిశోధనత్మకంగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే బెలుంగుహలు రోజురోజుకు వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పర్యవేక్షణ కొరవడడంతో గుహల్లోని పలు ప్రదేశాలు ఇప్పటికే దెబ్బతిని తమ సహజత్వాన్ని కోల్పోయాయి. గుహలి లోపలిబాగంలో గతంలో కనిపించే వివిధ అకృతులు, అకారాలు అకతాయిల కారణంగా దెబ్బతిన్నాయి. గుహల అవరణంలో వున్న పచ్చని చెట్లు సైతం సరైన రక్షణలేక కళావిహీనంగా మారుతున్నాయి. గుహల ప్రవేశద్వారం వద్ద ఎటువంటి సెక్యూరిటీ లేకపోవడంతో పశుపక్షాదులు, అకతాయిలు గుహల అవరణం లోకి ప్రవేశించి అవరణాన్ని కలుషితంగా మారుస్తున్నారు.

ప్రతిపాదనలకే పరిమితమైన అభివృద్ధ పనులు

కొత్తగా చేపట్టాల్సిన పలుఅభివృద్ధి పనులు గుర్తించినప్పటికీ కేవలం ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. సిమ్మింగ్‌ఫూల్, బోటింగ్, చిన్నపిల్లల క్రీడా ఉప కరణాల సముదాయం, మినరల్‌వాటర్‌ప్లాంటు, గుహల్లోకి అక్సిజన్ కోసం ఏర్పాటుచేసిన బ్లోయర్స్ అధునీకికరణ తదితర అనేక పనులు కేవలం ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, పర్యా టకశాఖ గుర్తించి బెలుంగుహల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో 500మంది మహిళల మాలధారణ

బేగంపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహంకాళీ. ఆలయంలో అంటే గుర్తుకు వచ్చేది బోనాలు. ఈ సమయంలో పోతురాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలు ఇలా కోలాహలంగా కన్పిస్తుంది.అయితే ఈ ఏడాది మరో ఆధ్యాత్మికతను సంతరించుకుంది. అదే మహాకాళీ మాలధారణ కార్యక్రమం. ఈ సందర్భంగా ఆలయం మరో కొత్త శోభను సంతరించుకుంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహంకాళీ ఆలయ చరిత్రలో మొట్టమొదటి సారిగా ఈ ఏడాది .మహాకాళి మాల ధారణ, కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. మహిళా భక్తులు అనేక మంది విజ్ఞప్తి మేరకు మొట్ట మొదటి సారిగా మహాకాళి మాలధారణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి సంవత్సరం మాఘమాసంలో మాలధారణ చేపట్టనున్నట్లు ఈఓ వివరించారు.వచ్చే ఏడాది నుంచి విజయవాడ కనకదుర్గా అమ్మవారి మాల ధారణ (భవానీ దీక్ష) లాగే మహంకాళీ మాలధారణ ఉంటుందన్నారు. మొదటి సారి గా మూడు రోజుల పాటు మాత్రమే మహిళలు మాల ధరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.మహాకాళీ మాల ధారణ విషయంలో



ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారికి వస్త్రాలు తీసుకు వస్తున్న మంత్రిని తొడ్కొని వస్తున్న ఆలయ ఇఒ అన్నపూర్ణ, ఆలయ ఛైర్మన్ సురిటికృష్ణ, ప్రధాన అర్చకులు ,వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు

ఇప్పటికే వేద పండితులు కొన్ని నియమాలను రూపొందించారని, ఉదయాన్నే స్నానమాచరించి ముఖానికి పసుపు రాసుకోవాలని, పూజా విధానం, పఠించాల్సిన మంత్రాలు, మాణిక్యాలమ్మ, మహంకాళీ అమ్మవార్ల పటాలను భక్తులకు అందించామన్నారు.ఒక పూట భోజనం చేయడం, మిగిలిన సమయంలో పండ్లు తీసుకోవాలని, కింద పడుకోవాలన్నారు. వేదపండితుల ఉపదేశంతో మొట్టమొదటి సారిగా ఉజ్జయినీ మహంకాళీ ఆలయంలో 500 మహిళలు ఎరుపు రంగు చీరెలు ధరించగా 100 మంది మెడలో మహాకాళీ మాలను ధరించినట్లు ఆలయ ఈఓ అన్నపూర్ణ వెల్లడించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు దీక్ష చేపట్ట వచ్చాన్నారు. వచ్చే ఏడాది 10వేల మంది మాలధారణ చేసే అవకాశం ఉందన్నారు.స్వస్తిశ్రీ చా ంద్రమాన శ్రీహేవళం బినామ సంవత్సరం మాఘ శుద్ధ పంచమి (వసంతపంచమి) జనవరి 22వతేదీన మొదలు కొని మాఘ శుద్ధ దశమి శనివారం 10వ తేదీ వరకు జగజ్జనని శ్రీఉజ్జయినీ మహంకాళీ అమ్మ వారి దేవాలయం అద్దాల మండపంలో మేరు శ్రీ చక్రమునకు కోటి కుంకుమార్చన. వేద మూర్తులైన ఆలయ చండీపారాయణ దారులు. అర్చకులతో లోక కళ్యాణార్థమై అతి వైభవంగా కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మంత్రి తలసాని దంపతులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రి తలసానికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో వేద పండితులు వేణుమాధవశర్మ, రామకృష్ణశర్మ, ప్రధాన పూజారి రామతీర్థ శర్మ,లు పూర్ణకుం భంతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సురిటి కృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు, మహిళా సత్సంగ్, మాలధా రణ చేసిన మహిళా భక్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి తలసాని ఆయన సతీమణి సువర్ణ దంపతులు మాణిక్యాలమ్మ, శ్రీఉజ్జయినీ మహంకాళీ అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం 500మంది సువాసినిలకు చీరెలను మహిళలకు పంపిణీ చేపారు.ఈ సందర్భంగా వారికి పసుపు కుంకుమలతో పాటు చీరెలను అందించారు

ప్రతి ఏటా కోటి కుంకుమార్చనకు పెరుగుతున్న భక్తులు: ఈ ఏడాది జంట నగరాలతో పాటు తెలంగాణా లోని పలు జిల్లాల నుంచి అమ్మవారికి కోటి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారని, ప్రతి రోజు 800మంది మహిళా భక్తులు కోటి కుంకుమార్చనలో పాల్గొనగా ఆదివారం శుక్రవారం రోజులలో 1000నుంచి 12వందల మంది మహిళలు ఈపూజలలో పాల్గొన్నారు.

మితిమీరుతున్న ఆన్‌లైన్ వ్యభిచారం

వెబ్‌సైట్లలో ముందుగానే కోరుకున్న అమ్మాయిల వివరాల వెల్లడి

వరుసగా పట్టుబడుతున్న సెక్స్ రాకెట్ ముఠాలు, లోకల్ నేరగాళ్ల సహకారం

మసాజ్ సెంటర్లు, విదేశీ వైద్యం పేరుతో ఇతర దేశాల యువతులతో అశ్లీల కార్యకలాపాలు

కఠిన చట్టాలు లేక పోవడంతో ఇలా అరెస్టు చేయగానే బెయిలుపై విడుదలవుతున్న నిందితులు

నిర్వాహకులపై పిడి నమోదు చేయాలంటున్న నిపుణులు



హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: హైదరాబాదు మహా నగరంలో ఆన్‌లైన్ వ్యభిచారం అడ్డూ అదు పు లేకుండా సాగుతోంది. వైబ్‌సైట్లలో ముందుగానే కోరుకున్న అమ్మాయిల వివరాలను విటులకు అందిస్తున్న నిర్వాహకులు ఇదే సమయంలో రెండు చేతులా సంపాదిస్తున్నారు. సెక్స్ రాకెట్ ముఠాలు వరుసగా పట్టుబడుతున్నా నిందితులకు కఠిన శిక ్షలు పడే విధంగా చట్టాలు లేక పోవడంతో వారంతా ఇలా అరెస్టు కాగానే అలా బెయిలుపై విడు దలవుతూ మళ్లీ మళ్లీ ఇవే కార్యకలాపాలకు సాగి స్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. ఒక వ్పటితో పోలిస్తే ప్రస్తుతం వ్యభిచార ముఠాలపై పోలీసుల నిఘా పెరగడంతో సెక్స్ రాకెట్ నిర్వా హకులు తెలివిగా వ్యవ హరిస్తూ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే పూర్తి చేసుకుంటున్నారు. ఇదే సమయంలో మసాజ్ సెంటర్లు, అధునాతన విదేశీ వైద్యం పేరుతో విదేశాలకు చెందిన యువతు ల చేత సెక్స్ రాకెట్ నిర్వాహకులు ఏకంగా జన సమ్మ ర్థం కలిగిన ప్రాంతాలలో గల అపార్ట్‌మెంట్లలో వ్యభిచారం చేస్తుండడం మరో విశేషంగా చెప్పాలి. ఈ తరహా ముఠాలపై ఎప్పటికప్పుడు పోలీసులు దాడులు చేసి పట్టుకుంటున్నప్పటికి స్థానిక నేరగాళ్ల సహకారంతో మళ్లీ మళ్లీ అవే ముఠాలు కొత్త కొత్త పేర్లు, వేరు వేరు ప్రాంతాలలో పుట్టుకు వస్తు న్నా యంటే నిర్వాహకులు ఎంత పగడ్బందీగా వ్యవహా రిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. వరుసగా నేరాలకు పాల్పడుతూ పట్టుబడుతున్న సెక్స్ రాకెట్ నిర్వా హకులపై చైన్ స్నాచర్లతో పాటు ఇతర తీవ్ర నేరగాళ్ల తరహాలో పిడి అమలు చేసి జైళ్లకు తర లించాలని న్యాయ నిపుణులు కోరుతున్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఓ వైపు అభివృద్ధి చెందుతుంగా ఇదే సమయంలో పర్యాటక, వాణిజ్య రంగాలలో దూసుకు పోతోంది. దేశంలోని మెట్రో నగరాలలో ప్రముఖ స్థానం సాధించింది. ఈ కారణంతో జంట నగరాలకు వచ్చిపోయే కొత్త వారి సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగిందని సర్కారు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే క్రమంలో హైదరాబాద్‌లో వ్యభిచారం కూడా బాగా పెరిగి పోయిందనేది కాదనలేని నిజం. వ్యభిచార నిర్వాహకులు ఈ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త పోకడల తో ముందుకు వెళుతూ ఆన్‌లైన్ ద్వారా వ్యవహారాలను చక్కబెట్టేస్తున్నారు. ఒకప్పుడు వ్యభిచార గృహాలు ఎక్కువగా వున్న ప్రాంతం ఉమ్మడి మెదక్‌లోని పలు గ్రామా లుగా వుండేవి. ఈ గ్రామాలకు జాతీయ స్థాయిలో పోలీసులు గణాంకాలను నమోదు చేసే వారు. అయితే ఇప్పుడు ఆ గ్రామాలలో వ్యభిచారకూపాలు చాలా వరకు క నుమరుగయ్యాయి. ప్రభుత్వ అధికారుల చిత్తశుద్ధి, స్వచ్ఛంద సంస్థల కృషి కారణంగా ఆ ప్రాంతాలలో సెక్స్ రాకెట్ నిర్వాహకుల కార్యకలాపాలు దాదాపు తెరమనుగ వగా ఇప్పుడు హైదరాబాద్ ఆ స్థానాన్ని ఆక్రమించింది. దేశంలోని పలు నగరాలతో పాటు విదేశాలలోని మరికొన్ని నగరాలను అనుసంధానం చేసుకుని కొందరు బడా నేరగాళ్లు ఆన్‌లైన్‌లో వ్యభిచారం నిర్వ హిస్తుండడం చెప్పుకోదగ్గ అంశం. సెక్స్ రాకెట్ నిర్వాహకులకు ఆయా ప్రాంతాలలోని స్థానిక నేం గాళ్లు సహకరిస్తుండడం విశేషం. ఆన్‌లైన్ వ్యబి చారంలో స్థానిక యువతులే కాక ఇతర రాష్ట్రాల, ఇతర దేశాల యువతులను కూడా ఎక్కువగా వుంటున్నారు. ఒక ప్రాంతంలో గల ఒక వెబ్ సైట్‌లోకి ఎంటర్ అయి ఎలాంటి అమ్మాయిలు కావాలని కొరితే అందులో ఉన్న ఆప్షన్‌లను నిర్వా హకులు చూపుతున్నారు. వయసు, బాష, స్థానికత తదితర వివరాలను క్షణాల వ్యవధిలో సమ కూర్చు తున్నారు. ఆ మేరకు యువతులు ఉన్నారని చెబుతూ ముందుగానే డబ్బులు వసూలు చేస్తు న్నారు. ఇలా వెబ్‌సైట్ల ఆధారంగా విటులకు గాలం వేస్తున్న నిర్వాహకులు ముందుగానే బేరం కుదురు ్చకుంటారు. గంటకు ఇంత...రెండు గంటలకు అయితే ఇంతా...ఒక రాత్రి అయితే ఇంత...మద్యం కావాల్సి వస్తే ఇం త...నృత్యాలు వగైరా అయితే ఇంత... అని లెక్క కడుతూ విటుల వద్ద వసూలు చేస్తారు. ఇలా అన్నీ కుదర గానే ఎక్కడికి రావాలో విటులకు ముందుగానే చెబుతున్నారు. అనంతరం నిర్వాహకులు చెప్పిన ప్రాంతాలకు రాగానే వారి తరపున కొందరు వ్యక్తులు వచ్చి విటులను అమ్మా యిలుంటే చోటుకు తీసుకోపోతుంటారు. ఇలా ఆన్ లైన్ సెక్స్ రాకెట్ కొత్త పుంతలతో ముందుకు వెళు తున్న తీరు పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తుండడం గమనార్హం. సాధరణంగా ప్రత్యక్ష పద్దతిలో జరిగే వ్యభి చారం కన్నా ఈ ఆన్‌లైన్ వ్యభిచారంలో ధరలు కూడా రెట్టింపు ఉండడం మరో విశేషం. సాధరణంగా హైదరాబాద్ పరిధిల ఆన్‌లైన్ వ్యవహారం ఫలానా ప్రాంతంలోని అపా ర్ట్‌మెంట్‌లో అనేది కొందరికి మాత్రమే తెలిసిన విష యం. ఇక్కడ వ్యభిచారం జరిగే విషయం ఎవరికి తెలియకుండా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. వ్యభిచార కూపాల నిర్వాహకులు తాము నడిపే కార్యకలాపాలను అనేక రకాల పేర్లతో నడుపుతుంటారు. క్రీడలు, వ్యాయా మశాలలు, ఫంక్షన్లు, వేడుకలు, కుటుంబ కా ర్యక్ర మాలు ఇలా అనేక రకాల పేర్లతో సెక్స్ రాకెట్ నిర్వాహకులు ఆన్‌లైన్ వ్యభిచారం కొన సాగి స్తున్నారు. ఈ తరహా కార్యకాలాపై స్థాని కులకు అనుమానం వుండక పో వడంతో నిరా ్వహకులు ఆడింది ఆట పాడింది పాటగా కొన సాగుతోంది. అయితే ఎవరికైనా అనుమానం వస్తుందనే ఏ మాత్రం అనిపించినా నిర్వాహకులు వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసేసి మరో ప్రాం తానికి వెళు తుంటారు. ఆన్‌లైన్ వ్యభిచారం అంతా కోడ్ భాషలోనే సాగిపోతోంటుంది. ఇందులో ఎక్కువగా వాడు కలో వున్న కోడ్ భాషలు సాఫ్ట్‌వేర్... హైర్ పర్చేస్... బ్యూ టీఫుల్... లైఫ్ ఈజ్ ఎంజా య్...చదువు కున్న అమ్మాయిలు ముఖ్యంగా ఇంగ్లీష్ మాట్లాడగలిగే వారి కోసం ఈ కోడ్ భాష లను నిర్వాహకులు ప్రవేశపెట్టారు. విటులు ఏ కోడ్‌ను ఎంచుకుంటే అందుకు తగ్గట్లుగా అమ్మా యిలను ఏర్పాటు చేస్తారు నిర్వాహకులు. అందుకు తగినంత డబ్బులు మందు గానే వసూలు చేస్తారు.

లక్షల మందిని కాటేస్తున్న వాయుకాలుష్యం



హైదారాబాద్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) 168 నగరాల్లో వాయు నాణ్యతపై అధ్యయనం చేయగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాలు ఏ ఒక్కటీ పాటించడం లేదని వెల్లడైంది. 90కిపైగా నగరాలు అయి దేళ్లుగా జాతీయ వాయునాణ్యతా ప్రమాణాలకు దగ్గరలో లేవని కూడా స్పష్టమయింది. అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాద్, విశాఖ ఇటీవల చేరగా మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, గుంటూరు జిల్లాలు కూడా కాలుష్యవల యాలుగా బయట పడడం విశేషం. బొగ్గు, పెట్రోలు, డీజిల్, వంటి శిలాజ ఇంధనాలే ప్రధాన కారణాలుగా పిసిసిబి పేర్కొంది. జాతీయ వాయునాణ్యత ప్రమాణాలకు ఐదురెట్లు, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాలకు 13 రెట్లు అధికంగా నగరాల్లో వాయుకాలుష్యం పెరుగుతోంది. దీనివల్ల ఏటా 12 లక్షల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఎక్కడైతే వాయునాణ్యత క్షీణిస్తుందో అక్కడ గుండె పోటు సమస్యలు ప్రజల్లో ఎక్కువగా ముసుర ుకొంటున్నాయి. కడుపులోనే బిడ్డలు చనిపోతు న్నారు. 'స్వచ్ఛభారత్' ఉద్యమాన్ని నిర్వహిస్తున్న మోడీ ప్రభుత్వం వాయున్యాతకు ఇతర దేశాలు ఎటువంటి ప్రణాళికలను అమలు చేస్తున్నాయో పరిశీలించాల్సి న అవసరంఉంది. కిర్గిజిస్థాన్, ఘనా, వియత్నాం, ఫిలిప్పీన్స్, పెరూ ఉరుగ్వేతదితర దేశాలు వాయుకాలు ష్యం బారిన ప్రజలు పడకుండా కొన్ని మార్గాలు అవలంభిస్తున్నా యి. దానివల్ల వాయుకాలుష్య మృతుల సంఖ్య తగ్గింది. అమెరికా, బ్రిటన్, కెనడా, దక్షిణాఫ్రికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు పరిశుభ్రమై న గాలికోసం కొన్ని చట్టాలను అమలు చేస్తున్నాయి. అవసరం బట్టి నిబంధనలను ఇంకా కఠినతరం చేస్తున్నాయి. కాలుష్య నియం త్రణ లక్ష్యం చైనా అయిదేళ్ల ప్రణా ళికను అమలులోకి తేవడం గమనార్హం. ఐస్‌లాండ్, ఫిన్‌లాండ్, ఇస్తోనియా, తదితర దేశాలు సామాజిక ఉద్యమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం కల్పిస్తున్నాయి. మనదేశంలో మరణాల్లో 75 శాతం వాయుకాలుష్య వల్లనే అన్నది పరిశోధనల్లో స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా కాలుష్యానికి దాదాపు 200 కోట్ల మంది బాలలు బలవుతుంటే వారిలో 62.5 కోట్ల మంది భారత్‌తోపాటు దక్షిణాసియా దేశాలకు చెందిన వారే ఉన్నారు. ఏటా 9.5 లక్షల మంది వాయుకాలుష్య సంబంధిత వ్యాధులతో ప్రాణాలు కోల్పో తున్నారు. 2012లో వాయుకాలుష్యం వల్లనే ప్రపంచంలో 70 లక్షల మంది చనిపోయారు. గత ఏడాది దావోస్ (స్విట్జర్లాండ్) సదస్సులోవెల్లడించిన నివేదికలో ప్రతిరోజూ ప్రపంచవ్యాప్తంగా 18వేలమంది వాయుకాలుష్యం వల్లనే చనిపోతున్నట్టు బయట పడింది. ఈసదస్సు వాయుకాలుష్యాన్ని పెనుభూతంగా పేర్కొంది. దేశంలోని అన్ని నగరాల్లో 30 శాతం కార్బన్ డైయాక్సయిడ్ పెరి గింది. ఈ స్థాయిలో పరిశీలిస్తే హైదరాబాద్ ఆరోస్థానంలో ఉంది. కార్బన్ మోనాక్సయిడ్, బెంజిన్, హైడ్రోకార్బన్, మిథైన్ వంటి ప్రాణాంతక వ్యాధులు హైదరాబాద్ గాలిలో ఎక్కువగా ఉన్నాయని తేలింది. ఏడాదికి నగరంలో 1,37,34,590 టన్నుల వరకు బొగ్గుపులుసు వాయువు విడుదల అవుతుండగా అందుకు 58.80 శాతం కార్బన్ డైయాక్సైయిడ్ వాహనాల నుంచే వెలువడుతోంది. నగరంలోని మొత్తం వాహనాలు 42 లక్షల వరకు ఉండగా రోజుకి కొత్త వాహనాలు 500 వరకు రోడ్డుపైకి వస్తున్నాయి. వీటిలో 15 ఏళ్లు దాటిన వాహనాలు 40 శాతం పైగా ఉంటాయి. డీజిల్ వాహనాల పొగలో టాక్సిన్స్‌తోపాటు సీసం, ఆర్గనిక్, సల్ఫర్ డయా క్సైడ్ వంటి వాయువులు ఉంటాయి. ఇవే ఊపిరితిత్తులు, గుండె జబ్బులకు కారణమవుతుంటాయి. హైదరాబాద్‌చుట్టూ విస్తరించిన రసాయన పరిశ్రమల నుండి హానికర రసాయనాలు గాలిలో కలు స్తుంటాయి. నగరంలో వాహనాల వినియోగం పెరుగుతున్నా కాలం చెల్లిన వాహనాలపై నిఘాలేదు. చైనాలోని షాంఘై వంటి నగరా ల్లో వాయుకాలుష్యం పెరిగితే అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తాయి. అలాంటి పరిస్థితి ప్రస్తుతానికి లేకున్నా వాయుకాలుష్య ముప్పు నుంచి తప్పించుకోవాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

పురిటి బిడ్డలకు తల్లిపాలు కరవా !

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: పుట్టిన బిడ్డ గంటలో తల్లి పాలను తీసుకునే అవకాశం కలిగితే అటువంటి బిడ్డలకు ఎలాంటి రుగ్మతలు ఉండవు. అలాకాకుం టే డయేరియా, న్యుమోనియా తదితర వ్యాధులు ముంచుకు వచ్చే ప్రమాదం ఉంటుంది. జాతీయ స్థాయిలో ఈ విధంగా సరాసరిన 41.6 శాతం మంది బిడ్డలు పుట్టిన గంటలో తల్లి పాలను తీసుకో గలుగుతు న్నారు. కానీ తెలంగాణలో ఈ శాతం 37.1 శాతం కన్నా తక్కువగా ఉంటుందని నేషనల్ ప్రైమరీ హెల్త్ సర్వే -4 (ఎన్ ఎఫ్ హెచ్ ఎస్) నివేదిక వెల్లడించింది. 67.5 శాతం మంది శిశువులు తొలిగంట తల్లిపాలకు నోచుకోవడం లేదు. 23.2 శాతం మందికి మాత్రమే తొలిగం టలో తల్లి పాలు అందుతున్నాయి. పుట్టిన రోజులో స్తన్య పోషణ అందే బిడ్డల శాతం 74.2 శాతం వరకు తెలంగాణలో ఉందని నివేదిక పేర్కొంది. తల్లి పాలు బిడ్డకు ఇవ్వగానే తల్లి శరీరంలో హార్మోన్లు విడుదల అవుతాయి. అవే సహజమయిన రక్షణ కల్పిస్తాయని స్పెషలిస్టులు వివరించారు. అయి దేళ్లలో తల్లులకు పుట్టిన ఆఖరి బిడ్డల వివరాలు ఆధారంగా ఆ సర్వే 2016 ఫిబ్రవరి నుం చి మే వరకు జరిగింది. ప్రసవించిన కొద్ది రోజుల వరకు స్రవించే ముర్రు పాలను కొందరు తల్లులు తమ బిడ్డలకు ఇవ్వడానికి ఇష్టపడరు. అలాచేస్తే జీర్ణంకావు అని అపోహ పడు తుంటారు. కానీ మొ దట స్రవించే ఆ స్తన్యమే రోగనిరోధక శక్తి గలిగి నదని చాలా మంది తల్లులకు తెలియదు. ఈ తొలి స్తన్యం లోనే యాంటి బయోటిక్స్ ప్రొటీన్లు పుష్కలంగా ఉంటా యని రోగ నిరోధక శక్తి ఎక్కు వగా ఉంటుందని డాక్టర్లు చెప్పారు. కొందరు తేనె, నీళ్ల కలిపి పాలకు బదులుగా ఇస్తుంటారు. కానీ అవి చాలవు. ప్రసవం కాగానే అరగంటలోగా తల్లి పాలు బిడ్డకు చేర్పడం చాలా అవసరం. ఆరు నెలల వరకు తల్లి పాలు ఇస్తుండాలి. తల్లిపాలు పుష్క లంగా ఉన్నప్పడు మంచి నీళ్ల బిడ్డకు పట్టనక్కర లేదు. ఆరు నెలల తరువాత గోధుమ తో చేసిన మెత్తని ఆహార పదార్థాలు, రాగి జావ, తల్లి పాలతో పాటు బిడ్డకు పెట్టవచ్చు. బిడ్డకు రెండేళ్ల వచ్చేవరకు ఇది కొనసాగించాలి. సర్వే నివేదిక ప్రకారం ఆరు నెలలలోపు బిడ్డలు 67శాతం మంది మాత్రమే తల్లిపాలను తీసుకొంటున్నట్టు తేలింది. 26 శాతం మంది బిడ్డలకు ఎలాంటి స్తన్యపోషణం ఉండడం లేదు. వీరికి మొదటి మూడు రోజులు తల్లి పాలుకాక వేరే పాలను అందిస్తున్నట్టు తేలింది. ఏడాది వరకు 81 శాతం మంది తల్లిపాలే తాగు తుండగా 71 శాతం మంది రెండేళ్ల వరకు తల్లి పాలు తాగడాన్ని కొన సాగిస్తున్నారు. సిజేరియన్ ఆపరేషన్ అయిన తల్లులు తమ పాలను బిడ్డకు ఇవ్వవచ్చునా అన్న సందేహం కొందరిలో ఉంది. కానీ వారు కూడా సహాయకుల సహాయంతో బిడ్డకు పాలు ఇవ్వవచ్చు బిడ్డలుంటేగానీ తల్లిపాల ఉత్పత్తి లేకుంటే తల్లి కోలుకున్న తరువాత పాలను అందించవచ్చని వైద్య నిపుణులు సూచించారు. గత ఏడాది నవజాతి శిశుసంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందిన మొత్తం 29.902 మంది శిశువుల్లో22.9 శాతం మంది కామెర్ల కారణంగానే సంరక్షణ కేంద్రాల్లో చేరినట్టు యునిసెఫ్ తాజా నివేదికల్లో వెల్లడయింది. ఈ కేంద్రాల్లో జాతీయ స్థాయిలో 12శాతం మంది మృతి చెందగా, దక్షిణాది రాష్ట్రా ల్లోని తెలంగాణ లోని శిశు సంరక్షణ కేంద్రాల్లోనే మృతి శాతం తక్కువని నివేదిక వెల్లడించింది. ఈ కేంద్రాల్లో చికిత్స పొందిన వారిలో77 శాతం అంటే 22.297 మంది క్షేమంగా చికిత్స పొంది ఇంటికి వెళ్లగా 8.8 శాతం మంది అంటే 2547 మంది శిశువులకు మెరుగైన చికిత్స కోసం మరో ఆస్పత్రికి చేర్చవలసి వచ్చింది. 1800 గ్రాముల కంటే తక్కువ బరువుతో శిశు సంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందిన వారిలో 53.9 శాతం మంది క్షేమంగా ఇంటికి చేరుకో గలిగారు. 25.3 శాతంమంది మృతి చెందారు.

41.6 శాతం మంది బిడ్డలు పుట్టిన గంటలో తల్లి పాలను తీసుకో గలుగుతున్నారు. కానీ తెలంగాణలో ఈ శాతం 37.1 శాతం కన్నా తక్కువగా ఉంటుందని నేషనల్ ప్రైమరీ హెల్త్ సర్వే -4 (ఎన్ ఎఫ్ హెచ్ ఎస్) నివేదిక వెల్లడించింది. 67.5 శాతం మంది శిశువులు తొలిగంట తల్లిపాలకు నోచుకోవడం లేదు. 23.2 శాతం మందికి మాత్రమే తొలిగంటలో తల్లిపాలు అందుతున్నాయి. పుట్టిన రోజులో స్తన్య పోషణ అందే బిడ్డల శాతం 74.2 శాతం వరకు తెలంగాణలో ఉందని నివేదిక పేర్కొంది.



మా రైతుల గోడు పట్టించుకొనేదెవరు?



నిల్వ ఉన్న వేరుశనగకాయలు

దళారీల చేతుల్లో దోపిడీకి గురి కావాల్సిందేనా?

నెలలు గడుస్తున్నా వేరుశనగ రైతుల మార్కెట్ యార్డులోనే

అధికారులకు, పాలకులకు రైతులంటే ఇంత చిన్నచూపా?

కదిరిమార్కెట్‌యార్డులో లబోదిబోమంటున్న వేరుశనగ రైతులు

కదిరి, అనంతపురం జిల్లా, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రైతులంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇంత చిన్న చూపా? నెలలు గడుస్తున్నా వేరుశనగ కాయలు తెచ్చి మార్కెట్ యార్డులో పెట్టుకొని చలికి కాపాలా కాస్తున్నాము. మావేరుశనగ కాయలు తూకం వేసుకోమని బ్రతిమలాడితే కూడా కరినించేవారు లేరు. దళారీకి మామూళ్ళుముట్ట చెప్పితే కనుసైగ చేస్తేచాలు ఈ రోజువచ్చిన కాయలు ఇప్పటికిప్పుడే తూకమేస్తారు...ఇదేమని అడిగితే నీకాయలు బాగలేవు..నీవు వెనక్కుతీసుకపో..అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. అసలు ఇక్కడ అధి కారులు ఎవరో..దళారీలు ఎవరో.. రైతులుఎవరో... వ్యాపారులు ఎవరో అంతుచిక్కడంలేదని మార్కెట్ యార్డులో రైతులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుక పోవాలని పత్రికల్లో వార్తలు వచ్చినా? కలెక్టర్ పత్రికలు చూశారో లేదో తెలియదు కాని... ఇక్కడ దళారీలు మాత్రం పేపర్లో వచ్చినా ఏ మిజరగదు..ఉన్నతాధికారులకు తెలియకుండా ఇంత దందా ఇక్కడ జరుగుతుందా? రైతులు ఎంత గగ్గోలు పెట్టినా ఏమికాదు...ఇక్కడమాట్లాడుకోండి మీకాయలు అమ్ముకోండని దళారీలు ఖరాఖండిగా చెపుతున్నారు. అయితే మాదగ్గర చిల్లి గవ్వకూడాలేదు తూక మేసుకో ండి మీరు డబ్బులు ఇచ్చేసమయంలో పట్టుకోండి అని రైతులు మెరపెట్టుకొంటున్నా దళారీలు పట్టించుకోవడంలేదు. డబ్బులు మీబ్యాంకు ఖాతాలో జమచేస్తారు మాకెవరుఇస్తారు అంటూ పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. ఎమ్మెల్యేవచ్చారు. రైతులను పలకరించారు, కాయలు కోనుగోలు చేస్తారన్నారు. కానీ కాయలు కొనుగోలు చేసిందిలేదు, మేము ఇంటికి పోయ్యోది లేదు అన్న నిరాశవ్యక్తం చేస్తున్నారురైతులు. మార్కెట్ యార్డుకు వెల్లిన పత్రికావిలేకరులతో రైతులు వెల్లబోసు కొంటున్న దీన గాథలు వర్ణనాతీతం... వేదికలపై నాయకులు రైతులపట్ల ఎంతో భక్తిబావం ఉన్నట్లు ప్రకటిస్తారు. రైతుప్రభుత్వం అని చెప్పెనాయకులకు కదిరి మార్కెట్ యార్డులో రైతులు పడుతున్న ఇబ్బందులు కనిపించకపోవడంపై రైతులు అధి కారులపైనా, పాలకులపైనా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారి కనుసైగలతో వ్యాపారులు తెచ్చేకాయలు కొనుగోలు చేస్తున్నారు...ఇక్కడ దళారికి కిలోకు. రెండురూపాయలు కమీషన్‌కుద్చుకొని వ్యాపారుల కాయలు కొనుగోలు చేస్తున్నారు. రోజుకు దాదాపు 13వందల మూటలు క్రయ విక్రయాలు జరుగుతన్నాయి, మూటకు 36 కేజీలు. అంటే బస్తాకు కమీషన్ 70రూపాయలు అంటే 13వందల మూటలకు దాదాపుగా 91వేలు అవుతుంది. ఇలా దళారిలు, అధికారులు కుమ్మకై దోచుకొంటున్నందున రైతల వేరుశనగ కొనుగోలు చేయకుండా వ్యాపారుల కాయలు మాత్రమేకొనుగోలు చేసుకొంటూ రైతుల వేరుశనగ కొనుగోలు చేయకుండా ఉన్నారని రైతులువాపోతున్నారు. ప్రభుత్వం వేరుశనగ రైతులకు గిట్టుబాటుధర కల్పించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసింది. రైతు పండించిన పంటలకు సంభధించి తహసిల్దార్ తో పట్టాదార్‌పాస్‌బుక్కు, ఎన్నిఎకరాలల్లో వేరుశనగ సాగుచేశారుఅన్నవివ రాలతో మార్కెట్ యార్డుకు రైతు వురుశనగ కాయలు తీసుకెల్లాలి, కదిరి మార్కెట్ యార్డులో కోనుగోలు చేసుకొనే అధికారం డిసిఎంఎస్‌కు అప్పగించారు. రైతు వేరుశనగ కాయలు మార్కెట్‌కు తీసుకొస్తే మార్కెట్ డిసిఎంఎస్ అదికారులు రైతుకు చేతితో రాసుకొన్న టోకన్ ఇస్తారు. వరుసక్రమంలో కోనుగోలు చేస్తామని రైతులకు టోకన్‌ఇస్తారు. కానీరైతులకు ఈ టోకన్ పెను ప్రమాదంగా మారింది. ఒక టోకన్‌తో రైతు కొనుగోలు చేస్తే తిరిగి అదేటోకన్ మరోరైతుకు వస్తుంది. ఎందుకంటే దళారి ఆటోకన్‌తో మరోవ్యాపారి కాయలు కొనుగోలు చేస్తున్నారు. ఇలా వేరుశనగ రైతును కుడి. ఎడమలదగా చేస్తున్నారు. అధికారులు. దళారులు. కరువుకాటకాలకు నిలయంగా ఉన్న కదిరి ప్రాంతంలో వానరోచ్చినా... రాకపోయినా...ఇక్కడి రైతులకు అనువైన పంట వేరుశనగ. ఈ పంటకు అతివృష్ఠి అనావృష్టి వచ్చి రైతులు అప్పుల ఊబిలోకూరక పోయినా వేరుశనగ పంటకు మాత్రమే రైతులు మగ్గుచూపుతారు. ఈ సారి కురిసిన వర్షాలకు బాగర్భజలాలు పెరగడంతో కదిరి ప్రాంతం లో రైతులు అదికశాతం వేరుశనగ పంటలు పెట్టారు. పంటదిగుబడి ఒమాస్తారు వచింది...పంటలకు పెట్టిన పెట్టుబడులువస్తాయని ఆశించినరైతుకు ఈసారి వేరుశనగకు ధర పూర్తీగా తగ్గిపోవడంతో రైతులు దిక్కుతోచనిపరిస్థితి ఎర్పడింది. విత్తన వేరుశనగ కోనుగోలు టైంలో 40కేజీల బస్తా దాదాపుగా 2వేల8వందలనుండి 3వేలవరకు కొనుగోలు చేసి పంటలు పెట్టారు. ప్రస్తుతం 14వందలకు ధర పడిపోవడంతో రైతులు దిక్కుతోచనిపరిస్థితి వచ్చింది. దీంతో ప్రభుత్వం రైతుకు గిట్టు బాటు ధరకల్పిస్తామని. రైతులు మార్కెట్‌లో కొనుగోలు చేసుకోవచ్చని ప్రకటిం చడంతో 36కేజీల బస్తాకు 1560రూపాయలు ప్రకటించడంతో పాటు రైతుకు 285రూపాయల బస్తాకు రాయితీ ఇవ్వడంతో రైతులు వ్యాపారులకు ఇవ్వకుండా నేరుగా మార్కెట్‌కే ప్రాధాన్యతనిస్తు మార్కెట్‌కు తరలిస్తున్నారు. వ్యాపారులు కొనుగోలు చేసుకొన్న వేరుశనగ కాయలు ఒక్కోవ్యాపారి 1000మూటలు తెచ్చి అమ్ముకోవడంతో పంటలు పండించిన రైతులకు ఇబ్బందులకు గురరైతున్నారు. ప్రస్తుతం కదిరి మార్కెట్‌యార్డులో దాదాపుగా 15వేల మూటలు కోనుగోలుకు గోడౌన్లల్లో మగ్గుతున్నాయి. మార్కెట్ యార్డులో రైతులు పడుతున్న ఇబ్బందులపై డిసిఎంఎస్ అధికారి మాబును వివిరణకోరగా టోకన్ల మేరకు సరపరాచేయలేదని అందువల్ల కొంత ఇబ్బంది పడుతున్నామన్నారు. దళారులు ఎక్కువగా ఉన్నారని వ్యాపారుల కాయలు మాత్రమేకొనుగోలు చేస్తున్నారని అధికారి ముందరే రైతులు ఆవేదన చెందడంతో అక్కడ తూకాలు వేస్తున్న లాటును తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ విషయంపై డిసిఎంఎస్ జిల్లా మేనేజర్‌ను విలేకరులు ఫోన్‌ల్లో సంప్రదించగా అక్కడ పరిస్థితి తనకు సంపూర్ణంగా తెలియదని తమ సిబ్బందిని అడి తెలుసుకొంటానన్నారు. గత 10రోజులుగా కదిరి మార్కెట్ యార్డు అధికారి జిల్లాఅధికారులదృష్టికి తీసుకొచ్చినా జిల్లా అధికారుల్లో చలనంలేదని రైతులు వాపోతున్నారు. రైతుల సమస్యలుఅంటే ఎందుకో కాని అధికారులకు, పాలకులకు ఏమాత్రం పట్టించు కొరన్నారు.

విరాళాల బాండ్లలో పారదర్శకత ఎంత?

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: వివిధ రాజకీయ పార్టీలకు వివిధ రూపాల్లో అందే విరాళాల విషయంలో పారదర్శ కత, జవాబు దారీతనం కల్పించడానికి ఆర్థిక మంత్రి ఎన్నికల బాండ్లును తెరపైకి తెచ్చా రు. పార్ట్ లకు విరాళాలు ఇవ్వాలనుకున్న వారు నిర్ధేశిత బ్యాంకుల్లో బాండ్లు కొనుగోలు చేసి వాటిని పార్టీ లకు అందించాలి. ఈ బాండ్లను పార్టీలు నిర్ణయిం చిన కాలవ్యవధి లోతమ ఖాతాలద్వారా మార్చుకుం టాయని విధి విధానాల్లో వివరించారు. ఆ బాండ్ల ను అందుకున్న పార్టీ 15 రోజుల్లోగా చివరకు ఎన్నికల కమీషన్‌కు వివరాలు చెప్పవలసి ఉంటుం ది. వెయ్యి పదివేలు, పదిలక్షలు కోటి రూపాయల శ్రేణిల్లో స్టేట్ బ్యాంకు శాఖల్లో ఈ బాండ్లు లభ్య మవుతాయి. అయితే ఈ బాండ్ల సమర్పణ వల్ల ఆ పార్టీకి ఎంత విరాళం అందిందో తెలుస్తుంది. తప్ప ఎవరు ఈ బాండ్లు సమర్పిం చాలో ఊరూపేరూ ఉండదు. మరి దీని వల్ల ఎన్ని కల కమిషన్ అను కున్న విధానం ఎంత వరకు సఫలీకృతమ వుతుందో చేప్పలేం, బ్యాంకు మధ్య వర్తిగా ఉండడం వల్ల రాజకీయ విరాళాలు క్రమబద్ధీకరించడానికి వీలవు తుంది. ఆర్థిక మంత్రి ఆరుణ్ జైట్లీ సమర్ధిస్తున్నారు. అయితే ఈ బాండ్లు విధా నం వల్ల అంతా పారద ర్శకంగా జరుగుతుందా అన్ని ప్రశ్నార్థకమే. బ్లాండ్ మాటున సాగే లాలుచీ వ్యవహారాలు ఏవిధంగా నిరోధించగలమని ఎన్నికల సంఘం కూడా అభ్యం తరం లేవదీస్తోంది. యు పి ఎ ప్రభుత్వం నాటి నుంచి ఎన్నికల వ్యవస్థను విక్షీ చించడానికి ఎన్నికల కమిషన్ ఎన్నో సిఫారస్సులు చేసింది. పార్టీలకు అందే విరాళాల్లో ప్రతి రూపాయికి జవాబు దారీ తనం ఉండాలని, ఎవరు ఈ విరాళం అందించారో వారి పేరుతో వివరాలు ఉండాలని ఎన్నికల కమి షన్ ఏ నాటి నుంచి కాలపిస్తోంది. కార్పోరేట్ సంస్థలు గత మూడేళ్ల నికర లాభంలో 7.5 శాతం వరకు విరాళాలు పార్టీలకు అందించవచ్చన్న పరి మితి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని తొలగించరు. ఏ పార్టీకి ఎవరు విరాళం ఇచ్చారో వివరించ నవస రం లేకుండా ఇప్పుడు వెలుసుబాటు కల్పించారు. కార్పొరేట్ సంస్థల నిధుల ఉదారత్వం పరోక్షంగా పెత్తనం చెలాయించే పరిస్థితి ఏర్పడవచ్చుంది. సిపి ఎం సభ్యులు లోక్‌సభలో అభ్యంతరం వెల్లుబు చ్చడంలో వాస్తవికత కనిపిస్తోంది. అటువంటి పరి ణామాలు గతంలో కొన్ని జరిగాయి కూడా. ఎవరైతే ఏదైనా పార్టీకి ఎక్కువగా విరాళాలు అందిస్తే ఆ పార్టీవారే అధికారం చేపట్టడంమైతే స్వీయ ప్రయోజనాలు సాధించుకోడానికి సంపన్న వర్గాలు ప్రయత్నిస్తా యిని అనాడు అబేద్కర్ హెచ్చరించిన సంగతిని గుర్తు తెచ్చుకొక తప్పదు

మూడు శివరాత్రులు నిర్వహించటం పూర్వ జన్మసుకృతం

ఎన్నో అభివృద్ధి పథకాలు:అన్నింటిలోనూ భక్తుల భాగస్వామ్యం

శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ డి.భ్రమరాంబతో ప్రభాతవార్త ఇంటర్వ్యూ

ప్రభాతవార్త / శ్రీకాళహస్తి

పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా మూడు శివరాత్రులు నిర్వహించటం తనకు భోళాశంకరుడు ఇచ్చిన మహాదవకాశం అని ఆలయ ఇఓ డి.భ్రమ రాంబ అన్నారు.తన రెండున్నర సంవత్సరాల కాలంలో మూడు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, మహాకుంభాభిషేకం, ఆలయాన్ని సర్వతోముఖాభి వృద్ధి దిశగా నడిపించటంలో విజయం సాధించారు. తాము చేపట్టిన ప్రతి కార్యక్రమాలకు స్థానిక నాయకుల సహకారం తనను ముందుకు నడిపించింది. తాను చేయదల్చుకున్నది అభివృద్ధికి ఊతం కాబట్టి నాయకులు కూడా సహకరించారు. ఆలయంలో క్రమశిక్షణకు పెద్దపీట వేశాము. ఎన్నో సంవత్సరాల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం తన హయాంలో జరగటం తనకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఏడాది రూ.2.28కోట్లతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాము. ఆమెతో ప్రభాత వార్త ఇంటర్వ్యూ ఇలా సాగింది.

ప్రభాతవార్త: ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పిస్తున్నారు?

ఇఓ: ఈ ఏడాది మహాశివరాత్రిలో ప్రతిది ప్రత్యేకతే. ఉత్సవాల్లో సమయ పాలన అంతేకాక ఎంతో కాలంగా భక్తులు ఎదురుచూస్తున్న రీతిలో నిర్వహణ. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో సూచనలిస్తున్నారు. ఆయన ఆదేశాలతో అన్ని ఏర్పాట్లు చేపట్టాము.

ప్ర.వా: మహాశివరాత్రి పర్వదినాన ఎలాంటి దర్శనం? ఎలాంటి సదుపాయాలు?

ఇఓ. అందరికి సుదర్శనం,సత్వర దర్శనం కోసం ప్రణాళికలు రూపొందించాము. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్యూలైన్లు ఏర్పాటు చేశాము. రాజగోపురం నుంచి క్యూలైన్లలో సామాన్య భక్తులు, దక్షిణ గోపురం నుంచి ప్రత్యేకదర్శన టిక్కెట్లు, కొనుగోలు చేసిన భక్తులకు అనుమతిస్తాము. ఇక క్యూలైన్లలో ఎక్కువ సమయం ఉండకుండా సత్వర దర్శనం కోసం ప్రణాళిక సిద్ధం చేశాము. కలెక్టర్ ఆదేశాలతో మంచినీటి సదుపాయం, వాలంటీర్స్, స్కౌట్స్ సేవల్ని ఉపయోగించుకుంటాము. చంటి బిడ్డలకు పాలు, వృద్ధులకు మజ్జిగ, నీరు అందుబాటులో ఉంచుతున్నాము. ఆలయం కరుమాడ దాటిన తరువాత కేవలం అర్ధగంటలో దర్శనం చేసుకొని బయటకు వచ్చేటట్లు ప్రణాళిక రూపకల్పన చేశాము.



శ్రీకాళహస్తీశ్వరాలయం దృశ్యం ఇన్‌సెట్‌లో ఇఓ డి.భ్రమరాంబ

ప్ర.వా: విఐపిల దర్శనాల మాటేమిటి? ప్రతి ఏడాది ఇదే కదా గొడవలు?

ఇఓ: తాను రెండు శివరాత్రి పర్వదినాల్లో ఇక్కడ ఏం జరుగుతుందనేది అధ్యయనం చేశాను. వాటిని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు రూపకల్పన చేశాము. రెండు వరుసల్లో సాధారణ భక్తులు ఒక క్యూలైన్లో విఐపిలు, ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు సాగిపోతూఉంటారు. వి వి ఐపిలు వస్తే వారిని గురుదక్షిణామూర్తి ఆలయం నుంచి తీసుకెళ్ళేందుకు నిర్ణయించాము.కాబట్టి ఎలాంటి గొడవలు ఉండవు.

ప్ర.వా: ఆలయం బయట ఏర్పాట్లు ఏమిటి?

ఇఓ: ఆలయం బయట తాము కొన్ని ఏర్పాట్లు చేశామని అయితే జిల్లా కలెక్టర్ పరిశీలించిన తరువాత మరి కొన్ని సూచనలు చేశారని వాటిని అమలు చేస్తున్నాము. ముఖ్యంగా మరుగుదొడ్ల ఏర్పాట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాము.ఉన్నవాటికి తోడు ఇంకా అదనంగా ఏర్పాటు చేస్తున్నాము. ఇక సువర్ణముఖి నదిలో ప్రత్యేక స్నానఘట్టాల్ని ఏర్పాటు చేశాము.ఇక వచ్చిన భక్తుల భద్రత దృష్ట్యా పోలీసులతో చర్చించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాము. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించు కొనుటకు 'డ్రోన్ కెమెరాలిన' ఏర్పాటు చేశాము.

ప్ర.వా: పారిశుద్ధ్యం మాటేమిటి?

ఇఓ: పారిశుద్ధ్యానికి సంబంధించి ఆలయం తరఫున నాలుగుమాడావీధుల్లో తమ సిబ్బంది ఉన్నారని వారితో పాటు మున్సిపల్ శాఖ అధికారులతో చర్చించుకుంటూ సమన్వయం చేసుకుఉంటూ చర్యలు చేపట్టాము. ప్రత్యేక సిబ్బందిని నియమించాము. జిల్లా కలెక్టర్ గారు కాగితం ముక్కలేని శ్రీకాళహస్తిగా తీర్చి దిద్దాలని ఆదేశించారు. ఈ మేరకు నిర్ణయం తీసుకుంటున్నాము.

ప్ర.వా: అభివృద్ధికి సంబంధించి చర్యలేమిటి?

ఇఓ: అభివృద్ధికి సంబంధించి ఏమి చెప్పను? తాను బాధ్యతలు చేపట్టిన రెండున్నర సంవత్సరంలో ఎన్నో ప్రగతి పనులు చేపట్టాము. తమిళ నాడులోని పొన్నేరి భూముల వివాదాల్ని పరిష్కరించాను. కాగా కృష్ణాజిల్లాలోని భూ వివాదాల్ని పరిష్కరించాము. భూములకు సంబంధించిన రికార్డుల్ని తయారు చేసి కంప్యూటరైజ్ చేశాము. 1994 నుంచి స్ట్రాంగ్‌రూంలో మగ్గుతున్న వెండిని కరగించటమే కాకుండా దానిని విక్రయించి బంగారు కొనుగోలు చేసి బాండ్ల రూపంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేశాము. అంతేకాక ఈ ఆలయం పరిపాలనా బాధ్యతను పర్యవేక్షించుకుంటూ ఆర్‌జెసిగా తాను తన పరిధిలోని అన్ని దేవాలయాల్లో గల బంగారును బ్యాంకుల్లో భద్రత చేసి రికార్డు చేశాము.

ప్ర:వా: శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టిన అభివృద్ధి ఏమిటి?

ఇఓ: శ్రీకాళహస్తీశ్వరాలయంలో తాను స్థానిక నాయకుల సహకారంతో ఎన్నో చెప్పుకోదగిన అభి వృద్ధిని చేపట్టాము. ముఖ్యంగా తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు. సమర్థవంతంగా నిర్వహించాము. రెండవ సంవత్సరం శివరాత్రిని ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా నిర్వహించాము. ఐదేళ్ళుగా నిర్వహించలేని 'మహాకుంభాభిషేకం'ను భారీ ఎత్తున నిర్వహించాము., ధర్మకర్తల మండలి సహకారంతో భక్తుల్ని భాగస్వాముల్ని చేసి ఆలయాన్ని బంగారు మయం చేయటానికి చేపట్టిన ప్రణాళిక సత్ఫలితాలు ఇచ్చింది. ఆలయానికి సంబంధించిన గోపురాలపై గల కలశాల్ని బంగారు మయం చేశాము. ఇక స్వామి ధ్వజస్థంభం బంగారుది తయారు చేయించాము. ఇటీవల నెల్లూరు జిల్లాకు చెందిన భక్తులతో నభూతో అన్నట్లు ఒకే సారి 'ఎనిమిది ఉత్సవ వాహనాల్ని బంగారు మయం చేయించాము.' ఇవి కాకుండా కుంభకోణంకు చెందిన భక్తుడు స్వచ్ఛందంగా రాతి కూసాలకు బంగారు పోతికలు తయారుచేశాము. ఒకటా రెండా ప్రతిదీ అభివృద్ధియే.

ప్ర.వా: నిత్యం వచ్చే భక్తుల కోసం చేపట్టిన ప్రగతి ఏమిటి?

ఇఓ: ఏదైనా ఒక్కరోజులోనే ఒక్క రాత్రిలోనూ అభివృద్ధి సాధ్యం కాదు. దశల వారిగా నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చేపడుతున్నాము. భరద్వాజ తీర్థంలో కైలాసగిరి పర్వత పంక్తుల్లో భక్తుల సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నాము. ఇక్కడ 125 గదుల అతిథి గృహాన్ని నిర్మిస్తున్నాము. అలాగే టిటిడి సుమారు రూ.5కోట్లతో డార్మెంటరీల్ని నిర్మించారు. అది భక్తులకు ఉపయోగపడుతుంది. రూ.6కోట్లతో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నాము.

ప్ర.వా: మీ పాలనలో మీకు సంతృప్తి నిచ్చిన అంశం ఏమిటి?

ఇఓ: తాము ఇక్కడకు సేవకు వచ్చాను. తాను ఆలయాన్ని ఎలా అభివృద్ధి నడపాలన్నది తప్ప ఇతర అంశాల్ని పరిగణలోకి తీసుకోలేదు. తాము ఇక్కడ అనుకున్నదాని కన్నా అధికంగానే సంతృప్తి పొందాను. కారణం ఈ ఆలయాన్ని బంగారు మయం చేస్తామని కలలో కూడా అనుకోలేదు. సాధ్యమైంది. అది కేవలం ముక్కంటీశుని కృప మాత్రమే. మహాకుంభాభిషేకం, రాజగోపుర నిర్మాణం పూర్తి ఎంతో తృప్తి నిచ్చింది. ఇక ఆలయంలోని అమ్మవారి ఆలయాన్ని బంగారుమయం చేయటంలో భక్తుల సహకారం వర్ణనాతీతం. పని చేసినంత కాలం సంతృప్తిగా పని చేశాను.ఇంత కన్నా తృప్తి ఏముంటుంది అధికారికి.ఈ ఏడాది శివరాత్రి విన్నూత్న రీతిలో నిర్వహిస్తున్నాము. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహించటం గర్వకారణం.



విద్యుత్ దీపాలంకరణలో రాజన్న ఆలయం

నేడు వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

మూడు లక్షల మంది రాక, కోటి పది లక్షలతో ఏర్పాట్లు పూర్తి

వేములవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రంలోనే అతిపెద్ద దేవాలయంగా పేరొందిన సుప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి సుమారు 3 లక్షల మంది భక్తులు రాజన్నను దర్శించుకోనున్నట్లు దేవాలయ అధికారులు అంచనాలు వేశారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అధికారులు భక్తుల కోసం కోటి పది లక్షలతో ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం రోజున పరమేశ్వరుడికి భక్తులు అన్నపానీయాలు సేవించకుండా ఉపవాసం చేస్తూ, జాగరాలు చేయడం సనాతన ఆచారం. ఈ మూడు రోజులు ఆలయం శివనామ స్మరణతో మారుమోగుతుంది. ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవడం కోసం లక్షలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారిగా జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద శైవక్షేత్రంగా, పేదల దైవంగా వెలుగొందుతున్న రాజన్న ఆలయంలో ఈ శివరాత్రి ఉత్సవాల విశిష్టతను దశదిశల వ్యాపింపజేసేలా అధికార యంత్రాంగం తలమునకలయింది. జిల్లా కలెక్టర్ కృష్ణ బాస్కర్, జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి లు గత వారం రోజుల నుండి స్థానికంగా వుంటూ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు

తీర్పులివ్వడంలో ఆలస్యం ఉండకూడదు:

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్

న్యాయపరిపాలన తెలుగులో జరగాలి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ



ఆదివారం విజయవాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్

విజయవాడ క్రైం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: తీర్పులివ్వడంలో ఆలస్యం వుండకూడదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ అన్నారు. ఆదివారం బెజవాడ బార్ అసోసియేషన్ 111వ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ ఏ1 కన్వెన్షన్ హాల్‌లో జ్యుడీషియల్ ఎగ్జిబిషన్, 111వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కక్షిదారులకు న్యాయం వెలువరించడంలో ఆలస్యం వుండకూడదని, ఎంత వేగంగా తీర్పులు వెలువడుతాయో అంతగా న్యాయవ్యవస్థ పేరు ప్రతిష్టలు పెరుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో వైద్య సదుపాయాలు లేని ప్రదేశాలు చాలా వున్నాయని, వాటి మీద కూడా న్యాయవాదులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజలకు హక్కుల గురించి తెలిపి అవగాహన పెంచాలన్నారు. అన్ని న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల సంఖ్య పెరగాల్సి వుందని, కనీసం తాలూకా, జిల్లా కోర్టుల్లో ఏం జరుగుతుందో కక్షిదారులకు తెలియాలన్నారు. జాతీయ వినియోగదారుల ఫోరం బెంచి దక్షిణాదిన విజయవాడలో ఏర్పాటుకు కమిటీ చర్చిస్తోందన్నారు. ట్రిబ్యునల్స్ హైకోర్టు బెంచ్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. అనుభవం, నైపుణ్యం కలిగిన న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమించడానికి ప్రాధాన్యమివ్వాలని, న్యాయమూర్తి పదవికి కావాల్సిన వ్యక్తిత్వం, నిష్పక్షపాతంగా తీర్పులిచ్చే ధైర్యం వారిలో వుంటాయన్నారు. బార్, బెంచి న్యాయవ్యవస్థకు రెండు కళ్ళని, న్యాయంకోసం కక్షిదారులు ముందుగా న్యాయవాదులను సంప్రదిస్తారని, న్యాయమూర్తులకంటే న్యాయవాదుల సంఖ్య ఎక్కువగావుందని, న్యాయం చెప్పే ప్రక్రియలో న్యాయవాదుల పాత్ర అధికంగా వుంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి న్యాయవాది గుర్తెరగాలని పేర్కొన్నారు. కాబట్టి సామాజిక బాధ్యతగా న్యాయవాదులు వ్యవహరించాలని హితవు పలికారు. ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో బెంచి, బార్ కలిసి ఒక సమర్ధవంతమైన న్యాయవ్యవస్థను నెలకొల్పటానికి కృషి చేయాలని సూచించారు. ఒక కక్షిదారునికి న్యాయం జరగాలంటే కేసును అన్నికోణాలనుండి పరిశీలించి తీర్పులివ్వాలని, అప్పుడే ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని, న్యాయవాదులు సామాజిక నిర్మాతలని, సామాజిక పరమైన వివాదాలు తలెత్తినప్పుడు న్యాయవాదుల పాత్ర చాలా అవసరం, కీలకం, వాటి పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని పేర్కొన్నారు. మరో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ మాట్లాడుతూ న్యాయవాదులు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపిలో చాలా సమస్యలు తలెత్తాయన్నారు. త్వరితగతిన రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకునేలా మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కక్షిదారులకు కోర్టుల్లో ఏం జరుగుతోందో తెలియడంలేదని, కోర్టుల్లో న్యాయపరిపాలన తెలుగులో జరగాలని, జిల్లా తాలూకా స్థాయిల్లో తెలుగులో న్యాయపాలన సాగేలా న్యాయమూర్తులు కృషి చేయాలని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా ఫోర్టు ఫోలియో న్యాయమూర్తి జస్టిస్ రమణ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ విజయవాడ అంటే ముహూర్తం, తీర్థం, క్షేత్రం, బెజవాడ బార్ అసోసియేషన్, బెజవాడ బార్ సభ్యులైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ ఈ ఐదు కలిసిందే విజయవాడ అన్నారు. కేసులు త్వరితగతిన పరిష్కరించడంలో బెజవాడ బార్ అసోసియేషన్ ప్రగతి సాధించిందన్నారు. బిబిఏ స్టడీ టూర్లు నిర్వహించడం హర్షణీయమన్నారు. రాష్ట్ర న్యాయపరిపాలన శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ న్యాయవాదులకు డెత్ బెనిఫిట్స్ పెంచామని, విజయవాడ కోర్టుల భవన నిర్మాణానికి రు.86.60 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులిచ్చిందన్నారు. ఉత్తర్వుల కాపీని కృష్ణాజిల్లా ఫోర్టుఫోలియో జడ్జి జస్టిస్ సుబ్రహ్మణ్యన్‌కు అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బెజవాడ బార్ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి మాట్లాడుతూ 2012వ సంవత్సరపు కేసుల విచారణల సమయాన్ని మరో 6 నెలలు పొడిగించాలని వేదికపై ఆసీనులైన న్యాయమూర్తులను కోరారు. రాజధాని అయిన వెలగపూడిలో ఏర్పాటు చేయనున్న జస్టిస్ సిటీలో జ్యుడిషియల్ అకాడమి ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులైన రావూరి అర్జునరావు, మనోరమ దంపతులను సన్మానించారు. తొలుత ముఖ్య అతిథి జస్టిస్ గొగోయ్ తదితరులు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం బెజవాడ బార్ అధ్యక్షులు సోముకృష్ణమూర్తి, సీనియర్ న్యాయవాది చలసాని అజయ్‌కుమార్ తదితర కార్యవర్గ సభ్యులు జస్టిస్ గొగోయ్, జస్టిస్ ఎన్వి రమణ దంపతులను గజమాలతోసత్కరించారు. కార్యక్రమంలో తొలుత కుమారి సౌమ్య బృందం చేసిన గణపతి నృత్యం విశేషంగా చూపరులను ఆకట్టుకుంది. వేదికపై హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రవీణ్‌కుమార్, జస్టిస్ సునీల్ చౌదరి, జస్టిస్ శేషసాయి, జస్టిస్ సత్యనారాయణమూర్తి, లా సెక్రటరీ డి వెంకట రమణ, అడ్వకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్, సుంకర రాజేంద్రప్రసాద్, వేలూరు శ్రీనివాసరెడ్డి, మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు సుప్రీంకోర్టు న్యాయవాది రామకృష్ణ తదితరులు ఆసీనులయ్యారు. కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి రవీంద్రబాబు, జిల్లా జడ్జి లక్ష్మణరావు, అన్ని న్యాయస్థానాల న్యాయమూర్తులతో పాటు, సీనియర్ న్యాయవాది కర్నాటి రామమోహన్‌రావు, కోటజయరాజ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోగుశెట్టి వెంకటేశ్వరరావు, బార్‌కౌన్సిల్ మాజీ సభ్యులు సూరాబత్తుల మల్లేశ్వరరావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. బిబిఏ మహిళా సెక్రటరీ కొలుసు ఉషారాణి, ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాసరావు, కార్యదర్శి పులి మధుసూదనరావు, పలువురు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

హంసపై కైలాసనాధుని రాజసం

యాళీ వాహనంపై అమ్మవారు, బంగారు వాహనాలపైదర్శనం



ఆదివారం శ్రీకాళహస్తిలో హంస, యాళీ వాహనాలపై స్వామి,అమ్మవారి దివ్యతేజం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: పురాతన కాలం నాటి కొయ్య వాహనాలపై వెండి తాపటం. దశాబ్దాల కాలం నాటి వెండి రేకుల్ని ఎవరికి అవసరమైనపుడు వారు కత్తిరించుకుంటూ శిధిలమైన వాహనాల్లో కైలాసనాధుడు దర్శనమిచ్చే వారు.భక్తులు బాధతో ఇదేమి చోద్యం అని నొచ్చుకునే వారు. కాలం మారింది. విభూధీశుడు కోటీశ్వరుడయ్యాడు. విభూదీ బంగారంగా మారింది.ఇఓ కృషి ఫలించింది. ఒకటా రెండా ఏక కాలంలో ఎనిమిది వాహనాలకు బంగారు తాపటం భక్తుల భాగస్వామ్యంతో చేయించారు.ఆదివారం ఉదయం మొదటి ఊరేగింపు జరిగింది. కైలాసనాధుడు బంగారు హంస వాహనంపై దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు బంగారు యాళీవాహనంపై దర్శనమిచ్చారు.

కన్నుల పండువగా గ్రామోత్సవం: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవరోజు ఆదివారం ఉదయం స్వామి, అమ్మవార్లు హంస, యాళీ వాహనాలపై భక్తులకు దర్శనిమిచ్చారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు నిరీక్షించారు. సాధారణంగా బ్రహ్మోత్సవాల సందర్బంగా భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఆనవాయితీ. ఆదివారం ఉదయం స్వామి అమ్మవార్లను ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్, సోదరులు స్వామి, అమ్మవార్లతోపాటు పంచమూర్తులను చక్కగా అలంకరించి ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. ఆలయంలోని ఉత్తర గోపురం నుంచి సన్నిధి వీధిగుండా స్వామి,అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సోమస్కందమూర్తి అయిన స్వామి వారిని వెండి హంస వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని వెండి వెండి యాళీ వాహనంపై ప్రతిష్టించి ఊరేగించారు. ముందు వినాయకుడు ఎలుక వాహనంపై తరువాత సు బ్రమణ్యంస్వామి నెమలి వాహనంపై వెళ్తుండగా స్వామి, అమ్మవార్ల హారతులను భక్తులు అందుకున్నారు. ఊరేగింపులో సాంస్కృతిక బృందాల నాట్యాలు, జానపద కళాబృందాల విన్యాసాలు ఎంతో ఆకర్షణీయంగా సాగాయి. ఊరేగింపు పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరి వీధి, బజారువీధిల గుండా బిక్షాల గోపురం నుంచి జ్ఞానప్రసూనాంబిక గోపురం గుండా లోనికి సాగింది. ఈ ఉత్సవాలను తిలకించడానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఊరేగింపు సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్‌ను పోలీసులు మళ్లించారు. ఉత్సవంలో ఆలయ ఇఓ డి.భ్రమరాంబ, ఎఇఓ శ్రీనివాసులురెడ్డి, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి బంగారు వాహనాల్ని తయారు చేసిన నెల్లూరుకు చెందిన వేమారెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఏడుకొండలపై కొనసాగుతున్న భక్తులరద్దీ

శ్రీవారి దర్శనానికి 10గంటలు



తిరుమల,ఫిబ్రవరి 11 ప్రభాతవార్తప్రతినిధి: వరుసగా రెండురోజులు వారాంతపుసెలవులు రావడంతో తిరుమలలో ఆదివారం కూడా భక్తులరద్దీ కొనసాగుతోంది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు లక్షలమంది రావడంతో రద్దీ విపరీతంగా వుంది. ఆదివారం ఉదయంనుంచి రద్దీ విపరీతంగా వుండటంతో సాయంత్రానికి తిరుమలకు చేరుకునే భక్తుల సంఖ్య విపరీతంగా వుంది. ఆదివారం సాయంత్రానికి స్వామివారి సర్వదర్శనానికి వైకుంఠం-2లో 36కంపార్టు మెంట్లునిండి భక్తులు సర్వదర్శనానికి 10 గంటలు పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 47వేలమంది భక్తులు స్వామివారిని మహాలఘుదర్శనంలో దర్శించుకున్నారు. ఆదివారం శ్రీవారి హుండీ ఆదాయం 2.10కోట్లు రూపాయలు చేకూరింది.

తల్లిదండ్రులచే అక్షరాలు దిద్దించిన గురుకుల విద్యార్థులు



ఆదివారం తాడేపల్లిగూడెంలో అమ్మ చేత అక్షరాలు దిద్దిస్తున్న తనయుడు

తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: తల్లిదండ్రులు, గురువులు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం పరిపాటి.అయితే దీనికి భిన్నంగా పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయంలో ఆదివారం తల్లిదండుల చేత తమ పిల్లలు అక్షరాలు దిద్దించిన వినూత్న కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పది అంశాలపై బాలసభను నిర్వహించి వివిధ కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థులు ప్రదర్శించారు. 500మంది తల్లిదండ్రులు ఈ కార్య క్రమంలో పాలుపంచుకోవడం విశేషం.ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థకు చెందిన అమరావతి ప్రాంతానికి చెందిన స్టేట్ అకాడమిక్ ఇన్‌స్ట్రక్షన్ అధికారులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలు పలకలపై అక్షరాలు దిద్దించడం అనే వినూత్న కార్యక్రమం తమను ఆశ్చర్య పరచిందన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.గురుకుల పాఠశాల అభివృద్ధికి పురపాలక సంఘం తమ వంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉందన్నారు.ఆ వార్డు కౌన్సిలరు రామిశెట్టి సురేష్ తల్లిదండ్రులకు అక్షరాలు దిద్దేందుకు వీలుగా వంద పలకలను అందజేశారు. స్టేట్ ఎడ్యుకేషన్ అకడమిక్ ఇన్స్‌పెక్టర్ చంద్రాల నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు గురుకుల పాఠశాలలో రక్షణతో పాటు భోజన వసతి సౌకర్యాలు కల్పించడమే కాకుండా క్రీడల్లోను ఉత్తమ క్రీడా కారులుగా తీర్చిదిద్దడంలో ప్రిన్సిపల్ బి రాజారావు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమన్నారు.5వతరగతి నుండే ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు సాధిస్తున్న అదుభతమైన ఫలితాలు అబ్బురపరుస్తున్నాయన్నారు. కొద్ది రోజుల్లోనే శిక్షణ పొంది నేడు ప్రదర్శించిన ఈ ప్రదర్శన ద్వారా గురుకుల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆశ్చర్యపరిచారన్నారు. తెలుగుభాషపై మంచి పట్టు సాధించారని పద్య పఠనానికి భావం చెప్పడం అభినందనీయమన్నారు. విద్యావిషయంలో ఈ పాఠశాల సాధిస్తున్న గణనీయమైన వినూత్నమైన కార్యక్రమాలు రాష్ట్రంలోనే ప్రప్రథమం కావడం గమనార్హమన్నారు. దీన్ని రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఉన్న గురుకుల విద్యాలయ విద్యార్థులు దీనిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రొఫెసర్ డిఎస్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ ఏపిలో గురుకుల విద్యాలయాలకు సంబంధించి గతంలో అమ్మకు వందనం నిర్వహించగా ప్రస్తుతం అమ్మకు అక్షరాభ్యాసం అనే వినూత్న కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.విద్యా ఫలితాలు అందాలంటే 13ఏళ్ళ నుండి 30సంవత్సరాల కృషి అనంతరమే అన్నారు.అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న ఈ పాఠశాల విద్యార్థి పెదమర్తి మధుకర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొంటూ మధుకర్‌ను ప్రొఫెసర్ శాస్త్రి అభినందించారు. డాక్టర్ పి శంకరరావు, ప్రిన్సిపల్ బి రాజారావు మాట్లాడుతూ అమ్మకు అక్షరాభ్యాసం అనేది వినూత్న మైన కార్యక్రమంగా చేపట్టామన్నారు. ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. తమ పాఠశాల విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు ఇతర పాఠశాలలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.బాల సభ ద్వారా పది అంశాలు ఇంగ్లీషు నుండి ఇంగ్లీషు,నాటికలు, సామెతలు, నృత్యం,తీన్‌మార్,తప్పెట్ల విన్యాసాలు,గెస్ట్ స్పీచ్ వంటి వాటిల్లో తమ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మల్లుల డేవిడ్,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, కౌన్సిలర్ అమలాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీశైలేశునికి పుష్పపల్లకిసేవ

భక్తులతో నిండిపోయిన క్షేత్రం

శ్రీశైలం టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: జ్యోతిర్లింగ క్షేత్రమైన కర్నూలు జిల్లాలోని శ్రీశైల మహాక్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజైన ఆదివారం శ్రీభ్రమరాంబా సమేతుడైన మల్లికార్జునస్వామివార్లు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. బ్రహోత్సవాలను తిలకించడానికి లక్షలాది మంది భక్తులు శ్రీశైలం చేరుకుంటున్నారు. శివదీక్ష స్వాములు నల్లమల అటవీ మార్గం గుండా హరహర మహదేవ, ఓం నమఃశివాయ అంటూ లక్షలాది మంది భక్తులు శివనామస్మరణంతో పాదయాత్రతో శ్రీశైలం చేరుకుంటున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనంతో తమ పాదయాత్ర కష్టాన్ని మరచిపోతున్నారు. ఆలయంలో ఉదయం 7.30 గంటలకు అర్చకులు నిత్యహోమ బలిహరణలు, జపానుష్టానములు, శ్రీస్వామివారికి విశేష అర్చనలు, అమ్మవారికి నవావరణార్చనలు, 9గంటలకు రుద్రహోమం, చండీహోమం నిర్వహించారు. సాయంత్రం 5.30గంటలకు నిత్యపూజలు, అనుష్టానములు, నిత్యహవనములు, బలిహరణలు చేశారు. సాయంత్రం 6గంటలకు శ్రీస్వామివారి ఆలయంలోని అక్కమహాదేవి అలంకార మండపం వద్ద శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను రకరకాల పూలతో అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తులను స్వామివారి గర్భాలయ ప్రదక్షిణల అనంతరం కృష్ణదేవరాయగోపురం గుండా రథశాల వద్దకు చేర్చారు. వివిధ పుష్పాలతో అలకరించబడిన పుష్పపల్లకి వరకూ మేళతాళాలతో ఉత్సవంగా తీసుకునిపోయి శ్రీస్వామిఅమ్మవార్లను పుష్పపల్లకిలో అధిరోహింపజేశారు.



శ్రీశైల క్షేత్రానికి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

స్వార్థపరుల కైంకర్యం మధ్యాహ్న భోజనం

మధ్యాహ్న భోజన పథకం మెనూలో కొన్ని మార్పులు కేంద్ర ప్రభుత్వం తకచుగా చేయడం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో అమలు మాత్రం శూన్యమవుతోంది. గత ఏడాది కూడా కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహార విలువలు ఉండేలా ఎన్నో మార్పులు మెనూలో చేసింది. కూరగాయలు, పాలు గుడ్లు ఏమేరకు ఏమోతాదులో ఇవ్వాలో గ్రాముల లెక్కన సూచించింది. కానీ ఈ పథకానికి స్వాహారాయుళ్ల నిర్వాకం వల్ల అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. తెలుగురాష్ట్రాల్లో మధ్యాహ్న భోజన పథకంలో ఎన్నో అవకతవకలు గతంలో చోటు చేసుకున్నాయి. పథకం ఎంత గొప్పదైనా అమలు చేసే యంత్రాంగంలో చిత్త శుద్ధి ఉండేనే పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగాఅందుతుంది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో మార్పులు చేస్తూ కొన్ని సూచనలు చేసింది. ఈ మేరకు రాష్ట్రాలకు సూచించింది. ఈ మార్పులను అమలు చేయాలని కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది. దీని ప్రకారం ప్రతి శనివారం కూరగాయలతో చేసిన వెజ్ బిర్యానీ పిల్లలకు పెట్టవలసి ఉంది. బఠానీ పలాక్ కూరగాయల తో కుర్మా, శనగలు, కూరగాయలతో బిర్యాని, మీల్ మే కర్, బిర్యాని, కూ రగాయలతో కుర్మా, మునక్కాయ ఆకులు, పెసరపప్పు తోకిచిడీ, చట్నీ అన్నం టమాటా, ఎండు బఠానీల కూర, అన్నం పెసరపప్పు, సొయాచిక్కుడు కూర ఈ విధంగా వెజ్ బిర్యానీ తయారుచేసి పిల్లలకు ప్రతి శనివారం వడ్డించాలి. ఈ కొత్తమెనూ అందరికీ తెలిసేలా గోడలపై రాయించాలి. రాష్ట్రంలో 24 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం వినియోగించుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలోని పాఠ శాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తే నాణ్యతలేని పప్పు దినుసులు, కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు బాగా వచ్చాయి. అధికారుల దర్యాప్తులో ఈ లోపాలు బయటపడ్డాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారానికి రెండుసార్లు గుడ్లు సరఫరా చేయాలి. కానీ ఇవేవీ అమలు కావడం లేదు. ఏడాది క్రితం తెలంగాణ జిల్లాల్లో కొన్ని పాఠశాలల్లో ఏడాది క్రితం అధ్యయనం చేయగా ఎన్నో లోపాలు కనిపించాయి. నల్గొండ జిల్లాలో మొత్తం విద్యార్థులల్లో 24 శాతం మంది మాత్రమె ఈ పథకం వల్ల లబ్ధి పొందుతున్నారని తేలింది.



ఆదిలాబాద్ జిల్లాలో చాలా తక్కువ మంది భోజనానికి వస్తున్నారని, అనేక సమస్యల వల్ల గుడ్లు అందించ లేక పోతున్నారని బయటపడింది. ఖమ్మం లోను ఇదే పరిస్థితి చాలా తక్కువ మంది భోజనానికి వస్తున్నారని, 5నుంచి 10 శాతం వరకే హాజరౌ తున్నారని వెలుగులోకి వచ్చింది. కానీ ఏజెన్సీలు విద్యార్థులు అంతా హాజరౌతునట్టు లెక్కలు చూపించి సొమ్ము కాజేశారు . మెదక్ జిల్లాలో కొద్ది మంది మాత్రమే హాజరు కావడంతో తయారు చేసిన ఆహారం వృదా అయింది. మహబూబ్ నగర్ జిల్లాలో భీజవరం గ్రామంలో గొడ్డుకారం వినియోగించి నట్టు ఆరోప ణలు వచ్చాయి.

దేశం మొత్తం మీద రోజు11 కోట్ల మంది పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనంలో కొన్ని మార్పులను కేంద్ర మానవ వనరుల శాఖ గత ఏడాది చేప్పట్టింది. అంతవరకు అందిస్తున్న ఆహారానికి అదనంగా గుడ్లు అరటి పళ్లు, పాల ఉత్పత్తులు చేర్చి తృణధాన్యాల వాటాను స్వల్పంగా తగ్గించింది. దీని వల్ల పిల్లల్లో పౌష్టికాహార విలువలు పెరిగి వారు శక్తిని బాగా పుంజుకోగలుగుతారని అభిప్రాయ పడింది. 1995లో ఈ పథకం అములులోకి వచ్చింది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులలో పౌష్టికాహార విలువలు అనుకున్నంత స్థాయిలో లేవన్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని ఆహార జాబితాలో మార్పులు చేసింది. ప్రాథమిక పాఠశాలల పిల్లలకు వంద గ్రాముల వరకు అందించే తృణధాన్యాల వాటా 90 గ్రాములకు, ప్రాథమికోన్నత విద్యార్థులకు 150 నుంచి 125 గ్రాములకు తగ్గించారు. సబ్సిడీ పై తృణధాన్యాలు అందిస్తున్నందున అప్పుడు ఈ వాటా తగ్గడంతో దాదాపు రూ. 600 కోట్లు వరకు ఆదా అవుతుందని అంచనా వేశారు. ఆహారభ్రత చట్టంకింద బియ్యం కిలో రూ 3, గోధుమలు కిలో రూ 2 వంతున ఇచ్చేవారు. ఈ మధ్యాహ్న భోజనం తయారీ ఛార్జీలో కూడా మార్పు వచ్చింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భోజనము తయారీకి అప్పుడు ఇస్తున్న రూ 3-86 నుంచి రూ. 5-20 కి పెంచారు. అలాగే ప్రాథమికోన్నత విద్యార్థుల భోజనానికి రూ 8-28 వంతున చార్జీ పెంచారు. ప్రతి రెండేళ్ల కోసారి భోజనం తయారీ ఛార్జీలు సవరించాల్సి ఉంటుంది. ఆహారంలో అందించె నూనె లేదా కొవ్వు పదార్థాల వాటా పెరిగింది. ప్రాథమిక విద్యార్థులకు 5గ్రాముల నుంచి 10 గ్రాములవరకు, ప్రాథమికోన్నత విద్యార్థులకు 10గ్రాముల నుంచి 15 గ్రాములకు నూనె వాటా పెంచారు. పామోలిన్, కొబ్బరినూనె వనస్పతి, ఆముదం నూనెల మిశ్రమ నిష్పత్తిని సూచించారు. ఇవన్నీ చేస్తె పిల్లల్లో పౌష్టికాహార విలువలు 13 నుంచి 25 శాతం వరకు పెరుగు తాయని ప్రభుత్వం భావించింది. అయితే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సంస్థ సిపార్సు మేరకు 25 నుంచి 30 శాతం వరకు కొవ్వు స్థాయి పెంచుకోవలసి ఉంటుదని కూరగాయలు పప్పు దినుసులు యధా ప్రకారం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రాథ మిక విద్యార్థులకు 50గ్రాములు, ప్రాథమికోన్నత విద్యార్థులకు 75 గ్రాముల వంతున కూరగాయలు అలాగే అందరికి 20 గ్రాముల వంతున పప్పు పదార్థలు అందించాల్సి ఉంటుందని నిర్ణయించినా ఈ మేరకు అమలు జరగక పోవడం విశేషం. ఏదేమైనా కొన్ని వేల కోట్లతో పిల్లల ఆకలి తీరుస్తున్న ఈ పథకం అక్రమార్కుల స్వాహా కారాదని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

నిండు గర్భిణి హత్యకేసులో వెలుగులోకొస్తున్న నిజాలు

మృతురాలు అసోం వాసిగా అనుమానం

పోలీసుల అదుపులో ఇద్దరు అసోం యువకులు

శరీర భాగాలను ద్విచక్రవాహనంపై తరలించినట్లు గుర్తింపు



గత నెల30వ తేదీన మహిళ శరీర భాగాలు లభించిన గోనె సంచులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: పది రోజుల క్రితం దారుణ హత్యకు గురైన నిండు గర్భిణి హత్యకేసు మిస్టరీ వీడుతోంది. కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద ఎనిమిది నెలల గర్భిణిని ముక్కలుగా కోసి గోనె సంచుల్లో కుక్కి రోడ్డు మీద పడవేసిన కేసులో సైబరాబాద్ పోలీసులు పురోగతి సాధించారు. మహిళను దారుణంగా హత్య చేసిన దుండగులు అనంతరం ఆమె శరీర భాగాలను గోనె సంచిలో ద్విచక్రవాహనం మీద తరలించి బొటానికల్ గార్డెన్ రోడ్డు మీద పడవేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు గచ్చిబౌలి సిద్ధిఖ్‌నగర్‌లో శనివారం రాత్రి మూడువందల మంది పోలీసులతో కార్డన్ సెర్చ్ నిర్వహించిన ఉన్నతాధికారులు అసోంకు చెందిన ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు మహిళ వివరాలను సైతం పోలీసులుగుర్తించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తగూడ బొటానికల్ గార్డెన్ నుంచి శ్రీరాంనగర్ కాలనీకి వెళ్లే దారిలో జనవరి 30వ తేదీన ఓ మహిళ శరీర అవయవాలు బయటపడిన విషయం తెలిసిందే. గుర్తు తెలియని దుండగులు మహిళను దారుణంగా హత్య చేసి ముక్కలుగా నరికి గోనె సంచుల్లో రోడ్డు పక్కన పడవేశారు. మహిళ శరీర అవయవాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టంలో మహిళ ఎనిమిది నెలల గర్భిణి అని, మహిళను దారుణంగా కొట్టడంతో శరీరంలో 18 ప్రాంతాల్లో ఎముకలు విరిగినట్లు వెల్లడి కావడంతో ఈ కేసు తీవ్ర సంచలనంగా మారింది. దీంతో కేసును చేధించేందకు సైబరాబాద్ పోలీసులు ఆపరేషన్ బొటానికా పేరుతో 100మంది 12బృందాలుగా ఏర్పడి విచారణ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా తమకు ఆధారాలు అందించిన వారికి లక్ష రూపాయల నగదు బహుమతిని ప్రకటించిన పోలీసులు కరపత్రాలు సైతం పంచి స్థానికులను అలర్ట్ చేశారు. కాగా హత్యకు రెండు రోజుల ముందు మాదాపూర్ సిద్ధిఖ్‌నగర్‌లోని ఓ ఉడిపి హోటల్ సిబ్బంది నిండు గర్భిణిని చూసినట్లు చెప్పడంతో వారు ఇచ్చిన ఆధారాలతో ఊహచిత్రాన్ని రూపొందించిన పోలీసులు సిద్ధిఖ్‌నగర్ మీద ఎక్కువగా ద ృష్టి కేంద్రీకరించారు.

ద్విచక్రవాహనంపై

కాగా విచారణలో సిద్ధిఖ్‌నగర్ ప్రాంతంలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించిన పోలీసులకు జనవరి 30వ తేదీన తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనం (ఎపి10 ఎఎల్9947) మీద సిద్ధిఖ్‌నగర్ నుంచి బొటానికల్ గార్డెన్ వైపు గోనె సంచులతో ప్రయాణించినట్లు గుర్తించారు. ఉదయం 3.45 ప్రాంతంలో మజీద్‌బండ వద్ద ఉన్న కెమెరా సైతం వీరి వాహనాన్ని గుర్తించింది. దీంతో శనివారం తెల్లవారు జామున సైబరాబాద్ కమీషనర్ సందీప్ శాండిల్యా ఆధ్వర్యంలో దాదాపు 350మంది పోలీసులు సిద్ధిఖ్‌నగర్, అంజయ్యనగర్‌లో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. వాహనం నెంబరు, సిసి కెమెరా ద ృశ్యాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు అనుమానంతో ఇద్దరు అస్సాంకు చెందిన యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అంజయ్యనగర్, సిద్ధిఖ్‌నగర్ ప్రాంతంలో దాదాపు 6వేల మంది అస్సాంకు చెందిన వారు నివాసం ఉంటుండగా, వీరంతా స్థానికంగా ఉన్న పలు సంస్థల్లో సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు.

హత్యలో మహిళ పాత్ర...?

కాగా గర్భిణి దారుణ హత్యలో ఓ వ్యక్తితో పాటు మరో మహిళ పాత్ర ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. జనవరి 30వ తేదీన ఉదయం గోనె సంచులతో వెళ్లిన ద్విచక్రవాహనం మీద ఇద్దరు ఉండగా, వెనుక కూర్చున్నది మహిళగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇద్దరు హెల్మెట్‌లు పెట్టుకోవడంతో ముఖాలు గుర్తు పట్టకుండా ఉన్నాయి. 30వ తేదీన ఇదే వాహనం మీద మధ్యాహ్నం సమయంలో ఇద్దరు యువకులు ప్రయాణించిన దృశ్యాలు చిక్కడంతో వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. మరోవైపు మృతురాలి వివరాలు సేకరించిన పోలీసులు ఆమె ఫోటోను సేకరించారు. పోలీసులు గుర్తించిన ద్విచక్రవాహనం మీద 6 ట్రాఫిక్ ఛలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో 3 హైదరాబాద్ పరిధిలోవి కాగా, 3 సైబరాబాద్ పరిధిలోవి కాగా వాహనం విజయ్‌కుమార్ గాద్రె పేరు మీద ఉంది. ఈకేసులో కీలక ఆధారాలు లభించడంతో ఏక్షణమైన పోలీసులు కేసు మిస్టరీని చేధించే అవకాశాలు కల్పిస్తున్నాయి.

రాజకీయ లబ్ధికోసం పార్టీల డ్రామాలు

ఆధిపత్యం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో దళిత, బహుజనులను భ్రమలకు గురిచేస్తూ, రాజకీయ లబ్ధికోసం, డ్రామాలాడుతున్న అగ్రకుల రాజకీయపార్టీలు ప్రొఫెసర్ కోదండరాంరెడ్డి, కాంగ్రెస్, పటేళ్ల ఏజెంట్‌లని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. ఆదివారం పార్టీకార్యాలయంలో పార్టీ నగర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎనికల్లో తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న సమయంలో రెండు అగ్రకులాల మధ్య జరిగే కులాధిపత్య ఎన్నికలన్నారు. కరణాలు, బ్రాహ్మణులు, ఎంఐఎం కొద్ది మంది పటేళ్ల వర్గంగా రెడ్ల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కోదండరాంరెడ్డి, ఉభయకమ్యూనిస్టు పార్టీలు, బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌లు ఒకవర్గంగా కలిసి పోటీ చేయాలనుకున్నాయని ఆయన జోస్యం చెప్పారు. ఈ రెండు రాజకీయోధులు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రాజయూ శతృవర్గాలేనని స్పష్టం చేశారు. దళిత, బహుజనుల ఓట్లను కోట్లాది రూపాయలతో కొని మరో మారు గద్దెనెక్కడానికి యత్నిస్తున్నారన్నారు. ఇటీవలకాలంగా కొద్దిమంది మేధావులుగా ప్రచారం చేసుకుంటున్న జస్టీస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కోదండరాం, చెరుకు సుధాకర్ రెండు వర్గాలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న శైలిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వీరి రాజకీయ ఏజెండా ఏమిటో తక్షణమే ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దళిత బహుజనలను దగా చేయడానికి అగ్రకుల దోపిడీ పార్టీలు పన్నుతున్న కుయుక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని దళితబహుజనులకు పిలుపునిచ్చారు.

తెలంగాణలో ప్రజాస్వామిహక్కులు, లౌకికవాదం, పరిరక్షణకు సామాజిక న్యాయసాధనకు దళితబహుజన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో దొరలు, పటేళ్ల రాజ్యంకాదని దళితబహుజన రాజ్యనిర్మాణంకై తమ పార్టీ రాజకీయ పోరాటం చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, శాసనసభ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను బరిలో దించుతుందని ఈ సందర్భంగా వడ్లమూరి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చేపూరి రాజు, పి. సరళాదేవిమాదిగ, వడ్డీ శ్రీనివాస్‌లు, నగర ఉపాధ్యక్షులు , కొప్పుల్లి రమేష్, ఎస్.రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎనలేని కృషి

ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం

ఏప్రిల్ 29న జింఖానా మైదానంలో భారీ బహిరంగ సభ : మంత్రి తలసాని



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన గొల్లకురుమల సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త: గొల్లకురుమల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి ముఖ్యంమంత్రి కేసీఆర్ ఎనలేని కృషిచేస్తున్నారని అందుకుగానూ, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు" ఏప్రిల్ 29" నగరంలోని" జింఖానా గ్రౌండ్స్ "లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స పాడిపరిశ్రమల అభివృద్ధి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. ఆదివారం ఆదర్శ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన గొల్ల, కురుమ కులస్తుల ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గొల్ల, కురుమలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతిఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రతిగ్రామం నుండి బహిరంగ సభకు తరలివచ్చే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సభ విజయవంతం చేయడానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనసమీకరణలో భాగంగా ఏప్రిల్ మొదటి వారంలో తాను జిల్లాల్లో పర్యటిస్తానని గొల్ల, కురుమ నాయకుల కోరిక మేరకు మంత్రి శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈసభ గొల్ల, కురుమల నూతన శకానికి నాందికాలని సభతో తమ సత్తాచాటాలని అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా గొల్ల, కురుమలకు రూ. 5వేల కోట్లతో గొర్రెలను పంపిణీ చేస్తున్న ఘనత తెలంగాణ ప్రభుతా వ్వనిదేనని అన్నారు. ఇప్పటి వరకు 42లక్షల గొర్రెలను పంపిణీ చేయగా, వాటి ద్వారా 15లక్షల గొర్రెపిల్లలు జన్మించాయని అన్నారు. గత ప్రభుత్వాలు తమను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే పరిగణించాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేకాకుండా గొల్ల, కురుమల సంక్షేమ హాస్టల్ భవనాల నిర్మాణం కోసం కోకాపేట్‌లో 10ఎకరాల స్థలం, 10కోట్ల రూపాయలను ఇచ్చారని గుర్తుచేశారు. గొర్రెలకు 90శాతం సబ్సిడిపై షెడ్లనిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గొర్రెలకు అవసరమైన దాణాకోసం గడ్డి విత్తనాలు అంద జేస్తుందని, గొర్రెల మంద వద్దకు వైద్యం తీస ఎకెళ్లేందుకు పశువైద్యశాలలను ప్రారంభించిందని వివరించారు. ఇవే కాకుండా కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గెమల్లేశంకు ఎమ్మెల్సీ, యాదవులలో ఒకరికి రాజ్యసభ పదవిని అప్పగిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారని ఆయన తెలిపారు. ఆర్థింగా, సామాజికంగా గొల్లకురుమలు అభివృది సాధించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

ఇన్ని చేస్తున్నందునే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ కన్నెబోయిన రాజయ్యయాదవ్, కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం, అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షుడు బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, కడారి జగదీష్‌యాదవ్, ఎడ్లహరిబాబు యాదవ్. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు నోముల నర్సింహయాదవ్, జైపాల్ యాదవ్, అరిగెల నాగేశ్వర్‌రావు యాదవ్, చిన్నశ్రీశైలం యాదవ్, ఈశ్వరిబాయి, ఎక్కాల కన్నా, గెల్లు శ్రీనివాస్ యాదవ్, వివిధ జిల్లాల కురుమ సంఘాల అధ్యక్షకార్యదర్శులు, గొర్రెల పెంపకందారుల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

అంధుల మనసు నిష్కల్మషమైనది

స్పీకర్ మధుసూదనాచారి



ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో అంధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్పికర్ ఎస్.మధుసూదనాచారి

సైఫాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఆనేక వస్తువులలో కల్తి ఉన్నట్లుగా మానవజాతిలో మనసు కల్తి కావడం భయంకరమైనదని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి సిరికొండ మధుసూధనాచారి ఆవేదన వ్యక్తం చేశారు. అంధుల జీవితం దురదృష్టకరమైనది కాదని, అదృష్టమైనది కాదని, వారికి కేవలం వైకల్యం మాత్రమే ఉన్నదని మనసులో కల్తి మాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు.

ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 75 సంవత్సరాలు ప్రభుత్వ అంధుల పాఠశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంధులు పట్టుదలతో పనిచేస్తారని వారిలో కసి ఉందని, వారికి ప్రోత్సహం, సహకారం అందిస్తే రెండురెట్లు రెట్టింపుగా ఏకాగ్రతతో పనిచేస్తారని, వైకల్యం ఒక లోపం కాదని ఆయన తెలిపారు. అంధుల సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళతానని, రాష్ట్రం బంగారు తెలంగాణగా వెగవంతం అవడానికి అంధుల సహకారం కూడా అవసరమని, వారి అవసరం ఒక ఆయుధం లాంటిదని ఆయన కొని యాడారు. త్వరలో తాను అంధుల పాఠశాలను సందర్శిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన అంధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్రించారు. వికలాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ త్వరలో అంధుల బ్రెయిలి ఫ్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్‌లోని వికలాంగుల హాస్టల్‌లో వారి సమస్యలను తెలుసుకుంటానని, అక్కడే నిద్రిస్తానని చెప్పారు. అంధుల సమస్యలను ముఖ్యమంత్రి, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతానని చెప్పారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన వెంకట్రాములు మాట్లాడుతూ 75 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ అంధుల పాఠశాలను ముఖ్యమంత్రి కెసిఆర్ సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ పాఠశాల ప్రస్తుతం వీధి పాఠశాలగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 24 జివోలు అమలు జరగడం లేదని, గత రెండున్న దశాబ్దాలుగా ఈ పాఠశాలకు పర్మినెంట్‌గా హెడ్ మాస్టర్ లేరని, తక్షణమే నియమించాలని ఆయన కోరారు. ఈ సభలో రచయిత ఆలపాటి, వి.వెంకటేశ్వరరావు, జి.బక్కయ్య, ఎస్.రామ్మోహన్, హుస్సేన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకో మలుపు తిరుగుతున్న చిన్నారి హత్య కేసు !

వెదురు ఆకులు.. రక్తపు చారలు..క్లూస్ టీం పరిశీనలో వెల్లడి

ఉప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : చిలుకానగర్‌లో మూడు నెలల చిన్నారి తలను నరికి ఒక ఇంటి భవనంపై పడేసిన హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. రాచకొండ పోలీసులకు సవాల్‌గా మారిన ఈ కేసును పోలీసులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ చేస్తున్న మిస్టరీ మాత్రం వీడడంలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పలువురు స్థానికులను పట్టుకుని విచారించినా ఇప్పటి వరకు మొండెం లభించకపోవడంతో పోలీసులు తర్జన, భర్జన పడుతున్నారు. చిన్నారిని హత్య చేసి క్షుద్ర పూజలు నిర్వహించినట్లు పోలీసులు ప్రాథమిక ఆధారాలు లభించడంతో ఈ కోణంలోనే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వరశర్మ, ఎస్ఓటి అడిషనల్ డిసిపి సయ్యద్ రఫిక్ ఆధ్వర్యంలో పది మంది సభ్యులతో కూడిన క్లూస్ టీం సభ్యుల బృందం పలు ఇళ్లలో గాలింపు చేపట్టగా రాజశేఖర్ ఇంట్లో క్లూస్ టీం పరిశోధనలో వెదురు ఆకులు, రక్తపు చారలు, నల్ల దారం వంటివి లభించినట్లు సమాచారం. అయితే చిన్నారి హత్య కేసులో రోజు రోజుకు అనేక మలుపులు తిరుగుతూ ఇప్పటి వరకు నిందితులు ఎవరనే విషయంపై పోలీసులు ఒక కొలిక్కి రాలేకపోతున్నారు. మొదట చిన్నారిని కొందరు కావాలనే ఇతర జిల్లాల నుంచి పెంచుకుంటామని తెచ్చి క్షుద్ర పూజలు నిర్వహించి హత్య చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. చంద్రగ్రహణం సందర్భంగా గత నెల 31న అర్ధరాత్రి చిన్నారి గొంతుకోసి హత్య చేసి అనంతరం తలను తెచ్చి చిలుకానగర్‌లో వేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. గాంధీ ఆసుపత్రి వైద్యులు అందించిన నివేదికలో సైతం చిన్నారిని కత్తితో తల కోసినట్లు ధృవీకరించారు. అయితే చిలుకానగర్‌లో చిన్నారి తల లభ్యమైన ఇంటి యజమాని క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కేరుకొండ రాజశేఖర్ కుటుంబ సభ్యలతోపాటు, పక్క ఇంటిలో ఉంటున్న నరహరితోపాటు ఇప్పటి వరకు సుమారు 80 మందిని పోలీసులు అదుపులో తీసుకుని అనంతరం విచారించి వదిలిపెట్టారు. అయితే దీనిపై ఇప్పటికే పలుమార్లు విచారించిన పోలీసులు రాజశేఖర్ కుటుంబ సభ్యులతోపాటు, సంఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న ఇళ్లలోని యజమానులను, అద్దెకు ఉండే వారిని సైతం విచారించారు. సంఘటన జరిగిన సమీపంలో ఉంటున్న వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు పేర్కొంటున్నారు. కేరుకొండ రాజశేఖర్ మొదట దీనిపై పోలీసులు సమాచారం అందించినా పోలీసులు దీనిపై స్పష్టత ఇవ్వడం లేదు. అయితే సంఘటన జరిగిన రోజు ఏమి జరిగిందనే విషయంపై కుటుంబ సభ్యులు చెప్పిన విషయాలకు పొంతన కుదరడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు. రాజశేఖర్ కారులో సైతం క్షుద్ర పూజలకు సంబంధించిన కొన్నిఆధారాలు లభించినట్లుసమాచారం. అయితే చిన్నారితల లభ్యమైన ఇంటి పక్కనే ఉంటున్న నరహరి కుమారుడి ఆరోగ్యంకూడా బాగ లేకపోవడంతో మొదట ఆయనపైనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే చిన్నారిని నరబలి ఇచ్చి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. అయితే నిందితుల వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని, కొందరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని డిసిపి పేర్కొంటున్నారు. చిన్నారి మొండెం లభించకపోవడంతో ఏమి చేయాలో తెలి యక పోలీసులు తలలుపట్టుకుంటున్నారు. తలను పక్కనే ఉన్న ఒక మూత పడిన ఒక కంపెనీ స్థలంలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు.

వెదురు ఆకులు. రక్తపు చారలు

చిలుకానగర్‌లో హత్యకు గురైన ఇంటి సమీపంలో వెదురు ఆకులు, రక్తపు చారలు, నల్ల దారం వంటివి క్లూస్ టీమ్ గుర్తించినట్లు సమాచారం. తలను పోలీసులు డిఎన్ఏ పరీక్షల కోసం పంపించారు. ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్న పలువురి రక్త నమూనాలతోపాటు, ఇంట్లో లభించిన రక్తం మరకలు, చిన్నారి తల, వెంట్రుకలు డిఎన్ఏ పరీక్షల కోసం పోలీసులు పంపించారు.

కురుమలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యం



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కురుమ మహావేదిక ఆవిర్భావ సభను ప్రారంభిస్తున్న మంత్రి జోగు రామన్న, చిత్రంలో బిసి కమిషన్ చైర్మన్ బిఎస్.రాములు, సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విమలక్క తదితరులు

మంత్రి జోగు రామన్న

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: రాష్ట్రంలో కురుమ కులస్తులను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర బిసిసంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో కురుమ మహావేదిక ఆవిర్భావ సభ వేదిక అధ్యక్షులు జుకంటి రవీందర్ కురుమ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ వేదిక ఎంబిసి కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించే విధంగా కృషిచేస్తామన్నారు. అదే విధంగా విద్యా, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో పాటు, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యనివ్వడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారిస్తోందన్నారు. ప్రధానంగా విద్యలో కురుమ కులస్తులు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంబిసి జాబితాలో కురుమలను చేర్చే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అదే విధంగా యువత ఆ దిశలో ముందుకు సాగాలని, యువతకు విద్యాసాధికారతద్వారానే ఎంతటి సమస్యనైనా అధిగమించవచ్చన్నారు. సామాజిక గౌరవం కూడా విద్య ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ నీతికి మారుపేరైన జాతి కురుమ జాతి అని అన్నారు. ప్రాణం పోయిన మాటతప్పని జాతి అని అన్నారు. కురుమ కులస్తులు ఐక్యంగా ఉంటేనే వారు అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చన్నారు. దైవభక్తి, దేశభక్తి, నీతి, నిజాయితీ ఒగ్గు కథ ద్వారా సమాజానికి సేవలందించిన కురుమ జాతి అని అన్నారు. ఐక్యత ద్వారా కృషిని ఆరంభించాలని, చైతన్యంతో పరివర్తన సాధించడంతో పాటు లక్ష్యం కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు పాట రాజశ్రీ బృందం ఆధ్వర్యంలో డిల్లెం బల్లెం పాటలు, మక్కా రవి కురుమ బృందం ఆధ్వర్యంలో ఒగ్గు డోలు నృత్యాలు, ఒగ్గు ధర్మయ్య కురుమ బృందం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఒగ్గు కథ, బర్ల శ్రీనివాస్ కురుమ ఆధ్వర్యంలో కురుమల పిపిలి డాక్యుమెంటరీ, దయనైన రమానంద్ కురుమ ఆధ్వర్యంలో గొంగడి ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి కమిషన్ చైర్మన్ బిఎస్.రాములు, సభ్యుడు వకుళాభరణం కృష్ణ మోహన్, గాయనీ విమలక్క, కె.సి.కాలప్ప, కరీం నగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గె మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షులు క్యామ మల్లేష్, మాజీ మంత్రి డి.సత్యనారాయణ, ఆహ్వానకమిటీ సభ్యులు గవ్వల పోచయ్య, నర్రి స్వామి, బర్ల శ్రీనివాస్, నరేందర్, బింగి స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో బైక్ రైడర్స్ ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి చందులాల్

తెలంగాణ టూరిజానికి విశేష ప్రచారం: మంత్రి చందూలాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్శించే విధంగా కొత్త పథకాలను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఎ.చందూలాల్ అన్నారు. తెలంగాణ టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నలుగురు బైక్ రైడర్స్ హైదరాబాద్ నుంచి మేకాంగ్‌కు సాహార ర్యాలీని ఆదివారం పర్యాటక భవన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ టూరిజం ప్రచారంలో భాగంగా తెలంగాణ అడబిడ్డలు తలపెట్టిన 7 దేశాలలో 17 వేల కి.మీ.ల సాహస ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. 7 దేశాలలో 19 యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ హెరిటేజ్ కట్టడాల వద్ద నలుగురు సాహస బైక్ రైడర్స్ తెలంగాణ టూరిజం ప్రమోషన్‌తో పాటు మహిళల భద్రతపై పర్యాటక ప్రదేశాల వద్ద ప్రచారం నిర్వహిస్తారని టూరిజం శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఆదివారం నుంచి 50 రోజుల పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మయన్మార్, బంగ్లాదేశ్, లావోస్, కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్ వరకు సాహస యాత్ర చేస్తున్న మహిళా బైక్ రైడర్లను ఈ సందర్భంగా వెంకటేశం అభినందించారు.

తప్పుడు కేసులపై న్యాయస్థానం మొట్టికాయలు

హైదరాబాద్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: అమాయకులపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టడంపై నాంపల్లి న్యాయం స్థానం డిసిపి అవినాష్ మహంతికి నోటీసులు జారీ చేసింది.పంజాగుట్ట పోలీసుస్టేషన్ పరిధిలో జరుగుతున్నట్లు న్యాయవాది శైలేష్ సక్సేనా న్యాయస్థానం ఆశ్రయించడంతో దీనిపై మళ్లీ విచారణ జరపాలని, అలాంటివి జరగకుండా చూడాలని న్యాయస్థానం పేర్కొంది. దీనిపై డిసిపి మాట్లాడుతూ గతంలో ఈకేసుపై హైకోర్టును తప్పుదోవ పట్టించారని తమవద్ద బలమైన సాక్ష్యాలు ఉనా న్నయని,ఎలాంటి ఉద్ద్యేశ పూర్వకంగా తప్పుడు కేసులు బనాయించలేదని పేర్కొన్నారు. అంతేగాకుండా సీనియర్ పోలీసు అధికారిపై ఇలాంటి ఆరోపలు చేశారని వెల్లడించారు.ఈన్యాయవాది టిడిపి ఎమ్మెల్సీ భూకబ్జా కేసు సంబంధించిన విషయంలో తప్పుడు ఉన్నట్లు కూడా పేర్కొనారని, తాము నిష్పకపాతంగా వ్యవహారిస్తున్నామని వివరించారు.

ఇక ఏపి పర్యావరణ హితం

100శాతం కాలుష్య రహిత వాహనాలు

తొలుత అమరావతి, తిరుపతి, విశాఖలో వినియోగం

ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు బిడ్లు ఆహ్వానించాం: సీఎం చంద్రబాబు

ఢిల్లీలో 15నుంచి జరగనున్న సుస్థిర అభివృద్ధి సదస్సుకు ముఖ్యమంత్రి

ఆహ్వానించిన కేంద్ర ఇంధన, వనరుల సంస్థ ఛైర్మన్ అజయ్ మాథుర్

అమరావతి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణ హిత కార్యక్రమాల అమలులో భాగంగా 100శాతం కాలుష్య రహిత వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. తొలుత తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రారంభించి తర్వాత వాటిని రాష్ట్ర మంతటికీ విస్తరిస్తామని వెల్లడించారు. ఈ వాహనాలకు అవసరమైన ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి విద్యుత్ సంస్థల నుంచి బిడ్లు ఆహ్వానించామన్నారు. ఇది పర్యావరణ హిత కార్యక్రమాలకు సంబంధించి తమ ప్రభుత్వం తీసుకున్న మరో విప్లవాత్మక చర్య అని చంద్రబాబు పేర్కొన్నారు.వివిధ రంగాలు, వర్గాల మధ్య నుంచి సమన్వయం, అవసరమైన ఆర్థిక వనరులు, ఉత్తమ విధానాలు కలిగిన పాలన ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉంటారని ముఖ్యమంత్రి చంద్ర బాబు చెప్పారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు తాము సంపూర్ణ మద్ధతిస్తామని స్పష్టం చేశారు. అంతార్జతీయంగా పర్యావరణహిత కార్యక్రమాల్లో సమర్ధ భాగస్వామ్యం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.సుస్థిర అభివృద్ధి సదస్సుకు తనను ఆహ్వానించిన మాథుర్‌కు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీలో 15నుంచి జరగనున్న సుస్థిర అభివృద్ధి సదస్సుకు సిఎం చంద్రబాబు

ఈ నెల 15నుంచి 17వ తేదీ వరకు మూడు రోజులపాటు ఢిల్లీలో జరగనున్న సుస్థిర అభి వృద్ధి సదస్సు (డబ్ల్యూఎస్డీఎస్)లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొనున్నారు. ఈ మేరకు కేంద్ర ఇంధన, వనరుల సంస్థ(టీఈఆర్‌ఐ) సిఎం చంద్రబాబుకు ఆహ్వానం పలికింది. వాతావరణ మార్పులను తట్టుకొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా హరిత ఇంధనాన్ని ప్రోత్సహించడంతో పాటు సుస్థిర అభివృద్ధి దిశగా కార్యాచరణను రూపొందించేందుకు ఉద్దేశించిన ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఉపన్యాసం చేయనున్నారు. ఇందులో వివిధ దేశాలు, రాష్ట్రాల నేతలు, సీనియర్ ఉన్నతాధికారులు,నోబెల్ పురస్కార గ్రహీతలు, ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల సీఈవోలు, మేధావులు, విద్యావేత్తలు పొల్గొంటారని టీఈఆర్‌ఐ తెలిపింది.ప్రపంచ వ్యాప్తంగా హరిత ఇంధన కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ తరహాలో ముందుండే ఉత్తమ ప్రభుత్వాలు, మేధావులు కలిసి పనిచేసేలా చూడడమే తమ లక్ష్యమని టీఈఆర్‌ఐ ఛైర్మన్ డాక్టర్ అజయ్ మాథుర్ ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. హరిత ఇంధనం అంశంలో అద్భుత విజయాలు సాధించిన, ఇంధన సామర్థ్య, అమలు సన్నద్ధతలో ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్ దక్కిన ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టివారి మద్ధతు ఉండాలని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు మాథుర్ తెలిపారు. వాతావరణ మార్పులను సమర్ధంగా ఎదుర్కొనేందుకు చేసిన అన్ని తీర్మానాల అమలులో ఆంధ్రప్రదేశ్ లాంటి క్రియాశీలక రాష్ట్రాల తప్పనిసరిగా భాగస్వాములవ్వాలని చెప్పారు. ఇంధన సామర్థ్యంలో మీరు దేశంలోనే ఛాంపియన్ మీ అనుభవాల నుంచి ఎంతో మంది స్ఫూర్తి పొందుతారు. వాతావరణ మార్పులను



దుష్పరిణామాలను తగ్గించేందుకు గాను అతి తక్కువ కర్బన ఉద్గారాల సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఏపీ ఇతర రాష్ట్రాల కంటే ఎంతో ముందుందని మాథుర్ కొనియాడారు. అదే సమయంలో ఇప్పటివరకు ఇంధన పొదుపులోనూ అద్భుత విజయాలు సాధించిందన్నారు. ఇంధన సామర్థ్యంలో ఏపీ అనుసరించిన అత్యుత్తమ విధానాలను ఈ సద స్సులో వివరించాలని కోరారు. ఈ సదస్సులో రాష్ట్ర ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, సీఆర్డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ పొల్గొం టారని సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ తెలిపారు.

రాజ్యాంగం, చట్టాలపై పూర్తిపట్టున్న గొప్పనాయకుడు రాజేశంగౌడ్: కె.స్వామిగౌడ్

ఘనంగా రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా రాజేశంగౌడ్ పదవీ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: గొడిశెల రాజేశంగౌడ్ అన్నిరంగాల్లో సుదీర్ఘ అనుభవం, మన రాజ్యాంగం, చట్టాలపై పూర్తి అవగాహనతో పట్టున్న వ్యక్తి అని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ అన్నారు. ఆదివారం ఉదయం రవీంద్రభారతిలో తెలంగాణరాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా గొడిశెల రాజేశంగౌడ్ పదవీ బాధ్యతల స్వీకరణ, అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కనకమామిడి స్వామిగౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలంగాణ ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాలకు పెద్దపీటవేస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తోందని, ఆ వర్గాలకు చెందిన రాజేశంగౌడ్‌ను ఎస్‌ఎఫ్‌సికి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి కెసిఆర్ నియమించడం అభినందనీయమని అన్నారు. పరిపాలనపట్ల ఎంతో కఠినంగా, నిఖచ్చిగా వ్యవహరించే డా. నందమూరి తారకరామారావు మంత్రివర్గంలో ఆయన మంత్రిగా పనిచేశారంటే ఆయనకు విధినిర్వహణపట్ల ఉండే నిబద్ధతను చాటుతుందని, సరైన వ్యక్తికే రాష్ట్ర ఆర్థిక వనరులు వినియోగం, తీరుతెన్నుల అవగాహన, నియంత్రణ, సరిగ్గా నిర్వహణలను పర్యవేక్షించే జ్యుడిషియల్ అధికారాలు కలిగిన ఛైర్మన్‌గా నియమించడం ఎంతో సబబుగా ఉందని అన్నారు. ఈ అభినందన సభలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, సినిటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు రాములునాయక్, గంగాధర్‌గౌడ్, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు, సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, భూమారెడ్డి, రామకృష్ణ, దామోదర్, నాగేందర్‌గౌడ్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. విజయభాస్కర్‌గౌడ్, పలువురు ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొని రాజేశంగౌడ్, ఎస్‌ఎఫ్‌సి సభ్యుడు ఎం.చెన్నయ్యలకు తమ తమ అభినందనలు తెలిపారు.

శంషాబాద్, ఘూసిమియాగూడ, కొత్వాల్‌గూడ భూవివాదాల వెనుక సిఎం అనుచరుల హస్తం

టిడిపి అధ్యక్షుడు ఎల్‌రమణ

శంషాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కోత్వాల్‌గూడ భూసమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు పట్టదార్ పాసుపుస్తకాలు అందించాలని లేని పక్షంలో ఈ భూవివాం వెనుక సిఎం కెసిఆర్ అనుచరుల హస్తం ఉందని ప్రజలు బావించాల్సి ఉంటుందని టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మంత్రి ఎల్.రమణ పేర్కొన్నారు. కోత్వాల్‌గూడ భూబాధితులకు భరోసా కల్పించి వారిలో ధైర్యాన్ని నింపడం కోసం ఆదివారం కోత్వాల్‌గూడ గ్రామంలో పర్యటించారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ముద్దగోని అరవింద్‌కుమార్‌గౌడ్ ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బుక్కవేణుగోపాల్, కార్య నిర్వాహక కార్యదర్శి గణేష్‌గుప్తతో కలిసి గ్రామంలో పర్యటించారు. కోత్వాల్‌గూడ భూములను తాకట్టుపెట్టిన బోగస్ సంస్థపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కోత్వాల్‌గూడ టిడిపి అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సబలో రమణ మాట్లాడుతూ కోత్వాల్‌గూడ, ఘూంసిమియాగూడ, మియ్యపూర్ భూవివాదాల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎందుకు చొరవ చూపడంలేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా చుట్టు ప్రక్కల ఉన్న విలువైన భూములపై కన్నేసిన కబ్జాదారులు భూరికార్డులు తారుమారు చేస్తున్న వారికి ప్రగతి భవన్ అండదండాలు ఉన్నాయని ఆరోపించారు. రైతులు భయపడవద్దని మీకు టిడిపి అండంగా ఉంటుందని రమణ హామీఇచ్చారు.

మీ భూములకు మా ప్రాణాలు అడ్డం: అరవింద్

కోత్వాల్‌గూడ రైతులు భయపడాల్సిన అవసరం లేదని మీకు మా ప్రాణాలు అడ్డంపెట్టి రక్షణ కల్పిస్తామని టిడిపి అధికార ప్రతినిధి అరవింద్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్, జిల్లా మంత్రి మహేందర్‌రెడ్డి చొరవ తీసకుని సమస్యను పరిష్కరించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. కోత్వాల్‌గూడ గ్రామస్తులు మొదటి నుంచి కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని వారికి ఇబ్బంది వచ్చినా సహించేది లేదని ఉపాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు అవసరమైతే న్యాయపోరాటం చేయడానికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.

ప్రభుత్వం పట్టాలిచ్చాక ఎనిభూములేంటి

నిజాం ప్రభుత్వం రద్దు అయిన తర్వాత ప్రభుత్వ రైతులకు 38 ఇ కింద పట్టాలు ఇవ్వడం జరిగిందని ఇంత కాలానికి మళ్లీ ఎనిమి ప్రాపర్టీ అని అవాక్యు ప్రాపర్టీ అని రైతులను వేధించడం ఏమిటని రాష్ట్ర కార్యదర్శులు బుక్క వేణుగోపాల్, గణేష్‌గుప్త ప్రశ్నించారు. గోల్డ్‌స్టోన్, వైసీస్ సంస్థలు కా ంగ్రెస్ హయాంలో జీవం పోసుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజాదనాన్ని విలువైన భూములను కొల్లగొడుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు మ్యాడం రమేశ్వర్‌రావు, సూర్యప్రకాష్‌గుప్త, క్రిష్ణగౌడ్, గ్రామ సర్పంచ్ ప్రసన్నలింగం, ఉపసర్పంచ్ నరి ్సంగ్‌రావు, ఎంపిటిసి అనురాద, నాయకులు జహంగీర్‌ఖాన్, జ్ఞానేశ్వర్, దాసు శేఖర్‌గుప్త, విఠల్, పగుడాల శ్రీనివాస్, క్రిష్ణముదిరాజ్, సుధాకర్‌రెడ్డి వజీర్, సిద్దేశ్వర్‌గౌడ్, వెంకటేశ ్‌గౌడ్, సిద్దులు, అంజనేయులు, మహమూద్, సత్తిరెడ్డి, మోసిన్ శేఖర్‌రెడ్డి కేతర్‌నాథ్, అజయ్, మురళీయాదవ్, తుడుం జగన్, తోట రాములు , జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు విత్తు సమస్య

బిజి-2 ప్రభావం, అవసరం కోటి ప్యాకెట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రానున్న వానాకాలం సీజనుకు తెలంగాణ రాష్ట్రంలో పత్తి విత్తనం పెద్ద సమస్య కానుంది. తెల్ల బంగారంగా పరిగణించే పత్తి పంటకు అవసరమైన విత్తనం కరువు కానుంది. ప్రతీ ఏటా తెలంగాణ రాష్ట్రలో సాగయ్యే మొత్తం విస్తీర్ణంలో సుమారు సగ భాగం వరకూ పత్తి విస్తీర్ణమే ఉంటుంది. గత ఖరీఫ్ సీజనులో తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 18.61 లక్షల హెక్టార్లలో రైతులు పత్తిని సాగు చేశారు. వచ్చే వానాకాలం సీజనులో పత్తి విత్తనం దొరికితే ఇది కాకుండా అదనంగా కూడా సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. మార్కెట్‌లో విక్రయించే పత్తి విత్తనం రెండు లేక మూడు ప్యాకెట్లు అయితే ఒక్కో ఎకరానికి సరిపోతుంది. ఈలెక్కన 18.61 లక్షల హెక్టార్లలో పత్తి వేయాలంటే కనీసం కోటికి పైగా ప్యాకెట్ల విత్తనం కావాల్సి ఉంటుంది. అయితే మార్కెట్‌లో ప్రస్తుతం ఏ రకమైన పత్తి విత్తనం లేకపోవడంతో వ్యవసాయ శాఖ అధికార్లు ఆందోళన చెందుతున్నారు. గత దశాబ్దకాలంగా రైతులు బిటి-1 (బిజి-1), బిటి-2 (బిజి-2) పత్తిని వేస్తున్నారు. బిజి-1 ఇప్పుడు మార్కెట్‌లో ఎక్కడా లేదు. ఈ స్థానం బిజి-2 ఆక్రమించింది. 2017 వానాకాలం సీజనులో బిజి-2 పత్తి విత్తనమే 48 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. బోల్‌వార్మ్‌ను తట్టుకునే శక్తి ఈవిత్తనానికి ఉందన్న ఉద్దేశ్యంతో రైతులంతా ఇదే విత్తనాన్ని వేశారు. అమెరికాకు చెందిన అంతర్జాతీయ సంస్థ అయిన మోన్‌శాంటో మాత్రమే బిజి-2 టెక్నాలజీని అభివృద్ధి చేసింది. భారత్‌లోని మహికో అనే సంస్థతో మోనోశాంటో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పత్తి పంటకు తెగులు సోకకుండా జన్యుపరమైన సాంకేతిక విజ్ఞానాన్ని మహికోకు అందచేస్తోంది. ఈ విజ్ఞానమే భారత్‌లోని వివిధ విత్తన కంపెనీలు



ఉపయోగించి బిజి-2 విత్తనాన్ని ఉత్పత్తి చేయించి విక్రయిస్తున్నారు. దాదాపు 20 కంపెనీల వరకూ మహికో నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకుంటున్నట్లు వెల్లడిస్తున్నారు. ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నందుకు మోనోశాంటోకు డబ్బు చెల్లిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని రైతులు 2017 సంవత్సరం ఖరీఫ్ సీజనులో వేసిన బిజి-2 విత్తనం విఫలమైంది. అంతకు ముందు నాలుగైదు సంవత్సరాల నుండి కూడా ఈ విత్తనం వేస్తున్నప్పటికీ ఇంత భారీ ఎత్తున విఫలం కాలేదు. గులాబి రంగు పురుగు బిజి-2 పంటలపై దాడి చేయడంతో పంట బాగా దెబ్బతింది.

కాగా పత్తి పంటకు ఏ పురుగు సోకకుండా బిజి-2 పత్తి విత్తనాన్ని మార్కెట్‌లో ప్రవేశపెట్టారో అదే పురుగు బిజి-2 పంటలపై దాడి చేసింది. దీంతో పత్తి ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. బిజి-2 రకం విత్తనాల దెబ్బతో రాష్ట్రంలో పతి ్ ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రధానంగా బిజి-2 రకానికి చెందిన పత్తి కారణంగా అనుకున్న దిగుబడి వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. తెలంగాణ వ్యాప్తంగా గత ఖరీఫ్‌లో అన్ని పంటల కంటే పత్తి సాగు పెరిగింది. రాష్ట్రంలో పత్తి సాగు సాధారణ విస్తీర్ణం 16.76 లక్షల హెక్టార్లు కాగా, 2017 ఖరీఫ్‌లో 18.61 లక్షల హెక్టార్లలో సాగైంది. అంటే 111 శాతంగా అది నమోదైంది. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో ఖరీఫ్ సీజనులో పత్తి సాగును పరిశీలిస్తే 2015 సంవత్సరం ఖరీఫ్ సీజనులో 16.78 లక్షల హెక్టార్లలో పత్తి సాగు కాగా, 2016 సంవత్సరంలో 12.4 లక్షల హెక్టార్లకు పరిమితం అయ్యింది. అది 2017 ఖరీఫ్ సీజనులో సాధాణ విస్తీర్ణానికి మించి పెద్ద ఎత్తున 18.61 లక్షల హెక్టార్లలో సాగు కావడం విశేషం. కాగా బీజీ-2 రకానికి చెందిన పత్తి సాగు చేయడంతో ఒక్కో మొక్క 6 నుండి 7 అడుగులకు పెరిగాయి. చేను ఇంత బాగా ఎదిగినందున ఎకరానికి 10 నుండి 13 క్వింటాళ్ల దిగుబడివస్తుందని రైతులు ఆశించారు. అయితే చెట్టు ఎదిగినా పూత, కాయ మాత్రం మొక్కుబడిగా వచ్చినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఒక్కో చెట్టుకు 10 నుండి 12 కాయలే వచ్చాయి. ఈ లెక్కన హెక్టారుకు 3.15 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి రాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ ఏడాది 18.61 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా, హెక్టారుకు 21 క్వింటాళ్ల చొప్పు పత్తి దిగుబడి వచ్చినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు అంచనా వేశాయి. ఈనేపథ్యంలో రైతులు తీవ్రమైన ష్టానికి గురయ్యారు. మహారాష్ట్ర ప్రభుత్వం విత్త కంపెనీలపై వివిధ రూపాల్లో వత్తిడి తెచ్చి బిజి-2 పత్తి వేసి నష్టపోయిన రైతులకు పరిహారాన్ని ఇప్పించింది. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎటువంటి పరిహారం అందలేదు. రాష్ట్రంలో సమగ్ర విత్తనం చట్టం లేకపోవడమే ఇందుకు కారణమని అంటున్నారు. పత్తి వేసే రైతులు ఒక్కో ఎకరాపై 25 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెడతారు. దిగుబడి ఆశించిన స్థాయిలో వస్తే ఒక్కో ఎకరంపై పెట్టుబడి పోను, సుమారు 25 నుండి 35 వేల రూపాయల వరకూ లాభం ఉంటుంది. గత ఏడాది అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బిజి-2 పత్తి విత్తనాన్ని మోన్‌శాంటో ఉపసంహారించుకున్నట్లు తెలియవచ్చింది. తెలంగాణతో సహా దేశంలోని ఏ విత్తన కంపెనీ కూడా బిజి-2 లేదా దానికి ప్రత్యామ్నాయమైన ఇతర పత్తి విత్తనాన్ని తయారుచేయ లేదు. వ్యవసాయ శాఖతోపాటు, తెలంగాణ విత్తనోత్పత్తి సంస్థ వద్ద కూడా ఏరకమైన విత్తనం అందుబాటులో లేదని తెలియవచ్చింది. అంతేకాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద కూడా పత్తి విత్తనం లేకపోవడంతో వచ్చే వానాకాలం సీజనులో ఈ పంటను సాగు చేసే రైతాంగం విపత్కర పరిస్థితులను ఎదుర్కొనబోతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

తెలంగాణకు అన్యాయం జరిగినా

కెసిఆర్, టిఆర్ఎస్ ఎంపిలు నోరు మెదపరెందుకు

తెలంగాణ ఆత్మాభిమానాన్ని మోడీ వద్ద తాకట్టు పెట్టారు

విమర్శలు గుప్పించిన టిపిసిసి ప్రధానకార్యదర్శి శ్రవణ్, కెటిఆర్‌కు దాసోజు బహిరంగలేఖ



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న దాసోజు శ్రవణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగినా ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన తనయుడు కెటిఆర్ నోరు మెదపడం లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుపై చిలువలు వలువలు చేసి అవమాన పరుస్తూ మాట్లాడుతుంటే విమర్శించాల్సింది పోయి, కెటిఆర్ మోడీ మెప్పుకోసం పాకులాడుతున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో తెలంగాణ ఉద్యమ అస్తిత్వాన్ని మోడీ తూలనాడుతూ మాట్లాడుతుంటే టిఆర్ఎస్ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మోడీతో కుమ్మక్కై తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. మోడీకి టిఆర్ఎస్‌కు ఉన్న లోపాయికారి ఒప్పందం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీతో లోపాయికారి ఒప్పందంపై గన్‌పార్కు వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. టిఆర్ఎస్ బడ్జెట్‌పై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మోడీ వ్యాఖ్యలకు కెసిఆర్ కానీ, కవిత గానీ బలమైన నిరసన ఎందుకు తెల్పడం లేదని ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారనే భయంతో కెటిఆర్ కావాలనే పక్కదారి పట్టించినట్లు స్పష్టం అర్థమవుతోందన్నారు. ఇవి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. పోలవరం ముంపు ప్రాంతాలను అక్రమంగా తరలింపు, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ, ఐటిఐఆర్, ఎయిమ్స్, కాజీపేట్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, నిర్మాణంలో ఉన్న రైల్వే లైన్లు ఇవ్వకుండా విభజన చట్టాన్ని తూట్లు పొడుస్తున్నా ఇలా వేటికీ బడ్జెట్‌లో నిధులు ఇవ్వకున్నా మోడీ పట్ల మౌనంగా ఉండడంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. ఒపక్క ఎంపి కవిత ఎపి ప్రత్యేకహోదా గురించి మాట్లాడారు కానీ, మోడీ బడ్జెట్‌లో తెలంగాణకు చేస్తున్నా అన్యాయాన్ని ఎందుకు ఎదిరించలేదని ప్రశ్నించారు.

40వేల కోట్లు అడిగితే వెయ్యికోట్లు కూడా ఇవ్వలేదని, ఇంత వివక్ష చూపిన మోడీని విమర్శించాల్సింది పోయి పక్కరాష్ట్రంలో అధికారం కోల్పోయినా ఫర్వాలేదని త్యాగనిరతితో తెలంగాణ సాకారం చేసిన పార్టీని తిట్టేందుకు నోరెలా వచ్చిందన్నారు. సిబిఐ, ఇడి కేసులకు భయపడి మోడీ ముందు మీరు మోకరిల్లుతున్నారనే అనుమానానికి మీ వ్యవహారం మరింత బలోపేతం చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలు ప్రధాని పదవిని వద్దనుకుంటే..మీరేమో ఇంటిల్లిపాది పదవులు అనుభవిస్తున్నారని కెసిఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కెసిఆర్ కుటుంబానికి రాహుల్ కుటుంబానికి నక్కకు నాగలోకానికి తేడా ఉందన్నారు. దాసోజు తన లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్‌లో మోడీ మాట్లాడగానే ఇక్కడ టిఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్‌పై వ్యూహాత్మకంగా ఎదురు దాడి చేశారని ఆరోపించారు. పార్లమెంట్‌లో మోడీ మాట్లాడగానే కెటిఆర్ చిట్‌చాట్ చేసి తప్పుదోవ పట్టించడంతో పాటు వాటికి సంబందించిన ప్రెస్‌క్లిప్స్‌లను మోడీకి కెటిఆర్ ట్వీట్ చేశారని తెలిపారు. ఇలా కెటిఆర్ మోడీ వద్ద మెప్పుపొందేందుకు చూస్తున్నారని విమర్శించారు. కుట్ర అని గూగుల్‌లో టైప్ చేస్తే కెటిఆర్ ఫోటోలు కనిపిస్తున్నాయని దాజోజు ఎద్దేవా చేశారు.

కోహ్లీ-ధావన్‌ల అరుదైన ఘనత



జోహెన్స్‌బర్గ్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత ఆటగాళ్లు శిఖర్ ధావన్-విరాట్ కోహ్లీలు తమ ఫామ్‌ను కొనసాగిస్తున్నారు. శనివారం నాల్గో వన్డేలో వీరిద్దరూ వంద పరుగుల భాగస్వామ్యాన్ని జత చేసిన తర్వాత ఒక సరికొత్త రికార్డు నమోదు చేశారు. ఈ జోడి రెండో వికెట్‌కు వంద పరుగుల భాగస్వామ్యాన్ని జత చేయడం ద్వారా ఎనిమిదో సారి ఆ మార్కును చేరి అత్యధికంగా సెంచరీ భాగస్వామ్యాలు నమోదు చేసిన భారత మాజీ ఆటగాళ్లు సౌరవ్ గంగూలీ-రాహుల్ ద్రావిడ్‌ల సరసన నిలిచారు. ఓవరాల్‌గా వన్డే క్రికెట్‌లో దిల్షాన్-సంగక్కర (19 సార్లు), హేడెన్-పాంటింగ్ (10)లు రెండో వికెట్‌కు అత్యధికగా సెంచరీలు నమోదు చేసిన జాబితాలో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. శిఖర్-కోహ్లీ జోడీ మరొక సెంచరీ భాగస్వామ్యం సాధిస్తే ద్రవిడ్-గంగూలీ రికార్డును బ్రేక్ చేస్తారు. సఫారీలతో గత వన్డేలో శిఖర్-కోహ్లీఉ 140 పరుగుల భాగస్వామ్యాన్ని సాధించిన సంగతి తెలిసిందే. శనివారం మ్యాచ్లఓ ధావన్ 65 పరుగులు, కోహ్లీ 45 పరుగులు చేసిన తర్వాత సెంచరీ భాగస్వామ్యం నమోదైంది. ఇక కోహ్లీ 56 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. అంతకుముందు 53 బంతుల్లో 5పోర్లు సాయంతో శిఖర్ అర్ధశతకం నమోదు చేశాడు.

కొత్త చరిత్ర సృష్టించిన ధావన్



శిఖర్‌ధావన్

జోహెన్స్‌బర్గ్: దక్షిణాఫ్రికాతో నాల్గో వన్డేలో భారత ఓపెనర్ శిఖర్ ధావన్ అరుదైన రికార్డు నెలకొల్పాడు. తన కెరీర్‌లో వందో వన్డే మ్యాచ్ ఆడుతున్న ధావన్ సెంచరీతో చెలరేగాడు. ఫలితంగా వందో వన్డేలో సెంచరీ సాధించిన తొలి భారత క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. సఫారీలతో నాల్గో వన్డేలో 99 బంతుల్లో శతకం సాధించిన తర్వాత కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. వందో వన్డేలో మూడంకెల వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన ఓవరాల్ క్రికెటర్లలో ధావన్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. అంతకుముందు గ్రీనిడ్జ్, కెయిన్స్, మొహ్మాద్, యూసఫ్, క్రిస్‌గేల్, సంగక్కర, ట్రెస్కోథిక్, శర్వాన్, వార్నర్‌లు వందో వన్డేలో శతకం సాధించిన ఆటగాళ్లు. ధావన్‌కి ఇది 13వ సెంచరీ. తద్వారా అతి తక్కువ ఇన్నింగ్స్‌ల్లో 13 వన్డే సెంచరీలు సాధించిన రెండో భారత ఆటగాడిగా ధావన్ నిలిచాడు. వందో మ్యాచ్ ఆడుతున్న ధావన్ 99 ఇన్నింగ్స్‌ల్లో 13 శతకాలు సాధించాడు. కోహ్లీ 86 ఇన్నింగ్‌సల్లో 13 సెంచరీలుచేసి భారత్‌తరుపున తొలిస్థానంలో ఉన్నాడు.

రన్నర్‌గా నిలిచిన రంగారెడ్డి సౌత్ విద్యుత్ ఉద్యోగుల జట్టు



ట్రోపిని స్వీకరిస్తున్న రంగారెడ్డి జిల్లా జట్టు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యోగులకు ఖమ్మంలో నిర్వహించిన క్రీడల పోటీల్లో రంగారెడ్డి సౌత్ విద్యుత్ ఉద్యోగుల టీం రన్నర్‌గా నిలిచింది, టిఎస్ఎస్‌పిడిసిఎల్ కంపెనీ ఉద్యోగుల సంఘం 1104 యూనియన్ ఉపాధ్యక్షులు ఎం.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల టీం ఖమ్మంలో జరిగిన క్రీడల పోటీల్లో రంగారెడ్డి విద్యుత్ ఉద్యోగుల జెట్టు వాలీబాల్‌లో రన్నర్‌గా నిలిచింది. ఈ సంధర్బంగా నార్త్ సదరన్ కంపెనీ సిఎండి గోపాల్‌రావు చేతుల మీదుగా రంగారెడ్డి ఉద్యోగుల టీం గెలుపొందిన జెట్టు బహుమతిని స్వీకరించింది. ఈ కార్యక్రమంలో యాదగిరి.చంద్రరాజ్, వాయిద్,నరసింహా, రాఘ వేందర్, భిక్షపతి, ధన్‌రాజ్, అర్జున్,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టి.టి-20 లీగ్ మ్యాచ్‌లు

మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జట్ల ఘన విజయం



ఓరుగల్లు పై విజయం సాధించిన ఆదిలాబాద్ జట్టు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట స్టేడియంలో మూడు రోజుల పాటు బీసీసీఐ ఆమోదంతో హెచ్‌సిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన టి.టి 20 లీగ్ మ్యాచ్‌లు పండుగ వాతావరణంలో ముగిశాయి. ఉమ్మడి జిల్లాలకు చెందిన 10 జట్లు లీగ్ మ్యాచ్‌లో పోటా పోటీన తలపడ్డాయి. చివరి రోజు ఆదివారం కరీంనగర్, మహబూబ్‌నగర్ జట్లు, వరంగల్, ఆదిలాబాద్ జట్లు తలపడ్డాయి. కరీంనగర్-మహబూబ్‌నగర్ జట్ల మధ్య పోటీ రసవత్తరంగా సాగింది. ఉదయం బరిలోకి దిగిన మహబూబ్‌నగర్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా, కరీంనగర్ వారియర్స్ జట్టు బ్యాటింగ్ చేసింది. కరీంనగర్ 20 ఓవర్లకు గానూ 7 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన మహబూబ్‌నగర్ ఎంఎల్ఆర్ రాయల్స్ జట్టు 18 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. మధ్యాహ్నం వరంగల్ కింగ్స్ వర్సెస్ ఆదిలాబాద్ టైగర్స్ జట్లు బరిలోకి దిగాయి. ఆదిలాబాద్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లకు గానూ 4 వికెట్ల నష్టానికి 183 పరుగులు సాధించి వరంగల్ జట్టుకు భారీ లక్ష్యాన్ని నిలిపింది. అనంతరం బ్యాటింగ్ చేసిన వరంగల్ జట్టు ఆదిలాబాద్ బౌలర్ల దాటికి తట్టుకోలేక 4 ఓవర్లు మిగిలి ఉండగానే 59 పరుగులు చేసి ఇంటి దారి పట్టింది. అనంతరం గెలుపొందిన జట్లకు పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, హెచ్‌సిఎ ప్రతినిధులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించారు. కాగా కరీంనగర్ జిల్లా జట్టులో యువ హీరోలు ప్రిన్స్, ఆశ్విన్‌లు ఓటిమి చవి చూశారు. మొత్తం మీద టి.టి 20 లీగ్ మ్యాచ్‌లు ప్రశాంతంగా ముగిశాయి.

ఇండో కజకిస్థాన్ స్విమ్మింగ్ కాంపిటేషన్‌లో

సత్తా చాటిన చంద్రశేఖర్‌రెడ్డి

మూడు విభాగాల్లో మూడు గోల్డ్ మెడళ్లు కైవసం



ఇండో కజకిస్థాన్ మాస్టర్ స్విమ్మింగ్ కాంపిటేషన్-2018లో మూడు గోల్డ్ మెడళ్లు సాధించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : ఇండో కజకిస్థాన్ మాస్టర్ స్విమ్మింగ్ కాంపిటేషన్-2018లో గండిపేట్ మండలం కోకాపేట్‌కు చెందిన పి.చంద్రశేఖర్‌రెడ్డి సత్తా చాటారు. 50.బ్యాక్ స్ట్రోక్స్ విభాగంలో గోల్డ్ మెడల్ 100,200 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో మరో రెండు గోల్డ్ మెడళ్లు కైవసం చేసుకున్నారు. ఒకే టోర్నమెంట్‌లో మూడు విభాగాల్లో పాల్గొని మూడింటిలో గోల్డ్‌మెడళ్లు సాధించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. సరదాగా స్విమ్మింగ్ ప్రారంభించిన చంద్రశేఖర్‌రెడ్డి జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటుతూ అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నాడు. చంద్రశేఖర్‌రెడ్డి అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటి మూడు గోల్డ్ మెడళ్లు కైవసం చేసుకోవడం పట్ల గండిపేట్ మండల ఏంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, ఏంపీటీసీలు కొండకళ్ల రామకృష్ణారెడ్డి, మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్‌రెడ్డితో పాటు గచ్చిబౌలి స్టేడియం నుంచి వెళ్లిన కొండ విజయ్ కుమార్ 500 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో గోల్డ్ మెడల్‌ను, సి.నాగిరెడ్డి 50.మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో సిల్వర్ మెడళ్లు సాధించారు.

బెంగళూరులో

జాతీయ హాకీ శిక్షణ

బెంగళూరు,ఫిబ్రవరి 11 : ఇక్కడి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రం(శాయ్)లో ఆదివారం నుంచి జాతీయ పురుషుల హాకీ శిక్షణా శిబిరం ప్రారంభమైంది. ప్రతిష్టాత్మక 27వ సుల్తాన్ అజ్లాన్‌షా హాకీ కప్‌లో పాల్గొనే హాకీ ఇండియా ప్రాబబుల్స్‌కు ఛీప్ కోచ్ జోర్డ్‌మరిజెన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారు. న్యూజిలాండ్ వేదికగా జరిగిన నాలుగు దేశాల హాకీ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న జట్టులో ఏమాత్రం మార్పులు చేయకుండా అదే జట్టును అజ్లాన్‌షా హాకీ కప్‌కు ఎంపిక చేశారు.

న్యూజిలాండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్ల మిశ్రమ ఫలితాలతో సరిపెట్టుకున్నారు. రెండు అంచెలుగా జరిగిన నాలుగు దేశాల హాకీ చాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరిన హాకీ ఇండియా రెండు సార్లు బెల్జియం చేతిలో పోరాడి ఒడింది. ఆతిథ్య న్యూజిలాండ్, జపాన్‌పై ఆలవోకగా నెగ్గిన హాకీ ఇండియా రెండో అంచె లీగ్ మ్యాచ్‌లో బెల్జియంపై నెగ్గింది. అయితే హోరాహోరీగా జరిగిన ఫైనల్లో షూటఔట్‌లో పరాజయం పొందింది. యువ ఆటగాళ్లు హర్మన్‌ప్రీత్ సింగ్, రూపిందర్, మన్‌దీప్, మన్‌ప్రీత్, హర్జీత్ సింగ్ రమణ్‌దీప్ సింగ్ అద్భుతంగా రాణించారు. ఈనేపథ్యంలో మార్చి 3నుంచి 10 వరకు జరిగే అజ్లాన్‌షా హాకీ కప్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని శిక్షణ ప్రారంభించారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, అర్జెంటీనా వంటి మేటి జట్లతో తలపడాల్సివుంది. అజ్లాన్‌షా కప్ తర్వాత ఏప్రిల్ 4 నుంచి ఆస్ట్రేలియాలో కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. దీంతో ఇప్పటి నుంచే జట్టును మానసికంగా, శరీరకంగా పటిష్ట పరచేందుకు నడుం బిగించారు. అనంతరం ఆగస్టులో జరిగే ఆసియాకప్‌లో స్వర్ణం చేజిక్కించుకుంటే నేరుగా టోకియో ఒలింపిక్స్‌కు హాకీ ఇండియా అర్హత సాధిస్తుంది. ఈనేపథ్యంలో ప్రస్తుతంజరిగే ప్రతిటోర్నీని చాలెంజ్‌గా తీసుకుంటున్నట్టు ఛీప్‌కోచ్‌జోర్డ్‌మరిజెన్ అభిప్రాయపడ్డారు. న్యూజిలాండ్ పర్యటనలో ఆటగాళ్లు రాటు దేలి మనసికంగా పరిపక్వత చెందారని వెల్లడించారు. మున్ముందు జరిగే ప్రతిటోర్నీ సవాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్వదేశంలో భువనేశ్వర్ వేదికగా జరిగే ప్రపంచకప్ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నట్టు తెలిపారు.

ప్రాబబుల్స్

గోల్‌కీపర్స్ : ఆకాష్‌అనీల్ చక్తే, సూరజ్‌కర్కేర, పిఆర్ శ్రీజేష్, కృష్ణ బి పాతక్.డిఫెండర్లు : హార్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, దీప్సన్ టర్కీ, వరుణ్‌కుమార్, రూపిందర్‌పాల్ సింగ్, బిరేంద్ర లక్రా,సురేంద్రకుమార్,గురిందర్ సింగ్, నీలంసంజీవ్, సర్దార్‌సింగ్. మిడ్‌ఫీల్డర్లు : మన్‌ప్రీత్ సింగ్, చంగ్లీన్‌సాన సింగ్, ఎస్‌కె ఉతప్ప, సుమిత్,కొతజిత్ సింగ్, సత్బీర్ సింగ్, నీలకంత శర్మ, సిమర్‌జిత్ సింగ్,హర్‌జీత్‌త సింగ్. ఫార్వర్డ్‌లు : ఎస్‌వి సునీల్, ఆకాష్‌దీప్ సింగ్, మన్‌దీప్ సింగ్, లలిత్‌ఉపాధ్యాయ, గుర్జంత్ సింగ్, రమన్‌దీప్ సింగ్, ఆర్మన్‌కురేషి, అఫన్ యూసుఫ్, తల్విందర్ సింగ్, సుమిత్ కుమార్.

హ్యాండ్‌బాల్ సంఘంపై వేటు?



'వార్త' క్రీడాప్రతినిధి,తిరుపతి: సౌత్‌జోన్ హ్యాండబాల్ చాంపియన్‌షిప్‌లో అవకతవకలకు పాల్పడిన ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ సంఘంపై వేటుకు జాతీయ హ్యాండ్ బాల్ సమాఖ్య కసరత్తు ప్రారంభించింది. టోర్నీ పరిశీలకుడిగా వ్యవహరించిన జగన్‌మోహన్ గౌడ్ నివేదిక ఆధారంగా సంఘాన్ని రద్దు చేయనున్నట్టు తెలుస్తోంది. నాలుగేళ్లుగా రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘంలో చోటు చేసుకున్న లుకలుకలు ఒక్కసారిగా బయట పడ్డాయి. దీంతో అంది వచ్చిన అవకాశాన్ని ప్రత్యర్థులు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పావులు కదుపుతున్నారు. తెనాలిలో గత నెల 23 నుంచి 26 వరకు సౌత్‌జోన్ పురుషులు, మహిళల హ్యాండ్‌బాల్ పోటీలు జరిగాయి. నిబంధనలు తుంగలో తొక్కి ఏకంగా ఆటగాళ్లను మార్చేసి టోర్నీని ముగించేశారు.

ఇటు హ్యాండ్‌బాల్ సమాఖ్య నుంచి అటు శాప్ నుంచి పరిశీలకులు హాజరైనప్పటికీ ఏమాత్రం పట్టించు కోకుండా నిర్వాహకులు హద్దుమీరి వ్యవహరించడం విమర్శలకు దారితీసింది. లోపాయికారిగా ముందస్తు ఒప్పందం మేరకు తెలంగాణ, ఆంధ్ర జట్లకు ఎంపికైన క్రీడాకారుల స్థానంలో హైదరాబాద్‌లోని ఆర్టిలరీ, ఎఒసి ఆటగాళ్లను బరిలోకిదించి విన్నర్, రన్నరప్ ట్రోఫీలను పంచుకున్నారు. పతకాలను ఆర్మీ జట్లకు ఇచ్చేసి, సర్టిఫికెట్లను తెలంగాణ, ఆంధ్ర సంఘాలు ఇచ్చిపుచ్చుకున్నాయి. ఈనేపథ్యంలో తమిళనాడు ఆటగాళ్లు హ్యాండ్‌బాల్ సమాఖ్యకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయట పడింది. అవకతవకలు జరిగినట్టు హ్యాండ్‌బాల్ సంఘంలోని ఓ కీలకవ్యక్తి స్వయంగా ఆరోపించడం ఇందుకు దర్పణం పడుతోంది. పరిశీలకుడి ముందు తతంగ మంతా జరగడంతో ఆయన నివ్వెర పోవాల్సి వచ్చింది. తన కళ్లముందే దారుణం జరుగుతున్నా అరికట్టలేక నిస్సహాయత వ్యక్తం చేసిన పరిశీలకుడు తన కలానికి పదును పెట్టాల్సి వచ్చింది. దీంతో సమగ్ర నివేదక తయారు చేసి హ్యాండ్‌బాల్ సమాఖ్యకు సమర్పించాడు. ఆవేదిక ఆధారంగా ఇరు రాష్ట్రా హ్యాండ్‌బాల్ సంఘాలపై వేటుకు రంగం సిద్ధమైనట్టు తెలుపోంది.

సందట్లో సడేమియా

కాగా, ఇప్పటి వరకు క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందక పోవడం చర్చనీయాంశమైంది. పతకాలను ఆర్మీ జట్లకు అందజేసిన నిర్వాహకులు సర్టిఫికెట్లను మాయచేయడంతో ఆటగాళ్లలో ఆందోళన మొదలైంది. ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు సర్టిఫికెట్లను భారీ మొత్తానికి విక్రయించి సొమ్ము చేసుకున్నట్టు ఆ సంఘంలోని మరో అపరిచిత వ్యక్తి అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సందట్లో సడేమియా అనే చందంగా అవకతవకలను బహిర్గతం చేసింది మాత్రం సంఘం నుంచి వెలివేయపడ్డ అధ్యక్షుడు మనోహరంగా ప్రచారం మొదలుపెట్టి అసలు విషయాన్ని తప్పుదారి పట్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. హ్యాండ్‌బాల్ సంఘంలో జరుగుతున్న సంఘటనలను ప్రశ్నించిన పాపానికి అధ్యక్షుడిపై దాడి కూడా జరిగినట్టు చెబుతున్నారు. అసలు విషయాలేవీ తనకు తెలియవని అధ్యక్షుడు వాపోతున్నారు.

ఆర్మీ ఆటగాళ్లపై చర్యకు డిమాండ్

ఇదిలావుండగా ఆర్మీ ఆటగాళ్లపై క్రమశిక్షణా చర్య తీసుకోవాలనే డామాండ్ తెరపైకి వచ్చింది. ముందస్తు అనుమతి పొందినప్పటికీ అడ్డదారిలో బరిలోకి దిగి అసలైన అటగాళ్లకు గట్టికొట్టడం నేరంగా పరిగణిస్తున్నారు. దీంతో వారిపై ఆర్టిలరీ, ఎఒసి రెజిమెంట్లకు ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు. మరో పక్క దొడిదారిలో సర్టిఫికెట్లు పొందేందుకు ప్రణాళిక చేసుకుని డబ్బులిచ్చిన నఖిలీ ఆటగాళ్ల తల్లిదండ్రుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

ఒక వేళ సర్టిఫికెట్లు పపొందినా అవి పనికిరాని పరిస్థితి నెలకుంది. శాప్ నుంచి వచ్చిన పరిశీలకుడి ముందే దురాఘతానికి నిర్వాహకులు ఒడగట్టడంతో సర్టిఫికెట్లకు విలువ లేకుండా పోయింది. పైగా హ్యాండ్‌బాల్ సమాఖ్య పరిశీలకుడు కుండ బద్దలు కొట్టినట్టు సమాఖ్యకు తన నివేదిక సమర్పించాడు. ఏమాత్రం తేడా వచ్చినా శాప్ పరిశీలకుడి ఉద్యోగానికే ఎసరు పడుతుంది.

అస్త్రసన్యాసమే శరణ్యం

టోర్నీలు నిర్వహిస్తే శాప్ భారీ ఎత్తున నిధులు విడుదల చేస్తుందనే ఆశ ఒకవైపు,సర్టిఫికెట్ల రూపంలో పెద్ద మొత్తాలకు బరితెగించిన దురాశ హ్యాండ్ బాల్ సంఘం పాలిట శాపంగా మారింది. ఫిర్యాదుల నేపథ్యంలో నిర్వా హకులు ఎటు తేల్చుకోలేక జుట్టు పీక్కుంటున్నారు. చేసిన తప్పును సరిదిద్దుకునే అవకాశం కూడా లేకపోవడంతో అస్త్రసన్యాసం చేయడానికి సిద్ధపడినట్టు తెలుస్తోంది.

భారీ ఎత్తున డబ్బులు చేతులు మారడంతో విమర్శలు వెల్లు వెత్తాయి. ఎంసెట్‌కు ముందు టోర్నీ నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పురుషుల జట్టు రన్నరప్‌కాగా, మహిళల జట్టు మూడో స్థానం పొందింది. పలువురు ఆశావాహులు ఇరు జట్లలో తమ పేర్లను నమోదు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఒకరిద్దరు సంఘం నేతలు బహిరంగంగా వేలెత్తి చూపడంతో పాటు విరుద్ధ ఆరోపణలు చేయడంతో మింగుడు పడడం లేదు. ఏమాత్రం తప్పించుకునే అవకాశం లేకపోవడంతో దిక్కుతోచక సతమతమవుతున్నారు. సమాఖ్య కార్యదర్శి కొరియాలో ఉన్ననేపథ్యంలో కొంత అలస్యంగా వేటు పడే అవకాశం ఉందని పేరు చెప్పెందుకు ఇష్టపడని కీలక వ్యక్తి అభిప్రాయపడ్డారు.

జాతీయ కోటాలో చేరిన తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : ఎట్టకేలకు తెలుగు రాష్ట్రాలు వైద్యకోటాలో నేషనల్ పూల్‌లో చేరాయి. దేశంలోని వైద్యకళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో ఒకేపరీక్ష నీట్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు ఆర్టికల్ 371డి కారణంగా నేషనల్ పూల్‌లో తెలుగు రాష్ట్రాలుచేరలేదు. ఈఆర్టికల్ అమలులో ఉండటం వల్ల తెలుగు రాష్ట్రాల వారికి ఇతర రాష్ట్రాలలో సీటు ఇవ్వరు. అలాగే, దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఈ రెండు రాష్ట్రాలలో సీట్లు ఇవ్వరు. జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలో విద్యార్థులకు నష్టం వాటిల్లు తుండటంతో రెండు రాష్ట్రాలు జాతీయ కోటాలో చేరతామని కేంద్రాన్ని కోరాయి.

దీంతో ఈసారి నుంచి రెండు రాష్ట్రాలకు జాతీయ కోటాలో స్థానం లభించింది.

జలం-జీవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి: దానకిషోర్



5కె రన్‌లో పాల్గొన్న దానకిషోర్, గాంధి, జగదీశ్వర్‌గౌడ్

మాదాపూర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: జలం జీవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అమూల్యమైన జలవనరులను సంరక్షించుకోవాల్సిన అవసరమెంతో ఉందని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ పేర్కొన్నారు. నగరంలో వర్షనీటి సంరక్షణకోసం జలం జీవం కార్యక్రమంలో భాగంగా జలమండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైటెక్స్ నుంచి యువతకు 5కె రన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దానకిషోర్‌తోపాటు, శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరెకపూడిగాంధి, స్థానిక కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్‌లు జెండావూపి 5కె రన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ నీరు అందించే లక్ష్యంతో మిషన్‌భగీరథ అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా చెరువులను పరిపుష్టం చేసేందుకు మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని సైతం దిగ్విజయంగా అమలుచేస్తోందన్నారు. ఐతే నగరవాసులు సైతం తమవంతు బాధ్యతగా తమ ఇండ్లవద్ద ఇంకుడుగుంతలు ఏర్పాటుచేసుకొని భూగర్భజలాలను పరిరక్షించుకునేందుకు పాటుపడాలన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధి మాట్లాడుతూ ప్రతివ్యక్తి వర్షనీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంపంచుకోవాలని కోరారు. బొట్టుబొట్టు ఒడిసి పడితేనే భావి తరాలకు నీటి కొరతను తీర్చినవారమవుతామన్నారు. కార్పొరేటర్ వి.జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తమడివిజన్లలో విరివిగాఇంకుడు గుంతలు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఇంకుడు గుంతల ఏర్పాటు ద్వారా వర్షనీటి సంరక్షణతో పాటు నగరాన్ని వరదల నుంచి కాపాడినవారమవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.